అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 13-11-2024

సంపుటి : 10 | సంచిక : 314 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

ముమ్మాటికీ మోడీ ఓటమే

చంద్రబాబు, నితీశ్ లేకుంటే ఎన్డీఏ ప్రభుత్వమే లేదు

- కాంగ్రెస్ టెస్టు మ్యాచ్‌లు ఆడితే చాలదు
- 20-20 ఫార్మాట్‌లో రాజకీయాలు చేయాలి
- భావోద్వేగాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని
- ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు ఫైనాన్స్ చేశా
- దాన్ని ఆయన పెట్టుబడిగా మార్చుకున్నారు



జాతీయ మీడియా ఇంటర్వ్యూలో సీఎం రేవంత్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"దేశ సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి 400 సీట్లు గెలుస్తాం అని ధీమా వ్యక్తంచేసిన బీజేపీ దారుణంగా ఓడిపోయింది. కేవలం 240 సీట్లకు పరిమితమైంది. చంద్రబాబు నాయుడు, నితీశ్‌కుమార్ లేకుంటే ఎన్డీఏ ప్రభుత్వమే లేదు. ఇది కేవలం బీజేపీ ఓటమి కాదు. కచ్చితంగా ప్రధాని మోడీ ఓటమి. ప్రతిదానికీ మోడీ ముద్ర వేశారు. మోడీ గ్యారెంటీ అని ప్రచారం చేశారు. ఆ గ్యారెంటీకి వారంటీ పూర్తయ్యిందని చెప్పడంలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆపార్టీ 40 లోక్‌సభ స్థానాల నుంచి వంద స్థానాలకు పెరిగింది. దీన్నిబట్టి గెలిచిందీ, ఓడిందీ ఎవరో ప్రజలు అర్థం చేసుకోవాలి" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఓ మీడియా సంస్థ మంగళవారం నిర్వహించిన ముఖాముఖీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. పదేండ్లలో ప్రధాని మోడీ దేశ ప్రజల్ని ఎలా మోసం చేశారో గత ఎన్నికల్లో ప్రజలకు చెప్పగలిగామన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు వ్యతిరేకంగా పని చేసిందనీ, దాన్నీ ప్రజాక్షేత్రంలో పెట్టామన్నారు. భారత రాజ్యాంగం రద్దుకు మోడీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు, బీజేపీ రహస్య ఎజెండాను బయటపెట్టామని వివరించారు. బీజేపీ ఎన్నికలకు ముందు చెప్పే ఎజెండా, దాన్ని అసలు ఎజెండా వేర్వేరని తెలిపారు. కేవలం ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి, తద్వారా రాజకీయ లబ్ధి పొందాలనేదే ఆపార్టీ లక్ష్యమని చెప్పారు. కానీ కాంగ్రెస్ ఎజెండా ప్రజల ముందు ఆచరణలో ఉంటుం దన్నారు. కాంగ్రెస్ ప్రేమను పంచుతుందనీ, మణిపూర్ అల్లర్ల సమయంలో రాహుల్‌గాంధీ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తే, బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా రకరకాల కామెంట్స్ చేసిందని గుర్తుచేశారు. ప్రజలు ఏం కోల్పోతున్నారో కాంగ్రెస్‌కు తెలుస న్నారు. అయితే ప్రస్తుత రాజకీయాల్లో టెస్టుమ్యాచ్ ఫార్మాట్‌లు చాలవనీ, 20-20 ఫార్మాట్ రాజకీయాలు అవసరమని అభిప్రా యపడ్డారు. ఈ స్థితిని కల్పించింది బీజేపీనే అని వివరణ ఇచ్చారు. బీజేపీ రాజకీయం ఉంచడం లేదా ఖతం చేసేయడం అనే తీరులో ఉంటుందని విమర్శించారు. కానీ కాంగ్రెస్ రాజకీయంలో మానవీయ స్పర్శ, మానవతా దృక్పథం ఉంటాయని స్పష్టం చేశారు. బీజేపీ వ్యాపార రాజకీయాలు చేస్తే, కాంగ్రెస్ తాత, తండ్రులను గుర్తుపెట్టుకొని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని వివరణ ఇచ్చారు. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల గురించి అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్‌రెడ్డి సూటిగా సమాధానం చెప్పారు. కుర్చీ కోసం విభజన రాజకీయాలు దేశానికి మంచిది కాదన్నారు. కానీ మోడీ మాత్రం దీనిగురించే ...15లో

గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు

దాన్నుంచి తప్పించుకోవడానికే ఢిల్లీలో చక్కర్లు 16లో..

బీఆర్ఎస్, బీజేపీ చీకటిబంధం బట్టబయలు : సీఎం రేవంత్‌రెడ్డి

నిర్బంధంలో లగచర్ల

కలెక్టర్, అధికారులపై దాడితో భారీగా పోలీసుల మోహరింపు

- అర్ధరాత్రి 55 మంది అరెస్టు, ఉదయం 39 మంది విడుదల
- పరిగి పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ
- 16మందిని రిమాండ్‌కు పంపించే అవకాశం..?
- ఆయా గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత
- మూడు మండలాల్లో ఇంటర్‌నెట్ సేవలు బంద్
- బిక్కుబిక్కుమంటున్న బాధిత గ్రామాల ప్రజలు
- సంబంధం లేని వారినీ అరెస్ట్ చేశారని గ్రామస్తుల ఆగ్రహం
- కేసులు నమోదు చేస్తే ఊరుకోం : బాధిత రైతులు
- బీఆర్ఎస్ నాయకులపై కేసుల నమోదుకు అవకాశం



నవతెలంగాణ-కొడంగల్

లగచర్ల ఘటనలో సోమవారం అర్ధరాత్రి నుంచి అరెస్టుల పర్వం కొనసాగుతోంది. మంగళవారం ఉదయం 55 మందిని పోలీసులు అరెస్టు చేసి పరిగి పోలీసుస్టేషన్‌కు తరలించారు. వారిని విచారించిన అనంతరం 39మందిని విడుదల చేశారు. మిగిలిన 16మందిని వైద్య పరీక్షలకు పంపించారు. అక్కడి నుంచి కొడంగల్ కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉందని సమాచారం. ఫార్మా విలేజ్ ఏర్పాటుకు స్థలసేకరణ నిమిత్తం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సభ రణరంగాన్ని తలపించిన విషయం తెలిసిందే. భూ బాధిత రైతులు కలెక్టర్ సహా ఇతర అధికారులపై దాడికి పాల్పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడం.. ...7లో

దాడి వెనక బీఆర్ఎస్ కుట్ర ఉందా?

అధికారులపై సోమవారం జరిగిన దాడిలో బీఆర్ఎస్ కుట్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ప్రజాభిప్రాయ సేకరణ స్థలం ఒకచోట ఉంటే.. అక్కడికి రైతుల ప్రతినిధిగా సురేష్ అనే వ్యక్తి వచ్చి అధికారులను లగచర్ల గ్రామానికి తీసుకెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత రైతులను అతడే రెచ్చగొట్టాడనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే సురేష్ అనే వ్యక్తి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి అనుచరుడని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. వారి ప్రోదల్బంతోనే దాడి జరిగిందని విమర్శిస్తున్నారు. ఆమేరకు బీఆర్ఎస్ ముఖ్య నాయకులపై కేసులు నమోదు చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. అయితే సురేష్.. ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే కాంగ్రెస్ నాయకుల ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఖండించారు. మన్నెగూడలో వారు మీడియాతో మాట్లాడుతూ.. ఫార్మా రద్దు చేసి, రైతులకు న్యాయం చేయాలన్నదే తమ డిమాండ్ అని అన్నారు. కానీ అధికారులపై జరిగిన దాడికి తమకు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. అధికారులపై జరిగిన దాడిని వారు ఖండించారు.

రైతుల భూములు బలవంతంగా సేకరించొద్దు

- వికారాబాద్ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత
- రైతులపై కేసులు నమోదు చేయొద్దు
- వ్యవసాయానికి పనికి రాని భూములనే తీసుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోని లగచర్ల గ్రామంలో జరిగిన ఘటన రైతుల ఆగ్రహాన్ని సూచిస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. రైతులు తమ భూములను కోల్పోవడానికి ...15లో

అభిప్రాయాలు విన్న తర్వాతే ఫార్మాపై నిర్ణయం

- దాడి వెనక కుట్రదారులెవరో తేల్చుతాం
- అరాచకశక్తులతో అధికారులను బెదిరిస్తే ఊరుకోం



- సంక్షేమం, అభివృద్ధిని అడ్డుకుంటే ఉపేక్షించం
- జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు


వివరాలు 7లో

ఏం చేస్తరో చేసుకోండి

ఏ విచారణకైనా నేను సిద్ధం

అమృత్ స్కీంపై ఫిర్యాదు మొదటి ఎపిసోడ్ మాత్రమే

త్వరలో వివిధ స్కాంలపై ధారావాహికలుంటాయి : విలేకరుల సమావేశంలో కేటీఆర్



న్యూఢిల్లీ : ఏ విచారణకైనా, ఏ ఏజెన్సీలు పంపినా తాను సిద్ధంగా ఉన్నానని, ఏం చేస్తరో చేసుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అమృత్ స్కీంలో జరిగిన అవినీతిపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కలిసి కంప్లైట్ చేసినట్టు చెప్పారు. తన ఢిల్లీ పర్యటనపై కాంగ్రెస్ నేతల్లో దడ మొదలైందన్నారు. అయితే ఇది మొదటి ఎపిసోడ్ మాత్రమేననీ, సివిల్ సప్లైస్ స్కాం, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్కాం వంటి ధారావాహికలు ముున్ముందు ఉంటాయని తెలిపారు. తనను ప్రశ్నించే ముందు మంత్రి పొంగులేటి నివాసంపై ఈడీ దాడుల అప్ డేట్ ఏంటో చెప్పాలన్నారు. ఈ దాడుల నుంచి బయటపడేందుకు కోహినూర్ హోటళ్లలో మంత్రి పొంగులేటి, అదానీ కాళ్లు పట్టుకున్నది వాస్తవాం కాదా? అని ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కేసులో త్వరలో సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి పదవులు ఊడతాయని హెచ్చరించారు. కాంగ్రెస్ అవినీతిని దేశ ప్రజల ముందు పెట్టేందుకు బరాబర్ ఢిల్లీ పర్యటనలు చేపడతామని స్పష్టం చేశారు. మంగళవారం నాడిక్కడ బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "సీఎం రేవంత్ తన బావ మరిది సృజన్ కు అమృతం పంచి, కొడంగల్ వాసులకు విషం పంచుతున్నారు. కేవలం రెండు కోట్ల లాభాల్లో ఉన్న అర్హత లేని సృజన్ రెడ్డికి రూ. 1,137 వేల కోట్ల టెండర్లు కట్టబెట్టారు. సీఎం బావమరిది కాబట్టి, ఆర్టీఐ ద్వారా అడిగినా.. ఎక్కడా సమాచారం లేకుండ చేశారు. అల్లుడి ఫార్మా కంపెనీ కోసం రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రజలను బలిపెట్టి భూములు లాక్కుంటున్నారు. అందుకే కొడంగల్ ప్రజలు తిరుగుబాటు చేస్తున్నరు. దీంతో పోలీస్ రక్షణ లేకుండా కొడంగల్ పోయే పరిస్థితి లేదు. కలెక్టర్‌ను కొట్టే పరిస్థితి ఉమ్మడి ఏపీలోనూ ఎప్పుడు జరగలేదు" అని అన్నారు.

'తెలంగాణ ఓటమితో మహారాష్ట్రలో పోటీ చేయటం లేదు'

తెలంగాణలో ఓటమితో ప్రస్తుతం మహారాష్ట్రలో జరుగుతోన్న ఎన్నికల్లో బరి నుంచి ...15లో

పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు సహకరించండి

ఢిల్లీలో విద్యుత్‌శాఖ మంత్రుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో సెంటర్‌లో జరిగిన రాష్ట్రాలు, కేంద్రపాలిత రాష్ట్రాల విద్యుత్‌శాఖల మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి మనోహర్‌లాల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని విద్యుత్‌రంగ స్థితిగతులు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు తొలిప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. దీనికోసం కేంద్రం నుంచి పలు రాయితీలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇటీవల విదేశాల్లో పర్యటించి వచ్చిన అంశాలు, సాంకేతికత విషయాలను వివరించారు. డిప్యూటీ సీఎం వెంట ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారూఖీ తదితరులు ఉన్నారు.

రూ.5.29 లక్షల కోట్లు ఆవిరి

సెన్సెక్స్ 821 పాయింట్ల పతనం



వివరాలు 15లో..

ఎగిసిన ద్రవ్యోల్బణం

14 నెలల గరిష్టానికి ధరలు


అక్టోబర్‌లో 6.2 శాతానికి చేరిక



న్యూఢిల్లీ : దేశంలో ధరలు ఎగిసిపడుతున్నాయి. అధిక ఆహారోత్పత్తుల ధరలు వినియో గదారుల ద్రవ్యోల్బణం సూచీ (సీపీఐ)కి ఆజ్యం ... 15లో

ప్రభుత్వ తీరు అమానుషం

లగచర్ల వాసులను తక్షణం విడుదల చేయాలి : మాజీ మంత్రి హరీశ్‌రావు




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లగచర్ల వాసుల పట్ల ప్రభుత్వ తీరు అమానుషంగా ఉందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. వారిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ట్వీట్ చేశారు. లగచర్ల గ్రామానికి 300 మంది పోలీసులు చేరుకొని గ్రామస్థులను అరెస్టు చేయడం, ఫార్మా భూసేకరణకు నిరాకరించిన వారిని పోలీసులతో బెదిరించడం దారుణమని పేర్కొన్నారు. అర్ధరాత్రి పోలీసులతో ప్రభుత్వం దమనకాండ నిర్వహించడం సరికాదని తెలిపారు. ప్రభుత్వం తీరును ఖండించారు. ప్రజాభిప్రాయాన్ని తీలుసుకోకుండా భూసేకరణ చేపట్టడం వెనుక ఉన్న రేవంత్ రెడ్డి ఉద్దేశ్యం తెలియాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎం వ్యక్తిగత ప్రయోజనాలకోసం చేపడుతున్న భూసేకరణను తక్షణం నిలిపేయాలని డిమాండ్ చేశారు. పోలిసుల అదుపులో ఉన్న గ్రామస్థులను, రైతులను తక్షణం విడుదల చేయాలని కోరారు.

జార్ఖండ్‌లో నేడు తొలి విడత పోలింగ్

15 జిల్లాల్లోని 43 స్థానాలకు బరిలో 683 మంది అభ్యర్థులు



రాంచీ : జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. రెండు విడతలుగా జరగనున్న ఈ ఎన్నికల్లో తొలి విడత బుధవారం జరగనున్నది. 15 జిల్లాల్లోని 43 స్థానాలకు జరిగే ఎన్నికల్లో 683 మంది అభ్యర్థులు పోటీ పడనున్నారు. అయితే మొదటి విడత ఎన్నికల్లో ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి బన్నా గుప్తా, రాజ్యసభ ఎంపీ మహువా మాంఝీ, మాజీ ముఖ్యమంత్రి మధు కోడా భార్య గీతా కోడా, మాజీ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ కోడలు పూర్ణిమా దాస్ ఇతర కీలక అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. 43 నియోజకవర్గాల్లో 17 సాధారణ సీట్లు, 20 షెడ్యూల్డ్ తెగలకు, ఆరు షెడ్యూల్డ్ కులాలకు రిజర్వు చేశారు. బుధవారం పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల్లో తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలో అత్యధికంగా ఆరు స్థానాలు ఉన్నాయి. పాలము, పశ్చిమ సింగ్‌భూమ్, రాంచీ జిల్లాల్లో ఐదు సీట్లు ఉండగా, కోడెర్మా, రామ్‌గఢ్ జిల్లాల్లో ఒక్కో సీటు ఉంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రంతో ముగిసింది.

యూఎస్‌లో ఆశ్రయం కోసం పాట్లు

భారతీయుల నుంచి భారీ సంఖ్యలో దరఖాస్తులు | 2021-23 మధ్య 855 శాతం పెరుగుదల : యూఎస్ సమాచారం

యూఎస్‌లో ఆశ్రయం కోరుతూ దరఖాస్తు చేసుకుంటున్న భారతీయుల సంఖ్య ఏటికేడూ పెరిగిపోతున్నది. 2021-23 మధ్య ఈ దరఖాస్తుల పెరుగుదల 855 శాతంగా ఉన్నది. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. ఈ దరఖాస్తుల్లో దాదాపు సగం వరకు గుజరాత్ నుంచి వచ్చినట్టు అధికారుల సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. యూఎస్‌లో ఆశ్రయం కోసం 2021లో భారతీయుల నుంచి వచ్చిన దరఖాస్తుల సంఖ్య 4330గా ఉన్నది. అయితే, అది 2023 నాటికి అమాంతంగా పెరిగి.. 41,330కి చేరుకోవటం గమనార్హం. పీడన, హింస, అల్లర్లు.. కారణమేదైనా స్వంత దేశాన్ని విడిచి, రక్షణ కోరుతూ ఇతర దేశాల్లో ప్రజలు ఆశ్రయాన్ని పొందుతారు. అయితే, ఇందులో నిశ్చయాత్మకమైనవి, రక్షణాత్మకమైనవి ఉన్నాయి.

ఇందులో గుజరాత్ నుంచే అధికం

న్యూఢిల్లీ : అమెరికాలో ఆశ్రయం కోరే భారతీయులకు సంబం ధించి 2023లో నిశ్చయాత్మక ఆశ్రయ కేసుల సంఖ్య 13,030 కాగా.. రక్షణాత్మక కేసులు 28,300గా ఉన్నాయి. యూఎస్‌లో రక్షణా త్మక ఆశ్రయాన్ని కోరుతున్న జాతీయుల్లో వెనిజులా, క్యూబా, కొలంబియా, నిక రాగ్వే తర్వాత భారత్ ఐదో స్థానంలో ఉన్నది. యూఎస్‌లో ఆశ్రయం కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో 2021లో ఏడు వందల మందికి అనుమతి లభించగా.. 2023 నాటికి అది 2710కు చేరుకున్నది. గతేడాది, యూఎస్‌లో ఆశ్రయం కోసం అను మతులు లభించిన జాతీయులలో ఆఫ్ఘనిస్తాన్, చైనా, వెనిజులా, ఎల్ సాల్వెడార్‌ల తర్వాత భారత్ ఐదో స్థానంలో నిలిచింది. ఇక మొత్తంగా చూసుకుంటే, అమెరికాలో ఆశ్రయం కోసం 2021లో 63,340 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 16,550 మందికి ఆశ్రయం కోసం అనుమతులు లభించాయి. 2023 నాటికి ఆశ్రయం కోసం వచ్చిన దరఖాస్తుల సంఖ్య ఏకంగా 4,56,750కి ఎగబాకింది. ఇందులో 54,350 మందికి మాత్రమే అనుమతి లభించింది. యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఏజెన్సీ సమాచారం ప్రకారం.. గతేడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ మధ్య డాక్యుమెంట్లు లేకుండా అమెరికాలో ప్రవేశించటానికి ప్రయత్నిస్తూ దాదాపు 29 లక్షల మంది పట్టుబడ్డారు. వీరిలో భారతీయులు 90,415 మందిగా ఉన్నారు.



యూఎస్‌లో ఇండియన్ ఐటీ కంపెనీలకు కష్టాలు

- హెచ్1బీ వీసాపై ట్రంప్ ఆంక్షలు విధిస్తే జరిగేదిదే
- ఎస్‌బీఐ రిపోర్టు

వివరాలు 3లో..

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సూపరింటెండింగ్ ఇంజనీర్, (ఎలెక్ట్రికల్) (ఎఫ్ఎసి)
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం. 06/SE/Electrical/GHMC/2024-25 తేది : 12-11-2024

టెండర్ నోటీసు నెం. 06, పని యొక్క పేరు వ్యవస్థాపన, 15,500 సంఖ్యలో కొత్త లెడ్ వీధి లైట్లు తోపాటు 8 నెలల వ్యవధికి నిర్వహణ కొరకు మరియు సరఫరా & 8000 సంఖ్యలో పైపులు మరియు క్లాంప్స్ సెట్స్ వ్యవస్థాపన యొక్క కమిషనింగ్ ., గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో. అంచనా మొత్తం/ఇసివి లక్షలలో రూ. 121.79 లక్షలు బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం 13.11.2024 సా. 06:00 గం. 19.11.2024 సా. 04:00 గం. ఆఫీసర్ యొక్క పేరు & చిరునామా శ్రీ ఎస్ సంతోష్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలెక్ట్రికల్), (ఎఫ్ఎసి), 4వ, సిసి కాంప్లెక్స్, ట్యాంక్‌బండ్ రోడ్, సెల్ నెం : 9491054244. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నెం : 9491054244.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలెక్ట్రికల్) (ఎఫ్ఎసి) జిహెచ్ఎంసి.

DIPR R.O.No.6531-PP/CL/ADVT/1/2024-25, Dt: 12.11.2024

ఎన్యూమరేటర్లపై ఒత్తిడి సరికాదు : టీఆర్టీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రోజువారి లక్ష్యాలతో ఎన్యూమరేటర్లపై తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తున్న అధికారుల వైఖరి సరికాదని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక్కో ఇంటికి సుమారు 40 నిమిషాల పై చిలుకు సమయం పడుతున్నందున రాత్రి తొమ్మిది గంటల వరకు విధులు నిర్వహించినా, 15 కుటుంబాల సర్వే పూర్తి చేయడం సాధ్యం కావడంలేదని తెలిపారు. ఆరు నుంచి ఏడు కుటుంబాల సర్వేనే సాధ్యమవుతున్నదనీ, ఇది అధికారుల సర్వేలో కూడా వాళ్లు గ్రహించిన వాస్తవమని పేర్కొన్నారు. శీతాకాలం తొందరగా చీకటి అవుతున్నందున మహిళా ఎన్యూమరేటర్ల ఇబ్బందులను కూడా పరిశీలించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల నుంచి మాత్రమే ఎన్యూమరేటర్లను తీసుకోవడం పట్ల ఇటు విద్యార్థులకు బోధనా నష్టం, అటు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై అధిక ఒత్తిడి పెరుగుతున్నదని తెలిపారు. అన్ని శాఖలనూ భాగస్వామ్యం చేయడం ద్వారా అందులో పనిచేసే మరికొంతమంది ఎన్యూమరేటర్లను నియమించొచ్చని సూచించారు. తద్వారా స్వల్ప వ్యవధిలోనే ఎవ్వరికి ఇబ్బంది కాకుండా కులగణన సఫలీకృతం అవుతుందనీ, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఫార్మా కంపెనీల పేరుతో

గిరిజన భూములను లాక్కోవడం తగదు

- అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలి : తెలంగాణ గిరిజన సంఘం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం లగచర్లతో పాటు మరి కొన్ని తండాల్లోని గిరిజన రైతుల భూములను ఫార్మా కంపెనీల పేరుతో లాక్కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించటం తగదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసుల ద్వారా నిర్బంధాన్ని ప్రయోగించి, బలప్రయోగంతో భూముల సేకరణ చేయటం మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. సోమ వారం జరిగిన ఘటనను ఆధారం చేసుకుని అరెస్టు చేసిన గిరి జన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తము తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పూసపాటి బల్క్ ఎస్ఎంఎస్ సర్వీసెస్, పూసపాటి రామ్‌కుమార్ & పూసపాటి అనిత/ ఇ.నెం. 3 319 8ఎ 8ఎ1, ఫ్లాట్ నెం. 204, ప్రశాంతి రామ్ టవర్స్, అమీర్‌పేట, హైదరాబాద్ -500073/ 007505013844	(రుణపత్రంలో వివరించినది/ఆస్తి పత్రంలో కప్పబడినది:- రెసిడెన్షియల్ ఆస్తి మొత్తం, ఇ. నెం. 2-1-192, రజక వీధి, ఖమ్మం, గ్రౌండ్‌లోని ఇంటి ఆస్తి మొత్తం, మొదటి అంతస్తు బిల్ట్ అప్ ఏరియా: 541.72 చ.అడుగులు కలిగియున్నది, భూమిపై నెం. 2-1-192 కలిగియున్నది, విస్తీర్ణం : 74 చ.గజాలు, రంగావారి వీధి లొకాలిటీ వద్ద ఉన్నది, (రజక వీధి) ఖమ్మం టౌన్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో., సరిహద్దులు ఈ క్రింది విధంగా మరియు ట్యాక్స్ రిసిప్ట్ నెం. 1106013625, తేది 28/09/2018 మరియు టిఎస్ ఎస్‌పిడిసిఎల్ సర్వీస్ కనెక్షన్ నెం. 02103-62333, 02103-66222 మరియు అక్కడ ఉన్న అన్ని భవనాలు మరియు నిర్మాణాలతోపాటు, ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్ని ప్లాంట్ మరియు మెషినరీ, భూమికి లేదా శాశ్వతంగా అటాచ్ చేయబడినవి, దేనికైనా అతికించబడి భూమికి అటాచ్ చేసినవి, ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో (ఏరియా విస్తీర్ణం : 541.72 చ.అడుగులు., సరిహద్దులు:- ఉత్తరం : కోటయ్య మరియు పి వెంకన్న ఇల్లు, దక్షిణం : మామిడాల దుర్గ యొక్క ఇల్లు, తూర్పు: మున్సిపల్ రోడ్, పడమర: పి వెంకన్న యొక్క ఇల్లు., లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 7 నవంబర్, 2024.	21-12-2023 Rs. 21,76,336.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన అస్తులు విక్రయించబడును.

తేది : నవంబర్ 13, 2024
ప్రదేశం : హైదరాబాద్

నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

COUNTRY CONDO'S LIMITED

CIN: L63040TG1987PLC007811
Regd. Office: # 7-1-19/3, 1st Floor, I.S.R Complex, Kundanbagh, Begumpet, Hyderabad - 500016
Tel: +91- 040-4026 6333, Fax: +91-40—66833954;
E-mail: info@countrycondos.co.in, Website: www.countrycondos.co.in

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన 3 నెలలకు ఆడిట్‌చేయనివి 30.09.2024	ముగిసిన 3 నెలలకు ఆడిట్‌చేయనివి 30.09.2023	ముగిసిన 12 నెలలకు ఆడిట్‌చేసినవి 31.03.2024
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	498.89	694.54	2,532.39
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	22.59	114.86	194.72
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	22.59	114.86	194.72
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	16.19	104.12	161.35
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	16.19	104.12	161.35
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	775.97	775.97	775.97
7	రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	1,210.43	1,142.90	1,174.88
8	సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా	499.35	499.35	499.35
9	నికర విలువ	2,255.93	2,188.40	2,220.38
10	చెల్లించిన డెట్ క్యాపిటల్/ బాకీపడిన డెట్	-	-	-
11	బాకీపడిన రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్లు	-	-	-
12	డెట్ ఈక్విటీ రెషియో (నికర)	-	0.08	0.01
13	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 1/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) బేసిక్ :	0.02	0.14	0.21
	డైల్యూటెడ్ :	0.02	0.14	0.21
14	క్యాపిటల్ రీడెంప్షన్ రిజర్వు	-	-	-
15	డిబెంచర్ రీడెంప్షన్ రిజర్వు	-	-	-
16	డెట్ సర్వీసు కవరేజీ రెషియో	7.17	18.44	11.42
17	ఇంట్రెస్ట్ సర్వీసు కవరేజీ రెషియో	81.92	41.20	83.85

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నది సారాంశం. త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్స్ అనగా: www.bseindia.com & www.nseindia.com పై అందుబాటులో ఉన్నాయి. ఇవి కంపెనీ యొక్క వెబ్‌సైట్లు: www.countrycondos.co.in, www.countrycondos.in పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Country Condo's Limited
Sd/-
D. Krishna Kumar Raju
Vice Chairman & CEO
DIN 00115553

Place : Hyderabad
Date : 12-11-2024

GOWRA LEASING & FINANCE LIMITED

Regd. Office : No.501, 5th Floor, Gowra Grand, #1-8-384 & 385, S.P.Road, Begumpet, Secunderabad - 500003.
CIN : L65910TG1993PLC015349

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సం॥ నుండి తేది అంకెలు 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	గత సం॥లో ముగిసిన త్రైమాసికానికి 30.09.2023 (ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	109.42	182.68	80.30
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	75.60	129.26	61.75
3	పన్నుకు ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	75.60	129.26	61.75
4	పన్ను తరువాత కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	56.58	96.72	50.15
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్రమైన ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	56.58	96.72	50.15
6	ఈక్విటీ వాటా మూలధనం	300.03	300.03	300.03
7	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	1435.07 (as on 31.03.2024)	1435.07 (as on 31.03.2024)	1213.97 (as on 31.03.2023)
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ. 10/- చొప్పున) (వార్షికం కానిది) బేసిక్ :	1.89	3.22	1.67
	డైల్యూటెడ్ :	1.89	3.22	1.67

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌తో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు: (https://www.gowraleasing.com/financial-results.php) పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
for GOWRA LEASING & FINANCE LTD.,
సం/- గౌర శ్రీనివాస్
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00286986

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 08-11-2024

CITI PORT FINANCIAL SERVICES LIMITED

CIN:L65991TG1992PLC065867
Registered Office: H.No. 64&71(O), 255 & 256 (N) FLAT NO 5C, 5th FLOOR, DOYEN HABITAT, SRINAGAR COLONY, Hyderabad-73

30.09.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు
సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి) (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	9.27	18.34	7.29
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1.14	2	0.83
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	1.14	2	0.83
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	0.85	1.5	0.62
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	0.85	1.500	0.62
6	ఈక్విటీ వాటా మూలధనం	310	310	310
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) 1. బేసిక్:	0.03	0.050	0.02
	2. డైల్యూటెడ్:	0.03	0.050	0.02

గమనికలు: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్ల నందు అందుబాటులో ఉంటాయి.

For CITI PORT FINANCIAL SERVICES LIMITED
సం/-
ఎంఆమూరి పార్థ సారథి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2024

NATCO Pharma Limited

Regd. Office: Natco House, Road No.2, Banjara Hills, Hyderabad-500 034, Phone: 040-23547532,
Email: investors@natcopharma.co.in CIN: L24230TG1981PLC003201, www.natcopharma.co.in

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం
పూర్తి మొత్తం భారతీయ రూపాయలు రూ.మిలియన్లలో

క్ర. సం	వివరాలు	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసినఅర్ధ సంవత్సరం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసినఅర్ధ సంవత్సరం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి రెవెన్యూ	13,711	10,314	27,337	21,719	39,988
2	కాలవ్యవధి కొరకు నికరలాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	8,182	4,396	16,218	9,396	16,735
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	8,182	4,396	16,218	9,396	16,735
4	పన్ను తరువాత కాలవ్యవధిలోని నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత) మరియు నాన్-కంట్రోలింగ్ ఇంట్రెస్ట్	6,773	3,690	13,458	7,893	13,883
5	పేరెంట్ యొక్క ఓనర్లకు ఆట్రిబ్యూటబుల్ కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	6,965	3,642	13,506	7,988	14,032
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం రూ.2/- చొప్పున	358	358	358	358	358
7	ఇతర ఈక్విటీ (రివ్యాల్యూయేషన్ రిజర్వు రూ.నిల్)					58,173
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.లలో) వాటాకు రూ.2/- చొప్పున (వార్షికం కానిది) 1. బేసిక్	37.81	20.60	75.14	43.88	77.34
	2. డైల్యూటెడ్	37.81	20.60	75.14	43.88	77.34

గమనికలు:

1 కంపెనీ యొక్క సమ్మరైజ్ ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు దిగువ విధంగా ఉన్నవి. పూర్తి మొత్తం భారతీయ రూపాయలు రూ.మిలియన్లలో

క్ర. సం	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసినఅర్ధ సంవత్సరం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసినఅర్ధ సంవత్సరం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్‌ల నుండి రెవెన్యూ	12,926	9,305	25,295	19,788	35,689
2	పన్నుకు ముందు లాభం	7,969	4,240	15,549	8,992	15,553
3	కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర లాభం	6,611	3,602	12,974	7,655	13,066
4	పూర్తి సమగ్ర ఆదాయం	6,654	3,624	13,039	7,724	13,142

2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన 30.09.2024తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాలకు పై పేర్కొన్నవి సారాంశం. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్స్: www.nseindia.com & www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.natcopharma.co.in పై కూడా అందుబాటులో ఉంటాయి.

3) పై ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 12 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

4) 12 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రూ.2/- చొప్పున ఈక్విటీ వాటాకు రూ.1.50 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించారు.

for NATCO PHARMA LIMITED
సం/- వి.సి.నన్నపనేని
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-12-2024

SOPHIA TRAEXPO LIMITED

CIN: L21000TG1983PLC113227
Regd Office : 6-3-1090/B/1&2, 4th Floor, Mayank Towers, Rajbhavan Road, Somajiguda, Khairatabad, Hyderabad- 500082, Telangana, India.

30.09.2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (మొత్తం రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	-	-	-	-
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(2.75)	(2.83)	(5.49)	(11.71)
3	పన్నుకు ముందు నికరలాభం (మినహాయింపుగల మరియు/ లేదాఅసాధారణ ఐటంల తరువాత)	(2.75)	(2.83)	(5.49)	(11.71)
4	పన్ను తరువాత నికరలాభం (మినహాయింపుగలమరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.75)	(2.83)	(5.49)	(11.71)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(2.75)	(2.83)	(5.49)	(11.71)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	510.00	510.00	510.00	510.00
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	-			-72.44
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (వార్షికం కానిది) (ఎ) బేసిక్ :	(0.05)	(0.06)	(0.11)	(0.23)
	(బి) డైల్యూటెడ్ :	(0.05)	(0.06)	(0.11)	(0.23)

గమనికలు: 1) పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సిఫారసు చేసినట్లుగా 12 నవంబర్, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి మరియు ఆమోదించబడినవి.
గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://sophiatraexpo.com లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com నందు అందుబాటులో ఉంటాయి.

For Sohpia Traexpo Limited
సం/-
వై. మల్లికార్జున్ రావు
పూర్తి కాలపు డైరెక్టరు
DIN:00905266

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-11-2024

న్యాయవాదిపై దాడి

- సెల్‌ఫోన్ లాక్కొని దుండగుల పరార్



నవతెలంగాణ-మెహదీపట్నం

మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఓ న్యాయవాదిపై దుండగులు కత్తితో దాడి చేసి సెల్‌ఫోన్ గుంజుకుని పరారయ్యారు. ఈ ఘటన హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో మంగళవారం జరిగింది. ఇందుకు సంబంధించి సైఫాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున న్యాయవాది కళ్యాణ్ ఖైరతాబాద్ నుంచి నెక్లెస్ రోడ్డు వైపు వాకింగ్ చేస్తున్నారు. ఆ సమయంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి అతనిపై కత్తితో దాడి చేశారు. పెనుగులాటలో న్యాయవాది చేతికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో న్యాయవాది సెల్‌ఫోన్ కింద పడిపోగా దుండగులు ఆ ఫోన్ తీసుకొని పరారయ్యారు. న్యాయవాది ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం న్యాయవాది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నిందితుల కోసం పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. సెల్‌ఫోన్ కోసమే దుండగులు ఈ దాడికి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	1 టిఎల్ స్టార్ మల్టిట్రేడ్ ప్రయివేట్ లిమిటెడ్, మొహమ్మద్ జావీద్, బత్కుల్‌వార్ గజానన్ బి, లైలా ఫాతిమా & మయూరి జగానన్ బతుకుల్‌వార్/ దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డైరెక్టర్లు మొహమ్మద్ జావిద్& బత్కుల్‌వార్ గజానన్ బి గ్రౌండ్ ఫ్లోర్, అర్చనా ఆర్కేడ్, షాపు నెం.34& 35, సికింద్రాబాద్ సెయింట్ జాన్స్ రోడ్డు, ఎం నెం.10-3-190, 10-3-190/1 10-3-187/5, 10-3-187/4 మరియు 10-3-189, సికింద్రాబాద్-500061/ 112305500450.	ఆస్తికి సంబంధించి షాపు నెంబర్లు 34&35, అర్చనా ఆర్కేడ్‌లోని దక్షిణ భాగంలో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌లోని కాంప్లెక్స్, దీని యొక్క ప్లింత్ ఏరియా 480.60చ.అ (కామన్ ఏరియాస్‌తో పాటుగా) రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 5.00చ.గ లేదా 4.2చ.మీ. మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం 3180చ.గ. ప్రెమిసెస్ యొక్క మున్సిపల్ నెంబర్లు 10-3-190, 10-3-190/1, 10-3-187/5, 10-3-187/4& 10-3-189, సెయింట్ జాన్స్ రోడ్డు, సికింద్రాబాద్ మరియు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై& కారిడార్, దక్షిణం: షాపు నెం.36, తూర్పు: ఓపెన్ టు స్కై& కారిడార్, దక్షిణం: షాపు నెం.36, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, అనెక్లర్-1ఎ, పైకప్పు స్వభావం: ఆర్సీసీ నిర్మిత విస్తీర్ణంతో కూడిన సైట్: గ్రౌండ్ ఫ్లోర్: 480.60చ.అ./ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:07, నవంబర్, 2024	09-08-2024 Rs. 39,49,601.00/-	సికింద్రాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన అస్తులను విక్రయించబడును.

తేది:13, నవంబర్, 2024
ప్రదేశం: సికింద్రాబాద్

అధీకృత సంతకందారు
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

Aurora's Legal Sciences Academy (ALSA)
Chandrayangutta, Hyderabad - 500 005
Contact : 91000 00725 / 91000 00049

LLM SPOT ADMISSION NOTIFICATION

Corporate & Security Laws, Intellectual Property Rights

Qualified candidates in TGPGLAWCET-2024 for LLM should register on spot registration link and submit the registration form at the college on or before 19-11-2024 (Tuesday) by 12 noon.

Reg. Link - https://lawcetadm.tsche.ac.in/spot/info/index?cc=ALSA

Note:Seats will be allotted as per the guidelines of TGPGLAWCET & TGCHE

NATCO Pharma Limited

Regd. Office: Natco House, Road No.2, Banjara Hills, Hyderabad-500 034, Phone: 040-23547532
Email: investors@natcopharma.co.in CIN: L24230TG1981PLC003201, www.natcopharma.co.in

ప్రకటన

ఇంటెరిమ్ డివిడెండ్ మరియు రికార్డు తేదీ యొక్క నిర్ధారణ ప్రకటన

ఇందుమూలంగా కంపెనీ వారు తెలియజేయునది ఏమనగా 12, నవంబర్,2024 తేదీన నిర్వహించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో కంపెనీ యొక్క ఈక్విటీ వాటా ప్రతి ఒక్క దానిపై రూ.2/- చొప్పున ఉన్నట్లయితే 2024-25 వార్షికానికి సంబంధించి దీని యొక్క రెండో ఇంటెరిమ్ డివిడెండ్ రూ.1.50 (75శాతం)గా నిర్ణయించబడింది. కంపెనీ యొక్క సభ్యుల యొక్క రిజిస్టర్‌లో ఎవరి పేర్లయితే నమోదై ఉన్నవో లేదా లబ్ధిదారులైన యజమానుల జాబితాలో డిపాజిటరీలుగా నమోదై ఉన్నవారికి రికార్డు తేదీ అనగా 25, నవంబర్, 2024 తేదీ నాటికి నమోదై ఉన్నవారికి ఇంటెరిమ్ డివిడెండ్ చెల్లించబడును. ఇంటెరిమ్ డివిడెండ్‌కు సంబంధించిన చెల్లింపుల ప్రక్రియ 2, డిసెంబర్, 2024 తేదీ నుండి ప్రారంభం అవుతుంది.

For NATCO Pharma Limited
సిహెచ్. వెంకట్ రమేష్
కంపెనీ సెక్రటరీ మరియు కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం: హైదరాబాద్
తేది:12-11-2024

INCON ENGINEERS LIMITED

B-6/3, I.D.A., UPPAL, HYDERABAD-500039. CIN : L74210TG1970PLC001319

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికిఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-09-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-06-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31-03-2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3.62	3.66	3.82	7.28	7.63	24.06
2	కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	(11.09)	(13.41)	(13.37)	(24.50)	(24.73)	(47.17)
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల ముందు)	(11.09)	(13.41)	(13.37)	(24.50)	(24.73)	(47.17)
4	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(11.09)	(13.41)	(13.37)	(24.50)	(24.73)	(47.17)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(11.09)	(13.41)	(13.37)	(24.50)	(24.73)	(47.91)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	432.71	432.71	432.71	432.71	432.71	432.71
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ / డైల్యూటెడ్	(0.26)	(0.31)	(0.31)	(0.57)	(0.57)	(1.09)

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసికపు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. త్రైమాసికపు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ వెబ్‌సైట్: www.bseindia.com, www.incon.in పై అందుబాటులో ఉంటాయి.
2) పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 12 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
సం/- శ్రీధర్ శౌదరి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00188924

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-11-2024

NATURITE AGRO PRODUCTS LIMITED

CIN: L01119TG1990PLC011554
Sy. No 711-713, Lagadi Malakpet(V), Shamirpet(M), RR Dist, Telangana-500078

30.09.2024తో ముగిసిన రెండవ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం
సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి) (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	90.41	317.33	467.30
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(153.04)	(143.17)	(138.16)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	(153.04)	(143.17)	(138.16)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(152.83)	(143.39)	(139.19)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(152.83)	(143.39)	(139.19)
6	ఈక్విటీ వాటా మూలధనం			
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహా) వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున)	-	-	-
8	(కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) 1. బేసిక్:	(2.89)	(2.71)	(2.63)
	2. డైల్యూటెడ్:	(2.89)	(2.71)	(2.63)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్లపై అందుబాటులో ఉంటాయి.

For Naturite Agro Products Ltd.
సం/-
వల్లభ్ రెడ్డి గడ్డం
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2024

LOKESH MACHINES LIMITED

LOKESH MACHINES LIMITED is one of the trusted, innovational brands, offering state of the art machine tools and manufacturing solutions in domestic and global markets.

CIN: L29219TG1983PLC004319
REGISTERED OFFICE:B-29, EEIE, Stage II, Balanagar, Hyderabad- 500037, Telangana.
Contact No. +91-4023079310,11,12,13
Email:cosecy@lokeshmachines.com; Website: www.lokeshmachines.com

30.09.2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.24 (ఆడిట్‌చేయనివి)	30.06.24 (ఆడిట్‌చేయనివి)	30.09.23 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.24 (ఆడిట్‌చేయనివి)	30.09.23 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సం॥ 31.03.24 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,551.89	6,302.24	7,668.94	13,854.13	12,738.40	29,522.17
కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	520.11	153.77	469.55	673.88	578.40	2,055.33
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	520.11	153.77	469.55	673.88	578.40	2,055.33
పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	348.47	103.03	328.68	451.50	404.88	1384.79
కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/నష్టం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	348.47	103.03	328.68	451.50	404.88	1,336.87
ఈక్విటీ వాటా మూలధనం	1,849.68	1,849.68	1,789.68	1,849.68	1,789.68	1,849.68
గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	17749.50
వాటా ఒక్కింటికి రాబడులు (వార్షికం కానిది) బేసిక్: (రూ.)	1.88	0.56	1.84	2.44	2.26	7.68
డైల్యూటెడ్: (రూ.)	1.88	0.56	1.84	2.44	2.26	7.68

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్ అనగా, www.nseindia.com & www.nseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్: www.lokeshmachines.com పై అందుబాటులో ఉంటాయి.


2) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 12 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. 30సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు చట్టబద్ధమైన ఆడిటర్లు వారి పరిమిత సమీక్షను నిర్వహించారు మరియు మార్పులు లేని అభిప్రాయాన్ని పరిమిత సమీక్ష రిపోర్టును జారీచేశారు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున & కొరకు
సం/-
మల్లపూడి లోకేశ్వర రావు,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00989447

తేది: 12 నవంబర్, 2024
ప్రదేశం: హైదరాబాద్

ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?

•నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం తప్పదు •కాప్-29లో గుటెరస్ హెచ్చరిక •అగ్రదేశాల నేతల గైర్హాజరుపై ఆందోళన



బాకూ : భూతాపాన్ని తగ్గించి వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రపంచ నేతలకు పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి వాతావరణ సదస్సు (కాన్ఫెడరేషన్ ఆఫ్ పార్టీస్-కాప్) - 29 సదస్సులో మంగళవారం ఆయన ప్రసంగించారు. దాదాపు 200 దేశాల నుంచి ప్రతినిధులు హాజరైన ఈ సదస్సుకు అమెరికా, చైనా, భారత్, ఫ్రాన్స్ దేశాల అధినేతలెవ్వరూ హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో గుటెరస్ ప్రసంగిస్తూ సమయం మించిపోతోందని, తక్షణమే భూతాప నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. 'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు? తక్షణ కార్యాచరణకు నడుం బిగించకపోతే మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు' అని ఆయన హెచ్చరించారు. వాతావరణ మార్పులతో ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు అధ్వాన్నంగా మారుతున్న దశలో సత్వర కార్యాచరణకు నడుం బిగించాలని కోరారు. భూ మండల ఉష్ణోగ్రతలు మరింత వినాశకరమైన రీతిలో పెరగకుండా అడ్డుకునేందుకు సమయం మించి పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ నిధి విషయంలో ప్రపంచ దేశాలు వెంటనే స్పందించాలి, లేని పక్షంలో మానవాళి విపత్కర పరిస్థితులు ఎదుర్కొవాల్సివస్తుందని హెచ్చరించారు.

ఇటువంటి ఆందోళనకర పరిణామాల నేపథ్యంలో జరుగుతున్న వాతావరణ సదస్సుకు అమెరికా అధ్యక్షులు జో బైడెన్, చైనా అధినేత జిన్‌పింగ్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఫ్రాన్స్ అధ్యక్షులు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ వంటి ప్రముఖ నాయకులు గైర్హాజరవ్వడం పట్ల వాతావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీరి గైర్హాజరు వల్ల సత్వర కార్యాచరణ విషయంలో ఐక్యతపై అనిశ్చిత నెలకొందని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపొందడం ఈ దఫా వాతావరణ చర్చలను తీవ్రంగా ప్రభావితం చేసిందని వారు విశ్లేషించారు. ఇప్పటికైనా సంఘీభావంతో వ్యవహరించాలని ఐక్యరాజ్యసమితి చీఫ్ సిమన్ స్టీల్ ప్రపంచ అగ్ర నేతలకు విజ్ఞప్తి చేశారు.

గ్లోబల్ కార్బన్ మార్కెట్‌కు గ్రీన్ సిగ్నల్

కాప్ 29 సదస్సు ప్రారంభం అట్టహాసంగా జరిగినప్పటికీ అధికార ఎజెండా మాత్రం గంటల తరబడి ఆలస్యమైంది. అనంతరం సోమవారం సాయంత్రం అంతర్జాతీయ కార్బన్ మార్కెట్‌కు కొత్త యుఎస్ ప్రమాణాలను ప్రభుత్వాలు ఆమోదించాయి. అంతర్జాతీయ కార్బన్ మార్కెట్‌ను ఖరారు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకోవడం ఎన్నాళ్ళగానో ఆలస్యమవుతూ వచ్చింది. ఈ సదస్సులో దేశాలు దానికి అనుకూలంగా ఓటు వేశాయి. ఈ కార్బన్ మార్కెట్ ఏర్పాటు, దేశాలు తమ వాతావరణ లక్ష్యాలను ఎదుర్కొనే దిశగా ట్రేడ్ కార్బన్ క్రెడిట్ - అంటే కర్బన ఉద్గారాలకు సంబంధించి ధృవీకరించిన తగ్గింపు - లను ఇవ్వడానికి కీలకమైన చర్యగా పరిగణిస్తున్నారు.

పారిస్ ఒప్పందంలో ఆర్టికల్ 6గా పిలిచే సెక్షన్ ద్వారా ఈ మార్కెట్ రూపొందింది. దేశాలు కర్బన ఉద్గారాలను తమలో తాము ఎలా ట్రేడ్ చేసుకోగలవో ఈ ఆర్టికల్ వివరిస్తుంది.

పారదర్శకత, సమగ్రతపై మరింతగా దృష్టి కేంద్రీకరించడం ద్వారా మరింత పరిపక్వతతో కూడిన కార్బన్ మార్కెట్‌ను అందించడమే కాకుండా తన వాతావరణ నిధుల ఆకాంక్షలను మరింత ఉత్తేజితపరిచేందుకు భారత్‌కు ఒక అవకాశం దొరికింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, సౌదీ అరేబియా, టర్కీలతో సహా జి-20 దేశాల్లో పలు దేశాలు వాతావరణ కార్యాచరణను గణనీయంగా పెంచాల్సిన అవసరం వుందని క్లైమేట్ అకౌంటబిలిటీ మాట్రిక్స్ (సిఎఎం) పేర్కొంది. ఈ సదస్సులో దీన్ని ప్రారంభించారు.

వాతావరణ అంశాల్లో దేశాల పనితీరును విశ్లేషించేందుకు ప్రపంచ వర్ధమాన దేశాల నుండి వచ్చిన తొలి అంచనా సాధనమే ఈ సిఎఎం.

ఇదిలావుండగా, శిలాజ ఇంధనాలను, వాటిని ఉపయోగించుకునేందుకు దేశాలకు గల హక్కును ఈ సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న అజర్‌బైజాన్ సమర్థించింది. అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియెవ్ మాట్లాడుతూ, శిలాజ ఇంధనాలను వాడుతున్నందుకు అజర్‌బైజాన్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని, బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారని, ప్రకృతి వనరులను వాడుకునే ఏ దేశం పట్ల ఇలా ఒక అభిప్రాయానికి రాకూడదని అన్నారు. ఇది దేవుడిచ్చిన బహుమతి అని ఆయన వ్యాఖ్యానించారు.

సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శిగా పుట్టా ఆంజనేయులు

జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- వీపనగండ్ల

సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా నూతన కార్యదర్శిగా పుట్టా ఆంజనేయులు ఎన్నికయ్యారు. వీపనగండ్ల మండల కేంద్రంలో జరిగిన జిల్లా మూడో మహాసభలో 19 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎండి.జబ్బార్, బాల్‌రెడ్డి, గోపి, లక్ష్మి రాజు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఎం.కృష్ణయ్య, మేకల ఆంజనేయులు, ఎండి మహబూబ్ పాషా, బాల్యానాయక్, జి.వెంకటయ్య, ఎస్.రాజు, బి.వెంకటేష్, ఆర్ఎన్.రమేష్, పరమేశ్వర చారి, ఆది వెంకట రాములుతోపాటు మొత్తం 19 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

బీజేపీని ఇంటికి పంపితేనే ఉపాధి

సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో మతతత్వ బీజేపీని ప్రజలు తిరస్కరించారని, అందుకే ఆ పార్టీ నాయకులు ఇండ్లలో దాక్కున్నారని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ అన్నారు. బీజేపీని గద్దె దింపి ఇంటికి పంపితేనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన చెప్పారు. ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీపీఎస్-సీ) అనాలోచిత నిర్ణయాలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. రివ్యూ ఆఫీసర్ (ఆర్ఓ), అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ (ఎఆర్ఒ), ప్రొవిన్షియల్ సివిల్ సర్వీస్ (పీసీఎస్) ప్రిలిమినరీ పరీక్షలను ఒకే రోజు నిర్వహించడాన్ని తప్పుబడుతూ ఉద్యోగార్థులు ఈ ఆందోళనలు చేపట్టారు. ఈ పరీక్షలన్నిటినీ వేరువేరు తేదీల్లో నిర్వహించాలని కోరారు. ఇదే డిమాండ్‌తో ఈ నెల 11న ప్రయాగ్‌రాజ్‌లోని యూపీపీఎస్‌సి ప్రధానకార్యాలయాన్నిముట్టిడించేందుకు యత్నించగా పోలీసులు కర్కశ దాడికి పాల్పడ్డారు. విద్యార్థులను, ఉద్యోగార్థులను లాఠీలతో చితకబాదారు. పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ అఖిలేష్ యాదవ్ సామాజిక మాధ్యమాల్లో ఒక ప్రకటన పోస్టు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయడం లేదని, పరీక్షల నిర్వహణలోనూ అనాలోచిత, ప్రణాళిక రహిత చర్యలతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ చేతకాని వైఖరి వల్ల విద్యార్థులు, ఉద్యోగార్థులు వీధులెక్కాల్సిన దౌర్భాగ్యస్థితి నెలకొందని అఖిలేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమార్కులపైనే బుల్డోజర్ నడుపుతున్నామని చెబుతున్న బిజెపి నాయకులు విద్యార్థులు, ఉద్యోగార్థుల జీవితాలతో ఆడుకుంటాన్నరని విమర్శించారు. విద్యార్థుల ఆగ్రహనికి భయపడి కాషాయ మూకలు ఇళ్లలో దాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. 'డబుల్ ఇంజిన్ సర్కార్ ఉద్యోగాలు కల్పించలేదు..కానీ విద్యార్థులపై లాఠీచార్జి చేయిస్తుంది..ఇది దుర్మార్గం' అని ఆయన అన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రిగా మార్కో రూబియో ?

వెస్ట్ పామ్ బీచ్, ఫ్లోరిడా : అమెరికా కొత్త విదేశాంగ మంత్రిగా సెనెటర్ మార్కో రూబియోను అధ్యక్షుడు ట్రంప్ నియమిస్తారని భావిస్తున్నారు. అదే గనుక జరిగితే ఈ పదవిని చేపట్టిన మొదటి లాటిన్ అమెరికన్ జాతీయుడవుతారు. విదేశాంగ మంత్రి ఎంపికకు సంబంధించి ట్రంప్ రూపొందించిన జాబితాలో రూబియోది చాలా దూకుడు మనస్తత్వం గల వ్యక్తే అనే చెప్పవచ్చు. చైనా, ఇరాన్, క్యూబాలతో సహా అమెరికా శత్రు దేశాలకు సంబంధించి బలమైన విదేశాంగ విధానం వుండాలంటూ గత కొన్ని సంవత్సరాలుగా రూబియో వాదిస్తూ వచ్చారు. అయితే గత అధ్యక్షులందరూ అమెరికాను ఖరీదైన, వ్యర్థమైన యుద్ధాల్లోకి నెడుతున్నారని, ఈ పరిస్థితుల్లో మరింత సంయమనంతో కూడిన విదేశాంగ విధానం వుండాలని ట్రంప్ చెబుతూ వచ్చారు. దీంతో ట్రంప్ అభిప్రాయాలకు అనుగుణంగా రూబియో గత కొంత కాలంగా తన వైఖరిని మెతకపరుచుకుంటూ వచ్చారు. అయితే చివరి వరకు ట్రంప్ ఇదే నిర్ణయాన్ని అమలు చేస్తారో లేదో సందేహమే. కాగా, ఈ వ్యాఖ్యలపై ట్రంప్, రూబియో ప్రతినిధులెవరూ స్పందించలేదు.

జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో విచారణ మరోమారు వాయిదా

విచారణ నుంచి తప్పుకున్న జస్టిస్ సంజయ్ కుమార్

న్యూఢిల్లీ : ఏపీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సంబంధించిన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దాఖలైన రెండు వేర్వేరు పిటిషన్లపై విచారణ మరోమారు వాయిదా పడింది. ఈ కేసు విచారణ నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకున్నారు. దీంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ ఖన్నా ఈ పిటిషన్‌ను విచారణ కోసం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వ ధర్మాసనానికి బదిలీ చేశారు. వైఎస్ జగన్ బెయిల్ రద్దు చేయాలని, అలాగే కేసు విచారణను హైదరాబాద్ నుంచి మరో చోటుకి మార్చాలని కోరుతూ టీడీపీకి చెందిన ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే ఈ పిటిషన్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినదని..వైఎస్ జగన్ తరపున సీనియర్ న్యాయవాది రంజిత్ కుమార్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. మారిన పరిస్థితుల్లో కౌంటర్ దాఖలుకు కొంత సమయం కావాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనాన్ని కోరారు. ఇదే క్రమంలో జస్టిస్ సంజయ్ కుమార్ 'నాట్ బిఫోర్ మీ' అని స్పందించడంతో కేసు విచారణ నుంచి ఆయన తప్పుకున్నారు. దీంతో ఈ రెండు పిటిషన్ల విచారణను మరో ధర్మాసనానికి బదిలీ చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు వచ్చే నెల డిసెంబర్ 2న విచారణకు పంపాలని రిజిస్ట్రీని సీజేఐ జస్టిస్ సంజయ్ ఖన్నా ఆదేశించారు.

యూఎస్‌లో ఇండియన్ ఐటీ కంపెనీలకు కష్టాలు

హెచ్‌1బీ వీసాపై ట్రంప్ ఆంక్షలు విధిస్తే జరిగేదిదే

ఎస్‌బీఐ రిపోర్టు

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి రెండో సారి బాధ్యతలు చేపట్టను న్నారు డోనాల్డ్ ట్రంప్. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్', 'అమెరికా ఫస్ట్' అనే నినాదాలతో ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన ఆయన.. వలసదారులపై కొంత కఠినంగానే వ్యవహరించొచ్చనే వార్తలు, వాదనలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, హెచ్‌1బీ వీసా విషయంలో ఆయన కటువుగానే వ్యవహరించొచ్చని తెలుస్తున్నది. హెచ్‌1బీ అనేది నాన్-ఇమిగ్రేంట్ వీసా. వృత్తిలో నైపుణ్యం కలిగిన ఇతర దేశాలవారిని అమెరికాలోని సంస్థలు హెచ్‌1బీ వీసా ద్వారా వారిని రప్పించుకొని తాత్కాలికంగా నియమిం చుకుంటాయి. ఈ హెచ్‌1బీ వీసాపై ట్రంప్ ఆంక్షలు విధించొచ్చనీ, వాటిని మరింత కఠినతరం చేయొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. అలా జరిగితే, యూఎస్‌లోని భారత ఐటీ సంస్థలు, ఉద్యోగులకు కష్టాలు తప్పవని ఎస్‌బీఐ తన నివేదికలో పేర్కొన్నది. "హెచ్‌1బీ వీసా ఆంక్షలు కార్మిక చలనశీలతను తగ్గిస్తుంది. యూఎస్‌లో పని చేస్తున్న భారత ఐటీ కంపెనీల నియామక సామర్థ్యాలను ఇది ప్రభా వితం చేస్తుంది. దీంతో యూఎస్‌లో స్థానికంగా ఉద్యోగాల కోసం భారత సంస్థలు అధిక వనరులను కేటాయించాల్సి ఉంటుంది. ఇది కంపెనీల లాభాలపై ప్రభావం చూపుతుంది" అని ఎస్‌బీఐ నివేదిక వివరించింది. వాస్తవానికి హెచ్‌1బీ ప్రోగ్రామ్‌ను డొనాల్డ్ ట్రంప్ ఆది నుంచీ వ్యతిరేకి స్తున్నారు.

ఇది ఆయన మొదటి దఫా పాలనలోనూ కనబడింది. ఈ విధానం అమెరికన్లను దెబ్బతీస్తుందని ఆయన వాదన. ఆయన తన గత పాలనలో వీసా తిరస్కరణలో తీవ్రంగా పెరిగాయి. హెచ్‌1బీ వీసా హోల్డర్లకు అధిక కనీస వేతనాన్ని విధించాలని తన గత పాలనలో ఆదేశాలు జారీ చేశారు. అయితే, కోర్టు మాత్రం ఆ చర్యను నిరోధించింది. ట్రంప్ మొదటి దఫా పాలనలో యూఎస్ జారీ చేసిన నాన్-ఇమిగ్రెంట్ వీసాల సంఖ్య ఏడాదికి దాదాపు పది లక్షల చొప్పున ఉన్నాయి. 2023లో అధిక సంఖ్యలో 14 లక్షల మంది భారతీయులు ఈ వీసాను పొందారు.

బీజేపీని నిలువరించి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలు చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-గార్ల

మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ మతోన్మాద విధానాలను అమలు చేస్తూ ప్రమాదకరంగా మారుతున్నదని, బీజేపీని నిలువరించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం-కవిత దంపతుల కుమారుడు లెనిన్-యామినిల వివాహం ఇటీవల జరిగింది. కాగా మంగళవారం నూతన దంపతులను ఆయన ఆశీర్వదించారు.

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మూడవ సారి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ రాజ్యాంగంలో రచించిన లౌకిక, ప్రజాస్వామ్య విధానాలకు తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ మతాన్ని ప్రజల్లో బలవంతంగా రుద్దుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావడమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తోందని విమర్శించారు. సీఎంలు చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్ స్వార్థ రాజకీయాల కోసం బీజేపీకి మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి.. ప్రజలకు మొండి చేయి చూపిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన, సామాజిక, ఆర్థిక సర్వేపై స్పష్టమైన వైఖరి వెల్లడించాలని చెప్పారు. కులగణన కోసం చేపట్టిన సర్వేలో వ్యక్తిగత వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీని నిలువరించేందుకు అభ్యుదయ వాదులు, సామాజిక శక్తులు, వామపక్ష పార్టీలు ఏకం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



మత ప్రదేశాలను దుర్వినియోగం చేస్తున్నారు

ప్రియాంకగాంధీపై ఈసీకి ఎల్‌డీఎఫ్ ఫిర్యాదు

తిరువనంతపురం : వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న యూడీఎఫ్ అభ్యర్థి, కాంగ్రెస్ నాయకులు ప్రియాంకగాంధీ వాద్రా ఎన్నికల ప్రచారానికి మత ప్రదేశాలను దుర్వినియోగం చేశారని ఎల్‌డీఎఫ్ ఆరోపించింది. ఈమేరకు ఈసీకి మంగళవారం ఎల్‌డీఎఫ్ వాయనాడ్ పార్లమెంటరీ కమిటీ ఫిర్యాదు చేసింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిందని కూడా ఫిర్యాదులో ఆరోపించింది. ఇందకు సంబందించిన వీడియోలు, ఫోటోలను కూడా ఫిర్యాదు జత చేసింది. ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 10న పళ్లిక్కున్ను చర్చ్‌ను సందర్శించింది. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేరళ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే టి సిద్దికి, వాయనాడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్‌డి అప్పచన్ తదితర నాయకులు కూడా పాల్గొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని 'నిస్సందేహంగా ఉల్లంఘించడం', మతపరమైన మనోభావాలను ఎన్నికల ప్రయోజనం కోసం ఉపయోగించుకోవడంగా ఎల్‌డీఎఫ్ తన ఫిర్యాదులో పేర్కొంది.

అమెరికా సుంకాల పెంపుపై భయాలు

ఆందోళనలో ఆసియన్ దేశాలు



హాంకాంగ్ : అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక ఆసియన్ దేశాల్లో ఆందోళనలు పెంచుతోంది. ఇతర దేశాల నుంచి వచ్చే దిగుమతులపై సుంకాలను పెంచుతామని ట్రంప్ ఎన్నికల ప్రచార వేళ ప్రకటించడంతో ఎగుమతి దేశాల్లో భయాలు నెలకొన్నాయి. మరోవైపు ఆగ్నేయాసియా దేశాల సంఘం సభ్యులతో ట్రంప్ మరింత సన్నిహితంగా ఉండటానికి తన రెండవ పదవీకాలాన్ని ఉపయోగించుకుంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికాకు ఆసియాన్ ఎగుమతులు బలమైన ఎదురుగాలిని ఎదుర్కొంటాయని సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్‌లో సీనియర్ ఫెలో అయిన ఓహ్ ఈయ్ సన్ పేర్కొన్నారు. ఇది నిజంగా ఆసియన్ దేశాలకు చేదు వార్తనే కానుందన్నారు. తమ దేశంలోనే ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలని ట్రంప్ డిమాండ్ చేసే అవకాశం ఉందన్నారు. అమెరికా మరిన్ని రక్షణాత్మక విధానాల్లో భాగంగా ఆసియన్ దేశాల ఎగుమతులు తగ్గొచ్చన్నారు. దిగుమతులపై అదనంగా 10 శాతం సుంకాల ప్రతిపాదన ఆసియన్ దేశాల ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై ప్రభావం చూపొచ్చని మలేషియా-చైనా ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు, చైనాలో మాజీ మలేషియా రాయబారి అబ్దుల్ మజిద్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.

గాజాకు సాయంపై సహాయ సంస్థల ఆందోళన

కొత్త సంవత్సరంలో వెస్ట్ బ్యాంక్‌ను ఆక్రమిస్తాం: ఇజ్రాయిల్ మంత్రి వ్యాఖ్యలు

దుబాయ్, గాజా. బీరుట్ : గత ఏడాదికి పైగా ఇజ్రాయిల్ దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న గాజాకు మరింతగా మానవతా సాయం అందించా లంటూ చేసిన విజ్ఞప్తులు, గడువులు అన్నీ విఫలమ య్యాయని, సరిగా సహాయం అందడం లేదని అంతర్జాతీయ సహాయక సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి.

13మాసాల దాడుల్లో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా మారాయని ఆ సంస్థలు మంగళవారం పేర్కొన్నాయి. గాజాకు మరింత ఆహారాన్ని, ఇతర సాయాన్ని అందించాలని గత నెల్లో బైడెన్ ప్రభుత్వం ఇజ్రాయిల్‌ను కోరింది. ఇందుకు 30రోజుల గడువును కూడా విధించింది. మంగళవారంతో ఆ గడువు ముగిసింది. ఈ ఆదేశాలను అమలు చేయక పోతే ఇజ్రాయిల్‌కు మిలటరీ మద్దతు తగ్గిపోతుందని అమెరికా హెచ్చరించింది. కాగా ఇజ్రాయిల్ ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకుంది. సమస్య త్వరలో పరిష్కారమవుతుందని ఆశిస్తున్నట్లు ఇజ్రాయిల్ కొత్త విదేశాంగ మంత్రి గిడెన్ సార్ వ్యాఖ్యానించారు.

2025లో వెస్ట్ బ్యాంక్ మాదే

కొత్త సంవత్సరంలో ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌ను ఇజ్రాయిల్‌లో కలిపేస్తామని ఆ దేశ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ వ్యాఖ్యానించారు. సోమవారం రియాద్‌లో అరబ్, ముస్లిం లీగ్ నేతలు సమావేశమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అయితే మంత్రి స్మోట్రిచ్ వ్యాఖ్యలను ఇజ్రాయిల్ ప్రభుత్వం ఇంకా సమర్ధించలేదు. అయితే నెతన్యాహు ప్రభుత్వ వైఖరి ఎలా వుండబోతోందో సూచనప్రాయంగా తెలి సింది. ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాల్లో వివాదా స్పదమైన ఆవాసాల విస్తరణ కార్యకలాపాలను మంత్రి పర్యవేక్షిస్తున్నారు. వెస్ట్ బ్యాంక్‌ను ఆక్రమించు కోవడానికి అవసరమైన చర్యలు, మౌలిక వసతులు చేపట్టాల్సిందిగా స్మోట్రిచ్ ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని కోరారు. వెస్ట్ బ్యాంక్‌పై తమ సార్వభౌమాధికారాన్ని ప్రకటించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని ఈ వ్యాఖ్యలను బట్టి స్పష్టమవుతోందని పాలస్తీనా అధ్యక్ష ప్రతినిధి నబిల్ అబూ రుడెన్ వ్యాఖ్యానించారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడిగా వున్న సమయంలో ఈ అంశాన్ని చర్చించామని, ఇప్పుడు కూడా దీనికి ముందు వాషింగ్టన్‌లో తమ మిత్రులతో చర్చించాల్సి వుందని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గిడెన్ సార్ వ్యాఖ్యానించారు.

బీరుట్, గాజాలపై కొనసాగుతున్న దాడులు

గాజాలో మంగళవారం ఉదయం నుండి నిరంతరంగా దాడులు కొనసాగుతునే వున్నాయి. జనంతో కిక్కిరిసిపోయిన డేర్ అల్ బాలాహ్ నగరంపై జరిగిన వైమానిక దాడిలో ఆరుగురు మరణించారు. దీంతో మొత్తంగా తెల్లవారు జాము నుండి జరిగిన దాడుల్లో మరణించిన వారి సంఖ్య 25కి పెరిగింది. మరోవైపు తూర్పు లెబనాన్‌లోని హెర్మల్ పట్టణంపై జరిగిన దాడిలో ఒకరు మరణించారు. హిజ్బుల్లాతో కాల్పుల విరమణ కుదుర్చుకునే ప్రసక్తే లేదని ఇజ్రాయిల్ కొత్త రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ తేల్చి చెప్పారు. ఇరాన్ అణు స్థావరాలపై దాడి చేస్తామంటూ హెచ్చరించారు. ఇదిలావుండగా, ఇజ్రాయిల్‌లోని కఫర్ యువల్ సెటిల్‌మెంట్‌పై హిజ్బుల్లా రాకెట్ దాడులకు పాల్పడింది.



భారతదేశం భవిష్యత్తు తరగతి గదుల్లోనే
రూపుదిద్దుకొంటుంది మేలు - కొఠారి

సంపాదకీయం

అమ్మాయిల చదువుకు ఆటంకాలెన్నో...

'మనలో సగం మందిని వెనక్కి నెట్టేసినపుడు మనమందరం విజయం సాధించలేము' అంటారు నోబుల్ పురస్కార గ్రహీత, పిల్లల హక్కుల కార్యకర్త మలాల యూసుఫ్‌జాయ్. అవనిలో సగం.. ఆకాశంలో సగం.. సమాజంలో సగం.. అంటూ గొప్పగా చెప్పుకుంటున్న అమ్మాయిలు విద్యా అవకాశాల్లో మాత్రం నేటికీ ఆమడదూరంలో ఉన్నారనేది లెక్కలు చెబుతున్న వాస్తవాలు. 'అమ్మాయి చదువు ఇంటికి వెలుగు' అనేది పాత నానుడి. అయితే 'అమ్మాయి చదువు సమాజానికి వెలుగు' అనేది నేటి అవసరం. కానీ ఈ అవసరాన్ని గుర్తించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. అందుకే కొందరు బాలికలు విద్య ఇంకా అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది.

సగం మంది అమ్మాయిలు ప్రాథమిక స్థాయిలోనే చదువుకు దూరమవుతున్నారని సర్వేలు చెబుతున్నాయి. 'బాల్య వివాహాలు, రోజురోజుకు పెరిగిపోతు న్న లైంగిక వేధింపులు, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవడంతో బాలికలు చదువులో వెనకబడు తున్నారు' అనే విషయాన్ని ఇటీవల నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్సీపీసీఆర్) మాజీ చైర్ పర్సన్, మెగసెసే అవార్డు గ్రహీత శాంతా సిన్హానొక్కి చెప్పారు. వారి బృందం కింది స్థాయి వరకు అధ్యయనం చేసి వెలికి తీసిన నిజాలివి.



చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే ఈ మధ్య కాలంలో తల్లిదండ్రుల ఆలోచనల్లో కొంత మార్పు వస్తోంది. అబ్బాయిలతో సమానంగా తమ ఆడపిల్లలనూ బాగా చదివించాలని కోరుకుంటు న్నారు. అయితే సమాజంలో, ప్రభుత్వ విధానాల్లో ఏమాత్రం పెద్దగా మార్పు రావడం లేదు. ఇదే అమ్మాయిల చదువుకు ప్రధాన సవాలుగా మారిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. మన ప్రభుత్వాలు అమ్మాయిల చదువుకు ఇవ్వాల్సినంత ప్రాధాన్యం ఇవ్వడం లేదు. నేటికీ 70 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడమే ఇందుకు నిదర్శనం. మరీ ముఖ్యంగా గ్రామీణ భారతంలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కొన్ని చోట్ల ఉన్నా వాటిని వినియోగించుకునేందుకు నీటి సౌకర్యం ఉండదు. దాంతో అవి మురికి కూపాలకు ఆనవాళ్లుగా మారిపోయాయి. దీని వల్ల యుక్త వయసుకు వచ్చిన అమ్మాయిలు పాఠశా లలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదని, మధ్యలోనే చదువు మానేస్తున్నారని పలు సర్వేల్లో బయటపడిన వాస్తవం.

'కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అంటూ అమ్మాయిలు పెండ్లి చేసుకునేందుకు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వాలు తెగ పోటీ పడుతున్నాయి. అమ్మాయిల పెండ్లికి చూపిస్తున్నంత ఆసక్తి చదువుకు మాత్రం చూపించడం లేదు' అంటూ శాంతాసిన్హా చేసిన విమర్శలో నిజం లేకపోలేదు. బాలికలను వంటింటికే పరిమితం చేయాలనే పురుషాధిక్య భావజాలాన్ని ప్రభుత్వాలే పనిగట్టుకొని మరీ ప్రచారం చేస్తున్నాయి. అందుకే విద్యా అవకాశాలు మెరుగుపరిచేందుకు నిధులు కేటాయించడం లేదు. పాఠశాలల్లో, హాస్టళ్లలో అమ్మాయిలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టడం లేదు.

ఇక కేంద్రం జాతీయ విద్యా విధానం ప్రవేశపెట్టింది. కానీ దానికి అవసరమైన నిధులు మాత్రం కేటాయించలేదు. ఈ విధానంలో తీసుకొచ్చిన అత్యాధునిక మార్పులను అందుకోలేక పేదలకు విద్య మరింత ఆర్థిక భారం కాబోతోంది. ఈ భారానికి ముందుగా బలయ్యేది బాలికలే.


ఏది ఏమైనా మహిళలకు సాధికారత కల్పించేందుకు అత్యంత ముఖ్యమైన సాధనాల్లో విద్య ఒకటి. మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడానికి బాలికా విద్య చాలా కీలకం. అమ్మాయిల చదువు వారి జీవితాలను, కుటుంబాలనే కాదు సమాజాన్ని కూడా సమర్థవంతంగా మార్చగలదు. ఆర్థిక అవకాశాలను మెరుగుపరుస్తుంది. వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. జీవితంలో సొంత నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తుంది. అందుకే ప్రతి ఆడపిల్లకు నాణ్యమైన విద్య అందించేలా చూడడం చాలా అవసరం. ఇవన్నీ అందరూ ఒప్పుకునే నిజాలే. కానీ వీటిని సాధించడంలోనే అసలు సవాళ్లు ఎదురవుతున్నాయి. ప్రభుత్వాలు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నాయి.

ప్రతి అమ్మాయి అభివృద్ధి చెందడానికి, ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే సమాజాన్ని సృష్టించాల్సిన అవసరం మనందరిపై ఉంది. తమ బాధ్యతల నుండి తప్పుకుంటున్న ప్రభుత్వాలను నిలదీయాల్సిన అవశ్యకత నేటి పౌరసమాజంపై ఉంది. అమ్మాయిల అభివృద్ధికి ఆటంకంగా మారిన పాలకులను ప్రశ్నించాలి. వారి భవితకు బంగారు బాటలు పడాలంటే ప్రభుత్వాలు సన్నద్ధం కావాలి. స్వేచ్ఛగా పాఠశాలలకు వచ్చేలా ప్రోత్సహించాలి. బాలికా విద్యకు పెట్టుబడి పెట్టడం అనేది తమ నైతిక ఆవశ్యకతగా ముందు ప్రభుత్వాలు గుర్తించాలి. దీనికోసం నిబద్ధతతో కృషి చేయాలి. అప్పుడే బాలికా అభివృద్ధి సాధ్యమవుతుంది. తద్వారా సమాజం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుంది.

> **ప్రతి అమ్మాయి అభివృద్ధి చెందడానికి, ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే సమాజాన్ని సృష్టించాల్సిన అవసరం మనందరిపై ఉంది. తమ బాధ్యతల నుండి తప్పుకుంటున్న ప్రభుత్వాలను నిలదీయాల్సిన అవశ్యకత నేటి పౌరసమాజంపై ఉంది. అమ్మాయిల అభివృద్ధికి ఆటంకంగా మారిన పాలకులను ప్రశ్నించాలి. వారి భవితకు బంగారు బాటలు పడాలంటే ప్రభుత్వాలు సన్నద్ధం కావాలి. స్వేచ్ఛగా పాఠశాలలకు వచ్చేలా ప్రోత్సహించాలి. బాలికా విద్యకు పెట్టుబడి పెట్టడం అనేది తమ నైతిక ఆవశ్యకతగా ముందు ప్రభుత్వాలు గుర్తించాలి.**

ధిక్కార స్వరం

ఒక కన్ను అన్యాయాన్ని చూసి సహించలేక నిప్పులు కురిపిస్తుంది, ఇంకొక కన్ను ప్రజల సంవేదనలను జీర్ణించుకోలేక కన్నీరు కారుస్తుంది. ఈ రెండు పార్శ్వాలు ఒకే వ్యక్తి లో ఉండటం బహు అరుదు. అటువంటి అరుదైన వ్యక్తి కాళోజీ. బడి పలుకుల భాష కాదు. పలుకుబడుల భాష కావాలని తెలంగాణ యాసలో కవిత్వాన్ని, కథలను రాసిన కవి. ఒకే



ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అయితే నేను వలకబోసిన పీపాల సిరా ఏ ఒక్క మెదడును కదిలించినట్లు లేదని కాళోజీ వాపోతాడు. రాసింది దాచుకోవడం చేతకానికవి. కవిత్వం తన్నుకొస్తుంటే దొరికిన సిగరెట్ పెట్టె చించి దాని వెనుక ఉన్న తెల్ల అట్ట మీద కవిత్వం రాసేవాడు అలా రాసి పోగొట్టుకున్న కవితలు అనేకం. కాళోజీ అంటే ఓ నిర్భీతికి ప్రతీక, ఓ ధిక్కార స్వరం, ఓ చెమ్మగిల్లిన కన్ను, ఓ ప్రవక్త, ఓ ప్రజాకవి. ఒక్క మాటలో చెప్పాలంటే ఓ నిఖార్సయిన తెలంగాణ బిడ్డ. ఆర్ద్ర మనసుతో, జాలువారే కన్నీటితో ఆర్తుల పక్షాన నిలిచిన దయామూర్తి కాళోజీ. అన్యాయం ఏ రూపంలో ఉన్నా ప్రతిఘటించడం శత్రువు ఎంత బలవంతుడైనా ఎదుర్కోవటం ఆయన కవిత్వంలోని ప్రత్యేకతలు. సందర్భాను సారంగా వ్యంగ్యంగా, సున్నితంగా కవిత్వాన్ని చెప్పగలడు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆయన ఉపన్యాసాలు, మాటలు, అన్నీ కవితామయమే. నైజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన అసలు సిసలు తెలంగాణ పోరాటవాది. ఆయన కవిత్వమే కాదు, కథల ద్వారా కూడా తన పోరాట పటిమను చూపిన సాహితీ వేత్త. ఆయనను స్మరించుకోవడం అంటే ఆయన వ్యక్తిత్వాన్ని ఆయన వదిలిన వెళ్లిన విలువలని గౌరవించడం అంతకుమించి ఆచరించడం. అలా ఆచరించ గలిగినప్పుడే కాళోజీకి నిజమైన నివాళి.

(నేడు కాళోజి వర్ధంతి)

- అనంతోజు మోహన్‌కృష్ణ,
8897765417

కాశ్మీరు అసెంబ్లీలో బీజేపీ అరాచకం



ఎం కోటేశ్వరరావు
8331013288

చట్టసభల్లో ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఎలా ప్రవర్తించాలో బోధలు చేసే బీజేపీ తన దాకా వచ్చే సరికి ఎదుటి వారికే చెప్పేటందుకే నీతులు ఉన్నాయి అన్నట్లు వ్యవహరిస్తున్నది. తాజాగా జమ్మూ-కాశ్మీరు కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీలో, అంతకు ముందు అది ప్రతిపక్షంగా ఉన్న చోట్ల తన సుభాషితాలను తానే తుంగలో తొక్కి వ్యవహరించింది. పార్లమెంటు రద్దు చేసిన ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ లను పునరుద్దరించాలని కోరుతూ తాజాగా 2024 నవంబరు ఆరవ తేదీన కాశ్మీరు అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అప్పటి నుంచి బీజేపీ సభ్యులు దాన్ని వ్యతిరేకిస్తూ సభలో అరాచకానికి దిగటంతో మార్షల్స్‌ను దించి గెంటివేయించాల్సి వచ్చింది. ఆ తీర్మానం చట్టవిరుద్ధం, దేశానికే వ్యతిరేకం, కాశ్మీరుకు వ్యతిరేకంగా కుట్ర అంటూ బీజేపీ గుండెలు బాదుకుంటున్నది. దీనిలో ప్రధాని నరేంద్రమోడీ కూడా భాగస్వామి అయ్యారు. కాశ్మీరులో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టారంటూ రెచ్చగొట్టారు. భారత రాజ్యాంగం తప్ప అంబేద్కర్ పేరుతో ఎలాంటి రాజ్యాంగం లేదు. ఈ సందర్భంగా ముందుకు వచ్చిన కొన్ని వాదనలు, వాటి బండారాన్ని చూద్దాం.

"ఆర్టికల్ 370ని పునరుద్దరించాలని అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించటం చట్టవిరుద్ధం" అయితే పార్లమెంటులో దాన్ని రద్దు చేయటం కూడా అంతే కదా ! ఒక రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక హోదాను రద్దు చేసే ముందు ఆ రాష్ట్ర అసెంబ్లీని సంప్రదించాల్సి ఉంది. ఆ రాజ్యాంగ ప్రక్రియను తుంగలో తొక్కి ఏకపక్షంగా పార్లమెంటులో రద్దు చేసినపుడు బీజేపీ పెద్దలకు అంబేద్కర్ గుర్తుకు రాలేదు. సదరు ఆర్టికల్ రద్దును వ్యతిరేకిస్తూ దాఖలైన 23 పిటీషన్లను విచారించిన సుప్రీంకోర్టు రద్దు చట్టబద్దమే అని చెప్పింది కదా అని ఎవరైనా అనవచ్చు. పార్లమెంటుకు ఉన్న అధికారాల మేరకు అది తీసుకున్న నిర్ణయం రాజ్యాంగబద్దమే అని కోర్టు చెప్పింది. పార్లమెంటు మాదిరే కాశ్మీరు అసెంబ్లీకి కూడా అధికారాలు ఉన్నాయా లేవా? ఉన్నవి గనుకనే ఆ మేరకు మెజారిటీగా ఉన్న సభ్యులు రద్దుచేసిన దాన్ని పునరుద్దరించాలని ఒక తీర్మానాన్ని ఆమోదించారు. పునరుద్ధరణ అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని కోరారు తప్ప అదేమీ అమల్లోకి రాలేదు, రద్దు చేసిన పార్లమెంటే దాన్ని పునరుద్దరించాల్సి ఉంటుంది. అసలు తీర్మానం చేయటమే చట్టవిరుద్ధం అని బీజేపీ చెబితే సరిపోతుందా? ఆ పార్టీ నందంటే నందంటే నంది పందంటే పంది అవుతుందా? కావాలంటే ఆ తీర్మానాన్ని సవాలు చేస్తూ ఆ పార్టీ కూడా కోర్టును ఆశ్రయించవచ్చు. అప్పుడు కోర్టేమి చెబుతుందో దేశానికి కూడా తెలుస్తుంది. ఆ పని చేయకుండా అసెంబ్లీలో అరాచకానికి పాల్పడటం ఏమిటీ? ప్రజాస్వామిక వ్యవస్థలో ఉన్నామా మూకస్వామ్యంలోనా?

తమకు అధికారమిస్తే ఆర్టికల్ 370 రద్దు చేస్తామని బీజేపీ తన ఎన్నికల ప్రణాళికలో పెట్టింది. అలాగే తమకు అధికారమిస్తే రద్దు చేసిన సదరు ఆర్టికల్ పునరుద్దరణకు కృషి చేస్తామని కాశ్మీరులో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, సీపీఐ(ఎం) భాగస్వాములుగా ఉన్న కూటమి కూడా ఎన్నికల్లో వాగ్దానం చేసింది. ఆ మేరకు అధికారానికి వచ్చిన తరువాత దాన్ని తీర్మాన రూపంలో నెరవేర్చింది. అధికారం రాకపోయినా రాష్ట్రంలో తమదే పెద్ద పార్టీ అని రాష్ట్ర బీజేపీ నేతలు చెట్టుకింద ప్లీడర్లలా వాదిస్తున్నారు. పెద్ద పార్టీ తప్ప దానికి వచ్చింది నాలుగోవంతు ఓట్లే అన్నది గమనించాలి. లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ, దాని మిత్రపక్షాలకు సీట్లు ఎక్కువ వచ్చాయి తప్ప ఓట్లు రాలేదు. దాన్ని వ్యతిరేకించే పార్టీలకే ఎక్కువ ఓట్లు వచ్చాయి. అలాంటపుడు ఆర్టికల్ 370ని రద్దు చేయకూడదు కదా, ఎందుకు చేసినట్లు? 2019 లోక్‌సభ ఎన్నికలలో ఎన్డీయే కూటమికి వచ్చిన ఓట్లు 45.3శాతం కాగా, 2024 ఎన్నికల్లో



42.53శాతానికి పడిపోయాయి. ఇదే సమయంలో యుపిఏ లేదా ఇండియా కూటమి ఓట్లు 27.5 నుంచి 40.56శాతానికి పెరిగాయి. అన్నింటికంటే కాశ్మీరులో బీజేపీ ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ ఓటర్ల ముందుకు వెళితే ఇండియా కూటమి మద్దతు కోరాయి. బీజేపీకి వచ్చిన ఓట్లు కేవలం 25.63 శాతమే, ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకించే పార్టీలకే మిగిలిన ఓట్లన్నీ వచ్చాయి. బీజేపీ చెప్పే అధిక ఓట్లు నేషనల్ కాన్ఫరెన్సుకు వచ్చిన ఓట్లతో పోల్చుకొని మాత్రమే. ఇండియా కూటమికి 36శాతం ఓట్లు వచ్చాయి.

ఆర్టికల్ 370ని పునరుద్దరించాలన్న తీర్మానం పెద్ద కుట్ర అంటున్నారు. ఆ తీర్మానం బహిరంగం, టీవీ చిత్రీకరణ మధ్య అసెంబ్లీ ఆమోదించింది, కుట్ర ఎలా అవుతుంది? మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నరేంద్రమోడీ చెప్పినట్లు కాశ్మీరు మీద కుట్ర అయితే అది బహిరంగ కుట్ర. కావాలంటే కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వం మీద నిరభ్యంతరంగా చర్య తీసుకోవచ్చు, ఒట్టి మాటలెందుకు? తాను అధికారంలో ఉన్నంత వరకు కాశ్మీరులో కాంగ్రెస్ ఏమీ చేయలేదని, బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగమే నడుస్తుందని, ఏ శక్తీ ఆర్టికల్ 370ని తిరిగి తీసుకురాలేదని మోడీ చెప్పారు. చరిత్రను చూసినపుడు ఈ ఆర్టికల్‌ను అంబేద్కర్ వంటి వారు వ్యతిరేకిస్తే సమర్థించిన వారు అత్యధికులు ఉన్నారు. ఎవరికైనా తమ అభిప్రాయం వెల్లడించే హక్కు ఉంది. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడిగా అంబేద్కర్‌కు గౌరవం దక్కింది. అది రాజ్యాంగసభ ఉమ్మడి నిర్ణయం తప్ప వ్యక్తిగతం కాదు. ఆ మాటకు వస్తే అంబేద్కర్ వ్యతిరేకించిన అంశాలు అనేకం ఉన్నాయి. మనుస్మృతిని బహిరంగంగా తగులపెట్టారు. ఆయన జీవిత కాలంలోనే అమల్లోకి వచ్చిన రాజ్యాంగాన్ని, ఆర్టికల్ 370ని తగులబెట్టలేదే ! అంబేద్కర్‌ను పదే పదే ఉటంకించే బీజేపీ ఆయన మాదిరి మనుస్మృతిని తగులబెట్టటం సంగతి అలా ఉంచి కనీసం దాన్ని వ్యతిరేకిస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించగలదా ? అంబేద్కర్ బాటలో ఎందుకు నడవటం లేదు ? ఆయన నిరసించిన మనుస్మృతిని రాజ్యాంగంలో చేర్చలేదంటూ నిరసించిన ఆర్‌ఎస్‌ఎస్ గుంపులోని వారే బీజేపీ నేతలు. నరేంద్రమోడీ నిక్కర్లు వేసుకొని ఆర్‌ఎస్‌ఎస్ శాఖలకు హాజరైన సంగతి తెలిసిందే. సదరు సంస్థ మోడీ చెప్పిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని వ్యతిరేకించింది. జాతీయ పతాకాన్ని కూడా అది గుర్తించలేదు, గౌరవించలేదు. రాజ్యాంగ సభ 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఖరారుచేసింది. తరువాత నాలుగు రోజులకు నవంబరు 30న ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక ఆర్గనైజర్ సంపాదకీయంలో ఏమి రాసిందో తెలుసా! "కానీ మన రాజ్యాంగంలో పురాతన భారత్‌లో అద్వితీయమైన రాజ్యాంగ పరిణామం గురించిన ప్రస్తావన లేదు. మను చట్టాలు స్పార్టా లికర్‌గుస్ (గ్రీసు లాయర్, క్రీస్తు పూర్వం 730లో మరణించాడు) లేదా పర్షియా సోలోన్ (క్రీస్తు పూర్వం 630-560 మధ్య జీవించిన రాజనీతిజ్ఞుడు) కంటే ఎంతో ముందుగానే రాసినవి. మనుస్మృతిలో రాసిన చట్టాలు నేటికీ ప్రపంచ ప్రశంసలు పొందటం ఉద్వేగాన్ని కలిగిస్తున్నవి. కానీ మన రాజ్యాంగ పండితులకు మాత్రం వాటిలో ఏమీ కనిపించలేదు" అని రాసింది. అంతేనా గురు ఎంఎస్ గోల్వాల్కర్ రాసిన బంచ్ ఆఫ్ థాట్స్ అనే గ్రంథం ఆర్‌ఎస్‌ఎస్ వారికి ఒక పవిత్ర గ్రంథం. దానిలో రాజ్యాంగం హిందూ వ్యతిరేకమైనదని రాశారు. వివిధ దేశాల నుంచి అంశాలను తీసుకొని రాజ్యాంగాన్ని రూపొందించారు తప్ప దానిలో మనది అని చెప్పుకొనేందుకు ఏమీ లేదు అంటూ అంబేద్కర్‌ను అవమానించే విధంగా పేర్కొన్నారు. అలాంటి గోల్వాల్కర్ వారసులు ఇప్పుడు అంబేద్కర్ గురించి పొగడటం నిజంగా వంచన తప్ప మరొకటి కాదు. వారికి చిత్తశుద్ధి ఉంటే గోల్వాల్కర్ రచనలు తప్పని బహిరంగంగా ప్రకటించాలి.

కాశ్మీరు అసెంబ్లీలో ఆర్టికల్ 370 పునరుద్దరణ తీర్మానాన్ని వ్యతిరేకించి సభలో అరాచకాన్ని సృష్టించిన బీజేపీ మరోమారు ఆ అంశాన్ని చర్చకు తెచ్చింది. దాన్ని రద్దు చేసిన ఐదు సంవత్సరాల తరువాత ఎన్నికలు జరిపిన కేంద్ర ప్రభుత్వం(బీజేపీ) ఊహించినదానికి భిన్నంగా అక్కడ తీర్పు వచ్చింది. దాన్ని మింగాకక్కలేక బీజేపీ సభ్యులు ఐదు రోజుల పాటు సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. వాట్సాప్ యూనివర్సిటీ సమాచారం మీద ఆధారపడి వ్యవహరించకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా బీజేపీ సభ్యులను తూర్పారబట్టారు. తమ ఎజెండాను నిర్ణయించేది రాష్ట్ర పౌరులు తప్ప వాట్సాప్ యూనివర్సిటీ, ఫేస్‌బుక్ లేదా ఎక్స్ కాదన్నారు. భారత సమగ్రత, సార్వభౌమత్వాన్ని సవాలు చేసే విధంగా స్పీకర్ సమావేశాలను నిర్వహిస్తే తాము సమాంతరంగా సభ, ప్రభుత్వాన్ని కూడా నిర్వహిస్తామని బీజేపీ నేత సునీల్ శర్మ చెప్పారు. తమ సభ్యులను మార్షల్స్‌తో గెంటివేయించినందున వెలుపల సమాంతరంగా సమావేశం జరిపినట్లు చెప్పుకున్నారు. దీన్ని తేలికగా తీసుకోరాద న్నారు. అదంతా మీడియాలో ప్రచారం కోసం తప్ప మరొకటి కాదు.

పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకొనే ఎంపీలు ఆత్మశోధన చేసుకోవాలని ప్రధాని నరేంద్రమోడీ హితవు చెప్పారు. 2024 జనవరిలో తాత్కాలిక బడ్జెట్ సమావేశాల సందర్భంగా గత పది సంవత్సరాల్లో ప్రతిపక్షాలు అడ్డుకొనే ప్రవర్తనతో వ్యవహరించాయని, అదొక అలవాటుగా మారిందని ఆరోపించారు. ఇంకా చాలా సుభాషితాలు చెప్పారు. అధికారంలో ఉన్నపుడు ఒక మాట ప్రతిపక్షంలో ఉన్నపుడు మరొక మాట మాట్లాడటంలో బీజేపీ ఏ పార్టీకీ తీసిపోలేదు. దివంగత బీజేపీ నేత అరుణ్ జెట్లీ రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు 2011 జనవరిలో మాట్లాడుతూ "పార్లమెంటు పని చర్చలు నిర్వహించటం. అయితే అనేక సందర్భాలలో ప్రభుత్వం సమస్యలను పట్టించుకోదు అలాంటి సందర్భాలలో పార్లమెంటును అడ్డుకోవటం ప్రజాస్వామ్యానికి అనుకూలంగానే, కనుక పార్లమెంటులో అడ్డుకోవటం అప్రజాస్వామికం కాదు" అని సెలవిచ్చారు. ఇప్పుడు అదే బీజేపీ దానికి విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ప్రధాని సభకు రావాలని, కీలక అంశాలపై నోరు విప్పాలని కూడా పార్లమెంటులో ప్రతిపక్షాలు డిమాండ్ చేయాల్సి వస్తోంది. కాంగ్రెస్ నేత ఆనందశర్మ మాట్లాడుతూ ప్రతిపక్షంగా తమ విధి నిర్వహిస్తున్నాం తప్ప పార్లమెంటును అడ్డుకోవటం లేదని, ప్రధాని నరేంద్రమోడీ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పార్లమెంటు పరిశోధనా సంస్థ పీఆర్‌ఎస్ విశ్లేషించినదాని ప్రకారం 2009 నుంచి 2014వరకు యూపీఏ పాలనా కాలంలో నిర్దేశిత సమయంలో లోక్‌సభలో 61శాతం, రాజ్యసభలో 66శాతం సమయం ప్రతిపక్షం ఆటంకాలతో వృథా అయింది. ఆ సమయంలో బీజేపీ ప్రతిపక్షంగా ఉన్న సంగతి తెలిసిందే. తరువాత మోడీ తొలి ఏలుబడి 2014-19లో 16శాతం సమయం మాత్రమే ఆటంకాలతో వృథా అయింది.ఎవరు అడ్డగోలుగా వ్యవహరించారో, ఇతరులకు నీతులు ఎలా చెబుతున్నారో వంచనకు పాల్పడుతున్నారో ఈ అంకెలు వెల్లడిస్తున్నాయి.

> **కాశ్మీరు అసెంబ్లీలో ఆర్టికల్ 370 పునరుద్దరణ తీర్మానాన్ని వ్యతిరేకించి సభలో అరాచకాన్ని సృష్టించిన బీజేపీ మరోమారు ఆ అంశాన్ని చర్చకు తెచ్చింది. దాన్ని రద్దు చేసిన ఐదు సంవత్సరాల తరువాత ఎన్నికలు జరిపిన కేంద్ర ప్రభుత్వం(బీజేపీ) ఊహించినదానికి భిన్నంగా అక్కడ తీర్పు వచ్చింది. దాన్ని మింగాకక్కలేక బీజేపీ సభ్యులు ఐదు రోజుల పాటు సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. వాట్సాప్ యూనివర్సిటీ సమాచారం మీద ఆధారపడి వ్యవహరించకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా బీజేపీ సభ్యులను తూర్పారబట్టారు. తమ ఎజెండాను నిర్ణయించేది రాష్ట్ర పౌరులు తప్ప వాట్సాప్ యూనివర్సిటీ, ఫేస్‌బుక్ లేదా ఎక్స్ కాదన్నారు.**

> **పార్లమెంటు మాదిరే కాశ్మీరు అసెంబ్లీకి కూడా అధికారాలు ఉన్నాయా లేవా? ఉన్నవి గనుకనే ఆ మేరకు మెజారిటీగా ఉన్న సభ్యులు రద్దుచేసిన దాన్ని పునరుద్దరించాలని ఒక తీర్మానాన్ని ఆమోదించారు. పునరుద్దరణ అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని కోరారు తప్ప అదేమీ అమల్లోకి రాలేదు, రద్దు చేసిన పార్లమెంటే దాన్ని పునరుద్దరించాల్సి ఉంటుంది. అసలు తీర్మానం చేయటమే చట్టవిరుద్ధం అని బీజేపీ చెబితే సరిపోతుందా? ఆ పార్టీ నందంటే నందంటే నంది పందంటే పంది అవుతుందా? కావాలంటే ఆ తీర్మానాన్ని సవాలు చేస్తూ ఆ పార్టీ కూడా కోర్టును ఆశ్రయించవచ్చు. అప్పుడు కోర్టేమి చెబుతుందో దేశానికి కూడా తెలుస్తుంది.**

మతస్వేచ్ఛకు ప్రత్యక్ష భంగం



యం.ఎ.జబ్బార్
9177264832

నరేంద్ర మోడీ ప్రభుత్వం మొన్న ఆగస్టులో జరిగిన పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర వక్ఫ్ చట్టానికి సవరణలు చేస్తూ వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీసుకొచ్చింది. ప్రస్తుతం వక్ఫ్ బోర్డులో ఉన్న అవినీతిని, భూ మాఫియాను అరికట్టి పారదర్శకతను తీసుకురావడానికి ఈ సవరణలు తీసుకొస్తున్నామని కేంద్రం వాదిస్తున్నది. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి నేతలు ఈ సవరణ బిల్లు మత స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని, వక్ఫ్ ఆస్తుల రక్షణకు భంగం కలిగిస్తుందని, వక్ఫ్ బోర్డు స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తుందని తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్షాల విమర్శలకు తలొగ్గిన కేంద్రం ఈ సవరణ బిల్లును జాయింట్ పార్లమెంటు కమిటీకి పంపింది. దేశంలో మైనార్టీ తరగతుల ప్రజలు తమ విశ్వాసాలను, భాష, లిపి, సంస్కృతిని కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం ప్రత్యేకంగా రాయితీలను కల్పించింది. ముస్లిం ప్రజల్లో సంపన్నులు తమ సంపదలో కొంత భాగాన్ని వక్ఫ్ పేరిట అంకితం చేస్తారు. ముస్లింలకు ధార్మిక, విద్యాభివృద్ధి తదితర ప్రయోజనాలను అందించడానికి స్వాతంత్ర్యం కంటే పూర్వం నుంచి ఈ ఆస్తులను వక్ఫ్ చేయడం జరుగుతోంది. వక్ఫ్‌గా నమోదు కాబడిన ఆస్తుల అభివృద్ధి నిర్వహణ కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లిం ప్రజల భాగస్వామ్యంతో బోర్డును ఏర్పాటుచేసి నిర్వహించడమనేదే చట్టపరంగా ఇంత వరకూ జరిగిన వాస్తవం. బ్రిటీష్ హయాంలో వక్ఫ్ ఆస్తుల నిర్వహణను ముస్లిం పెద్దలు ప్రత్యేకంగా చూశారు.

స్వాతంత్ర్యానంతరం 1954లో ఒక సమగ్రమైన వక్ఫ్ చట్టాన్ని రూపొందించారు. దాని స్థానంలో 1995లో వక్ఫ్ ఆస్తులకు మరింత రక్షణ కల్పించే లక్ష్యంగా మరో చట్టం చేశారు. అయితే ఇప్పుడు ఈ చట్టానికి 119 సవరణలను ప్రతిపాదిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో చర్చకు పెట్టింది. అయితే ఈ సవరణల్లో అత్యధికం వక్ఫ్ ఆస్తుల రక్షణకు కాకుండా వాటి భక్షణకు ఉపయోగపడేలా ఉన్నాయి. ఆస్తుల స్వభావాన్ని పూర్తిగా మార్చివేయడంతో పాటు బోర్డు నిర్వహణను ప్రభుత్వం తన గుప్పెట్లో పెట్టుకోవడానికే ఈ సవరణలు చేసిందనే ఆందోళన ముస్లిం మైనార్టీలలో ఏర్పడింది. ఈ నవంబరులో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ఆమోదించాలని బీజేపీ సర్కార్ పావులు కదుపుతోంది. ఈ సవరణల ద్వారా వక్ఫ్ బై యూజర్ అన్న భావనను తొలగిస్తూ రిజిష్టర్ కాబడిన ఆస్తులను మాత్రమే వక్ఫ్ ఆస్తులుగా పరిగణిస్తామని ప్రతిపాదిస్తున్నారు. దీనివల్ల అనుభవం ద్వారా అనేక తరాలుగా ముస్లింలవిగా పరిగణింపబడుతున్న ఖబర స్తాన్‌లు, మసీదులు, దర్గాలన్నీ వివాదాల్లోకి పోయి ముస్లిం సమాజం చాలా నష్టపోతోంది. అనేక తరాల ఈ ఆస్తులకు డాక్యుమెంట్లు ఎవరి వద్దా ఉండవు. దీనిని ఉపయోగించుకుని హిందూత్వ మతోన్మాద శక్తులు వివాదాలు సృష్టించేందుకు ఈ బిల్లు ఉపయోగ పడుతుంది. ఒక్క బాబ్రీ మసీదు వివాదంతోనే దేశం తీవ్రంగా నష్టపోయింది, ఇప్పుడు ప్రతి రాష్ట్రంలో వందల బాబ్రీ మసీదు వంటి వివాదాలు సృష్టించడానికి ఈ సవరణలు ఉపయోగపడతాయి కూడా. ప్రస్తుత ప్రతిపాదిత సవరణలు వక్ఫ్ సంస్థలు చేస్తున్న సామాజిక కార్యక్రమాలన్నింటిపై ఆంక్షలు విధిస్తాయి. ఈ సవరణలు అమల్లోకి వస్తే అనేక వందల ఏండ్లుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు కూడా మరలా ప్రభుత్వం పరిశీలనకు వస్తాయి. ఈ ఆస్తులకు సంబంధించిన ఏ వివాదమైనా కలెక్టర్ నిర్ణయమే తుది నిర్ణయంగా ప్రతిపాదిత సవరణలు చెబుతున్నాయి. వక్ఫ్ సర్వే కమిషనర్ వ్యవస్థను,వక్ఫ్ ట్రిబ్యునల్స్‌ను అధిగమించే అధికారం కలెక్టర్లకు ఇవ్వబడుతుంది.



వక్ఫ్‌బోర్డుల ఏర్పాటులో, నిర్వహణలో కూడా రాజకీయ జోక్యానికి పూర్తిగా అవకాశం కల్పించి బోర్డులలో ముస్లిమేతరులు సభ్యులుగా ఉండాలని, అధికారులను కూడా ముస్లిమేతరులను నియమించేలా సవరణ చేయ బోతున్నారు.ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం దేశవ్యాప్తంగా మొత్తం వక్ఫ్ ఆస్తుల విలువ 1 లక్షా 20 వేల కోట్ల రూపాయలు. వక్ఫ్ ఆస్తులను సక్రమంగా నిర్వహిస్తే ఏడాదికి వేల కోట్ల ఆదాయం వచ్చే మాట నిజమే. ఇలా వచ్చిన ఆదాయం పేద ముస్లింల విద్యవైద్యం, సంక్షేమం కోసం ఎంతో ఉపయోగపడుతుంది. ప్రభుత్వాలకు కూడా కొంత భారం తగ్గుతుంది.కానీ వాస్తవ పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి.వక్ఫ్ గెజిట్‌లో ఉన్న ఆస్తులు పూర్తిగా వక్ఫ్ బోర్డుల ఆధీనంలో లేవు.

దేశవ్యాప్తంగా అనేక చోట్ల ప్రభుత్వాల ఆధీనంలోను,ప్రయివేటు వ్యకుల చేతుల్లోనూ ఉన్నాయి.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 70శాతం వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని నివేదిక ఉంది. వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసుకోకుండా దేశంలోనే రైల్వే,ఆర్మీ తర్వాత అత్యధిక ఆస్తులు కలిగిన సంస్థగా వక్ఫ్‌బోర్డు ఉందని కేంద్రం ప్రచారం చేస్తోంది. వక్ఫ్ ఆస్తులను కబ్జాలు చేసుకుంటుంది కేవలం ప్రయివేటు వ్యక్తులే కాదు, ప్రభుత్వాలు కూడా వేలాది ఏకరాలను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నాయి.అనేక రాష్ట్రాలలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు,పార్కులు వక్ఫ్ భూములలోనే నిర్మాణమయ్యాయి. వక్ఫ్ బోర్డు అధికారాలకు కత్తెర వేసే వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ సూత్రాలు,సమాఖ్యస్ఫూర్తిని ఉల్లంఘిస్తూ మత స్వేచ్ఛకు విరుద్ధంగా ఉన్నది. మహారాష్ట్ర,హరియాణా ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే కేంద్రం ఈ బిల్లును రూపొందించింది. ముస్లిమేతరులను వక్ఫ్ పాలకమండలిలో సభ్యులుగా చేర్చడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం.అయితే ఒక్క ముస్లింలపైనే గాకుండా క్రైస్తవులు, జైనులపై కూడా దాడులు చేయడం బీజేపీ లక్ష్యంగా ఉన్నది. రాజ్యాంగంలోని 30వ అధికరణే మైనారిటీలకు తమ ఆస్తులను నిర్వహించుకునేందుకు వీలు కల్పిస్తోంటే నేడు ఈ బిల్లు ఆ అధికరణకు వ్యతిరేకంగా రాజ్యాంగంలోని 14, 15, 35 మూడు అధికరణలను కూడా ఉల్లంఘిస్తోంది.దేశాన్ని విభజించడమే తప్ప సమైక్యం చేయడం ఈ బిల్లు ఉద్దేశంగా లేదు.కాబట్టి సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా బీజేపీ సభ్యులకు వక్ఫ్ భూములను అడ్డదారిలో కట్ట బెట్టాలని చేస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుందాం. దేశంలో లౌకిక విలువలకు పాతరేస్తున్న పాలకులను నిలదీయాలి.

> **వక్ఫ్ బై యూజర్ అన్న భావనను తొలగిస్తూ రిజిష్టర్ కాబడిన ఆస్తులను మాత్రమే వక్ఫ్ ఆస్తులుగా పరిగణిస్తామని ప్రతిపాదిస్తున్నారు. దీనివల్ల అనుభవం ద్వారా అనేక తరాలుగా ముస్లింలవిగా పరిగణింపబడుతున్న ఖబర స్తాన్‌లు, మసీదులు, దర్గాలన్నీ వివాదాల్లోకి పోయి ముస్లిం సమాజం చాలా నష్టపోతోంది. అనేక తరాల ఈ ఆస్తులకు డాక్యుమెంట్లు ఎవరి వద్దా ఉండవు. దీనిని ఉపయోగించుకుని హిందూత్వ మతోన్మాద శక్తులు వివాదాలు సృష్టించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుంది. ప్రస్తుత ప్రతిపాదిత సవరణలు వక్ఫ్ సంస్థలు చేస్తున్న సామాజిక కార్యక్రమాలన్నింటిపై ఆంక్షలు విధిస్తాయి. ఈ సవరణలు అమల్లోకి వస్తే అనేక వందల ఏండ్లుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు కూడా మరలా ప్రభుత్వం పరిశీలనకు వస్తాయి.**

గీత కార్మికుల ఉపాధికోసం చర్యలు చేపట్టాలి

కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



గీత కార్మికుల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన రాష్ట్ర ఆఫీసు బేరర్ల సమావేశాన్ని నిర్వహించారు.

ఆ సందర్భంగా రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వీరి ఉపాధి మెరుగుపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలనీ, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలనీ, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనంలో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి రూ.8 కోట్ల బడ్జెట్ కేటాయించిందనీ, భవన నిర్మాణం కూడా పూర్తయిందని తెలిపారు.

అందుకు సంబంధించి మిషనరీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కానీ..అది నిరుపయోగంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకు దాన్ని తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బొలగాని జయరాములు, చౌగాని సీతారాములు, ఎస్ రమేష్ గౌడ్, గాలి అంజయ్య, మడ్డి అంజిబాబు, బాల్నే వెంకట మల్లయ్య, బండ కింది అరుణ్, వి. వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

Pennar Industries Limited

PENNAR INDUSTRIES

Regd Off: 2-91/14/8/PIL/10&11, 7th Floor, whitefields, Kondapur, Serilingampally, K.V Ranga Reddy Dist, Hyderabad 500084, Telangana, India. Tel: +91 40 41923108;
Email: corporatecommunications@pennarindia.com; Website: www.pennarindia.com

Extract of Unaudited Consolidated Financial Results for the Quarter and Half year ended 30th September 2024

(Rs. in Lakhs)

Sl. No.	Particulars	Quarter ended 30-Sep-24	Half year ended 30-Sep-24	Quarter ended 30-Sep-23
1	Total income from operations	75,353	1,49,442	82,004
2	Net Profit / (Loss) after tax	2,687	5,327	2,236
3	Total Comprehensive Income (includes Net Profit and Other Comprehensive Income net of tax)	2,764	5,444	2,280
4	Paid up Equity Share Capital	6,747	6,747	6,747
5	Earnings Per Share (EPS) (of Rs. 5/- each) Basic and Diluted Earnings (Rs.) (not annualised)	1.99	3.95	1.67

a. The above Consolidated financial results are reviewed and recommended by the Audit Committee at their meeting held on November 11, 2024 and approved by the Board of Directors at their meeting held on November 12, 2024.

b. Key Standalone financial information is given below.

(Rs. in Lakhs)

Particulars	Quarter ended 30-Sep-24	Half year ended 30-Sep-24	Quarter ended 30-Sep-23
Income from operations	60,480	1,21,033	64,004
Profit before tax	3,042	5,536	1,754
Profit after tax	2,266	4,122	1,319

c. Previous period/year figures have been regrouped/reclassified wherever necessary ,to confirm to the current period/ year classification.

d. The above is an extract of the detailed format of quarterly financial results filed with stock exchange under regulation 33 of SEBI(Listing obligation and disclosure requirements) regulation 2015. The full format of the quarterly financial results is made available on the company's website viz www.pennarindia.com and website of BSE(www.bseindia.com) and NSE(www.nseindia.com).

Place : Hyderabad
Date : 12.11.2024

By order of the Board
Aditya N Rao
Vice-Chairman & Managing Director

MANOR ESTATES AND INDUSTRIES LIMITED

Regd.Office: S.No.321, Kallakal Village, Toopran Mandal, Medak Dist.,Telangana - 502336, India
CIN: L45400TG1992PLC014389 Phone: 8897642711 Email: meilmedak@gmail.com Website: www.meilmedak.in

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-09-2024 (Un-audited)	ముగిసిన త్రైమాసికం 30-06-2024 (Un-audited)	ముగిసిన త్రైమాసికం 30-09-2023 (Un-audited)	ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2024 (Un-audited)	ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2023 (Un-audited)	ముగిసిన సంవత్సరం 31-03-2024 (Audited)
ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	141.67	-	-	141.67	-	-
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	115.01	(15.74)	(14.90)	99.27	(25.86)	(55.95)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	115.01	(15.74)	(14.90)	99.27	(25.86)	(55.95)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	112.10	(15.74)	(14.90)	96.36	(25.86)	(55.95)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	112.10	(15.74)	(14.90)	96.36	(25.86)	(55.95)
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	823.50	823.50	823.50	823.50	823.50	823.50
రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా)	(1,105.97)	(1,105.97)	(1,050.02)	(1,105.97)	(1,050.02)	(1,105.97)
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
(ఎ) బేసిక్	1.36	(0.19)	(0.18)	1.17	(0.31)	(0.68)
(బి) డైల్యూటెడ్	1.36	(0.19)	(0.18)	1.17	(0.31)	(0.68)
డిబెంచర్ రిడెంప్షన్ రిజర్వు	-	-	-	-	-	-
డెట్ సర్వీస్ కవరేజీ రేషియో (రిఫర్ నోట్ డి)	-	-	-	-	-	-
ఇంట్రెస్ట్ సర్వీస్ కవరేజీ రేషియో (రిఫర్ నోట్ డి)	-	-	-	-	-	-

(1) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 12.11.2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. (2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేసిన ముగిసిన 6 నెలలకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. 6 నెలల ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్: www.bseindia.com నందు మరియు కంపెనీ వెబ్‌సైట్: www.meilmedak.in పై అందుబాటులో ఉంటాయి. (3) ఎల్ఓడిఆర్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 52(4)లో పేర్కొన్న ఇతర లైన్ ఐటంలకు, డిస్‌క్లోజర్లు స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియజేయబడినవి మరియు వాటిని స్టాక్ ఎక్ఛేంజీ (బాంబే స్టాక్ ఎక్ఛేంజ్) నందు మరియు దీని యుఆర్ఎల్ నందు యాక్సెస్ చేయవచ్చు. (4) కంపెనీ రియల్ ఎస్టేట్ & కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీను సింగిల్ బిజినెస్ సెగ్మెంట్‌లో నిర్వహిస్తున్నది.

ప్రదేశం: మెదక్
తేది: 12-11-2024

సం/-
రిషబ్ అగర్వాల్
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 06963740

KNR CONSTRUCTIONS LIMITED

KNRC

Regd. Office : KNR House , 3rd & 4th Floor, Plot No: 114, Phase-I, Kavuri Hills, Hyderabad - 500033. Ph: 040 -40268759 / 61/ 62, Fax: 040-40268760; website : knrcl.com; E-mail : investors@knrcl.com CIN: L74210TG1995PLC130199

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూపాయలు లక్షల్లో, షేర్ డాటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంII 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంII 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంII 30.09.2024 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంII 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	88,380.25	88,017.95	94,147.10	176,398.20	187,105.78	409,097.84	194,485.99	98,499.73	103,845.28	292,985.72	201,946.82	442,948.64
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	43,714.93	18,506.15	13,442.78	62,221.08	28,139.09	68,933.43	69,020.98	23,230.20	17,711.17	92,251.18	34,369.12	92,994.13
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	42,213.72	18,506.15	13,442.78	60,719.87	28,139.09	68,933.43	67,519.77	23,230.20	17,711.17	90,749.97	34,369.12	92,994.13
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	33,439.88	13,389.26	9,986.03	46,829.14	21,011.90	49,383.12	58,506.08	17,765.89	14,254.42	76,271.97	27,042.58	73,377.77
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	33,451.10	13,407.97	10,002.36	46,859.07	21,040.82	49,841.48	58,013.76	16,616.68	14,290.92	74,630.44	27,628.21	75,687.67
6	ఈక్విటీ వాటా మూలధనం	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70
7	ఇతర ఈక్విటీ			316,941.21						348,940.06			
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)												
	1. బేసిక్: (రూ.)	11.89*	4.76*	3.55*	16.65*	7.47*	17.56	15.70*	6.14*	5.24*	21.83*	10.12*	27.64
	2. డైల్యూటెడ్: (రూ.)	11.89*	4.76*	3.55*	16.65*	7.47*	17.56	15.70*	6.14*	5.24*	21.83*	10.12*	27.64

*వార్షికం కానిది.

గమనికలు:

1) పై పేర్కొన్న స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 12 నవంబర్, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

2) గత సంవత్సరం / కాలవ్యవధి కొరకు అంకెలు ప్రస్తుత కాలవ్యవధి యొక్క అంకెలకు నిర్ధారణకు రీగ్రూప్/ రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.

3) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా బిఎస్ఇ లిమిటెడ్: (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్:(www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.knrcl.com పై అందుబాటులో ఉంటాయి.

For KNR Constructions Ltd.,
సం/-
కె. నరసింహా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00382412

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-11-2024

ANJANI PORTLAND CEMENT LIMITED

ANJANI CEMENT

CIN:L26942TG1983PLC157712 Website Address :www.anjanicement.com
Regd. Office: #6-3-553, Unit No. E3 & E4, 4th Floor,Quena Square Off: Taj Deccan Road, Erramanzil, Hyderabad, Telangana 500082
Tel no: +91-40-23353096

Extract of Unaudited Consolidated and Standalone Financial Results for the Quarter and Half year ended 30th September, 2024

(Rs. in Lakhs except for EPS)

S. No	Particulars	Consolidated: Quarter Ended 30-09-2024 Un-Audited	Quarter Ended 30-09-2023 Un-Audited	Half Year Ended 30-09-2024 Un-Audited	Half Year Ended 30-09-2023 Un-Audited	Year Ended 31-03-2024 Audited	Standalone: Quarter Ended 30-09-2024 Un-Audited	Quarter Ended 30-09-2023 Un-Audited	Half Year Ended 30-09-2024 Un-Audited	Half Year Ended 30-09-2023 Un-Audited	Year Ended 31-03-2024 Audited
1	Total income from operations	7,007	14,349	18,585	29,904	62,390	6,755	10,105	16,458	21,171	45,942
2	Net Profit / (Loss) for the period (before tax, Exceptional and/or /Extraordinary items)	(2,824)	(1,689)	(4,955)	(3,199)	(5,038)	(1,555)	(701)	(2,617)	(981)	(1,851)
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(2,824)	(1,689)	(4,955)	(3,199)	(5,038)	(1,555)	(701)	(2,617)	(981)	(1,851)
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(2,838)	(1,529)	(4,746)	(2,883)	(3,932)	(1,501)	(642)	(2,507)	(884)	(1,171)
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(2,835)	(1,518)	(4,736)	(2,905)	(3,953)	(1,498)	(635)	(2,501)	(899)	(1,191)
6	Equity Share Capital	2,937	2,937	2,937	2,937	2,937	2,937	2,937	2,937	2,937	2,937
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year					26,507					38,177
8	Earnings Per Share (of Rs.10/- each) (not annualized) Basic Diluted	(9.62)	(5.21)	(16.09)	(9.79)	(13.30)	(5.11)	(2.54)	(8.53)	(3.50)	(3.99)

Notes:

1. The above is an extract of the detailed format of Statement of Unaudited Consolidated and Standalone Quarterly Financial Results filed with the Stocke Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations 2015. The full format of the Quarterly Results are available on the Company's websites viz. www.anjanicement.com and on the webiste of BSE (www.bseindia.com) and NSE (www.nseindia.com).

For and on behalf of the Board of Directors of
Anjani Portland Cement Limited

Place : Chennai
Date : 12-11-2024

V. Valliammai
Chairperson
DIN: 01197421

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, ఎన్‌పిఎ మేనేజ్‌మెంట్ గ్రూప్, నెం.5-9-89/1& 2, 2వ అంతస్తు, చాపెల్ రోడ్డు బ్రాంచ్, హైదరాబాద్-500001.

విక్రయ ప్రకటన

CIN No: L65190MH2004GOI148838

స్థిరాస్తుల విక్రయం కోసం బహిరంగ ప్రకటన

అనుబంధం-4ఎ (రూల్ 9(1)లోని నిబంధన చూడగలరు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2022 మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) ప్రకారం ఇ-వేలం ద్వారా నిర్వహించనున్న స్థిరాస్తుల విక్రయం కోసం ప్రకటన. ఇందుమూలంగా ప్రకటన ద్వారా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు హామీదారుడు/లకు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టు పెట్టబడింది/ఛార్జ్ చేయబడింది మరియు సదరు ఆస్తిని ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటార్ రూపంలో "ఎక్కడ ఉన్నది అదే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఎక్కడైతే ఉన్నదో అదే" విధానం ప్రకారం విక్రయించబడును మరియు తేది.15 జులై, 2011నాటి డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్, గవర్నమెంట్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క ఆదేశాలలో నిర్దేశించిన కొనుగోలుదారుడు నియమాలకు లోబడిఉండాలని సూచించడమైనది. గవర్నమెంట్ ఆఫ్ మహారాష్ట్ర వారు జారీచేసిన మరియు బిడ్ బోర్డుపై ప్రదర్శించబడిన ఆదేశాల మేరకు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (రుణగ్రహీత) మరియు భండార థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (తనఖాపెట్టినవారు మరియు హామీదారులు) నుంచి బకాయిఉన్న మొత్తం 1,37,63,66,857/- (రూపాయలు ఒక వంద ముప్పై ఏడు కోట్ల అరవై మూడు లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల యాభై ఏడు మాత్రమే) రాబట్టుకునేందు కోసం (డిఐసి) వారు జారీచేసిన ఆదేశాల ప్రకారం 29 నవంబర్, 2024న ఇ-వేలం నిర్వహించి విక్రయించబడును. రిజర్వ్ ధర మరియు ధరావత్తు దిగువ చూపబడినవి:

స్థిరాస్తుల యొక్క వివరాలు:

ఆస్తికి సంబంధించి వ్యవసాయేతర స్థలం యొక్క మొత్తం విస్తీర్ణం 601.81 ఎకరాలు, భిన్నమైన జిపిటి నెంబర్లు అనగా **480, 493, 483, 235, 165, 262, 359, 330, 331, 338, 360, 357, 355, 358, 329, 356, 353, 174, 220, 201, 484, 485, 175, 489, 294, 261, 290, 179, 284, 339/3A, 486, 496, 339/2, 295, 339/1, 349, 350, 367, 248,247, 246, 154, 196, 470, 176, 431, 159/1, 221, 177, 218, 472,159/2, 427, 166, 178, 286, 275, 250, 139, 466, 428, 68, 429, 192,79, 848, 217, 81, 212, 833, 254, 374, 141, 696, 471, 424, 444,441, 865, 289, 219, 151, 152, 324/2, 819, 67, 864/1, 343, 886,887, 169, 728, 807, 932, 820, 167, 168, 1140, 198, 223, 155,222, 938, 937/2, 888, 273, 336, 936, 769, 380, 474, 464, 463,499, 500, 509, 730, 835, 767, 314, 768, 834, 731, 158, 264, 265,150, 708, 710, 712, 278, 312, 711, 554, 488, 325, 274, 161, 447,231, 232, 318, 324/1, 162/2, 282, 200, 864/2, 467, 253, 348/2,293, 307, 771, 215, 869, 337, 224, 252, 157, 288, 912, 918, 194,354, 301, 937/1, 818, 917, 916, 369, 364, 524, 513, 889, 305,302, 363, 911, 523, 481, 923, 816, 817, 928, 147, 927, 148, 146,128, 884, 180, 796, 230, 860, 941, 446, 425/1, 370, 368, 439,440, 140, 442, 126, 285, 844, 837, 883, 946, 915, 906, 914, 921,945, 856, 236, 569, 403, 570, 233, 571, 770, 188, 545, 944, 772,487, 213, 266, 185, 202, 910, 920, 171, 187, 341, 186, 1135,328, 836, 208, 260, 237, 214, 342, 839, 1134, 528, 546, 855,909, 564, 561, 209, 204, 547, 206, 351, 203, 272, 473, 210, 476,240, 170, 1012, 296, 525, 520, 885/5, 234, 527, 521, 326 & 406, 205, 805, 942, 806, 727, 386, 172, 531, 926, 939, 907, 935, 181,132, 1141, 283, 256, 241, 943, 239, 195, 207, 242, 244, 243,255, 163, 940, 809, 891, 877, 517, 392, 422 & 391, 934/1, 411,867, 866, 407, 426, 408, 737, 925, 924, 1143, 259, 258, 267,269, 433/2, 868, 713, 709/1, 271, 822, 824, 162, 304, 443, 211,238, 193, 268, 895, 913, 919, 908, 861, 794, 803 804, 825, 815,797, 922/1, 270, 449, 451, 216, 738, 845, 700, 701, 812, 823,885/4, 404, 402, 879, 840, 882, 1138, 829, 857 and 881,** రోహన్నా పరిధి, మోహాడి తాలూకా, భండారా జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం, రెండింటిని కలుపుకొని భవనాలు మరియు నిర్మాణాలతో కలుపుకొని ప్లాంట్ అండ్ మెషినరీతో పాటుగా భూమికి అటాచ్ చేయబడిన వాటిని కలుపుకొని పేర్కొనబడినవి.

రిజర్వ్ ధర (రూ.లక్షల్లో) : 3792.00 ధరావత్తు (రూ.లక్షల్లో): 379.20

ఇ-వేలం ద్వారా విక్రయానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనల కోసం డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్, గవర్నమెంట్ ఆఫ్ మహారాష్ట్ర వారి 15 జులై, 2011ను చూడండి. ఇతర వివరాల కోసం ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.idbibank.in వద్ద సందర్శించి బిడ్ డాక్యుమెంట్‌ను పొందగలరు మరియు సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: http://www.bankeauctions.com వద్ద పొందవచ్చును. సందేహాల నివృత్తి కోసం మరియు ఔత్సాహిక పార్టీలు శ్రీ.అరుణ్ కుమార్ పి (సంప్రదించాల్సిన నెంబర్ 040-67694152) వద్ద సందర్శించగలరు. ఇ-మెయిల్: arunkumar.p@idbi.co.in మరియు శ్రీమతి దివ్య రావత్ (సంప్రదించాల్సిన నెంబర్: 040-67694262), (ఇ-మెయిల్:divya.rawat@idbi.co.in. ఇ-వేలానికి సంబంధించి మద్దతుకోసం దయచేసి శ్రీ పి.ధరణి కృష్ణ వారిని (సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) (సంప్రదించాల్సిన నెంబర్: 9948182222) వద్ద సంప్రదించగలరు. ఇ-మెయిల్: Andhra@c1india.com

ప్రదేశం: హైదరాబాద్, తేది: 12 నవంబర్, 2024

సం/- అధీకృత అధికారి

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

ఎల్‌బి నగర్ బ్రాంచ్, 3-11-114, ప్లాట్ నెం.2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్టీసీ కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074.ఫోన్:040-49501072/7625079163
Email : lbnagar@canfinhomes.com (CIN No.: L85110KA1987PLC008699)

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ చట్టం 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్సు) ప్రకారం

సర్ఫేసి చట్టం మరియు అందలి సెక్షన్ 13(12) క్రింద రూల్ 3 తో కలిపి చదవబడే విధంగా తనకు సంక్రమించిన అధికారములలో "కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్" వారి అధీకృత అధికారిగా యున్న ఈ దిగువ సంతకందారుడు ఈ పై సదరు చట్టం నందలి సెక్షను 13(2) క్రింద ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు (ఇకపై "సదరు ఋణగ్రహీత"లుగా పరిగణింపబడతారు) కు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. మరియు సదరు నోటీసు నందు చెప్పిన బకాయి మొత్తములను నోటీసు స్వీకరించిన 60 దినములలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరినారు.

సదరు నోటీసులు ఋణగ్రహీతలచే స్వీకరించబడక తపాల శాఖ అధికారులచే తిరిగి మాకు పంపటమైనది. కావున కంపెనీ వారు సరియగు ముందస్తు జాగ్రత్తలతో ఈ డిమాండ్ నోటీసు ప్రచురించుచున్నారు. (రూల్ 3(1) నందలి ప్రొవిజన్స్ ప్రకారం) ఈ దిగువ సంతకందారుడు పైన చెప్పిన చట్టం ప్రకారం చెప్పబడిన ఋణగ్రహీతల చివరి తెలిసిన చిరునామా ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఆదేశములు జారీచేసినారు.

ఋణము తిరిగి చెల్లించుట కొరకు ఈ దిగువ ఆస్తులు ఈ క్రింద వివరముగా చెప్పిన ప్రకారం సంబంధిత వ్యక్తులచే కంపెనీ వారికి హామీ మరియు తనఖా ఉంచబడినవి.

వ. నెం.	ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	ఎన్ పి ఎ తేది	డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి
1.	**ఋణగ్రహీత: శ్రీమతి జె.మాలతి, భర్త: జె.శేఖర్,** ఇ.నెం.12-49/ఎ, తిలక్ నగర్, కల్వకుర్తి, మహబూబ్ నగర్, తెలంగాణ-509324. **సహ-ఋణగ్రహీత: జె.శేఖర్, తండ్రి: జె.అల్లాజీ,** ఇ.నెం.12-49/ఎ, తిలక్ నగర్, కల్వకుర్తి, మహబూబ్ నగర్, తెలంగాణ-509324.	వనస్థలిపురం, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ రెవెన్యూ మండలం, తుర్కయంజాల్ గ్రామం, సర్వే నెంబ.4,5,6,6/డి, 6/ఈ, 7/సి మరియు 7/డి, శ్రీ సాయి హోమ్స్, అవిభాజ్యపు వాటా 35 చ॥గ॥ (మొత్తం 913.69	29.10.2024	రూ.30,96,123/- (అక్షరాల ముప్పై లక్షల తొంభై ఆరు వేల నూట ఇరవై మూడు రూపాయలు మాత్రమే)

చ॥గ॥ల భూమి విస్తీర్ణంలోని)లతో 1025 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్)లలో ప్లాట్ నెం.లు.71 పడమర భాగం, 72 పడమర భాగం, 73 పడమర భాగం మరియు 74 ఉత్తరం-దక్షిణం భాగం లో నిర్మితమైన ఎస్ఎస్‌బి రెసిడెన్సీ-1, సెకండ్ ఫ్లోర్‌లోని ఇంటి నెం.7-90/బి1/206 (పిటిఐఎన్ నెం.1200903077)గా గల ఫ్లాట్ నెం.2016. **ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం.205, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై. **భూమినకు హద్దులు: ఉత్తరం:** 30'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.74 దక్షిణం-ఉత్తరం భాగం, **తూర్పు:** ప్లాట్ నెం.71 తూర్పు భాగం, ప్లాట్ నెం.72 తూర్పు భాగం, ప్లాట్ నెం.73 తూర్పు భాగం మరియు ప్లాట్ నెం.74 ఉత్తరం తూర్పు భాగం, **పడమర:** పొరుగువారి భూమి.

వ. నెం.	ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	ఎన్ పి ఎ తేది	డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి
2.	**ఋణగ్రహీత: శ్రీ యాదట్టి మురళీ కృష్ణ సాగర్, తండ్రి: యాదట్టి భాస్కర్ సాగర్,** ప్లాట్ నెం.16 ఈపి, గణేష్ నగర్ కాలనీ, ఆర్ఎన్ రెడ్డి నగర్, మీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500097. **సహ-ఋణగ్రహీత: శ్రీమతి వై.భారతి, భర్త: యాదట్టి భాస్కర్ సాగర్,** ప్లాట్ నెం.16 ఈపి, గణేష్ నగర్ కాలనీ, ఆర్ఎన్ రెడ్డి నగర్, మీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500097.	రంగారెడ్డి జిల్లా, ఎల్‌బి నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రిజిస్ట్రేషన్, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, మీర్ గ్రామ ప్రశాంతి హిల్స్, బ్లాక్ నెం.3 వద్ద నున్న సర్వే నెం.43, ప్లాట్ నెం.337లోని శరణ్యాస్ ఆర్కేడ్ పేరు గల రెసిడెన్షియల్ కాంప్లెక్స్, 311 చ॥గ॥లలోని అవిభాజ్యపు వాటా భూమి 23.93 చ॥గ॥ లేదా సమానమైన 20 చ॥మీ॥లలోని	29.10.2024	రూ. 25,77,607/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల డెబ్బై ఏడు వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే)

850 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఇంటి నెం.3-19/11గా గల డోర్ నెం.3-19-1-404/ఎ/1 (పిటిఐఎన్ నెం.1195400440)గా గల మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.401నకు హద్దులు: **ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం:** స్టెయిర్‌కేస్ & 6'6" కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై. **భూమినకు హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.338, **దక్షిణం:** ప్లాట్ నెం.336, **తూర్పు:** ప్లాట్ నెం.380, **పడమర:** 30' వెడల్పు రోడ్డు.

వ. నెం.	ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	ఎన్ పి ఎ తేది	డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి
3.	**ఋణగ్రహీత: శ్రీ పటారు ప్రజాపతి, తండ్రి: శ్రీ పటారు రామచందర్,** ఇ.నెం.1-3-176/డి, ఉన్నకోట, తాళ్ళబస్తీ, కవాడిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్-500080. **సహ-ఋణగ్రహీత: శ్రీమతి పటారు మణిమాల, భర్త: పటారు ప్రజాపతి,** ఇ.నెం.1-3-176/డి, ఉన్నకోట, తాళ్ళబస్తీ, కవాడిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్-500080.	తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న మున్సిపల్ నెం.1-6-175/72/1/ఎ, (పిటిఐఎన్ నెం. 1090135977) గా గల 162 చ॥గ॥ లేదా 135.43 చ॥మీ॥లలో అవిభాజ్యపు వాటా 20.25 చ॥గ॥ లేదా 16.93 చ॥మీ॥లలోని అన్ని కామన్ ఏరియాలతో గల సెకండ్‌లోని ఫ్లోర్ ఎస్1. **భూమి హద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు & 4'-6" వెడల్పు కామన్	29.10.2024	రూ. 36,48,111/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల నలభై ఎనిమిది వేల నూట పదకొండు రూపాయలు మాత్రమే)

ఓపెన్ స్పేస్, **దక్షిణం:** 20అ॥ వెడల్పు రోడ్డు, **తూర్పు:** పొరుగువారి ఇంటి నెం.1-6-174/12/1 & 12/1ఎ & 6'-0" వెడల్పు కామన్, ఓపెన్ స్పేస్ & 1-6-174/12/1 & 12/1/ఎ, **పడమర:** పొరుగువారి ఇంటి నెం.1-6-174/బి/14 & 4'-6' వెడల్పు కామన్ ఓపెన్ స్పేస్. **ఫ్లాట్ హద్దులు: ఉత్తరం:** ఎస్2, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** స్టెయిర్‌కేస్, **పడమర:** కారిడార్.

*పైన చెప్పిన తేది నుండి అంగీకరించబడిన ఒప్పందరేట్లు ప్రకారం బకాయి సొమ్ము తిరిగి పూర్తిగా చెల్లించువరకు వర్తించు తదుపరి వడ్డీతో చెల్లించవలెను. ఇందుమూలముగా మీరందరూ పైన చెప్పిన మొత్తము మరియు ఒప్పంద వడ్డీలతో కలిపి ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరటమైనది. అట్లు విఫలమైన ఎడల ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన భద్రత ఆస్తులపై తగు చర్యలు తీసికొనుట అవశ్యకమగును. తదుపరి ఋణగ్రహీతలు / హామీదారులు తమ సెక్యూర్డు ఎస్సెట్లు తిరిగి పొందుటకు సదరు పై యాక్ట్ నందలి సెక్షను 13(8) లోని ప్రొవిజన్స్ క్రింద లభ్యమగు కాలపరిమితి గమనించవలసినదిగా కోరడమైనది.

తేది: 12.11.2024, ప్రదేశం: ఎల్‌బి నగర్, హైదరాబాద్

సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Astra Microwave Products Limited

EXPLORE INNOVATE INVENT

AMP

Regd. office: Astra Towers, Survey No: 12(Part), Opp. CII Green Building, Hitech City, Kondapur, Hyderabad, Telangana, India -500084
Phone: +91-040-46618000, 46618001, Fax: +91-040-46618048
Email: info@astramwp.com, Website: www.astramwp.com, CIN: L29309TG1991PLC013203

సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్)కు అనుగుణంగా కలవు

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంII 31.03.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరం 30.09.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంII 31.03.2024 ఆడిట్‌చేసినవి
1. ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	22883.08	15394.88	38277.96	32186.70	90425.73	22961.17	15517.78	38478.95	32384.79	90882.02
2. కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపు గల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	3267.23	720.55	3987.78	2757.11	15165.17	3264.27	747.32	4011.59	2453.27	14698.66
3. పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటెంల తరువాత)	3267.23	720.55	3987.78	2757.11	15165.17	3370.45	935.04	4305.49	3023.82	15901.34
4. పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటెంల తరువాత)	2444.92	522.90	2967.82	2055.36	11299.07	2539.23	720.43	3259.66	2328.63	12106.63
5. కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (సమీకృత లాభం/(నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	2541.22	502.14	3043.36	2105.47	11216.05	2639.46	699.45	3338.91	2385.92	12056.32
6. ఈక్విటీ వాటా మూలధనం	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90
7. ఇతర ఈక్విటీ	0	0	0	0	94919.56	0	0	0	0	94719.88
8. వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)										
బేసిక్ :	2.58	0.55	3.13	2.20	12.00	2.67	0.76	3.43	2.49	12.86
డైల్యూటెడ్ :	2.58	0.55	3.13	2.20	12.00	2.67	0.76	3.43	2.49	12.86

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌లతో దాఖలు చేసిన సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్‌లలో (www.bseindia.com) మరియు (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో (www.astramwp.com) అందుబాటులో ఉన్నాయి.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 తో పాటు అందులో జారీచేసిన సంబంధిత రూల్స్‌తో చదవదగిన మరియు ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్)కు అనుగుణంగా పైన పేర్కొన్న ఫలితాలు ఇవ్వబడ్డాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
సం/-
ఎస్ గురునాథ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN 00003828

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 12-11-2024

www.astramwp.com

రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబులు

- ప్రస్తుత అవసరాలకు సరిపడేలా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల భర్తీ
- కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్
- ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ టీమ్ : డీసీఏ అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర రాజ నర్సింహ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


రాష్ట్రంలో కొత్తగా నాలుగు డ్రగ్ టెస్టింగ్ ల్యాబులను ఏర్పాటు చేయనున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. అదే విధంగా పెరిగిన అవసరాలకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను కూడా పెంచనున్నట్టు చెప్పారు. అదే విధంగా నాసిరకం, నకిలీ ఔషధాలను తయారు చేసే, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రజలు ఫిర్యాదు చేసేందుకు అనుకూలంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లలో ఫిర్యాదుల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. వీటితో రాష్ట్రంలో స్టేట్ విజిలెన్స్ టీమ్ పని చేస్తుందని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు, నాలుగు కొత్త ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే వారిపై, వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ అధికారులను కోరారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీల్లో మరింత విస్తతంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబులు ఏర్పాటు చేయాల్సిన అవసరముందని చెప్పారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దనీ, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీసీఏ డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో సమన్వయం చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలనీ, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను (మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు.

ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్ని డీసీఏ (డ్రగ్ కంట్రోల్ అథారిటీ) అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి ఔషధాలు సరఫరా చేసే సంస్థల తయారీ యూనిట్లను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలనీ, ర్యాండమ్‌గా మెడిసిన్ సాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు, తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించకపోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలనీ, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు.

పదేండ్లుగా కొత్త ల్యాబులు లేవు
డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్య పెంచలేదు : మంత్రికి తెలిపిన అధికారులు

నాసిరకం, నకిలీ మందులను అరికట్టేందుకు డీసీఏ పనితీరుపై మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గత పదేండ్లుగా రాష్ట్రంలో కొత్త ల్యాబులను ఏర్పాటు చేయలేదనీ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో 1956లో ప్రారంభమైన ల్యాబులో నెలకు అత్యధికంగా 400 నమూనాలను మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. 2014 నాటికి దాదాపు 20 వేల మెడికల్ షాపులుంటే ప్రస్తుతం ఆ సంఖ్య 45 వేలకు పెరిగిందనీ, వాటికి అనుగుణంగా ల్యాబులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్య మాత్రం పెరగలేదని తెలిపారు. కనీసం 150 మంది డ్రగ్ ఇన్ స్పెక్టర్లు అవసరముండగా ప్రస్తుతం 71 మంది మాత్రమే ఉన్నారనీ, మరో 80 పోస్టులు అదనంగా అవవసరమని చెప్పారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు తీర్పు రిజర్వు

- హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసు తీర్పును హైకోర్టు రిజర్వులో పెట్టింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. తీర్పును తర్వాత వెలువరిస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే, జస్టిస్ జై శ్రీనివాస్‌రావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ప్రకటించింది. బీఆర్ఎస్ తరపున గెలిచిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, వివేకానంద పిటిషన్లు దాఖలు చేశారు. అనర్హత పిటిషన్లపై విచారణ షెడ్యూల్ నాలుగు వారాల్లోగా ఖరారు చేయాలని సెప్టెంబర్ తొమ్మిదోతేదీన సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తీర్పును రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు హైకోర్టులో అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, వివేకానంద, బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి తరపు న్యాయవాదులు వాదించారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీచేయడం కోర్టులో వీలుకాదని న్యాయశాఖ కార్యదర్శి తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి చెప్పారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

ఒత్తిళ్లకు లొంగకుండా నివేదిక ఇవ్వండి

- బీఆర్ఎస్ ప్రతినిధి బృందం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా శాస్త్రీయంగా, లోతుగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ బి వెంకటేశ్వర్‌రావును బీఆర్ఎస్ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ నేతలుశాసన మండలి విపక్ష నేత మధుసూధనాచారి, మండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్, మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు కమిషన్ చైర్మెన్‌కు వినతి పత్రం అందజేశారు.

టోక్యోలో మహాత్మాగాంధీ విగ్రహానికి స్పీకర్ నివాళి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జపాన్ దేశ పర్యటనలో భాగంగా బుధవారం టోక్యోలోని మహాత్మాగాంధీ విగ్రహానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి వెంట ఇండియన్ ఎంబసీ సెక్రటరీ ఇన్ జపాన్ ఉన్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం స్టడీ టూర్‌లో భాగంగా న్యూజిలాండ్ దేశంలో పర్యటించారు. ఆ తర్వాత జపాన్‌కు చేరుకున్నారు.

రైతుల ముసుగులో బీఆర్ఎస్ కుట్ర

ఎంపీ మల్లు రవి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులు ముసుగులో బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని ఎంపీ మల్లు రవి ఆరోపించారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయాలని పథకం ప్రకారం బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రాకపోవడంతో కలెక్టర్‌పై దాడికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారనే భ్రమలు కల్పించేందుకే కొడంగల్ ఘటన జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కన్నుసన్నల్లో కలెక్టర్‌పై దాడి చేశారని పేర్కొన్నారు.

కలెక్టర్‌పై దాడి దురదృష్టకరం : ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి దురదృష్టకరమని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రాపూర్‌లో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్‌పై దాడి చేయడం అనేది చూస్తుంటే ఈ ప్రజాస్వామ్యం ఎటువైపు వెళుతుందో ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మంచి పనులను అడ్డుకోవాలని చేస్తున్న ప్రయత్నమేనన్నారు. ఫార్మా కంపెనీల ఏర్పాటు కోసం ప్రజల అభిప్రాయాలను తీసుకుంటున్న సమయంలో దాడులు చేయడం సరైంది కాదని చెప్పారు.

ప్రభుత్వాన్ని బద్నాం చేసే యత్నం : అన్వేష్‌రెడ్డి

రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే కుట్ర బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తున్నదని కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి విమర్శించారు. వికారాబాద్ కలెక్టర్‌తోపాటు సబ్ కలెక్టర్, కుడా అధికారిపై హత్యా ప్రయత్నాన్ని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. లగచర్లలో రైతుల ముసుగులో బీఆర్ఎస్ విధ్వంసానికి తెగ పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పథకం ప్రకారం దాడి చేయించారని ఆరోపించారు. రైతులకు ఏమైనా భిన్నాభిప్రాయాలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావు లేదు

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో కలెక్టర్, ఉద్యోగులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అత్యంత వెనుకబడిన కొడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నా రనీ, అందుకు ప్రజలు తమ సహకారాన్ని అందించాలని కోరారు.

నిబద్ధత కలిగిన అధికారుల, ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఎవ్వరు వ్యవహరించినా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజావాణిలో స్టేట్ నోడల్ అధికారి దివ్య ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనీ, సమస్యలను పరిష్కరించే వేదికగా ప్రజావాణిని వాడుకోవాలని సూచించారు.

అభిప్రాయాలు విన్న తర్వాతే ఫార్మాపై నిర్ణయం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల గ్రామంలో కలెక్టర్‌పై జరిగిన దాడిని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఖండించారు. ఆ దమనకాండకు కుట్రదారులెవరో సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు, ప్రజల అభిప్రాయాలు విన్న తర్వాత ఫార్మా పరిశ్రమపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రౌడీయిజం, గుండాయిజంతో ఎవరైనా ప్రభుత్వ అధికారులను బెదిరిస్తే సహించబోమని హెచ్చరించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటే తాము ఉపేక్షించేది లేదని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే బాలు నాయక్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని తెలిపారు. ఈ దాడి చేసేందుకు 10 రోజుల ముందు నుంచి ఎవరు ఎలా ప్లాన్ చేశారో త్వరలో బయట పెడుతామని చెప్పారు. కలెక్టర్ చొరవ తీసుకుని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు లగచర్లకు వెళ్లారని ఈ సందర్భంగా వివరించారు. అయితే పథకం ప్రకారం కొందరు అమాయక రైతులను రెచ్చగొట్టి ఈ దాడి చేయించారని ఆరోపించారు. ఇప్పటికే ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ చేపట్టిందని గుర్తు చేశారు. ఈ అమానుష కాండకు పాల్పడిన కుట్రదారులెవరో విచారణ చేస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామిక స్ఫూర్తితో ముందుకు వెళ్తుందని చెప్పారు. కానీ అధికారం పోయిందనే ఆక్రోశంతో తమ ప్రభుత్వం మంచి పని చేస్తున్నా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతల వ్యవహారశైలిని ఈ సందర్భంగా ఆయన తప్పుపట్టారు. రాష్ట్రాభివృద్ధి కోసం తాము వేసే ప్రతి అడుగులో ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేద్దామంటే, బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఆ దాడి వెనుక ఎవరున్నారో, రాష్ట్రాభివృద్ధి కాకుండా చేయాలని ఎవరు చూస్తున్నారో, అన్ని విషయాలు త్వరలోనే బయటపెడుతా మని అన్నారు. అలాగే ఈ దాడి ఘటనలో ఎవరి వైఫల్యం ఉన్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ ఎందుకు వెళ్లారో తమకేం తెలుసునన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు బీఆర్ఎస్ ఏటీఎంగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించారనీ, దానిని తమకు వారసత్వంగా ఇచ్చారని ఎద్దేవా చేశారు. జార్ఖండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని చెప్పారు. బీఆర్ఎస్ ఉదయం, బీజేపీ సాయంత్రం ఒకే విషయాన్ని మాట్లాడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటై కాంగ్రెస్ పార్టీపై దాడికి దిగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్‌లోని లగచర్లలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేస్తే.. పదివేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. అయితే ప్రజల పేరు చెప్పుకుని బీఆర్ఎస్ నేతలు తెగ బాధ పడుతున్నారంటూ ఎద్దేవా చేశారు.

సీఎం ఏ సందర్భంలో అన్నారో తెలియదు

'ఇటీవల రవీంద్రభారతిలో నిర్వహించిన జర్నలిస్టుల సమావేశంలో జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం చెప్పారు. ఇప్పుడేమో రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి అన్న విషయాన్ని మంత్రి శ్రీధర్‌బాబు వద్ద ప్రస్తావించగా ముఖ్యమంత్రి ఏ సందర్భంలో అన్నారో తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా జర్నలిస్టుల సమస్యలను పొందుపరిచాం. వారి సంక్షేమానికి తాము ప్రాధాన్యత ఇస్తాం. ఇప్పటికే జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాం? అని మంత్రి గుర్తు చేశారు.

ప్రజావాణికి 748 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 748 దరఖాస్తులు అందాయి. మైనార్టీ వెల్ఫేర్ శాఖకు 420, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 110, విద్యుత్ శాఖకు 80, రెవెన్యూ శాఖకు 59, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖకు 14, ప్రవాసి ప్రజావాణికి 02, ఇతర శాఖలకు 63 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేకాధికారి దివ్య దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కయ్యాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడీ దాడులు చేశాక ఇప్పటి వరకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీని లేకుండా చేయాలనీ, కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీ నిర్ణయించుకున్నాయని విమర్శించారు. ఢిల్లీలో బీజేపీతో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారనీ, అందుకే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను విమర్శించడం లేదని చెప్పారు. లగచర్లలో అన్ని పార్టీల వారున్నారని స్పష్టం చేశారు.

టీటీడీ బోర్డు చైర్మెన్‌కు మంత్రి తుమ్మల సన్మానం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీటీడి బోర్డు చైర్మెన్‌గా నూతనంగా నియమితులైన రాజగోపాల నాయుడును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం హైదరాబాద్‌లో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. రాజగోపాల నాయుడు కుటుంబానికి ఎల్లవేళలా ఆ తిరుమలేశుని ఆశీస్సులు ఉండాలని కోరారు. తిరుమలకు వచ్చే భక్తులందరికీ సమస్యలు ఎదురవ్వకుండా చూడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల నుంచి అందే సిఫారసు లేఖలను ఆమోదించి దైవదర్శనం కల్పించాలని కోరారు.

ప్రజల్ని ఒప్పించి తీసుకోండి..లాక్కోకండి

- లగచర్లలో రైతులు, గ్రామస్తులపై అక్రమ కేసులను ఖండిస్తున్నాం : డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఫార్మా కంపెనీకి ప్రజల నుంచి భూములు తీసుకోవాలనుకుంటే వారిని ఒప్పించాలి తప్ప ఒత్తిడితో లాక్కోవాలని చూస్తే సహించేది లేదని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సీఎం సొంత నియోజకవర్గంలోని దుద్యాల మండలం లగచర్లలో రైతులపైనా, గ్రామస్తులపైనా అక్రమ కేసులను, అరెస్టులను ఖండిస్తున్నట్టు ప్రకటించారు. ఆ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

తనపై దాడి జరగలేదని కలెక్టర్ బహిరంగంగా ప్రకటించినప్పటికీ గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు బంద్ చేసి, నిర్బంధం విధించి 50 మందిపై కేసులు నమోదు చేయడాన్ని తప్పుబట్టారు. చౌటుప్పల్ దగ్గర దివిస్ కంపెనీ నుంచి మొదలు రాష్ట్రంలో చాలా కంపెనీల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదనీ, పైగా, ఆ ప్రాంతాల్లో గాలి, భూగర్భజలాలు కలుషితమై అక్కడ రైతులు పంటలు పండించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. రేవంత్‌రెడ్డి తన బావమరిది సృజన్‌రెడ్డి పార్టనర్‌షిప్‌లో ఫార్మా కంపెనీ పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల నిమిత్తం కాంగ్రెస్ పార్టీకి డబ్బులు పంపేందుకు కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారని ఆరోపించారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, కేటీఆర్ కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

కూలీల వాహనం బోల్తా

- 40 మందికి గాయాలు
- ఆస్పత్రులకు తరలింపు



నవతెలంగాణ- వనపర్తి

పత్తి తీసేందుకు కూలీలతో వెళ్తున్న బొలేరో వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో 40 మంది కూలీలు గాయపడ్డారు. ఈ ఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. భూత్పూర్ గ్రామానికి చెందిన 40 మంది కూలీలు పత్తి చేనులో కూలి పని కోసం బొలేరో వాహనంలో మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల గ్రామ శివారుకు బయలుదేరారు. కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామ శివారులోని రహదారి -44పై అదుపుతప్పి బొలేరో వాహనం బోల్తా పడింది. కూలీలంతా గాయపడ్డారు. వారు వనపర్తి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో నలుగురికి తీవ్ర గాయాలవ్వడంతో మహబూబ్‌నగర్, హైదరాబాద్ తరలించినట్టు సమాచారం.

సమాచారం అందుకున్న జెడ్పీ మాజీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, కొత్తకోట మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్, సీడీసీ మాజీ చైర్మెన్ చెన్నకేశవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భర్త గుంత మల్లేష్, ఉమ్మడి జిల్లాల బీఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అల్లా బాషా తదితర నాయకులు బాధితులను పరామర్శించారు. తీవ్రంగా గాయపడిన వారిని మహబూబ్‌నగర్, హైదరాబాద్‌కు తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు సహాయ సహకారాలు అందించినట్టు తెలిపారు. బాధితులను పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ కొత్తకోట మండల యూత్ అధ్యక్షులు పసుపుల నెహ్రూ, చర్లపల్లి మాజీ సర్పంచ్ శ్యామ్, న్యాటల్లి మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, భూత్పూర్ మాజీ సర్పంచ్ రాములు, ఎల్ఐసీ కృష్ణగౌడ్, శేషు, అభిమన్యుడు ఉన్నారు.

11నెలల పాలనలో సర్వం కోల్పోయాం



నవతెలంగాణ - వేములవాడ

- మద్దతు ధర రాక రైతుల అవస్థలు
- ప్రజలు ఏం కోల్పోయారో చెప్పేందుకు నేను రెడీ
- ఏం పొందారో చెప్పేందుకు సిద్ధమా : సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు చాలెంజ్

"కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వం కోల్పోయి ప్రజలు అవస్థలు పడుతున్నారు.. వారు ఏం కోల్పోయారో చెప్పేందుకు నేను రెడీ.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలు ఏం పొందారో చెప్పేందుకు మీరు సిద్ధమా..?" అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పారని విమర్శించారు. సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో మంగళవారం దర్శనం అనంతరం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్మెడ లక్ష్మీనరసింహా రావు నివాసంలో హరీశ్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. పంటలకు మద్దతు ధర రాకపోవడంతో రైతులు దళారులకు అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా గంగుల కమలాకర్ ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి గింజ దాకా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణలో రైతులు పండించిన వడ్లకు బోనస్ ఇచ్చామని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

ఆరు గ్యారంటీలు, 420 హామీలు అని ఎన్నికల ముందు చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పారన్నారు. రుణమాఫీ పాక్షికంగానే చేశారని, 31రకాల కారణాలు చెప్పి సగానికిపైగా చేయలేదని విమర్శించారు. కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదన్నారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఉద్యమం లేదు.. ప్రత్యేక రాష్ట్రం లేదు.. మీరు సీఎం అయ్యేవారు కాదని అన్నారు. ఈ 11 నెలల కాంగ్రెస్ పాలనలో అప్పులు, రైతుల సమస్యలు, ఆస్పత్రులు, తాగు, సాగు నీరు, కరెంటు, విద్య, వైద్యం.. ఇలా అన్ని అంశాల్లో చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 36 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. కానీ మీ పాలనలో ఇప్పటికీ రైతుబంధు ఇవ్వడం లేదని అన్నారు. నేతన్నలు ఆత్మహత్య చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని, అశోక్‌నగర్‌లో నిరుద్యోగ యువతను వీపులు పగిలేలా కొట్టారని.. దళితబంధు, రైతుబంధు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ, ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, శాంతిభద్రతలు, జర్నలిస్టులు ప్రశ్నించే హక్కు కోల్పోయారని.. ఇలా తెలంగాణ ప్రజలు ప్రశాంతతను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని, రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, దేశపతి శ్రీనివాస్, ఎల్.రమణ, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆకుల ఆగన్న, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఏనుగు మనోహర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

దళారులు, మిల్లర్లతో మంత్రుల కుమ్మక్కు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి .జగదీష్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దళారులు, మిల్లర్లతో మంత్రుల కుమ్మక్కు అయ్యారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కుమ్మక్కు వెనుక రూ.వందల కోట్ల అవినీతి జరిగిందని తెలిపారు. సీఎం సమీక్షిస్తున్నట్టు డ్రామాలాడుతున్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లా మంత్రి రైతుల వద్ద ధాన్యం కొనకుండా అధికారులను బెదిరించారని చెప్పారు. రైతులు ఎందుకు దోపిడీకి గురి అవుతున్నారో సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క గింజ సన్న వడ్లు ప్రభుత్వం కొనలేదని ఆగ్రహం వ్యక్తం చేటశారు. ఎంత వరి, పత్తి కొన్నారో వ్యవసాయ శాఖ మంత్రి, సివిల్ సప్లైస్ శాఖా మంత్రి సమాధానం చెప్పాలన్నారు. రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ప్రజల తిరుగుబాటు మొదలయిందని తెలిపారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డిని చూసి భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో మేధావులు కొడంగల్‌కు వెళ్లి రావాలని సూచించారు. కాంగ్రెస్ ,బీజేపీ పార్టీల బండారం బయటపెట్టడానికే కేటీఆర్ ఢిల్లీకి వెళ్ళారని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లేందుకు రూ.300 కోట్లు ఖర్చు పెట్టారనీ, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి రూ.300 కోట్లు పంపారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే రేవంత్ రెడ్డి వీపు పగలగొట్టడం ఖాయమని హెచ్చరించారు.

నిర్బంధంలో లగచర్ల

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఘటనలో అధికారులకు గాయాలు కావడంతో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ ఘటనను పోలీసు యంత్రాంగం సీరియస్‌గా తీసుకుంది. ఈ నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిని గుర్తించి అరెస్టు చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచే అరెస్టులు కొనసాగాయి.

ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి.. పోలీసులు రైతుల ఇండ్లలోకి వెళ్లి అరెస్టులు చేశారు. కొండగల్ నియోజకవర్గంలోని దుద్యాల, కొడంగల్, బొంరాస్ పేట్ మండలాల్లో ఇంటర్‌నెట్ సేవలను బంద్ చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇండ్లల్లోకి చొరబడి అరెస్టులు

లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల కుంటతండా గ్రామాల్లో సోమవారం అర్ధరాత్రి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఇదే సమయంలో పోలీసులు ఫార్మా బాధిత రైతుల ఇండ్లలోకి చొర బడి.. నిద్రపోతున్న వారిని లేపారు. వారు స్పందించకుంటే తలుపులు పగులగొడుతామని హెచ్చరించడంతో భయభ్రంతులకు గురై ఇండ్ల తలుపులు తెరిచినట్టు రైతులు తెలిపారు. ఇలా సుమారు 55 మంది యువకులను పోలీసులు అరెస్టు పరిగి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మంగళవారం మధ్యాహ్నం సైతం అరెస్టుల పర్వం కొనసాగింది. హకీంపేట గ్రామంలోని రైతులనూ పోలీసులు అరెస్టు చేశారు. మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేశారు. సోమవారం రాత్రి 11గంటల నుంచే ఇంటర్‌నెట్ సేవలు బంద్ అయ్యాయి.

కేసులు నమోదు చేస్తే ఊరుకోం : బాధిత రైతులు

లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల కుంట తండా, హకీంపేట గ్రామాల్లో అరెస్టులను ఆయా గ్రామాల రైతుల కుటుంబాలు ఖండించాయి. అర్ధ రాత్రి పోలీసులు వచ్చి అరెస్టు చేయడం సరికాదని, దాడిలో పాల్గొన్న వారిని అరెస్టు చేయాలంటే పగలు చేయాలని అన్నారు. అధికారులపై దాడి జరిగిన సమయంలో గ్రామంలో లేని వారిని అరెస్టు చేసి తీసుకెళ్లినట్టు బాధిత కుటుంబాలు వాపోయారు. వారిపై కేసులు నమోదు చేసినా, వారిని కొట్టినా బాగుండదని హెచ్చరించారు. 'మా భూములు ఇవ్వమని ఇంత స్పష్టంగా చెబుతున్నా ప్రభుత్వం దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నదని, మా భూములు గుంజుకుంటే ఎట్లా బతకాలి' అని మరికొంత మంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్ల గ్రామానికి చెందిన తుడుం వెంకటేష్.. తన కుమారుడి బర్త్ డే వేడుకలు ఉన్నాయని చెప్పినా అక్రమ అరెస్టు చేశారని ఆయన భార్య భాగ్యశ్రీ ఆవేదన వ్యక్తం చేసింది. సంతోషంగా పుట్టినరోజు చేసుకుందామంటే.. తమ కుటుంబంలో విషాదం నింపారని ఆందోళన వ్యక్తం చేసింది.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

- పారిశుధ్య కార్మికులతో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా
- డ్రయినేజీలో పడి మృతి చెందిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేస్తాం: ఆర్డీవో రవీందర్ రెడ్డి హామీ
- డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అందిస్తా : ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్‌లోని బాలాజీనగర్‌లో డ్రయినేజీలో సోమవారం చెత్తా చెదారాన్ని తొలగిస్తూ ప్రమాదవశాత్తు అందులోనే పడి మృతిచెందిన కార్మికుడు నరసింహ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో కలిసి పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్మిక నాయకులు నాగేశ్వరరావు, వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల పట్ల మున్సిపల్ అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లనే కార్మికుడు మృతి చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేసే ప్రతి కార్మికుని వ్యక్తిగత భద్రతను దృష్టిలో పెట్టుకొని భద్రతాచర్యలు పాటించాలని అధికారులను కోరారు. మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న ఆర్డీవో రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగతాయారుతో కలిసి నిరసనకారుల వద్దకు వచ్చి మాట్లాడారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించడంతో పాటు మున్సిపల్ ద్వారా వచ్చే బెనిఫిట్స్‌నూ అందిస్తామన్నారు. అలాగే, కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వచ్చేలా కలెక్టర్‌తో మాట్లాడతానని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధుల చొరవతో కార్మికులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ కౌన్సిలర్ సుజాత మహేందర్‌రెడ్డి, స్థానిక సీఐ గంగాధర్, మున్సిపల్ మేనేజర్లు మల్లికార్జున్, నిర్మలారెడ్డి, పారిశుధ్య కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు వెంటనే ఇండ్లస్థలాలివ్వాలి

- సీఎం రేవంత్‌కు ఫెడరేషన్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించే ప్రక్రియను ప్రారంభించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం జేఎన్‌జే సొసైటీకి ఇండ్లస్థలాలకు సంబంధిం చిన ఉత్తర్వులు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కాగా దాదాపు 40 ఏండ్లుగా జర్నలిస్టులు ఇండ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డికి గుర్తు చేశారు. హైదరాబాద్‌తోపాటు ఆయా జిల్లాలు, మండలాల్లో ఇంకా వేలాది మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.కొందరికి హౌసింగ్ సొసైటీల్లో సభ్యత్వం ఉందనీ, మరి కొందరికి లేదన్నారు. వీరందరి కోసం ప్రభుత్వం ప్రత్యేక విధానం ద్వారా ఇండ్లస్థలాలు కేటాయించాలని సూచించారు. జర్నలిస్టులు ఇప్పటికే ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సామాజిక బాధ్యతలు(సోషల్ రెస్పాన్సిబులి టీ)నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో మ్యానిఫెస్టో ప్రకారం ఇండ్లస్థలాలు ఇవ్వాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. రెండోసారి గెలిచాక ఇస్తామనడం న్యాయం కాదని తెలిపారు. వెంటనే ఫ్యూచర్ సిటీలో స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని కోరారు.

15న సర్వేకు సెలవు ఇవ్వాలి

- టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఉపాధ్యక్షులు మ్యాన పవన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలు చెప్తున్న గ్రామ ప్రజలకు, సర్వేలో పాల్గొంటున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈనెల 15న కార్తీక పౌర్ణమి సందర్భంగా సెలవు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్యాన పవన్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్వే విధుల నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మినహాయింపు ఇస్తూ ఆ రోజు సర్వేకు సెలవు ప్రకటించాలని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న ఉద్యోగులు సర్వేను విజయవంతం చేసేందుకు నిబద్ధతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కానీ వారికి సర్వేలో ఎదురవుతున్న సమస్యలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

నియామకపత్రాలు ఇవ్వండి

- ప్రజావాణిలో జేఎల్ అభ్యర్థుల విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వివిధ జిల్లాలు, విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు నియామకపత్రాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు వచ్చి ప్రజావాణిలో కోరారు. గతంలో పలుమార్లు మంత్రులు, అధికారులను కలిసి విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ చూపి నియామకపత్రాలను త్వరితగతిన ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. తద్వారా విద్యారంగ ప్రక్షాళన జరుగుతుందనీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులందరూ నాణ్యమైన విద్యను పొందుతారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జరుపబోయే ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జేఎల్ అభ్యర్థులకు నియామకపత్రాలను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో ముఖ్యభూమిక పోషిస్తామని పేర్కొన్నారు. ప్రయివేటు జూనియర్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు నీట్, జేఈఈ, ఎప్‌సెట్ కోచింగ్‌లు ఇచ్చి మంచి ర్యాంకులు వచ్చేలా బోధిస్తామనీ, ఉన్నత స్థానాలకు వెళ్లేలా తీర్చిదిద్దుతామని వివరించారు. ప్రజాప్రభుత్వంలో భాగస్వాములమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి లింగానాయక్, జి రాజశేఖర్, అభిషేక్, రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ మహేందర్, బి ఈశ్వర్ చంద్ర, ఎం నాగరాజు, బి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎల్ఐసీ ఉద్యోగుల కళాజాతా

- చీఫ్ కో ఆర్డినేటర్ జి తిరపతయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ప్రజాధనం ప్రజా ప్రయోజనం కోసం' అనే నినాదంతో ఎల్ఐసి ఉద్యోగుల ఆధ్వర్యంలో బుధవారం నుంచి కళాజాత నిర్వహించనున్నట్టు సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి, జాతా చీఫ్ కో ఆర్డినేటర్ జి తిరుపతయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఎల్ఐసీ స్థానిక జోనల్ కార్యాలయంలో జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ ఈ జాతాను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎల్ఐసీ ఏజెంట్లు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, శ్రేయోభిలాషులతో పాటు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఖిలభారత, జోనల్ నాయకత్వమంతా హాజరవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలపరచాలనీ, వాటిలో వాటాల ఉపసంహరణ చేయకూడదనీ, ముఖ్యంగా బీమారంగాన్ని మరింత బలపరచాలనే ప్రధాన ఉద్దేశంతో జాత బయలుదేరుతున్నదని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి బయలుదేరి షాద్‌నగర్, మహబూబ్‌నగర్ మీదుగా కర్నూలు చేరుకుంటుందని తెలిపారు. ప్రతీచోట "పాట, ఆట, మాట" అభ్యుదయ, ప్రభుత్వ రంగ విశిష్టతను కొనియాడే పాటలు పాడుతూ నృత్యాలుంటాయనీ, చిన్న చిన్న సందేశాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. కర్నూలు పట్టణంలో సి క్యాంపు దగ్గర సాయంత్రం ఆరు గంటలకు భారీ సభను నిర్వహిస్తామని తెలిపారు. 14, 15వ తేదీల్లో నంద్యాల, కడప జిల్లా, మదనపల్లి, పలమనేరు జిల్లాల్లో ప్రచారం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. దేశ ప్రగతికి వెన్నెముకగా నిలవడమే కాకుండా, సామాజిక న్యాయాన్ని కొంతైనా కల్పించడంలో ప్రభుత్వ రంగాల పాత్రను విశిష్టంగా ప్రజలకు తెలియజేస్తూ ఈ జాత ముందుకు సాగనున్నదని తెలిపారు.

18న టీజీఎస్‌ఓఏ ఎన్నికలు


- నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల అధికారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సెక్రెటేరియట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీఎస్ఓఏ) ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఎన్నికల అధికారి ఎస్. శంకర్ ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈనెల 4న జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించామని తెలిపారు. 13న నామినేషన్ల దాఖలు, 14 సాయంత్రం 5 గంటల వరకు విత్‌డ్రాకు అవకాశం కల్పించినట్టు పేర్కొన్నారు. 18న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామనీ, అనంతరం ఫలితాలను వెల్లడిస్తామని తెలిపారు. కాగా ఈ ఎన్నికల్లో 180 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

మహిళలను ఢీకొట్టిన కారు

- ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

కాలినడకన వెళ్తున్న మహిళలను కారు ఢీకొట్టడంతో ఇద్దరు మృతిచెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా పట్టణ శివారులోని రంగంపల్లి వద్ద మంగళవారం జరిగింది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారు జామున 5 గంటలకు కూలి పని చేసుకుని రోడ్డుపై నడిచి వెళ్తున్న మహిళలను వెనుకనుంచి కారు ఢీకొట్టింది. దీంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో మహిళ తీవ్రంగా గాయపడింది. మతులు పెద్దపల్లి పట్టణం ఉదయ నగర్‌కు చెందిన కుక్క అమృత, కుక్క భాగ్యగా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన కుక్క పద్మను స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గురుకులాల పనివేళలు సవరించాలి

- సీఎస్ శాంతికుమారికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ నేతల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురుకులాల పనివేళలను సవరించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారిని వారితోపాటు గురుకుల విభాగాల బాధ్యులు దూలం ఎల్లయ్య (ఎస్సీ గురుకుల), జి రాంబాబు, ఎం మహేష్ (మైనార్టీ గురుకుల), జి లివిన్‌స్టన్ (బీసీ గురుకుల), బి సురేందర్ (ఎస్టీ గురుకుల) కలిసి వినతిపత్రం సమర్పించారు. గురుకులాల టైం టేబుల్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్చాలని కోరారు. విద్యాహక్కు చట్టానికి అనుగుణంగా బోధనా సమయం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఉండే విధంగా మార్పు చేయాలని సూచించారు. అన్ని గురుకులాల్లో ఒకే పనివేళలను నిర్ణయిస్తూ ఈ ఏడాది జులై రెండున సీఎస్ ఇచ్చిన ఉత్తర్వులు శాస్త్రీయంగా లేవని తెలిపారు. విద్యార్థులపై ఒత్తిడి పెంచేదిగా ఉందని పేర్కొన్నారు. వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని వివరించారు. గురుకులాల ప్రాంగణాల్లో వసతి గృహాలు లేనందున ఈ పనివేళలు సిబ్బందికి కూడా కష్టంగా మారాయని తెలిపారు. ఉదయం ఎనిమిది నుంచి 11.15 వరకు ఏకబిగిన తరగతి గదిలో కూర్చోవడం, పది నిమిషాల వ్యవధిలోనే 600 మంది విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడం, సాయంత్రం స్నానాలకు 15 నిమిషాలు మాత్రమే సమయం నిర్ణయించడం సమంజసం కాదంటూ పలువురు మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారని వివరించారు. విద్యార్థులకు ఉదయం ఏడు గంటలకు అల్పాహారం అందించి మధ్యాహ్నం 1.30 గంటలకు భోజనం పెట్టడంతో ఆకలికి ఆగలేకపోతున్నారని పేర్కొన్నారు. సాయంత్రం 4.30 గంటలకు స్నాక్స్ ఇచ్చి, 6.30 గంటలకే భోజనం పెట్టడంతో సరిగా తినడం లేదని తెలిపారు. పడుకునేముందు ఆకలి అంటున్నారని వివరించారు. గురుకులాల పనివేళలు విద్యార్థులకు అనుకూలంగా సవరించాలని కోరారు. గురుకులాల సిబ్బంది వేతనాలను 010 పద్దు ద్వారా ప్రతినెలా మొదటి తేదీన చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని గురుకుల సొసైటీల్లో కామన్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు కామన్ సర్వీసు నిబంధనలను రూపొందించాలని కోరారు. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018కి అనుగుణంగా చేసిన రీ అలైన్‌మెంట్‌పై ఉపాధ్యాయుల వినతులను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. కోర్టు వివాదాలను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు గెజిటెడ్ హోదా ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కంటే అదనంగా వేతనాలు (పారిటీ స్కేళ్లు) అమలు చేయాలని వివరించారు. గురుకుల ఉపాధ్యాయులపై పనిభారం, మానసిక ఒత్తిడిని తగ్గించాలని సూచించారు. ఇతర ఉపాధ్యాయులతో సమానంగా ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్యం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గురుకుల ఉపాధ్యాయులకు జీపీఎస్, టీజీజీఎల్ఐ అమలు చేయాలని తెలిపారు. కేర్‌టేకర్, డిప్యూటీ వార్డెన్లను ప్రత్యేకంగా నియమించాలనీ, ఉపాధ్యాయులను నైట్‌డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు. వారు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. సీఎస్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు తగిన ఆదేశాలిస్తామన్నారని తెలిపారు.

సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు నమోదు చేయాలి

- ప్రజావాణిలో ఎన్‌పీఆర్‌డీ ప్రతినిధి బృందం వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 21రకాల వైకల్యాల వివరాలను నమోదు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేసింది. దీనిపై ప్రజావాణి అధికారి దివ్యదేవరాజన్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె వెంకట్, ఎం అడివయ్య మాట్లాడుతూ కుటుంబ యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్ -1 ఫారంలో 13వ నెంబర్ కాలమ్ లో మీరు దివ్యంగులా అని అడిగారని తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21రకాల వైకల్యాలను గుర్తించిందని పేర్కొన్నారు. సర్వే పత్రంలోని కాలమ్ 13 లో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనలు పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్ ఇచ్చారనీ, అందులో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవని తెలిపారు. 21రకాల వికలాంగుల వివరాలు సేకరించడానికి ప్రతి వైకల్యానికి ఒక కోడ్ ఉండాలనీ, అందుకు తగిన విధంగా కోడ్‌లు కేటాయించి సర్వే కొనసాగించాలని డిమాండ్ చేశారు. 21రకాల వైకల్యాలకు సదరం సర్టిఫికెట్లను వెంటనే జారీ చేసే విదంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతినిధి బ ందంలో సంఘం రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జె దశరథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శశికల, కే చంద్రమోహన్, జె మల్లేష్, సుల్తాన్ రమేష్, సావిత్రమ్మ, పి జగదీష్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి పతి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల జోలికొస్తే ఖబడ్దార్

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం : టీజీఈ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్
- ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతంకుమార్
- వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన
- రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ వికారాబాద్ కలెక్టరేట్ / హైదరాబాద్

ఉద్యోగుల జోలికి వస్తే ఖబర్దార్ అని, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డితోపాటు ఇతర అధికారుల మీద లగచర్ల గ్రామంలో జరిగిన దాడిని టీజీఈ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతంకుమార్ ఖండించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై ఫార్మా బాధిత రైతులు చేసిన దాడిని ఖండిస్తూ వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు మంగళవారం ఆందోళన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, విధులు బహిష్కరించి, పెన్ డౌన్ చేశారు. వీరికి టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు, ట్రెసా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంఘీభావం తెలిపారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉద్యోగస్తులు నిరసనలు చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి, పెన్‌డౌన్ చేశారు. తాండూర్, బొంరాస్‌పేట, పెద్దేముల్, కోట్‌పల్లి మండలాల్లో ఉద్యోగులు ఆందోళన చేసి, పెన్‌డౌన్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల జిల్లా కలెక్టర్‌పై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పలు జిల్లాల్లో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడంతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరసనలు తెలిపారు. అధికారులపై దాడి చేసిన వారిని శిక్షించాలని ఈ సందర్భంగా ఉద్యోగులు డిమాండ్ చేశారు.

వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట జరిగిన ఆందోళనలో ఏలూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అధికారులపై జరిగిన పాశవిక దాడి ముందస్తు పథకం ప్రకారమే చేసిన దాడిగా చూడాలని, రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వర్తిస్తున్న తమపై దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. నిందితులను శిక్షించడంతో పాటు బాధిత రైతుల వెనుక ఉండి నడిపించిన వారిని కూడా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డంప్రసాద్.. నియోజకవర్గం కావడంతో ఉద్యోగులను అడ్డంపెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ అనిశ్చితి సృష్టించి లబ్ది పొందాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్రచేయడం సిగ్గుమాలిన చర్య అని అభిప్రాయపడ్డారు.

ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా తమకు మద్దతు ఇవ్వకపోవడం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడేది ఉద్యోగస్తులు మాత్రమేనని తెలిపారు. రాత్రింబవళ్లు ఎలాంటి సౌకర్యాలు లేని ప్రాంతాల్లో కూడా మహిళలు సైతం ఉద్యోగాలు చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్‌పైనే దాడి జరిగితే.. ఇక చిన్న ఉద్యోగుల పరిస్థితి ఏంటనీ ప్రశ్నించారు. భౌతికంగా దాడులు చేసిన వారి వెనకాల ఎవరున్నా సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీనిలో రాజకీయ కుట్ర కోణం ఉందన్నారు. 206 సంఘాలతో ఉన్న జేఏసీలో 10 లక్షల ఉద్యోగులు పనిచేస్తున్నామని, వ్యవస్థని ఆపే దమ్ము, ధైర్యం ఉద్యోగస్తులకు ఉన్నదని, అది అందరూ గుర్తించాలని హితవు పలికారు. తమ జోలికొస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కె.నిరంజన్‌రావు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి జి.విజయేందర్, టీజీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యామ్, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు శివకుమార్, త్రిష కలెక్టరేట్ విభాగం అధ్యక్షులు దీపక్, వికారాబాద్ డివిజన్ అధ్యక్షులు రమేష్‌కుమార్, అజ్మద్ పాషా, జిల్లా ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

లగచర్ల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయండి

వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం చైర్మెన్ వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం మంగళవారం హైదరాబాద్‌లో డీజీపీ జితేందర్‌ను కలిసి వినతి పత్రం అందించింది. అనంతరం లచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ విషయమై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, కడా ప్రత్యేకాధికారి, తహశీల్దార్, ఇతర అధికారులపై రైతుల ముసుగులో కొందరు పథకం ప్రకారం దాడి చేశారని ఆరోపించారు. ఘటన వెనుక ఉన్న వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరగా, సానుకూలం గా స్పందించారని తెలిపారు.. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తిలేదనీ, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయనున్నట్టు డీజీపీ చెప్పారని వివరించారు. ప్రజాసేవ చేస్తున్న అధికారులపై దాడులు చేసేలా ఉసిగొల్పడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లా కలెక్టర్ గ్రామానికి వచ్చినప్పుడు తమ అభిప్రాయాన్ని రైతులు, గ్రామస్తులు స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు. కానీ అదే కలెక్టర్ పట్ల దురుసుగా ప్రవర్తించడం, మిగతా అధికారులపై భౌతికదాడులకు దిగడం, వాహనాలను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. అధికారులపై భౌతిక దాడులు చేసే సంస్కృతిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులపై భౌతికంగా దాడి చేసి గాయపర్చినప్పుడు నోరు మెదపని వారు, నిందితులను అరెస్టు చేస్తే ఖండించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ఉద్యోగులపై జరుగుతున్న దాడుల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉద్యోగులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కె.రామకృష్ణ, ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రెటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, రాధ, తెలంగాణ నిర్మల, చంద్రశేఖర్‌గౌడ్, రాబర్ట్‌బ్రూస్, పుష్పలత, తిరుపతి, విజయ్‌కుమార్, హరీందర్‌సింగ్, తదితరు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు పరామర్శల వెల్లువ

లగచర్ల ఘటన నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్‌ను పలువురు సివిల్ సర్వీసెస్, ఇతర ఉద్యోగులు మంగళవారం హైదరాబాద్‌లో పరామర్శించారు. దాడి ఘటనను హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, సొంత బ్యాచ్ ఐఏఎస్‌లు కలిసి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2017 బ్యాచ్‌కు చెందిన ప్రతీక్ జైన్ వికారాబాద్ కలెక్టర్‌గా కంటే ముందు రంగారెడ్డి జిల్లాలో అదనపు కలెక్టర్‌గా పని చేశారు. మంచి పనితీరుతో జిల్లాలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో విధుల్లో నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ప్రజాపక్షం వహించే అధికారిపై దాడి చేయడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. దాడిపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఐఏఎస్ అధికారుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సీసీఐ నిర్లక్ష్యంతో నష్టపోతున్న రైతులు

- ప్రభుత్వంపై కేంద్రమంత్రులు ఒత్తిడి తేవాలి
- మార్కెట్‌లో రైతులకు కనీస వసతులు కల్పించాలి : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పని చేయకపోవడం వల్ల రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ అన్నారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి బృందం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని పత్తియార్డును సందర్శించి రైతులతో మాట్లాడారు. వారికి అందుతున్న ధర, పెట్టిన పెట్టుబడి.. తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ.. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ. 7521 పత్తి రైతులకు అందక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాష్ట్రం నుంచి ఎంపీలుగా గెలిచి కేంద్రంలో మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి.. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సీసీఐ కొనుగోలు కేంద్రాలను పెంచి మొత్తం పత్తిని కొనుగోలు చేసేలా చూడాలని కోరారు. గతేడాది రైతులు రాష్ట్రంలో 55లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తే సరైన ధర రాకపోవడంతో ఈసారి 44 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు చేసినట్టు తెలిపారు. గతేడాది 12లక్షల మెట్రిక్ టన్నుల పంటను సీసీఐ కొనుగోలు చేస్తే, ప్రయివేటు వ్యాపారులు 16లక్షల మెట్రిక్ టన్నుల సరుకు కొనుగోలు చేసినట్టు చెప్పారు. సీసీఐ కేంద్రాలు సరిపడా లేకపోవడం వల్ల ప్రయివేటు వ్యాపారులు.. పత్తిని క్వింటాకు రూ. 500 నుంచి వెయ్యిపైగా తగ్గించి కొనుగోలు చేస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు చేసిన సీసీఐ అధికారులు సకాలంలో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. వ్యవసాయ మార్కెట్లలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో సగం వరకు పత్తి రైతులే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, కడియాల వీరాచారి జిల్లా నాయకులు కొంగర నరసింహస్వామి, బోల్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రజాపాలన విజయోత్సవ వేడుక

- ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గురువారం నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవాల ప్రారంభ వేడుకల ఏర్పాట్లను సీనియర్ ఐఏఎస్ అధికారులు మంగళవారం పరిశీలించారు. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్.ఎస్.హరీష్, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకటరావు, సమాచార శాఖ చీఫ్ ఇంజినీర్ రాదాకిషన్, ప్రాంతీయ సమాచార అధికారి జయరామూర్తి, రోడ్లు, భవనాల శాఖ అధికారులు, ఇంజనీర్లు ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7నాటికి ఏడాడి పూర్తి కానున్న నేపథ్యంలో నిర్వహించబోతున్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. సంవత్సర కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు ఈ వేడుకల్లో సర్కార్ వివరించనుంది. దాదాపు 14 వేల మంది పాఠశాల విద్యార్థులతో విద్యా దినోత్సవాన్ని ఈ సందర్భంగా నిర్వహిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

బాసర ట్రిపుల్‌ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలి

- చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి
- సీఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాసర ట్రిపుల్‌ఐటీలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బాసర ట్రిపుల్‌ఐటీలో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకుండా పూర్తిస్థాయి వైస్ చాన్సలర్ (వీసీ)ని నియమించకుండా తాత్సారం చేస్తున్నదని విమర్శించారు. నాణ్యమైన భోజనం అందించకుండా, కాంట్రాక్టర్లు ఏది ఇస్తే అదే తినేలాగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వసతులు కల్పించకుండా, నిధులు ఇవ్వాలంటూ విద్యార్థులు ఆందోళన బాట పట్టినా ప్రభుత్వాలు స్పందించడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సందర్భంలో విద్యార్థులు ఆందోళన దగ్గరకు గోడ దూకి మరీ లోపలికి వెళ్లి తాము అధికారం లోకి వస్తే సమస్యలను పరిష్కారం చేస్తామంటూ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 11 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు సమస్యలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పరిష్కారం చేయలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, నిధులిచ్చి బాసర ట్రిపుల్ ఐటీని అభివృద్ధి చేయాలని కోరారు. ఆర్మూర్ విద్యార్థిని మరణంపై సమగ్ర విచారణ జరిపించాలనీ, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాసర ట్రిపుల్‌ఐటీకి పూర్తిస్థాయి వీసీని నియమించి తక్షణమే సమస్యలు పరిష్కరించాలన్నారు.

బాసర ట్రిపుల్‌ఐటీని సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించాలి : ఏఐఎస్ఎఫ్

బాసర ట్రిపుల్‌ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి బాసర ట్రిపుల్ ఐటీ ప్రాంగణాన్ని సందర్శించాలని కోరారు. బాసర ట్రిపుల్‌ఐటీలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని తెలిపారు. ఈ ఏడాది ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వివరించారు. విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకోవడానికి గల కారణాలు ఏంటో వారి బాధలు తెలియాలంటే ఆ ప్రాంగణంలో విద్యార్థులతో ప్రభుత్వం లేదా విద్యాశాఖ అధికారులు ముఖాముఖి నిర్వహించాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి రాగానే బాసర ట్రిపుల్‌ఐటీని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహిస్తామంటూ రేవంత్‌రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. 11 నెలలు కావస్తున్నా విద్యాశాఖ సీఎం వద్దే ఉన్నా ఎందుకు సందర్శించ లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు మనోధైర్యం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు.

'జమిలీ' ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగకరం

- ఆర్థిక, రాజకీయ సమానత్వం కలిగేలా కులగణన ఉండాలి : సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ
- బీఆర్ఎస్ రాజకీయ కుట్రలను అనుసరిస్తోంది
- పేదల భుజాలపై తుపాకులు పెట్టి సర్కార్‌ను కాల్చే యత్నం
- వికారాబాద్ రైతుల సమస్యను.. దాడిని వేర్వేరుగా చూడాలి
- సర్వేలో అభ్యంతరకర అంశాలు : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని, అనర్థాలకు దారి తీసి లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం వాటిల్లుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ అన్నారు. మంగళవారం హైదరాబాద్ ముక్దుమ్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహారాష్ట్ర, జార్ఖండ్ శాసన సభ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే, ప్రధాని మోడీ జమిలి ఎన్నికలకు సిద్ధమవుతారన్నారు. లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగించే రీతిలో మోడీ, అమిత్ షా రాజకీయాలు చేస్తున్నారని, వారు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరంగా మారారని విమర్శించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇంటికి ప్రధాని మోడీ వెళ్లడం, ఆయనను ప్రధాన న్యాయమూర్తి ఆహ్వానించడం రెండూ తప్పేనని, రాజకీయాల్లో ఇది దుష్ట సంప్రదాయమని, ఇలాంటివి న్యాయ వ్యవస్థకు కలంకం తీసుకొస్తాయని చెప్పారు. దేశంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలను మోడీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మోడీది విష కౌగిలిలాంటిన్నారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణన మంచి కార్యక్రమమని, కానీ అనవసరమైన ప్రశ్నలతో వివాదాస్పదం చేసుకోవద్దని ప్రభుత్వానికి సూచించారు. కులగణనలోని ప్రశ్నలు సరళతరంగా ఉండాలని, ఆర్థిక, రాజకీయ, సమానత్వం కలిగేలా కులగణన ఉండాలని సూచించారు. వికారాబాద్ కలెక్టర్‌పై దాడి సరైంది కాదన్నారు. అదే సమయంలో రైతుల బాధ, వారి ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. దాడి చేశారనే నెపంతో ఒక రాజకీయ పార్టీకి చెందిన వారని ముద్ర వేసి రైతులపై చర్యలు తీసుకోవద్దని కోరారు.సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రాజకీయ కుట్రను అనుసరిస్తున్నట్టు కనిపిస్తున్నదని, పేదల భూజాలపై తుపాకులు పెట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. విగ్రహ ధ్వంసం, రాష్ట్రంలో జరుగుతున్న వరుస ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కేటీఆర్‌కు రక్షణ కవచం కావాలని, అందుకే ఆయనకు కమ్యూనిస్టులు గుర్తు కొస్తున్నారని, కానీ తాము ప్రజలకు మాత్రమే కవచంగా ఉంటామని విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సీఎం మారుతారని బీజేపీ శాసన సభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి చెబితే, మరోవైపు సీఎం ఎ.రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యలు ఉన్నాయని కేటీఆర్ చెబుతున్నారని, ఈ రెండు వ్యాఖ్యల మధ్య సంబంధాలు ఉన్నాయని చెప్పారు. వికారాబాద్ జిల్లాలో అధికారులపై దాడిని తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యను, దాడి జరిగిన కోణాన్ని వేర్వేరుగా చూడాలని సూచించారు. దాడి పేరుతో పేదల, రైతులపై ఎలాంటి కేసులూ నమోదు చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల పంట భూములు కాకుండా.. జనవాసాలకు సంబంధం లేని దూరమైన ప్రాంతాల్లో కాలుష్య నివారణ చర్యలు చేపట్టి ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయాలని సూచించారు.



కులగణన విషయంలో రెండు, మూడు అంశాలు అభ్యంతరకరంగా ఉన్నాయని, ఆధార్ ఐచ్చికం అని పెట్టినప్పటికీ దరఖాస్తుదారులను ఒప్పించాలని సూచించారని అన్నారు. ఆస్తులు, ఆదాయం, అప్పులు లాంటి సమాచారం ఎందుకు అడుగుతున్నారని, ఇలాంటి ప్రశ్నల ద్వారా ప్రజల్లో భయందోళన కలుగుతుందని చెప్పారు. కులగణన వల్ల సమాజం విచ్ఛిన్నమవుతుందని బీజేపీ చెబుతోందని, కానీ.. కులంతో విచ్ఛినం జరుగుతుందా?, మతంతో విచ్ఛిన్నం జరుగుతుందా..? ఎన్ఆర్సీ ద్వారా విచ్ఛిన్నం జరగదా అని ప్రశ్నించారు. బీజేపీది ప్రమాదకరమైన భావజాలమని, ఆ పార్టీకి కులగణన వద్దని, మతం కావాలని, ఇది దేశానికి ప్రమాదకరమని అన్నారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ విధించడం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన వారికి రుణమాఫీ చేయాలని సూచించారు. మూసీ, హైడ్రా విషయంలో ఈనెల 14న మేధావులతో కలిసి రౌండ్ సమావేశం నిర్వహిస్తామని, ఇందులో అన్ని అంశాలనూ చర్చించి, సీఎంకు లేఖ రాయనున్నట్టు తెలిపారు.

అనర్హులకు అమృత్ టెండర్లు

- అందుకే రద్దు చేశాం
- రూ.65 కోట్లు మిగిలాయి : మంత్రి కోమటిరెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం పథకం అమృత్ టెండర్లను బీఆర్ఎస్‌లో హయాంలో అనర్హులకు ఇచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. అందుకే వాటిని రద్దుచేసి తిరిగి టెండర్లు పిలిచామన్నారు. తద్వారా రూ. 65 కోట్లు మిగిలాయని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ కేటీఆరే అనర్హులకు అమృత్ టెండర్లు కేటాయించారని ఆరోపించారు. వాళ్ల బంధువులకు అధిక రేటుకు ఇచ్చారని చెప్పారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి చేసేది ఏమీ లేదన్నారు. జైలు తప్పించుకునేందుకు ఆయన ఢిల్లీ వెళ్లారని వ్యాఖ్యానించారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని చెప్పారు. అమృత్ పథకంలో అక్రమాలకు పాల్పడ్డ కేటీఆర్, ఢిల్లీలో అమిత్‌షాను కలవడానికి వెళ్లారని చెప్పారు. వికారాబాద్ కలెక్టర్‌పై బీఆర్ఎస్ నేతలే దాడిచేశారని చెప్పారు. తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

వ్యక్తి అదృశ్యం..



నవతెలంగాణ-హాయత్ నగర్
వ్యక్తి అదృశ్యమైన సంఘటన హాయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాయత్ నగర్ లోని రాఘవేంద్ర కాలనీ ఫేజ్ 2 లో నివాసం ఉంటున్న జంపాల నాగలక్ష్మి సైదులు దంపతులు. సైదులు మంగలి దుకాణం(హెర్ కటింగ్) పనిచేస్తుంటాడు. 20 రోజుల క్రితం ఇంటి నుంచి దుకాణానికి వెళ్తున్నానని చెప్పి ఇప్పటికి తిరిగి రాకపోవడంతో అతని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్



నవతెలంగాణ-చంపాపేట్
సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింగరేణికాలనీ, ఖాజాబాగ్ గుడిసెల్లో మలక్ పేట్ ఎక్సైజ్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఖాజాబాగ్ గుడిసెల్లో నివసించే షేక్ హబీబ్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నాలు చేస్తుండగా అతడిని పట్టుకొని తనిఖీ చేశారు. ఈ మేరకు అతని వద్ద 200 గ్రాముల గంజాయి లభించింది. హబీబ్‌ను అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు మలక్ పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ నాయక్ తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్టు ఆయన చెప్పారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

15 నుంచి 17 వరకు ఇస్తేమా సమావేశాలు



- **పహాడి షరీఫ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు**

నవతెలంగాణ-బడంగ్‌పేట్
జమాతే ఇస్లామి హింద్ ఆర్గనైజేషన్ కు సంబంధించి వారు పది సంవత్సరాలకు ఒకసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇజ్తేమా సమావేశాలను పహడి షరీఫ్ పీఎస్ పరిధిలో ఈనెల 15 తేదీ నుంచి 17 తేదీ వరకు నిర్వహించనున్న నేపథ్యంలో అట్టి కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మంగళవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బందోబస్తుకు సంబంధించి స్థానిక పోలీసులకు పలు సలహాలు సూచనలను చేశారు. అంతేకాకుండా ఇక్కడ ఏర్పాటు చేసే సీసీ కెమెరాలు పర్యవేక్షించేందుకు కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా శ్రీశైలం హైవే రోడ్డుపై ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశాలకు జమాతే ఇస్లామీ హింద్ ఆర్గనైజేషన్ సభ్యులను ఆహ్వానించడం జరిగిందని, 3 రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు ముస్లిం మైనార్టీలు వివిధ ప్రాంతాలను నుండి అధిక సంఖ్యలో హాజరవుతారని,వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి 15,000 మంది సభ్యులు హాజరవుతున్నారని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమ నిర్వహణ ఎటువంటి అవాంతరాలు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సీపీతో పాటు మహేశ్వరం జోన్ డీసీపీ సునీతా రెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

టీజీపీఎస్ గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- **అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.ముకుంద రెడ్డి**



నవతెలంగాణ-సిటీబ్యూరో
టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. ముకుంద రెడ్డి, డీఆర్వో ఈ.వెంకటాచారి అధికారులకు సూచించారు. మంగళవారం టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, స్ట్రాంగ్ రూమ్, జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, డీవో, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్‌తో ట్రైనింగ్ కమ్ కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పేపర్-1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష, సాయంత్రం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు పేపర్ -2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష ఉంటుందన్నారు. 18న సాయంత్రం 3.00 గంటల నుంచి 5.00 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్ష ఉంటుందని వారు తెలిపారు. టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు సాయంత్రం పరీక్ష కోసం 1.30 గంటలకు కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని ఎగ్జామ్స్ సెంటర్‌లోకి అనుమతించబోమన్నారు. జిల్లాలో 45918 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్ష రాస్తున్నారనీ, వారికోసం 102 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పీడబ్లూడీ అభ్యర్థులకు 27 కేంద్రాలను కేటాయించామన్నారు. అభ్యర్థులు బాల్ పాయింట్ పెన్నులు(నలుపు/నీలం), పెన్సిల్, ఎరేజర్, హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటయ్యే ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకురావాలని, అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే రాయాలన్నారు. మొబైల్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. పరీక్ష జరిగేటప్పుడు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, కేంద్రాల వద్ద ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలన్నారు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎంలు, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ భాస్కర్, ఏసీపీ కిషన్, జాయింట్ కస్టోడియన్, చీఫ్ సూపరిటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జహురుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం ప్రతి గింజనూ కొనుగోలు చేస్తుంది



- **టెస్కాబ్ వైస్ చైర్మెన్ కొత్త కుర్మ సత్తయ్య**

నవతెలంగాణ-తుర్కయంజాల్
ప్రభుత్వం రైతుల వద్ద నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తుందని టెస్కాబ్ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడ గ్రామం లో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధన్యం కొనుగోలు కేంద్రాలను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వడ్ల కొనుగోలుపై రైతుల సందేహాలకు వివరణ ఇచ్చారు, ప్రతి గింజ ప్రభుత్వం కొంటుందని, అలాగే ధాన్యం బస్తాలు ఉచితంగా కేంద్రం వద్ద ఇస్తారని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డీసీఎంస్ చైర్మెన్ కృష్ణ రెడ్డి, తుర్కయంజాల్ పీ ఏ సీ ఎస్ వైస్ చైర్మెన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, సంజీవ్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ రవి కుమార్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, మానిటరింగ్ ఆఫీసర్ గోపినాథ్ రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్



- **మేయర్ పారిజాత నర్సింహారెడ్డి**

నవతెలంగాణ-బడంగ్‌పేట్
రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుండడంతో అభివృద్ధి పథంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందుకు సాగుతున్నట్టు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.మంగళవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 5వ డివిజన్ వినాయక హిల్స్ కాలనిలో బీటీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డితో కలిసి మేయర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదల సంక్షేమానికి దోహదం చేస్తున్నట్టు తెలిపారు.ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ నిర్మాణ పనుల పరిశీలన
రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.మంగళవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 32వ డివిజన్ సీతా హెూమ్స్ కాలనిలో డ్రయినేజీ నిర్మాణం పనులను కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్‌లతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటం కోసం ఎంతో కృషి చేస్తున్నదని తెలిపారు.ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రైతులకు ఉచిత విద్యుత్,రైతు రుణమాఫీ తదితర అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





సీఎం సెక్రటరీని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మెన్

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్
సీఎం రేవంత్ రెడ్డి కార్యదర్శి జి.చంద్రశేఖర్ రెడ్డిని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలక వర్గ సభ్యులతో కలిసి మంగళ వారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కె ట్ అభివృద్ధితో, పలు అభివృద్ధి విషయాలు చర్చించినట్టు చిలుక మధు సూదన్ రెడ్డి తెలిపారు. కలిసిన వారిలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రఘుపతి రెడ్డి, నవరాజ్,గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్ పాల్గొన్నారు

కర్మన్‌ఘాట్ శ్రీ చైతన్యలో "నాసా కిట్ల పంపిణీ"



నవతెలంగాణ-చంపాపేట్
కర్మన్ ఘాట్ శ్రీ చైతన్య పాఠశాల యందు నాసా కిట్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఫణీమాధవి చేతుల మీదుగా విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించి వారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం సతీష్, ఆర్.ఐ రవీందర్ రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ రఘువంశీ, వైస్ ప్రిన్సిపాల్ సుందరసింగ్, డీన్ వెంకట రమణ, నినెం ఇన్‌ఛార్జ్ స్వాతి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి



- **వీఆర్పీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్ కుమార్, శివకృష్ణ**

నవతెలంగాణ-చంపాపేట్
వడ్డెరలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంజి సంతోష్ కుమార్ వడ్డే రాజ్ తమ్మిశెట్టి శివకృష్ణ వడ్డె రాజు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో బీసీ రిజర్వేషన్ ప్రత్యేక కమిషన్ చైర్మెన్ బూసాని వెంకటేశ్వరరావును కలిసి వడ్డెరల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు తమ వడ్డెరలకు ఎటువంటి రాజకీయ రిజర్వేషన్ కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడో ఒకచోట ఒక్కరు ఇద్దరు కార్పొరేటర్లు తప్ప వేరే రాజకీయ హెూదాల్లో లేరని తెలిపారు. గతంలో ఉన్న ఎంబీసీ రిజర్వేషన్ కూడా తీసివేసి బీసీఏలో చేర్చారని.. ఇంతవరకు బీసీ ఏలో ఎటువంటి రాజకీయ రిజర్వేషన్లు కానీ ఉద్యోగ రిజర్వేషన్లు గాని వడ్డెర్లకు అందడం లేదని చెప్పారు. ఒక విద్య రిజర్వేషన్ల తప్ప దేనిలోనూ రిజర్వేషన్‌కి నోచుకోలేకపోతున్నామని అన్నారు. వడ్డెర్లకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని గతంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా పలు సందర్భాల్లో చెప్పినట్టు గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ రిజర్వేషన్ ప్రత్యేక కమిషన్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీఎస్ నాయకులు గండికోట భరత్ కుమార్, బత్తుల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగుల జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -ఎల్బీనగర్
మహాత్మా గాంధీ న్యాయ కళాశాల చైర్మెన్ గంగుల గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు కొత్త పేట్ లోని మహాత్మా గాంధీ లా కాలేజీ లో అభిమానులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, దేప ఫౌండేషన్ చైర్మెన్ దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు మధ్య ఘనంగా సన్మానించారు. అనంతరం దేప భాస్కర్ రెడ్డి మాట్లాడు గంగుల గోవర్ధన్ రెడ్డి పేదలకు ఉచిత న్యాయ సలహాలు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలక ఉపేందర్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, చరణ్ రెడ్డి, పున్న గణేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కాలేజీ సిబ్బంది, పాల్గొన్నారు.



14 నుంచి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

- **రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**



నవతెలంగాణ-బడంగ్‌పేట్
ఈ నెల 14 నుంచి బడంగ్ పేట్‌లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ, రంగారెడ్డి బడంగ్ పేట్ యందు తేదీ.14-11-2024 నుండి 20-11-2024 వరకు పాఠశాల, కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం గ్రంథాలయ వారోత్సవాలు భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని 14 నవంబర్ నుంచి దివంగత మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జన్మదినం 19 నవంబర్ వరకు జరుపుతూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ అనేది విద్యార్థులకు, సామాన్యులకు గ్రంథాలయాల పట్ల అవగాహన కలిగించేందుకు ముఖ్య ఉద్దేశంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో గల విద్యావంతులు మేధావులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జిల్లా కేంద్ర గ్రంథాలయం బడంగ్ పేట్‌లో నిర్వహించే వివిధ కార్యక్రమాలు,పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం



- **చైర్మెన్ సిద్దాల బీరప్ప..**
- **లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు**

నవతెలంగాణ-బడంగ్ పేట్
నేటి విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు మనోధైర్యం కలుగుతుందని లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప తెలిపారు. మంగళవారం బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మెన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు కాగడాతో క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించినట్టయితే మానసికంగా దృఢంగా తయారవుతారని, మంచి క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. కబడ్డీ ఖో ఖో వంటి క్రీడలతో పాటు అనేక క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని సూచించారు. లార్డ్స్ పాఠశాల విద్యార్థులకు అనేక క్రీడల్లో రాణించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను పాఠశాల యాజమాన్యం అభినందించిందన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ పాఠశా లల డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహపురి కాలనీ సీనియర్ సిటిజన్ ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-నాగోల్
నాగోల్ డివిజన్ పరిధిలోని సింగపూర్ కాలనీ సీనియర్ సిటిజన్ ఫోరం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఫోరం సభ్యులు సమావేశమై ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.వి.ఎస్.ఆర్ మూర్తి, ఉపాధ్యక్షులుగా కే. కళ్యాణి ,ప్రధాన కార్యదర్శిగా జై లక్ష్మీకాంతరావు, కోశాధికారిగా ఎస్ జనార్ధన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎస్ శ్రీనివాసరావు, సాంస్కృతిక కార్యదర్శులుగా హేమసుందర్, కాళిదాసు కార్యవర్గ సభ్యులుగా విజయలక్ష్మి, శ్యామసుందర మూర్తి , డి .నారాయణరెడ్డి, పి, లక్ష్మి ముఖ్య సలహాదారులుగా ఆర్ కృష్ణమూర్తి, డి సుధాకర్ రెడ్డి, ఏ పిచ్చి రెడ్డిలను ఎన్నుకున్నారు.





అధికారులపై దాడి హేయమైన చర్య

- **టీపీఎస్ఏ**

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్
వికారాబాద్ జిల్లా కలెక్టర్, పరిపాలన అధికారి ప్రతీక్ జైన్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు మధు సూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీనివాస్‌లు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు చట్టపరిధిలో మాత్రమే పనిచేస్తారన్నారు. విధి నిర్వహణలో ఉన్న పరిపాలన అధికారి ప్రతీక్ జైన్‌పై కొందరు రైతుల ముసుగులో జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే దాడిని తీవ్రంగా పరిగణిస్తూ దాడికి పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అధికారుల ఆత్మ స్థైర్యం దెబ్బతిని విధి నిర్వహణలో ఆందోళనకు గురవుతారన్నారు. దాడికి పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని పక్షంలో అన్ని హెూదాల్లోని ప్రభుత్వ ఉద్యోగులు పరిపాలనను స్థంబింప చేస్తారని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘము హెచ్చరిస్తున్నదన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం నవంబర్ 13, 2024 www.navatelangana.com

బస్తీలలో పేదలకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలి

- జీహెచ్ఎంసీ హెల్త్ అసిస్టెంట్ కమిషనర్ పంకజకు కార్పొరేటర్ శ్రవణ్ వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బస్తీలలో పేదలకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మల్కాజిగిరి డివిజన్ ఓల్డ్ మల్కాజిగిరి రామాలయం వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్‌లో బస్తీ దవాఖాన పనులను పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అసిస్టెంట్ హెల్త్ కమిషనర్ పంకజను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే బస్తీలలో పేద ప్రజల కోసం ఉచిత వైద్య సదుపాయం కలిపించాలని కోరారు. దీనికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇస్తోందన్నారు. వెంటనే ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ చేసి తప్పకుండా ఏర్పాటు చేస్తామని అసిస్టెంట్ కమిషనర్ హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు.

భూగర్భ జలాల పైప్‌లైన్ పనులకు బడ్జెట్ మంజూరు చేయండి

- కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి
- జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డికి వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వాజ్‌పేయి నగర్ సెక్షన్, డిఫెన్స్ కాలనీ సెక్షన్‌లో భూగర్భ జలాల పైప్ లైన్ పనులకు బడ్జెట్ శాంక్షన్ చేయాలని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని హెచ్ఎండబ్ల్యూ ఎస్-ఎస్‌బీ కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కే.అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వినయక్ నగర్ డివిజన్‌లో చాలా రోడ్లపైన డ్రయినేజీ వ్యర్థాలను దాటుకొని నడవాల్సి వస్తుందనిన్నారు. డ్రయినేజీ వ్యర్థాలతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎండీ విడుతల వారీగా బడ్జెట్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



- ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత
- ఓయూ ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ 2వ చాంపియన్ షిప్ మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల కైవసం
- మూడు బంగారం, నాలుగు రజతం, నాలుగు కాంస్య పతకాలు స్వాధీనం

నవతెలంగాణ-ఘట్కేసర్

క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల మహేంద్ర హిల్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత అన్నారు. మంగళ వారం ఆమె మాట్లాడుతూ..ఈ నెల 9,10 తేదీలలో ఉస్మానియా యూనివ ర్సిటీ పరిధిలోని సింథటిక్ ట్రాక్ లో నిర్వహించిన అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల క్రీడా అకాడమీ బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్టు తెలిపారు. మల్లిక 10కిలోమీటర్లు, మరియు 5 కిలోమీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించిందని తెలిపారు. నేరళ్ల అనూష 10 కిలోమీటర్లు, మరియు 5 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం, 1500 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం, 4×100 మీటర్ల రిలే పరుగు పందెంలో కాంస్య పతకం సాధించినట్టు చెప్పారు. నరాల బుచ్చమ్మ షాట్ పుట్‌లో బంగారు పతకం, డిస్కస్ త్రో బంగారు పతకం, సత్య హైజంప్‌లో బంగారు పతకం, లాంగ్ జంప్ రజత పతకం, 4×100 మీటర్ల రిలే పరుగు పందెంలో కాంస్య పతకం, పి. అనూష 4×100 మీటర్ల రిలే పరుగు పందెంలో కాంస్య పతకం, చైతన్య 4×100 మీటర్ల రిలే పరుగు పందెంలో కాంస్య పతకం సాధించి ఓయూ ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ 2వ చాంపియన్ షిప్‌ను మహేంద్ర హిల్స్ డిగ్రీ కళాశాల కైవసం చేసుకున్నట్టు తెలిపారు. అలాగే ఈనెల 2, 3 తేదీలలో ఖమ్మం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన కేయూ ఇంటర్ కాలేజ్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్‌లో క్రీడా అకాడమీకి చెందిన పి. ఉషారాణి 10 మరియు 5 కిలోమీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించిందన్నారు. టాబు 1500 మరియు 800మీటర్ల పరుగు పందెంలో వెండి పతకం సాధించినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారికి మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్నేహలత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరూప రాణి, విజయ లక్ష్మి డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ మోహిని, డాక్టర్ వసంత, డాక్టర్ శివకుమారి, డాక్టర్ జ్యోతి, రజిత, డాక్టర్ రామ లక్ష్మణ్, జి.సుమలత, కవిత, జ్యోతిర్మయి, శ్వేత, అథ్లెటిక్స్ కోచ్ భిక్షపతి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని వినియోగించుకోవాలి



- మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్ రెడ్డి

నవతెలంగాణ - చర్లపల్లి

ప్రజలకు త్వరగా సేవలు అందుబాటులో ఉండాలని ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి కోరారు. కుషాయిగూడ పద్మావతి కాలనీలోని కేకేబీఆర్ గౌతమ్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తన ఆధార్ కార్డులో మార్పులు చేయించుకున్నారు. ఆధార్ కార్డులో మార్పులు చేర్పుల కోసం ఆధార్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆధార్ కేంద్రం నిర్వాహకులు పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. కుషాయిగూడలోని కేకేబీఆర్ గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఆధార్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శుభాగిని, వైస్ ప్రిన్సిపాల్ సుజాత, క్యాంపస్ ఇంచార్జి కృష్ణారావు, సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సారా వినోద్, కాంగ్రెస్ నేతలు ఎస్‌కె.కరీమ్, శ్యామ్, రాకేష్, రాజు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా : శ్రీదేవి



నవతెలంగాణ-చర్లపల్లి

చర్లపల్లి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో దశలవారీగా మౌలిక వసతులు కల్పిస్తూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. మంగళవారం సోనియా గాంధీ ఫేజ్-1 కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు తమ కాలనీలో విద్యుత్, కమ్యూనిటీ హాల్ సమస్యను పరిష్కరించాలని శ్రీదేవి యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్ రెడ్డి, సోనియా గాంధీ నగర్ ఫేజ్-1 సంక్షేమ సంఘం అధ్యక్షులు భిక్షపతి, కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి రాములు, రాజు, బాల నరసింహ, తాండ్ర యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

కాప్రా, ఏఎస్ రావు నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాగారం మెయిన్ రోడ్డులోని పద్మసాయి డెంటల్ క్లినిక్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని క్లబ్ ఛార్టర్ మెంబర్స్ లయన్ ఆర్పీ సేథ్, కంతేటి విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలను వివరించారు. ఈ క్యాంపులో 123 మంది అన్ని రకాల పరీక్షలు చేయించుకున్నారు. పలువురికి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయించటానికి ఏర్పాట్లు చేశారు. సౌత్ కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ ఆప్తోమెట్రిస్ట్ అనీల్ బృందం కండ్ల పరీక్షలు, దమ్మాయిగూడ పద్మసాయి డెంటల్ డాక్టర్ దినేష్ బృందం దంతాల పరీక్షలు, సియాన్ కాన్సర్ క్లినిక్ డాక్టర్లు కాన్సర్ స్క్రీనింగ్ చేశారు. జనరల్ పరీక్షలు ఫీజియోథెరపీతో పాటు బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేశారు. క్యాంపులో క్లబ్ అధ్యక్షురాలు ఎం.శ్రీదేవి, కార్యదర్శి చనమోలు వరప్రసాద్, సునీల్, మోహన్, దేవకృష్ణ, కేఎస్ఎం రెడ్డి, నరసింహ, మణి పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో 'టీజీఓ' నిరసన





కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం, లగిచెర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ మేడ్చల్ కలెక్టరేట్‌లో భోజన విరామ సమయంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలంగాణ గజిటెడ్ ఆఫీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం, అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు భద్రత కల్పించాలని కోరారు. ఇలాంటి ఘటన వల్ల అభద్రత భావన కలుగుతుందనీ, ఈ దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలనీ, ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు.

వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యర్శి, కార్యవర్గ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు.

కబ్జాలకు గురవుతున్న చెరువులను హైడ్రా రక్షించాలి

- అన్యాక్రాంతానికి గురైన స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీ.ఎస్ బోస్



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలో కబ్జాలకు గురవుతున్న కాప్రా, రామంతపూర్, నాచారం ఎర్రకుంట, ఉప్పల్ చెరువులను హైడ్రా పరిరక్షించాలని, అన్యాక్రాంతాలకు గురైన స్థలాలను కబ్జాదారుల నుండి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్. బోస్ డిమాండ్ చేశారు. ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బోస్ మాట్లాడారు. ఉప్పల్ నియోజకవర్గం లో అనేక చెరువులు కబ్జాలకు గురయ్యాయని, ప్రభుత్వ స్థలాలు కూడా అన్యాక్రాంతాలకు గురయ్యాయని విమర్శించారు. ప్రభుత్వం ఆస్తులను కాపాడాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఆక్రమణలకు గురైన చెరువులను కాపాడి ఆ చెరువులను సుందరీకరణ చేయాలని, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయాలని, చెరువుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా కబ్జాలకు తావు ఉండదని వారు అన్నారు. కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయా స్థలాలను స్వాధీన పరుచుకోవాలని వారు డిమాండ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్‌జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, కాప్రా పట్టణ కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సీపీఐ కార్యవర్గ సభ్యులు నారానర్సింహా పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్
- రూ.10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ - జవహర్‌నగర్

మురుగు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అభివృద్ధి పనులు చేస్తున్నామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 21వ డివిజన్ గాంధీ నగర్ కాలనీలో మున్సిపల్ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ కాలనీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలో మురుగు నీటి సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కల్లేపల్లి సదానంద్, డివిజన్ నాయకులు గుండ్ల నాగేష్, సాంబయ్య, నాయకం భాస్కర్, కాలనీ అధ్యక్షుడు సింగన్న బాలరాజు, యూసుఫ్ డాక్టర్, బస్తీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల దామాషాపై అభిప్రాయ సేకరణ

- నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయమై ఆసక్తి గల ప్రజాప్రతినిధులు, పార్టీలు, బీసీ సంఘాలు, ప్రజల నుంచి సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపనలను స్వీకరించడానికి నేడు ఉదయం 10.30 గంటలకు కొంగరకలాన్‌లో ఉన్న రంగారెడ్డి కలెక్టరేట్‌లో బుసాని వెంకటేశ్వరరావు, చైర్మెన్ డేడికేటేడ్ కమిషన్, బి.సైదులు, ఐఎఫ్ఎస్, సెక్రెటరీ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కులాల స్థితిగతులపై డేడికేటేడ్ కమిషన్‌కు వ్యక్తులు, నమోదిత, నమోదు కాని అసోసియేషన్ల నుంచి వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను వారి సంబంధిత విషయాలను పేర్కొంటూ సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపనలను డేడికేటేడ్ కమిషన్ ముందు హాజరై తెలియజేయాలని కోరారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

- కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, స్థానిక సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్‌బాగ్ మెయిన్ రోడ్డులో గత కొంత కాలంగా కాలనీవాసులు డ్రయినేజీ వ్యవస్థ వల్ల ఇబ్బంది పడుతున్నారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కార్పొరేటర్ మంగళవారం జీహెచ్ఎంసీ డీఈ లౌక్యా, ఏఈ సత్యలక్ష్మి వాటర్ వర్క్స్ డీజీఎం అశ్వితతో కలిసి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యుత్, వాటర్, డ్రయినేజీ మరమ్మతులు వంటి తదితర సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సయ్యద్ ముంతాజ్, జనరల్ సెక్రటరీ ఎస్వీఎస్ సుబ్రమన్యం, ట్రెజరర్ రవి కుమార్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

నాచారం అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో 'వన్డే కిసాన్ ఫీల్డ్ ట్రిప్' విజ్ఞాన యాత్ర





నవతెలంగాణ - చర్లపల్లి



ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొనే విద్యార్థులు తాదాత్మ్యం, సహనం విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించుకోవడం, అధ్యయనం చేయడం, ఇతివృత్తం గురించి వేరే కోణం నుండి ఆలోచించే అవకాశం లభిస్తుందని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ చిలక శివ్ కుమార్ అన్నారు. మంగళవారం నాచారం అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో 'వన్డే కిసాన్ ఫీల్డ్ ట్రిప్' విజ్ఞాన యాత్రను 7 నుండి 9వ తరగతి విద్యార్థులు ప్రకృతితో సంబంధాన్ని తిరిగి పొందడం కోసం వన్డే కిసాన్ థీమ్ పార్కుకు వెళ్లారు. ఈ విజ్ఞాన యాత్ర విద్యార్థులకు ఒక ప్రత్యేక అనుభూతిని అందించింది. రైతులు చేసే వ్యవసాయ పనులు అనగా, దుక్కి దున్నడం, నాట్లు వేయడం, పంట పొలాలకు నీళ్లు పెట్టడం మొదలైన పనులన్నీ విద్యార్థులు స్వయంగా చేసి ప్రత్యేకమైన అనుభూతిని పొందారు. అంతేకాక రోకండ్లతో వడ్లు దంచటం, కావిడితో నీళ్లు మోయడం, భూమిని సారవంతం చేసే వాన పురుగులను పట్టుకొని, అవి ఏ విధంగా భూమిని సారవంతం చేస్తాయో తెలుసుకున్నారు. ఇలాంటి విజ్ఞానవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు విద్యార్థులు పాఠశాల డైరెక్టర్ చిలకశివ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

మల్లాపూర్‌లో నేడు విద్యుత్‌కు అంతరాయం

- విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ నాగరాజు

నవతెలంగాణ - చర్లపల్లి

మల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33/11 కేవీ లక్ష్మీ నరసింహ నగర్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మల్లాపూర్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగరాజు మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు బీరప్ప గడ్డ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లైన్, మే ఫ్లవర్ హైట్స్, గ్రాండ్, లక్ష్మీ నరసింహ కాలనీ, బీఅండ్‌సీ ఎస్టేట్స్, మెహుల్, వెంచర్స్ లలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు తెలిపారు.

ఆదిరెడ్డి భౌతికకాయానికి సీపీఐ(ఎం) నేతల నివాళి



నవతెలంగాణ-కాప్రా

హెచ్ఎంటీ బేరింగ్స్ కంపెనీలో పి.ఎస్.ఎన్ మూర్తితో సుదీర్ఘకాలం పనిచేసిన సీపీఐ(ఎం) నాయకులు దొంగల ఆదిరెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, డీజీ.నరసింహారావులు ఆదిరెడ్డి భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం, జిల్లా కార్యదర్శి సభ్యులు కోమటి. రవి జె.చంద్రశేఖర్, కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు, నాయకులు సిహెచ్. ప్రసాద్, సిహెచ్. దేవి రెడ్డి, డీకే.దుర్గయ్య, కే వెంకటాచారి, పి. సోమయ్య చారి, వీరాస్వామి,ఉమాదేవి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా



నవతెలంగాణ - చర్లపల్లి

వికలాంగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. మంగళవారం కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య సభ్యులు వారి సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. డిసెంబర్ 3న జరగనున్న వికలాంగుల దినోత్సవానికి ముఖ్యతిథిగా హాజరు కావాలని కార్పొరేటర్‌ను సభ్యులు కోరారు.

విలేకరి లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరామర్శ



- మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సోమవారం తెల్లవారుజామున సఫిల్ గూడ రైల్వే స్టేషన్ వద్ద ప్రమాదవశాత్తు కింద పడి తలకు తీవ్రంగా గాయంతో పాటు, కుడికాలు మోకాలి కి పైన తుంటి వద్ద ఫ్రాక్చర్ కావడంతో దుండిగల్‌లోని అరుంధతి హాస్పటల్ లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న సీనియర్ విలేకరి లక్ష్మారెడ్డిని మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పటల్‌లోని సిబ్బందిని, అప్రమత్తం చేసి, ఎప్పటికప్పు డు పరామర్శిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ లకు సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు అరుంధతి హాస్పటలో అందించే ఉచిత సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

ప్రమాదవశాత్తు కాలుజారి పడి మహిళ మృతి



నవతెలంగాణ-కీసర

ప్రమాదవశాత్తు కాలుజారి పడి ఓ మహిళ మృతి చెందిన చెందిన సంఘటన మంగళవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం... కీసర గ్రామం లోని భారత్ పెట్రోల్ బంక్ పక్కనగల శివ శంకర్ ఎంటర్ ప్రైజెస్ బ్రిక్స్ కంపెనీలో పని చేస్తున్న దేవర్ల ఈరమ్మ (23) ఏండ్లు మదనాపురం, వనపర్తి, మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మహిళ పనిచేస్తున్న చోట ప్రమాదవశత్తు కాలుజారి పడగా తలకు గాయమైంది. చికిత్స నిమిత్తం చీర్యాల గ్రామం పరిధిలో గల విజయ ట్రామా హాస్పిటల్‌కు తీసుకెళ్లగా డాక్టర్ పరీక్షించి చనిపోయినదని నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - పోచారం

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో పాస్టర్స్ చర్చెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్స్ ఆధ్వర్యంలో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పోచారం మున్సిపాలిటీ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు.

ప్రెసిడెంట్‌గా బిషప్ ధనరాజ్ కోట, వైస్ ప్రెసిడెంట్‌గా రెవరెండ్ ఈవెంట్స్ పాల్, సెక్రటరీగా రెవరెండ్ దేవేంద్రప్ప, ట్రెజరీగా రెవరెండ్ జోసఫ్ మాచర్ల, జాయింట్ సెక్రటరీగా రెవరెండ్ ఇజ్రాయిల్, కమిటీ అడ్వైజర్లుగా రెవరెండ్ నోవా, నాగులపల్లి రెవరెండ్ సాంసన్, రెవరెండ్ కాంతారావు, తదితరులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హెచ్ఎంటీ విద్యుత్ సబ్ స్టేషన్ 11/33 కెవి.(ఏవోఎల్)లో ఫీడర్ల మరమ్మతుల కారణంగా బుధవారం తెలంగాణ స్పిన్నింగ్ మిల్ కాలనీ(పట్వారి ఎన్క్లేవ్)సమీపంలోని పల్స్ హాస్పిటల్ వీధి, ఎస్.బి.ఐ బ్యాంక్ వీధి,హెచ్.పి గ్యాస్ వీధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దీంతోపాటు,చింతల్ శ్రీ సాయి కాలనీలోని 11/33 కెవి.ఫీడర్ల మరమ్మతుల కారణంగా శ్రీ సాయికాలనీ,స్టార్ హెూమ్స్, నందానగర్, మారుతినగర్, గాంధీనగర్, సిలార్ గూడెం,వెంకటరామిరెడ్డి నగర్ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సిహెచ్. రాములు మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.



కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దుండిగల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అక్బర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ మొయిన్ అలీ, మినాయత్ హుస్సేన్, కత్బుద్దీన్,, అసద్ కురేషి తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

ప్రజా సమస్యలపై కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో దీన దయాళ్ నగర్‌లో సమస్యలపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి మంగళవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీలో దీన దయాళ్ నగర్‌లో పర్యటించిన క్రమంలో సబ్ లైన్‌లో వేయాల్సిన రోడ్ల గురించి స్థానికుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు వెంటనే జోనల్ కమిషనర్‌ను కలసి నిధులు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా బస్తీలో పర్యటిస్తే కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుస్తాయని తెలిపారు. ప్రధానంగా డివిజన్ పరిధిలోని అక్షయ్ ఎన్ క్లేవ్, నాగార్జున కాలనీ, ఫతేనగర్ స్మశాన వాటికలను అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించి తెలుసుకున్నారు. సమస్యాత్మక బస్తీ, కాలనీలో అధికారులకు స్థానిక సమస్యల తీవ్రత చూస్తే ప్రత్యక్షంగా చూస్తే తెలుస్తుందని కార్పొరేటర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం త్వరలో నిధులు మంజూరు చేస్తానని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు. బస్తీలో మరోమారు పర్యటించి ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా తక్షణమే తన దష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాననిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, ఈఈ, డీఈ, ఎస్.ఈ చిన్నారెడ్డి అధికారులతో పాటు బస్తీ అధ్యక్షులు కాసు మహేందర్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, రాము గౌడ్, సతీష్, సలావుద్దీన్, లక్ష్మణ్, కో- ఆర్డినేటర్ సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధిపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- చింతల చెరువు వద్ద చేప పిల్లల విడుదల



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ చింతల చెరువు వద్ద నిర్వహించిన చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువులలో మురుగునీరు కలవకుండా ఎస్టీపీలను నిర్మించడం జరిగిందని, తద్వారా మంచి చేపలు చెరువులలో లభ్యమవ్వడంతో పాటు పరిసరాలు మురుగుమయం కాకుండా ఆహ్లాదభరిత వాతావరణం ఏర్పడే విధంగా చేశామన్నారు. అదేవిధంగా ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ- ఏ లోకి మార్చాలనే డిమాండ్ ను ఇప్పటికే అసెంబ్లీలో చర్చించడం జరిగిందన్నారు. ఈ నియోజకవర్గ మత్స్యకారుల జీవన ప్రమాణాల పెంపు, అభివృద్ధిలో తన తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం చెరువు వద్ద గల కోటగుట్ట పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి,మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు,డైరెక్టర్లు కె.రాము, సత్యవతి, లక్ష్మణ్,జిల్లా మత్స్యశాఖ అధికారిని కీర్తి,గాజులరామారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు యాదగిరి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దుర్గయ్య,పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి... పేదల ఆరోగ్య పెన్నిధి : ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన ముగ్గురు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్‌ను ఆశ్రయించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.4.50 లక్షల విలువ గల మూడు ఎల్ఓసి చెక్కులను మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆరోగ్య భద్రత, భరోసానిస్తుందన్నారు. ఎల్ఓసి చెక్కులు మంజూరైన లబ్దిదారులు 131-కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ -2కు చెందిన శ్యామల భర్త నర్సింగ్ రావు రూ .1 లక్ష రూపాయలు, 128 - చింతల్ డివిజన్ చంద్ర నగర్ కు చెందిన సిహెచ్. చంద్రిక తల్లి సిహెచ్. లక్ష్మి రూ .1.50 లక్షలు, సూరారం కి చెందిన డి.తేజస్విని తండ్రి డి. పెంటయ్య రూ . 2 లక్షలు అందుకున్నారు

కుల గణనపై మోడీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

- బీసీ హక్కుల సాధన సమితి నాయకులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుల గణన చేస్తే అనైక్యత వస్తుందని రాంచీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలతో మరోసారి ఆయనకు బీసీ లపై ఉన్న విద్వేషం కనిపిస్తోందని, వెంటనే అలాంటి వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం షాపూర్ నగర్ కార్యాలయంలో వారు మాట్లాడారు. దేశంలో మోడీ వచ్చాక దేశ జనాభాలో 8 శాతం లేని అగ్రవర్ణాలకు పేదలు అనే పేరుతో 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారన్నారు. నేడు కులగణన జరిగితే 80 శాతంగా ఉన్న బీసీలు "తమ జనాభా ఎంతో ప్రభుత్వంలో అంత వాటా " అడిగితే అగ్రవర్ణాల వారి రాజకీయ, ఆర్థిక, సమాజిక స్థితిగతులు మారి బీసీలు ఎదుగుతారనే భయంతో ఒక కుట్రను మరోసారి ప్రజల మధ్య తీసుకొచ్చారని కావున బీసీలు వారి అసలు స్వరూపని గుర్తించి "మనమేంత మన వాటా అంత " అనే విధంగా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కుల గణన జరిగితే బీసీలు రాజకీయ వాటా అడుగుతారని,ఉద్యోగాలలో వాటా అడుగుతారని, ప్రమోషన్‌లో వాటా అడుగుతారని చివరగా రాజ్యాధికారమే చెప్పట్టే అవకాశం ఉందని అందుకే బీసీలు ఎదగకుండా అగ్రవర్ణాలే ఎదిగే విధంగా చూస్తూ బీసీలను వారి జనాభా ఎంతో కూడా తెలియకుండా చూసేందుకే కుల గణానను వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో బీసీ లు కూడా వారి వాటా కోసం సాధించడానికి రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు స్వామి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,బీసీ నాయకులు మల్లేష్,శ్రీనివాస్, నర్సింహ,అశోక్,ప్రసాద్ లు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

నవతెలంగాణ - కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, ఉషముళ్ళపూడి ప్రధాన రహదారి ఎల్లమ్మచెరువు వద్ద జరుగుతున్న, రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు వద్ద ప్రధాన రహదారిలో, జరుగుతున్న రోడ్డు విస్తరణ, పైప్ లైన్ నిర్మాణ పనుల వల్ల, వాహనదారులకు ఇబ్బంది ఏర్పడిందని, అతి త్వరలోనే నిర్మాణ పనులన్నీ పూర్తిచేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నాలా నిర్మాణ పనులు పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామారావు నగర్‌లో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నాలా పనులను కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి నాలా చుట్టుపక్కల నివసిస్తున్న వారి ఇండ్లలోకి వర్షాకాలంలో నాలా పొంగిపోయి మురిగినీరు చేరుకొని ఎంతో ఇబ్బందులకు గురయ్యే వారని తెలిపారు. బస్తీ వాసుల కోసం ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు చొరవతో ఈ నాలా సమస్యను పరిష్కరించుకుంటున్నామన్నారు. నిర్మాణ పనులలో ఎలాంటి జాప్యం లేకుండా పనులు జరపాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ, ఏఈ రంజిత్, డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, వెంకటయ్య యాదవ్, జ్ఞానేశ్వర్, రామ్ రెడ్డి, నరసింహ మాస్టర్, వెంకటరమణ, మహేష్ , శివ, యోగి రాజు, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుతో విద్యార్థుల బంగారు భవితకు బాటలు



- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

కృత్రిమ మేధస్సుతో విద్యార్థులు బంగారు భవితకు బాటలు వేసుకోవచ్చని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సూచించారు. మంగళవారం రంగారెడ్డినగర్ డివిజన్ డివిజన్ పరిధి గాంధీనగర్ లోని ఠాగూర్స్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బేస్డ్ కంప్యూటర్ ల్యాబ్"ను పాఠశాల చైర్మెన్,కరస్పాండెంట్ బండారు సాయికుమార్,పలువురు విద్యారంగ ప్రముఖులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యావ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పునికి పుచ్చుకొని విద్యార్థులు ఎదగాలన్నారు. కృత్రిమ మేదస్సుతో విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయవచ్చని, రానున్న రోజుల్లో ప్రతి రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తప్పనిసరి కానుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తకాలతో పాటు కంప్యూటర్ విద్య,శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలధిరోహించాలని ఆకాంక్షించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఏఐ సహాయంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది పలికిన ఠాగూర్స్ పాఠశాల యాజమాన్యానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డాక్టర్ ఇందిరా రాణి,ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఐటిఐ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు శ్రీనివాస్,ఆగర్ సైబర్ ఎక్స్ సంస్థ ఐటీ డైరెక్టర్ సుమన్, పాఠశాల డైరెక్టర్ నేహా బండారు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, జల్దాలక్ష్మీనాథ్,రహీం,కార్తీక్ గౌడ్, ఎర్వ సాయి,సతీష్ గట్టోజి, బాలు నేత,రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, వెలుగు ఎడ్యుకే షన్ ట్రస్ట్ ప్రతినిధి ఇక్కుర్తి నారాయణరావు,తదితరులు పాల్గొన్నారు.



కూన శ్రీశైలం గౌడ్‌కు పలు ఆహ్వానాలు, వినతులు..

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్‌ను షాపూర్ నగర్‌లోని వారి నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అలాగే పలువురు మాజీ ఎమ్మెల్యేకు పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయ ఆలయ కమిటీ వారు కూన శ్రీశైలం గౌడ్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. తదనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాపు సేవా సమితి వారు కార్తీకమాస వన మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా రావాలని ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ వారు ఇంద్రసేన గుప్తా శ్రీరాములు, యాదగిరి, నరసింహారెడ్డి, సురేష్, వీఎంఆర్ కాపు సేవ సమితి సభ్యులు లింగం రవి, మల్లికార్జునరావు, పి ఎస్ ఎన్ మూర్తి, కనక వెంకట్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేలో 5 కులాలను విశ్వబ్రాహ్మణులుగా గుర్తించాలి

- విశ్వకర్మ అధ్యక్షుడు కంచర్ల కృష్ణమూర్తి చారి



నవతెలంగాణ - బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకారులను విశ్వబ్రాహ్మణులుగా గుర్తించి ఒకే కులంగా లెక్కించాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ నియోజకవర్గం అధ్యక్షుడు కంచర్ల కృష్ణమూర్తి చారి, ఎర్రవెల్లి అశోకాచారి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐదు బీసీ, కుల వత్తిదారులను వేర్వేరుగా కాకుండా ఒకే కుల ప్రాతిపదికన లెక్కించాలని అన్నారు. అలా కాకుండా మొత్తంగా సర్వేలో పొందుపర్చడం వల్ల విశ్వకర్మయులకు అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌తోపాటు ఉద్యమంలో తొలి అమరుడైన శ్రీకాంత్ ఆచారి లాంటి ఎందరో మహానుభావులు ప్రత్యేక తెలంగాణ కోసం అమరులయ్యారని తెలిపారు. ఈ మేరకు చేతివత్తుదారులకు వద్ధాప్య పింఛన్లు, చిన్నతరహా పరిశ్రమలకు విద్యుత్, రజకులకు, నాయి బ్రాహ్మణువలే విశ్వబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా వత్తులను బట్టి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మ యులకు రాజకీయాలకు అనుగుణంగా రిజర్వేష న్లు కల్పించి వారిని రాజకీయ ఎదుగుదలకు ఆయా పార్టీల నేతలు పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించాలన్నారు. ఎర్రవెల్లి ప్రవీణ్ చారి, పొలిగారం కష్ణమాచారి, హనుమకొండ రవి, కుమార చారి, సాయిచారి, సందీప్ చారి తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ లీకేజీ సమస్యను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్టీయూ క్యాంపస్ లోపల ఉన్న డ్రయినేజీ లీకేజ్ సమస్య వల్ల చుట్టుపక్కల కాలనీలైన భగత్ సింగ్ నగర్ ఫేస్-1, 6వ ఫేస్ కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు స్థానికులు మంగళవారం ఈ విషయాన్ని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు దష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యను సత్వరమే పరిష్కరించవలసినదిగా జేఎన్‌టీయూ క్యాంపస్ వారికి, జలమండలి అధికారులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ జలమండలి మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి వెంకటేష్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - బాలానగర్

కూకట్ పల్లి నియోజక వర్గానికి చెందిన లబ్దిదారులకు రూ.4 లక్షల 32 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ కూకట్ పల్లి బాలానగర్ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, తూము మనోజ్, నరసింహ యాదవ్, విశాల్, సుదం, అరుణ్, బాలరాజు, అస్లాం, తదితరులు పాల్గొన్నారు



శ్రీశైల క్షేత్ర సన్నిధానంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ - కూకట్ పల్లి

శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబిక అమ్మవారిని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కు వేద పండితులు తమ ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భ్రమరాంబిక మల్లికార్జున అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తుముకుంట మున్సిపల్ చైర్మెన్ రాజేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

ఉర్స్ ఉత్సవాలకు కె.ఎం. ప్రతాప్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

128 చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ కాలనీలో హజ్రత్ జిందాషా మదార్, రహమతుల్లా ఆలే ఉర్స్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, దర్గా కమిటీ ముఖ్య సలహాదారులు, పెద్దలు కె.ఎం.ప్రతాప్‌ను విచ్చేయమని హజరత్ జిందాషా మదార్ దర్గా కమిటీ వారు మంగళవారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హజరత్ జిందాషా మాదర్ దర్గా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షులు షేక్ బాబుమియా,సభ్యులు మహమ్మద్ గౌస్, మమ్మద్ అన్సర్, వాజిద్,జావెద్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా జల్దా రాఘవులు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాంధీనగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్దా రాఘవులు తన జన్మదిన వేడుకలను మంగళవారం గాంధీనగర్ కమిటీ హాల్ వద్ద కుటుంబ సభ్యులు, స్థానికులు, పార్టీ నాయకుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. పలువురు వారు తెచ్చిన కేకును ఆయనతో కట్ చేయిస్తూ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ రాఘవులు నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు,యువజన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా యువ నాయకులు కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దుండిగల్ మున్సిపల్ ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల వందల మంది మధ్య హాజరై గజమాలతో కిషోర్ రెడ్డిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హ్యాపీ ఫేసెస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బీదలకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బొంగునూరి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ బాలానగర్‌లో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిబిరాన్ని పరిశీలించి బాలికల పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు లైన్స్ క్లబ్ వారిని అభినందించారు.

ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలి



నవతెలంగాణ - బంజారా హిల్స్

మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే భవన్ ప్రజాభవన్‌లో తమకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, ఫలితాలు వెలువడినా అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఆలస్యం చేస్తున్నారని ప్లకార్డులు ప్రదర్శిస్తూ జూనియర్ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆందోళన చేపట్టారు.

పీఎం విశ్వకర్మ దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి సంబంధించిన దరఖాస్తుల వెరిఫికేషన్ వేగవంతంగా పూర్తిచేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో పీఎం విశ్వకర్మ పథకంపై అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 19206 మంది దరఖాస్తు చేసుకోగా.. కేవలం 236 మందికి మాత్రమే రుణాలు అందించడంపై సంబంధిత అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో యుద్ధ ప్రాతిపదికన వెరిఫికేషన్ చేసి నివేదిక సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 19,206 దరఖాస్తులలో మిగిలిన 10,491 దరఖాస్తులు స్టేజ్ వన్ స్థాయిలో పరిశీలించి 15 రోజుల్లోగా జిల్లా స్థాయికి పంపాలన్నారు. జీహెచ్ఎంసీ ర్యాండం చెక్ చేసి జీఎండీఐసీకి పంపాలని చెప్పారు. రెండు వారాల్లో దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తి కావాలనీ, తర్వాత సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అధికారులు చేపట్టిన చర్యలపై సమీక్షిస్తామన్నారు. ఈ సమావేశంలో జీఎండీఏసీ ప్రవీణ్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆశన్న, ఎల్‌డీఎం పీఎం.సుబ్రహ్మణ్యం, ఎం.శ్రీనివాసరావు ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వినోద్ యాదవ్, ఉషేకల పాండు, జమలాపూర్ శేఖర్, వి.ప్రశాంత్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో డిప్యూటీ మేయర్ సమీక్ష



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్లో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం వారి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. అన్ని డివిజన్లో అవసరం ఉన్న చోట్ల రోడ్లు మరమ్మతులు చేసి, మట్టిరోడ్ ఉన్నచోట బీటి కానీ సీసీ రోడ్లను అనుమతులు తీసుకొని త్వరగా పనులను ప్రారంభించాలని అధికారులను డిప్యూటీ మేయర్ ఆదేశించారు. మురుగునీటి ప్రవాహానికి తగిన ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బంది పడకుండా చూడాలని తెలిపారు. మూసి ప్రక్షాళన కార్యక్రమం ద్వారా హైదరాబాద్ నగర ప్రజలకు వరద నీరు నుంచి విముక్తి కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే అధికారులు కూడా డివిజన్ కార్పొరేటర్లకు సహకారం అందిస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటరాజు, డిప్యూటీ ఇంజినీర్ సువర్ణ, అసిస్టెంట్ ఇంజినీర్లు వేణు, కౌశిక్, లావణ్య, సదాజా రెడ్డి, ఆశిష్ తివారి, వర్క్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

ఈసీ మెంబర్‌గా డా.పనస రామకృష్ణ ఎన్నిక



నవతెలంగాణ-ఓయూ

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో చరిత్ర, టూరిజం శాఖలో సహాయ ఆచార్యులుగా విధులు నిర్వర్తిస్తున్న డా.పనస రామకృష్ణ ఇటీవల కేరళలోని కాలికట్‌లో నిర్వహించిన 43వ సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ఆర్గనైజేషన్‌లో ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా అత్యధిక మెజార్టీతో ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు వీరు 35 నేషనల్, రెండు ఇంటర్నేషనల్ పరిశోధన పత్రాలతో పాటు రెండు పుస్తకాలు రచించారు. సౌత్ ఇండియా హిస్టరీ కాంగ్రెస్ ఈసీ మెంబర్‌గా ఎన్నిక కావడం పట్ల మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రధానాచార్యులు, ఆచార్యులు, సహాయ ఆచార్యులు, విద్యార్థులు, గ్రామస్థులు, చరిత్రకారులు, అభినందనలు తెలిపారు. డా.రామకృష్ణ రెండు సంవత్సరాల పాటు ఈ పదవీలో పని చేయనున్నారు.

ప్రపంచ దేశాలకు ఈ పుస్తకం దారి



- పుస్తకం సమీక్షలో ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్

నవతెలంగాణ-ఓయూ

ప్రపంచ వ్యాప్తంగా ఉత్తర దేశాలు అభివృద్ధి చెందున్న దక్షిణ పేద దేశాలపై ఆర్థిక ఆంక్షల పేరుతో సామాజిక, ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక, సాంకేతిక వివక్షతకు పాల్పడుతూ మూడవ ప్రపంచ యుద్ధనికి దారితిస్తున్నాయని ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్, ఓయూ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా.నాగేశ్వర్ అన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ రచించిన 'ఉత్తర దక్షిణ దేశాల మధ్య ఉన్న అసమానతలు ఆ దేశాలు ఎదుర్కొనే సవాళ్లు' అనే పుస్తకాన్ని మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ న్యూ సెమినార్ హాల్‌లో ఓయూ విద్యార్థులు, స్కాలర్స్ ఏర్పాటు చేసిన పుస్తక సమీక్షలో మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర బహుశా ఐక్యరాజ్య సమితి సెక్రెటరీ జనరల్ ముందు మాట వ్రాసిన మొదటి పుస్తకం ఇదేనన్నారు. ప్రపంచంలోని దక్షిణ దేశాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం ఈ పుస్తకంలో ఉన్నాయని, దక్షిణ భారత దేశం ఉత్తరాది పాలకుల వివక్షత గురించి కూడా వివరించారని ప్రొ. గాలి వినోద్ కుమార్ కృషిని అయిన అభినందించారు. ఈ కార్యక్రమానికి పీహెచ్డీ విద్యార్థి బద్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు ప్రయోజనం కలిగించేందుకే సర్వే

- చైర్మెన్ గంట రాజు సాగర్

నవతెలంగాణ-ఓయూ



పేదలు, బలహీన వర్గాల స్థితిగతులను అధ్యయనం చేసి వారికి ప్రభుత్వం సరైన రీతిలో సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతోనే చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టీపీసీసీ, కేకేసీ సికింద్రాబాద్ డీసీసీ జిల్లా చైర్మెన్ గంట రాజు సాగర్ కోరారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుల గణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధి కల్పన తదితర అంశాలపై సమగ్రమైన సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటేనే అర్హులకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో సమగ్రమైన వివరాలు సేకరించాలని నిర్ణయించారని, సమగ్ర సర్వే గురించి లేనిపోని అపోలు పెట్టుకోవద్దని సూచించారు. ఇంటి వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు సహకరించాలని సరైన వివరణ అందించాలని తెలిపారు.

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర డీఎస్పీ సీ.వంశీ మోహన్ రెడ్డి బాల్కంపేట్ శ్రీ యెల్లమ్మ పోచమ్మ దేవాలయానికి ఆకాశ దీపం విరాళమిచ్చారు. నవతెలంగాణ- బేగంపేట్



పార్లమెంట్ కమిటీని కలిసిన ఎమ్మెల్యే



- ఎన్నికల నిర్వహించండి... లేదా విలీనం చేయండి
- కంటోన్మెంట్‌కు సర్వీస్ చార్జీలను విడుదల చేయండి

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీని కోరారు. మంగళవారం కంటోన్మెంట్ బోర్డ్‌కు వచ్చిన సదరర్ కమాండర్ ప్రసాద్ చౌహాన్‌ను కలిసారు. అలాగే కంటోన్మెంట్లో పలు సమస్యలను కమాండర్ దృష్టికి తీసుకువెళ్లారు. 2015 తర్వాత నుంచి కంటోన్మెంట్ బోర్డుకి ఎన్నికలు లేకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని, ఎప్పటికప్పుడు నామినేటెడ్ సభ్యులు పదవిని పొడగించుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవి పొడిగించడం వల్ల కంటోన్మెంట్ అభివృద్ధి పడకేసిందని ఆయన వివరించారు. ముఖ్యంగా, కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని శ్రీగణేష్ విజ్ఞప్తి చేశారు. 2015 తర్వాత కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికలు జరగలేదని, 2020లో బోర్డు ఎన్నికలు జరగాల్సి ఉన్నా నిర్వహించలేదని చెప్పారు. ఇన్ని సంవత్సరాలపాటు ఎన్నికలు నిర్వహించకుండా జాప్యం చేయడంతో పాలన అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు. కంటోన్మెంట్ వాణిజ్యపరంగా ఉపయోగించే భవనాలపై పన్ను వసూలు చేయాలని దానివల్ల బోర్డుకు ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న 900 కోట్ల రూపాయల సర్వీస్ చార్జెస్ కూడా ఇప్పించే ఏర్పాటు చేయాలని ఇందుకోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించేలా చూడాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కంటోన్మెంట్ ప్రాంతంలో ఏర్పాటు చేయదలచిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం అనువైన భూమిని కేటాయించాల్సిందిగా కోరారు. అలాగే కంటోన్మెంట్ ప్రజల సౌకర్యార్థం ఈ ప్రాంతానికి నీటి సరఫరాను ఒక ఎంజీడీ పెంచి 5.9 ఎంజీడీ నుంచి 6.9 పెంపుదల చెయాలన్నారు. బిల్లులపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్ విషయంలో సహకరించి బిల్లులలో డిస్కౌంట్ ఇవ్వడానికి అంగీకరించినందుకు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఓఎస్‌డి అజిత్ రెడ్డికి కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డికి, వాటర్ వర్క్స్ సూపరిండెంట్ రాజ్ కుమార్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

కంటోన్మెంట్‌లో పార్లమెంట్ కమిటీ పర్యటన



- అభివృద్ధి పరిశీలన..సమస్యలపై అధ్యయనం..

పార్లమెంట్ కమిటీ బృందం మంగళవారం కంటోన్మెంట్‌లో పర్యటించారు. సమస్యలపై అధ్యయనం చేసి, అభివృద్ధిని పరిశీలించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు పలు సమస్యలను కమిటీకి వివరించారు. చేపడుతున్న అభివృద్ధి పనులను, కావాల్సిన నిధులను గురించి కమిటీకి తెలిపారు. అలాగే రావలసిన సర్వీస్ చార్జీలను వెంటనే మంజూరు చేయించాలని బోర్డ్ ఆఫ్ కమిటీని కోరారు. ఇంకా ఏవోసీ సెంటర్ అలాగే పలు ప్రాంతాలలో కమిటీ పర్యటించింది. అయితే బోర్డు పరంగా నిర్మించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో కూడా పార్లమెంట్ బృందానికి చూపించాలని బోర్డు అధికారులు ప్రయత్నించినప్పటికీ కమిటీ ఆ ప్రాంతాన్ని సందర్శించలేదు. మూడు గంటల వరకు అధికారులు సిబ్బంది హంగామా చేసిన కమిటీ ఆ ప్రాంతానికి వెళ్లలేదు పరిశీలించలేదు. పూణే నుంచి వచ్చిన సదరర్ కామంటారు ప్రసాద్ చౌహాన్‌కు పలువురు ప్రముఖులు వినతి పత్రాలు అందజేశారు.

ఆధార్ కేంద్రాన్ని పునః ప్రారంభించాలి



- మీసేవా డిప్యూటీ డైరెక్టర్‌కు కాలనీ వాసులు వినతి

నవతెలంగాణ-బంజారా హిల్స్

కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడా కమ్యూనిటీ హాల్లో ఆధార్ కేంద్రాన్ని పునః ప్రారంభించాలని కాలని వాసులు మీసేవా డిప్యూటీ డైరెక్టర్ వరలక్ష్మికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని మీసేవ ప్రధాన కార్యాలయంలో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా ఫిరోజ్ గూడా కమ్యూనిటీ హాల్లో కాలనీవాసులకు ఆధార్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఆధార్ సేవలు నిలిచిపోవడం వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కమ్యూనిటీ హాల్లో పౌరసరఫరాల శాఖ, బస్తీ దావకాన, ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ వంటి సేవలను అందించడం జరుగుతుందని, ఆధార్ సెంటర్ కూడా పునః ప్రారంభించడం వలన వివిధ పనులపై వచ్చే వారికి ఆధార్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కావున ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆధార్ సెంటర్‌ను పునఃప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బాలానగర్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ కాజా, కాంగ్రెస్ పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు రవీందర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కోచ్ వినోద్ శిక్షణతో చాంపియన్షిప్‌లో సత్తా



నవతెలంగా-ఓయూ

ఓయూలో ఈనెల 9,10న సింథటిక్ ట్రాక్‌లో నిర్వహించిన యూనివర్సిటీ చాంపియన్షిప్‌లో కోచ్ సలికంటి వినోద్ ఆధ్వర్యంలో అథ్లెట్లు సత్తా చాటారు. కె.కిరణ్ 800 మీటర్లు, 1500 మీటర్లు, సిల్వర్, తనుష్ 5000 మీటర్లు గోల్డ్. ధోని బ్రాంజ్ 5000 మీటర్లు, రోహిత్ 10000 మీటర్లుగోల్డ్, మహేష్ 3000 మీటర్లు, గోల్డ్ మెడల్ , 5000సిల్వర్ మెడల్ , అమన్ కుమార్ 400 మీటర్లు యచ్ బ్రోనుజ్ మెడల్, 3000 మీటర్లు, స్టిపుల్ చేస్ బ్రంజ్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ 10కిలో కమలేష్ సిల్వర్ మెడల్ సాధించారు. అథ్లెట్లు పథకాలు సాధించడంతో యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్ సార్, అసిస్టెంట్ ప్రొ.పల్లాటి నరేష్ ఎస్ఎస్ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ శగంటి రాజేష్, ఓయూ కబడ్డీ కోచ్ అశోక్ నాయక్, మహేష్, శ్రావణ్ అభినందించారు.

కులగణనపై తప్పుడు ప్రచారం చేయొద్దు

- కాంగ్రెస్ సనత్ నగర్ ఇన్‌చార్జి కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట



కులగణనలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్నది కేవలం కుల సర్వే మాత్రమే కాదు, అది సమగ్ర కుటుంబ సర్వే, అంటే సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ కుల సర్వే. ఈ సర్వే ద్వారా సమాజంలో వివిధ వర్గాల పరిస్థితులను వివరంగా తెలుసుకోవడమే లక్ష్యమని సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్, ఏఐసీసీ మెంబర్, డాక్టర్ కోట నీలిమ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కులగణనపై చేసిన వ్యాఖ్యల వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. నేను ఇక్కడ లేకపోయినా ఎప్పటికప్పుడు సనత్ నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న సమస్యలను తెలుసుకుంటూనే ఉంటాన్నారు. కుటుంబ సర్వేలో చేసే సామాజిక, ఆర్థిక, విద్య, వంటి అంశాలను లేకుండా ఎలా నిర్వహించగలమో తెలియదా.. ఆధార్ కార్డు వినియోగంపై కూడా ఆయన ప్రశ్నించారు. ఆధార్ కార్డు లేకుండా దేశంలో ఎలాంటి గుర్తింపు లేదన్నది తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు తెలియకపోవడం ఆశ్చర్యకరం. బ్యాంక్ ఖాతాలు, రైతు పథకాలు, ఆదాయపు పన్ను వంటి అన్ని చోట్ల ఆధార్ కార్డు అవసరమని ఆయన గ్రహించాలి. ఒక వ్యక్తి పథకాలు పొందుతున్నారా లేదా తెలుసుకోవడం కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. కులగణనపై ప్రజలకు అపోహలు కలిగించడానికి ప్రయత్నం చేయవద్దని, ఈ సర్వే ప్రజలకు బాగు కోసంమని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేపడుతున్నదని పేర్కొన్నారు. కులగణన కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తుందని, కులగణనపై తప్పుగా ప్రచారం చేయకుండా అందరూ కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధ నగర్ డివిజన్లో వెస్లీ చర్చి గల్లీలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు సిసి రోడ్ పనులు ప్రారంభించారు. హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు 10 కోట్లు నిధులు కేటాయించడం వలన అందులో భాగంగా 30 లక్షల ఖర్చుతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, చక్రధర్, టిల్లు బాలరాజు, ఎఈ కౌశిక్, ఎఈ లావణ్య పాల్గొన్నారు.

ప్రజా ద్రోహులే కులగణనను అడ్డుకుంటారు

- అన్ని వర్గాలు కులగణనకు సహకరించాలి
- పీపుల్స్ కమిటీ విజ్ఞప్తి

నవతెలంగాణ-బంజారా హిల్స్



సమాజంలో వివిధ వర్గాల మధ్య ఉన్న అసమానతలను రూపుమాపి కుల, మత రహితంగా దేశాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పం స్వాతంత్రం సిద్ధించాక 75 సంవత్సరాలుగా స్వప్నంగానే మిగిలిపోయిందని పీపుల్స్ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. సమాజంలో వెనుకబడిన వర్గాలు అభ్యున్నతి సాధించి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలపడాలంటే ఏకైక మార్గం సమగ్ర కుల గణనతోనే సాధ్యమవుతుందని దీనికి సమాజంలో ఉన్న అన్ని వర్గాలు సహకరించి విజయవంతం చేయాలని పీపుల్స్ కమిటీలో వక్తలు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో పీపుల్స్ కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణనను తాము సమర్థిస్తున్నామని అన్నారు. కుల గణన చేపట్టి ఇన్ని రోజులు గడుస్తున్న ఇప్పటివరకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ అభిప్రాయం వెల్లడించకుండా కులగనను అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. కులగననను అడ్డుకున్న ప్రతి ఒక్కరు ప్రజా ద్రోహులుగా అభివర్ణిస్తామని తెలిపారు. రాష్ట్రంలో జరిగే కుల గణనకు అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలు బాధ్యతాయుతంగా సహకరించి రాష్ట్ర పునర్నిర్మాణానికి మార్గాన్ని సుగమం చేసే దిశగా సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవకులు, సామాజికవేత్తలు, రాజకీయ విశ్లేషకులు తదితరులు పాల్గొన్నారు.

లాలాగూడ నూతన ఇన్‌స్పెక్టర్‌గా రఘుబాబు

నవతెలంగాణ-ఓయూ



లాలాగూడ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా రఘు బాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఎప్పటికప్పుడు నిఘా పెంచుతూ ముఖ్యంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. 2007 బ్యాచ్‌కి చెందిన రఘుబాబు గతంలో సుల్తాన్ బజార్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్‌గా పని చేసి, మల్టిజోన్ 2కి వెళ్లారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

నాయకత్వాన్ని ఫ్యాషన్‌గా భావించాలి

- డైరెక్టర్ ప్రొ.ఎస్. శ్రీనివాస మూర్తి

నవతెలంగాణ-ఓయూ



నాయకత్వన్ని ఫ్యాషన్‌గా భావించి దానిలో రాణించాలని ఐపీఈ డైరెక్టర్ ప్రొ.ఎస్.శ్రీనివాస మూర్తి అన్నారు. మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఐపీఈ సెమినార్ హాల్లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (ఐపీఈ) ఆధ్వర్యంలో "ట్రాన్స్‌వర్ మేషనల్ లీడర్ షిప్" అనే అంశంపై మూడు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభ ఉపన్యాసం చేశారు. వివిధ కార్పొరేట్ కంపెనీలు, పరిశ్రమల్లో, పబ్లిక్ సెక్టార్‌లో పనిచేస్తున్న మేనేజర్స్, ప్రతినిధులు లీడర్‌షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. అప్పుడే మీరు గొప్ప మేనేజర్స్‌గా, పేరుప్రఖ్యాతులు కలిగి వివిధ సంస్థలను విజయపదంలో నడిపిస్తారని సూచించారు. సమకాలీన అంశాలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్స్ ప్రొ.వై.రామకృష్ణ, డా.స్వాతి మాధురి, వివిధ పబ్లిక్ సెక్టార్‌కు చెందిన మేనేజర్స్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | నవంబర్ 13, 2024 | www.navatelangana.com

బోయిన్‌పల్లిలో బాలిక అదృశ్యం

నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాలిక మిస్సింగ్ కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఢిల్లీలో నివాసం ఉంటున్న షేక్ నజియా మహబూబ్ పాషాలు తమ 15 ఏండ్ల కూతురు షేక్ సమీరా ను విజయవాడలోని ఓ కాలేజీలో చదివిస్తున్నారు. ఈ క్రమంలో అమ్మాయి ఓ వ్యక్తితో తిరుగుతున్నదని కాలేజీ యాజమాన్యం తల్లిదండ్రులకు ఫోన్‌లో చెప్పారు. దీంతో తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉన్న తమ బంధువులైన ఇమ్రాన్ హుసేయిన్‌కు విషయం తెలిపి సమీరాను తీసుకువచ్చి ఢిల్లీకి పంపించామని చెప్పారు. దీంతో రెండురోజుల క్రితం షేక్ సమీరాను తన మేనమామ ఆయన ఇమ్రాన్ బోయినపల్లిలోని బాపూజీనగర్‌లో గల తన నివాసానికి తీసుకువచ్చాడు. మంగళవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లాల్సిన సమీరా కనిపించడం లేదు. సమీరా ఫోన్‌కి ఫోన్ చేస్తే ఫోన్ పనిచేయడం లేదు. దీంతో సాయంత్రం వరకు వేచిచూసిన ఇమ్రాన్ హుసేయిన్ విషయాన్ని ఢిల్లీలో ఉన్న ఆమె తలిదండ్రులకు తెలియాజేశాడు. వెంటనే బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలోనే బీఆర్ఎస్వీ కమిటీలు

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ బలోపేతం కొరకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో త్వరలో సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు కళాశాలలో బీఆర్ఎస్వీ కమిటీలు వేయడం జరుగుతుందని, బీఆర్ఎస్వీ నాయకులు పేర్కొన్నారు. విద్యార్థి విభాగం నాయకులు నవీన్ నాయుడు, సతీష్ రెడ్డి, యాదా క్రాంతి, శ్రీధర్, శివానంద, రత్న భూషణ్, దీపక్, ప్రసాద్, రాజేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అక్రమ ప్రకటనల బోర్డుల తొలగింపు



నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-సిటీబ్యూరో

స్ట్రీట్ లైట్ పోల్స్‌కు ఏర్పాటు చేసిన అక్రమ ప్రకటనల కీయిస్కిలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. మాదాపూర్‌లోని శిల్పారామం, తాజ్ కృష్ణ వద్ద ఏర్పాటు చేసిన ప్రకటనలను తీసేశారు. గత కొన్ని సంవత్స రాలుగా యథేచ్ఛగా అక్రమంగా ప్రకటనల బోర్డులతో ఆదాయం దండుకున్న అక్రమార్కులపై 'గ్రేటర్ పరిధిలో అక్రమంగా ప్రకటనల బోర్డుల నిర్వహణ' పేరుతో నవతెలంగాణలో మంగళవారం వచ్చిన కథనంతో అధికారులు స్పందించారు. జీహెచ్ఎంసీ కీయిస్కిలను తొలగించారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా యథేచ్ఛగా సాగుతున్న వారి వ్యాపారానికి బల్దియాలోని అధికారుల మద్దతులో ఇన్నేండ్లు దందా కొనసాగిందని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. మంగళవారం బోర్డులను మాత్రమే తొలగించడం జరిగింది. కానీ వాటిని ఏర్పాటు ఎవరు చేశార నేది మాత్రం అధికారులు చెప్పటం లేదు. బోర్డుపై ఉన్న సంస్థకు జరిమానా విధిస్తే అసలు దొంగలు బయటకు వచ్చే అవకాశముంది. అలా చేయకుండా బోర్డు లను తొలగించిన అధికారులు చేతులు దులుపుకున్నారు. శరామామూలుగానే కొద్ది రోజులు గడిచిన తర్వాత మళ్లీ ఏర్పాటు చేస్తే ఎవరు బాధ్యులు అనేది ప్రశ్నర్ధకమే. మద్దతు తెలిపిన అధికారులతోపాటు బోర్డులను ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ ప్రకటనలు, బోర్డులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వెంటనే తొలగించాలని నగర వాసులు డిమాండ్ చేస్తున్నారు.



యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రేమికుడు దూరం పెట్టాడని హైదరాబాద్ నగరంలోని ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాశ్మీరీ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి చూసింది.మృతురాలు జమ్ము-కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా మాలపొర గ్రామానికి చెందిన ఇరామ్ నబీదార్ (23) బ్యాంక్ ఆఫ్ అమెరికాలో శ్యాంపిల్ ఎగ్జిక్యూషన్ అనలిస్ట్‌గా పనిచేస్తుంది. ఇరం నబీడాం షేక్‌పేట గుల్షన్ కాలనీలో ఓ పెంట్‌హౌస్‌లో అద్దెకు ఉంటూ బ్యాంక్ ఆఫ్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా గత జనవరి నుంచి పనిచేస్తోంది. ఈనెల 8న ఉదయం ఆమె స్నేహితుడు అబ్దుల్ ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదు. ఆ తర్వాత అబ్దుల్‌కు తల్లి కూడా ఫోన్ చేసి తన కూతురు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని ఇంటికి వెళ్లి చూసి రావాలని తెలిపింది. దీంతో అబ్దుల్ సాయంత్రం సుమారు ఐదు నుంచి 6 గంటల సమయంలో వెళ్లి తలుపుతట్టగా ఎంతకూ తీయలేదు. దీంతో పక్కనే ఉన్న వాచ్‌మన్‌ను పిలిచి తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కన్పించింది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో అబ్దుల్ పోలీసులకు సమాచారం అందించాడు. అతను ఇచ్చిన ఫిర్యాదుతో ఫిలింనగర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆధారాలు క్లూస్ టీం సహకారంతో సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు ముందు రోజు ఆమె తన ప్రియుడితో మాట్లాడినట్లు గుర్తించిన పోలీసులు మృతురాలి తల్లిదం డ్రులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని ప్రత్యేక విమానంలో కాశ్మీర్‌కు తరలించారు.

మొదటి 'జిష్టా ఫ్లాగ్‌షిప్ స్టోర్' ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హస్తకళతో కూడిన సాంప్రదాయ వంట సామగ్రి, డైనింగ్ వేర్, గృహాలంకరణ బ్రాండ్ జిష్టా నగరంలో అధికారికంగా తన మొదటి ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించింది. వెంగళ్‌రావ్ పార్కు ఎదురుగా ఉన్న ఈ కొత్త స్టోర్ మిడ్‌టౌన్ బిల్డింగ్, షాప్ నెం. 8, రోడ్డు నెంబర్-1, బంజారాహిల్స్‌లో ఉంది. ఈ సందర్భంగా జిష్టా వ్యవస్థాపకుడు, డైరెక్టర్ మీరా రామకష్ణన్ మాట్లాడుతూ "హైదరాబాద్ మా అగ్ర మార్కెట్‌లలో ఒకటి. ఆధునికత అద్వితీయమైన సమ్మేళనం. జిష్టా తత్వాన్ని నిర్వచించే లోతైన సాంస్కృతిక ప్రశంసలను ప్రతిబింబిస్తుంది. నగరంలోని కస్టమర్‌లు ప్రామాణికతకు విలువ ఇస్తారు. సాంస్కృతిక వారసత్వం పట్ల మక్కువ కలిగి ఉంటారు. ఇది జిష్టా మిషన్‌తో సంపూర్ణంగా ఉంటుంది" అన్నారు.

భోళా శంకర ఆలయంలో కార్తీక మాసం

నవతెలంగాణ-కంటోన్మెంట్

భోళా శంకర ఆలయంలో కార్తీక మాసం పురష్కరించుకొని లక్ష దీపోత్స కార్యక్రమం నిర్వహించారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భక్తులు కార్యక్రమంలో పాల్గొని దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. భక్తులు శివయ్య ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. పలువురు భక్తులు కార్యక్రమంలో భాగంగా దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ యాదవ్, ముకేశ్ యాదవ్, రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.



భోలా శంకర్ ఆలయం లో ఘనంగా దీపోత్సవం హాజరైన మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న
శివ నామంతో మారుమోగిన ఆలయం
నవతెలంగాణ-కంటోన్మెంట్

IN THE COURT OF THE HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: RAJENDRANAGAR.
O.S.No. 584 of 2024

Between:
1.Mohammed Shajiuddin Khan, S/o.Late Mohammed Azam Uddin Khan, aged about 51 years, Occ: Business, R/o: H.No. 2-3-522, Beside Govt Girls High School, Amberpet, Hyderabad.
2.Mohammed Shafiuddin Khan, S/o.Late Mohammed Azam Uddin Khan, aged about 46 years, Occ: Business, R/o: H.No. 2-3-522, Beside Govt Girls High School, Amberpet, Hyderabad.
3.Maher Unnisa W/o.Khan Habeeb Ahmed, D/o. Late Mohammed Azam Uddin Khan aged about 43 years, Occ: House hold, R/o: H.No.16-9-653/4, Old Malakpet, Hyderabad.
4.Mohammed Rafiuddin Khan, S/o.Late Mohammed Azam Uddin Khan, aged about 40 years, Occ: Business, R/o: H.No. 4-25-108/D, Sy No 207, Behind Bharath Petrol Pump, Rajendranagar, Rangareddy. ...Plaintiffs
AND
1.The Tahsildar Rajendranagar, Rangareddy,
2.All concerned. .....Defendants

NOTICE

The General Public are hereby inform that the above name Plaintiff in O.S.No.584/2024 I have filed a Suit for Seeking Declaration that they are the only Family members of their Father Late Late Mohammed Azam Uddin Khan and the matter is posted to 29-11-2024 before the above said Hon'ble Court and if anybody is having objection/s they may approach the above name Hon'ble Court on 29-11-2024 at 10:30 A.M. failing which as per law.

(By order of the Hon'ble Court)
K.JAMALI,
ADVOCATE
off: First Floor, Besides Masjid-E-Qari Ameeruddin, High Court Road, Hyderabad, T.S., Mobile No. 9000291679, 9490663000.

IN THE COURT OF THE HON'BLE PRL-JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL-JFCM, R.R. DISTRICT: AT: HAYATHNAGAR.
O.S.NO.805 OF 2024

Between:
1.Smt.G.Rajeshwari W/o Tulasi Das late, Aged 73 yrs, Occ: Housewife, H.No.1-1-32/251, Shiva Nagar Colony, VTC, Kapra, ECIL, Medchal-Malkajgiri District- 500062.
2.Thulasidas Niranjan Das S/o Tulasi Das late, Aged 47yrs, Occ: Private Job, H.NO. 1-1-32/251/a, Sai Baba Nagar, VTC, Kapra, ECIL, Medchal-Malkajgiri District- 500062.
3.T.Revathi W/o Perumal Amalavanan, D/o Tulasi Das late, Aged 45yrs, Occ: Housewife, H.No.35-11/90, Jai Jawar Nagar Colony, Yapral, Alwal, Ranga Reddy District-500087.
4.Vinod Prathima W/o Raghavan Vinod Kumar, D/o Tulasi Das late, Aged 48 Yrs, Occ: Housewife, H.No. 12-27, Indra Nagar Colony, Yapral, Alwal, Ranga Reddy District-500087. ...Plaintiffs.
AND
1.Vanguri Yadagiri S/o Vanguri Narsihma Aged about 48 years, Occ: Business, R/o.H.No.5-95, Jillelaguda Village, Saroornagar Mandal, R.R. Dist.-500097.
2. All Concerned. ...Defendants.

Please take notice that the above named Plaintiffs had filed the above suit for declaration to declare the Plaintiffs are the LEGAL HEIRS and SUCCESSORS of Deceased M.THULASI DASS S/o Mari Dass who died on 21.04.2024. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said suit and the matter is posted on 19.11.2024 at 10.30 a.m.
Therefore, you may appear before the Hon'ble Court either personally or through your counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
M/s CH. MOHAN,
Advocates,
Office at Flat No. 702, C"Block, TNR Sulakshana Homes, Laxmi Narasimhapuram, Hastinapuram, Hyderabad - 500079.
(M) 9000 5000 33
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT :: AT: KUKATPALLY
O.S.No.164 of 2024

Between:
1.Bobba Saila Sree and 3 other ....Plaintiffs
AND
1.All Concerned
2.The Mandal Revenue Officer, Serilingampally Mandal ...Defendants

Sirs/Madams,
Please take the notice that in the above suit O.S.No.164 of 2024 filed against all the concerned defendants, it is to declare that "Plaintiffs are the SOLE LEGAL HEIRS AND SUCCESSORS of Late Bobba Somanna Choudary S/o Late Bobba Satyanarayana" and anyone having any objections can appear before the Hon'ble VI Addl District Court, RANGA REDDY District, Kukatpally at 10.30 A.M., on 6.12.2024 either in person or through an Advocate, failing which the matter will be heard and decided in your absence.

//BY ORDER OF THIS HON'BLE COURT//
KEPA SRINIVASA RAO, ADVOCATE
Plot No. 332-B, Road No.82, Adj. to Ramanaidu Studio, JubileeHills Hyderabad-33, COUNSEL FOR THE PLAINTIFFS

మహారాజశ్రీ గౌ॥ ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు వారి సమక్షము:

I.A.No. 967/2024
in
O.S.No.1560/2017

పిటీషనర్:
శ్రీమతి కొప్పుల @ బొమ్మక్ కమల జంగమ్మ ...పిటీషనర్/ప్రపోజ్డ్ డిపెండెంట్
శ్రీ బొమ్మక్ రమేశ్ మరి ఇతరులు
మరియు ... రెస్పాండెంట్స్/వాదులు.
మరియు
శ్రీ బంగ కుమార్ .... రెస్పాండెంట్/ ప్రతివాది
మరియు
"ఎవరికి సంబంధించిన వారు మరియు ఇతరులు" ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

నోటీసు

పైన పేర్కొన్న నా క్లయింటు శ్రీమతి కొప్పుల (బొమ్మక్) కమల జంగమ్మ గారికి అన్నదమ్ములైన శ్రీ బొమ్మక్ రమేశ్ మరియు తన తమ్ముళ్ళు మరియు శ్రీ బంగ కుమార్ తండ్రి. లేట్ చంద్రయ్య గార్ల నా క్లయింట్ తండ్రి కీ.శే. శ్రీ బొమ్మక్ పోచయ్య గారు తన పెద్దల ద్వారా సంక్రమించిన ఆస్తులను ఎటువంటి భాగ పంపిణీ తన వారసులకు చేయకుండా మరణించినారు. సదరు బొమ్మక్ రమేశ్ మరియు, తన తమ్ముళ్ళు మరియు శ్రీ బంగ కుమార్ తండ్రి. లేట్ చంద్రయ్యపై ఒక నామమాత్రం [illegible] కుటుంబ వారసత్వం డిక్రీ పొందియున్నారు. నా క్లయింటును వారసురాలుగా చూపకుండా కోర్టును తప్పుత్రోవ పట్టించినారు. తమ పెద్దల ద్వారా సంక్రమించిన ఆస్తులను నా క్లయింటు అనుమతిగాని లేకుండా ఆస్తుల టైటిల్ బదలాయింపులు చేసుకున్నారు. ఇట్టి విషయం పైన కోర్టుకు నా క్లయింటు వారసురాలుగా ప్రకటించడానికి కేసు వేసినారు. ఇట్టి విషయములో ఏ డిపార్ట్‌మెంట్ గాని, వ్యక్తులకు గాని అభ్యంతరాలున్నట్లయితే తేదీ 26-11-2024 నాడు ఉ॥ 10-30 ని॥లకు మీరు కాని, మీ తాలూకు న్యాయవాది ద్వార గాని హాజరు కాగలరు. లేనిచో కేసు కోర్టు వారు [illegible] ప్రకారం ఏకపక్షం చేయబడును.

(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
సం/- నాయకం రమేశ్ కుమార్
అడ్వకేట్
శ్రీనివాసు కడియాల
కూరపాటి రామకృష్ణ
మెస్సర్ నాయకం లా ఛాంబర్
మినిస్టర్ రోడ్డు, సికింద్రాబాద్.
తేది.12-11-2024.
ప్రదేశము: సికింద్రాబాద్

NOTICE TO SHOW CAUSE WHY EXECUTIN SHOULD NOT ISSUE (Order 21, Rule 22 & 16 of the Code of Civil Procedure) IN THE COURT OF THE X ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
E. P.No. 395 OF 2020
IN
AD 8/2018 Award dated 23-3-2019

BETWEEN
M/s Metso India Private Limited Represented by Sri. YogeshBaviskar ...Decree Holder
AND
M/s SSVG Engineering Projects Pvt. Ltd Rep. by its Managing Partner, Sri G. SrinivasaRao ...Judgment Debtor

NOTICE

To, M/s SSVG Engineering Projects Pvt. Ltd Rep. by its Managing Partner, Sri G. Srinivasa Rao10-2-289/56, Shanti Nagar, Masab Tank, Hyderabad-500028.
WHEREAS DECREE HOLDER has made an Application in this Court for Execution of Decree in ARBITRATION AWARD AD 8/2018 Award dated 23-3-2019 (on allegation that the said Decree has been transferred to him by assignment or without assignment this is to give Notice that you are to appear before this court on the day 29th November 2024 to Show Cause why Execution should not be granted

//BY ORDERS OF THE HONOURABLE COURT//
Sd/-
Sri J Kumaresan, NitinKhare
Advocates
unit no. 10, 4 Floor, Down Town, 6-2-27, 27/A, & 6-2-28, Lakdika Pool, Hyderabad 500004
Cell: 9441476313
Counsel for the Decree-holder

ప్రకటన

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GANNAVARAM
I.A.No:247/2024 in I.A.No:50/2023 in O.S. No:94/2017

Between:-
Sunkara Sithamahalakshmi --------Petitioner/Plaintiff
AND
Sk.Masthan & 5 Others --------Respondents/Defendants
To
Respondent No.6/Defendant No.6:-
Boppana Chowdeswari Devi @ Devisri, W/o.Srinivasa Rao,Hindu,aged about 58 years, R/o.Flat no:201/B,Tirumala Towers, Ameerpet, Hyderabad-16.

ఈ పైనెంబరు I.A.లో 6వ Respondent/Defendant అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా ఈ పేపరు ప్రకటనకు ఇవ్వమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు ది.14-11-2024న ఉదయం గం॥10.30.ని॥లకు స్వయముగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేది:14-11-2024
ఇట్లు
Sunkara Krishna Murthy
Advocate
Vijayawada.

IN THE COURT OF THE HON'BLE III ADDL.DISTRICT JUDGE AT SANGAREDDY
O.S.No. 264 of 2018

Between:
G.Buchamma and others ...Plaintiffs
AND
M.Mallaiah and others ...Defendants

NOTICE

To,
Sridhar Varma, S/o. Krishnam Raju,Aged: 55 years, Occ: Business, R/o HIG No.62, A.PH.B. Colony,Kukatpally, Hyderabad-500072.
(Defendant No.5)

NOTICE

Please take notice that the plaintiffshave filed the above case vide O.S.No.264/2018 against you and others. The above suit vide O.S.No.264 of 2018 is stands posted to 29-11-2024 at 10:30 a.m. for your appearance before the Hon'ble Principal Junior Civil Judge at Sangareddy. If you failed to appear on the said date, the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
M.Anjaiah,
G.Prabhu Danyam,
Advocates,
Sangareddy.

PUBLIC NOTICE

General public is hereby inform that my client Mr. Bharath Agarwal, S/o. Heera Lal Agarwal, R/o. 21-1-898, Ghansi Bazar, Charminar, Hyderabad has entered into an agreement of sale with Smt. E. Latha Rani W/o. Late E. Venkat Ram, E. Shanta Ram S/o. Late E. Jayaram, E. Vijaya Ram S/o. Late E. Jayaram, E. Achyutram S/o. Late E. Balram and E. Bhaskar Ram S/o. Late E. Balram, all are R/o. 3-6-469/2, Himayathnagar, Hyderabad-29 owners of Residential House bearing No. 3-6-469/2, admeasuring 263 sq.yards situated at Street No. 6, Himayathnagar, Hyderabad bounded by: NORTH: 30' Wide Road, SOUTH: 30' Wide Road, EAST: Open Land, WEST: House of Smt. Y. Amruthamma, for purchase of the said house and paid substantial amount towards part of total sale consideration. Hence any person claiming any rights or interests, mortgage or sale agreements in the said property is hereby directed to contact undersigned along with relevant documents if any within (7) days from the date of this notice, and afterwards my client will proceed further and no claims shall be entertained.

Sd/- Guduru Srinivas Rao,
Advocate
R/o. 3-6-758/5, Street No. 14, Himayathnagar, Hyderabad-29.
Cell No. 9849039708.

GENARAL NOTICE
KNOW ALL
CANCELLETION OF GENERAL POWER OF ATTORNEY

KNOW ALL MEN BY THESE PRESENTS THAT MY CLIENT MR. SYED SHAH JALALUDDIN QALANDAR RIFAI BUGHDADI QHADRI ALIAS MUHAMMED ABDUL KHADIR, S/o Late S.S.IQBAL JILANI RAFAI QHADRI @ MOHAMMED IQBAL, aged: 47 years, Occ Business, R/o H.NO. 9-10-94/22, Banjari Darwaza, Golconda, Hyd-500 008. My client above named has given General Power of Attorny to one Sri.Mohd. Parvez S/o. Mohd.Hassan aged about 29 years, Occ: Business, R/o. H.No. 18-8-197, Rayashth Nagar,Post Saidabad, Hyderabad-59 is my registered GPA Holder through registered document number 106/BOOK IV, Dated: 12-09-2018 in respect of my Ancestral Property in Survey No.96/7 (old) New SY.No. 160 to 168, total admeasuring to an extent of Ac.29-12 Guntas, Situated at Ameenpur Village, Ameenpur Mandal, Sangaredddy Dist, Telengana. Now that my client herewith cancelling the same GPA given to Mohd Parvez, S/o. Mohd. Hassan vide document number 106/BOOK IV, Dated: 12-09-2018. My client have revoked the above said person dealing with my clients properties in what so ever, hence the General Public herewith have cautioned not to enter in any kind of deals with the said Mohd Parvez otherwise the consequences have to face on them and my client is not responsible for any kind of fraud and cheating involved in such kind of deals.

Sd
D.RAVINDER YADAV, U.RAMESH, Y.RAJESH KUMAR, U.BHASKER RAO.T.SATYANARAYANA REDDY, H.DAYANAND, AND C.NIHARIKA Advocates,
No.9-3-45, Regimental Bazar,Opp. Secunderabad Metro station, St. Johns Road, Secunderabad-500025.
Ph: 9247893850, 8498920783.

GENARAL NOTICE
KNOW ALL
CANCELLETION OF GENERAL POWER OF ATTORNEY

KNOW ALL MEN BY THESE PRESENTS THAT MY CLIENT MR. SYED SHAH JALALUDDIN QALANDAR RIFAI BUGHDADI QHADRI ALIAS MUHAMMED ABDUL KHADIR, S/o Late S.S.IQBAL JILANI RAFAI QHADRI @ MOHAMMED IQBAL, aged: 47 years, Occ Business, R/o H.NO. 9-10-94/22, Banjari Darwaza, Golconda, Hyd-500 008. My client above named has given General Power of Attorney to one RAJABOINA SRINIVAS YADAV S/o. RAJABOINA BALAIAH aged about 61 years, Occ: Business, R/o. H.No. 3-62, Gokul Nagar, Patancheru Municipality, Patancheru, Medak Dist. Telangana-502319 is my registered GPA Holder through registered document number 106/BOOK IV, Dated: 12-09-2018 in respect of my Ancestral Property in Survey No.96/7 (old) New SY.No. 160 to 168, total admeasuring to an extent of Ac.29-12 Guntas, Situated at Ameenpur Village, Ameenpur Mandal, SangaredddyDist, Teleng ana.Now that my client herewith cancelling the same GPA given to RAJABOINA SRINIVAS YADAV S/o. RAJABOINA BALAIAH vide document number 106/BOOK IV, Dated: 12-09-2018. My client have revoked the above said person dealing with my clients properties in what so ever, hence the General Public herewith have cautioned not to enter in any kind of deals with the said B.SRINIVAS YADAV otherwise the consequences have to face on them and my client is not responsible for any kind of fraud and cheating involved in such kind of deals.

Sd
D.RAVINDER YADAV, U.RAMESH, Y.RAJESH KUMAR, U.BHASKER RAO.T.SATYANARAYANA REDDY, H.DAYANAND, AND C.NIHARIKA Advocates,
No.9-3-45, Regimental Bazar,Opp. Secunderabad Metro station, St. Johns Road, Secunderabad-500025.
Ph: 9247893850, 8498920783.

IN THE COURT OF THE HON'BLE VI ADDL.DISTRICT AND SESSIONS JUDGE: CUM:IVADDL.MSJ-CUM-FAMILY COURT:R.R.DISTRICT AT: KUKATPALLY
I.A.NO.781 OF 2024
IN
A.S.SR.No. 5074 OF 2024

BETWEEN:
K.Krishna Murahary .....Petitioner/Appellant
AND
1.V.V.Bhaskara Murthy (Died) Rep Lrs.V.V Padmaja & 2 others
To,
2.V.V.Padmaja, W/o Late V.V. Bhaskara Murthy,
3.V.V.Vardhini Sree Lasya D/o Late V.V.Bhaskara Murthy,
4.V.V. Lavanya D/o Late V.V. Bhaskara Murthy,
All are Residing at R/o.H.no.1-3-1 83/33/7/A, Kawadiguda, Hyd ...Respondents /Respondents.2 to 4

Please take notice that the above Appeal Vide A.S.SR.No.5074/2024 in I.A.No.781/2024 if filed by the Appellant against the Respondents No.2 to 4 and the said Appeal is posted on 27-11-2024 for Respondents No.2 to 4 your appearance and counter if any, therefore you (R2 to R4) are hereby called upon to appear either in person or through an advocate in the above Appeal before the above said court on 27-11-2024 at 10.30 AM failing which the Appeal will be decided on merits in your absence.

//by Order of the Hon'ble Court//
Sd/-
C.JANARDHAN
Advocate
Off: Plot No.43 Shakthi Nagar, Bharathnagar, Hyderabad.
Ph.9440573825

IN THE COURT OF THE HONOURABLE JUDGE FAMILY COURT CITY CIVIL COURT: AT: SECUNDERABAD
I.A.No.124 of 2024
IN
F.C.O.P. No.782 OF 2018

Between:
G.N.Kumar ...Petitioner/Petitioner
And
Shyamala Lanka ...Respondent/Respondent
To,
Shyamala Lanka D/O. L.Dayakar Murthy, Aged about 48yrs, Occ. Software Consultant, R/O.10-2-210, Venkat Sai Residency, Street No.15, Westmaredpally, Secunderabad

My client Sri.G.N.Kumar filed a petition for condensation of delay in filing a petition for restoration of above OP. The same stands posted 2nd December, 2024 for your appearance before the Honourable Judge Family Court, City Civil Court, Secunderabad, in the above case. Hence you required to appear either in person or through advocate before the Family court, City Civil Court., on 2nd December 2024 at 10:30 am, failing which the matter shall be decided in your absence in accordance with law.

//By order of Court//
Advocate
#11 AND 12, SHOBHA PAVANI APTS, 1-9-1114 TO 1117, VIDYANAGAR HYDERABAD-500 044.
Ph: +91 9949185000.

ప్రకటన

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GANNAVARAM
I.A.No:248/2024 in I.A.No:671/2019 in O.S. No:94/2017

Between:-
Sunkara Sithamahalakshmi --------Petitioner/Plaintiff
AND
Sk.Masthan & 5 Others --------Respondents/Defendants
To
Respondent No.6/Defendant No.6:-
Boppana Chowdeswari Devi @ Devisri, W/o.Srinivasa Rao,Hindu,aged about 58 years, R/o.Flat no:201/B,Tirumala Towers, Ameerpet, Hyderabad-16.

ఈ పై నెంబరు I.A.లో 6వ Respondent/Defendant అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా ఈ పేపరు ప్రకటనకు ఇవ్వమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు ది.14-11-2024న ఉదయం గం॥10.30.ని॥లకు స్వయముగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేది:14-11-2024
ఇట్లు
Sunkara Krishna Murthy
Advocate
Vijayawada.

ప్రకటన

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GANNAVARAM
I.A.No:249/2024 in I.A.No:673/2019 in O.S. No:94/2017

Between:-
Sunkara Sithamahalakshmi --------Petitioner/Plaintiff
AND
Sk.Masthan & 5 Others --------Respondents/Defendants
To
Respondent No.6/Defendant No.6:-
Boppana Chowdeswari Devi @ Devisri, W/o.Srinivasa Rao,Hindu,aged about 58 years, R/o.Flat no:201/B,Tirumala Towers, Ameerpet, Hyderabad-16.

ఈ పై నెంబరు I.A.లో 6వ Respondent/Defendant అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా ఈ పేపరు ప్రకటనకు ఇవ్వమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున మీరు ది.14-11-2024న ఉదయం గం॥10.30.ని॥లకు స్వయముగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేది:14-11-2024
ఇట్లు
Sunkara Krishna Murthy
Advocate
Vijayawada.

IN THE COURT OF THE HONOURABLE ADDL. FAMILY COURT. R.R.Dist, At: L.B.Nagar
G.W.O.P.No.78 of 2024.

Between: -
Indurthy ROOPA (Anantha) ...Pettioner
AND.
TO ALL CONCERN. ...Respondent

The petioner Indurthy ROOPA (Anantha) W/O.late Anantha Rajesh Kumar Reddy R/O.plot No. 239, 240 Flot No.102 Sri Venkateshwara Residency Hasthinapur, Saroor Nagar Mandal, R.R.Dist has applied to appoint her as Legal Guardian to her daughter Aged 12years SUDEEKASHA, D/O.Late Rajesh Kumar Reddy.
If any person having any objection can attend in person or through Counsel before the Honourable Court on 09-12-2024 at 10:00.A.M Otherwise the matter will be decided as par law.

//By Order//
S.Shekhar Reddy
Advocate & Notary
7-2-164 S.V.Colony
BaramalGuda, Hyd-79
Cell: 8374779262

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE, CUM METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI
O.S. NO. 1024 OF 2024

Between:
Radheshyam Pal and others ...Plaintiffs
AND
1. The Tahasildar/MRO, Kapra Mandal, Medchal-Malkajgiri District
2. To All concerned ...Defendants
To
All concerned

NOTICE

That the above named plaintiff filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Late. Avinash Pal S/o. Radhyasham pal, who died intestate, due to ill-heath by leaving behind the plaintiffs as his legal heirs the above suit is pending before the **Hon'ble I Addl. Junior Civil Judge, Medchal-Malkajgiri District at Malkajgiri** and the above suit is posted on 25-11-2024 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble Court on **25-11-2024. At:10:30 AM** either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.

SUIT SCHEDULE A PROPERTY

All that purchased open land in SY.No.410 /1/3/1/1/1/1, admeasuring of 242 Sq.yards or 202.312 sq meters, situated at Block No.16, Kolanupaka Village, Alair Mandal, Yadadri-Bhongir District under the jurisdiction of registration sub district yadagirigutta and registration district Nalgonda GP Kolanupaka, MPP Alair ZP, Yadadri-Bhongir District. BOUNDED AS FOLLOWS::

NORTH :: Vendors land
SOUTH :: Plot No.79
EAST :: Plot No. 76
WEST :: 30' wide Road

(BY ORDER OF THE COURT)
Sd/- B. SUDHIR BABU
ADVOCATE
H.No.1-10-10, Kushaiguda, Kapra Mandal, Medchal-Malkajgiri District
Mobile No.9948732689

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE-cum-VI ADDL. METROPOLITAN MAGISTRATE, MM.DIST, AT: LB NAGAR
(Summons U/O-V, Rule-20 of CPC)
O.S.No. 2770 OF 2022

Between:
Smt.P.SEEMA W/o.P.RAGHUVEER SINGH, aged about 44 yrs, Occ: Household, R/o.H.No.13-6-439/C/B-13, Near Jhamsingh Temple, Satyanarayana Nagar Colony, Near Crystal Gardens, Gudimalkapur, Medhadipatnam, Hyderabad ...PLAINTIFF
AND
1.NANDAM RAMESH BABU S/o. Gurumurthy Aged about 48 yrs, Occ: Business R/o.H.No.3-156/7/A/1, Dwaraka Nagar, Ghatkesar Village&Tahasil, M.M Dist.-501301
2.NANDAM CHANDRASHEKAR S/o.Gurumurthy Aged about 53yrs Occ: Business R/o.H.No.3-156/7/A/1, Dwaraka Nagar, Ghatkesar Village&Tahasil, M.M Dist-501301
3.M/s.SIRI CHAITANYA CONSTRUCTIONS Pvt.Ltd., Rep.by its Managing Director A.SRINIVAS S/o A.Venkataiah Aged about 52yrs, Occ: Business, R/o.Flat no. 308, 3rd floor, Mehatha barcade, Tarnaka X roads, Secunderabad – 500017
4.S.GANDHI BABU S/o.Late. S.Appaiah Aged about 73 years, Occ: Business, R/o.H.No.71/72, Pragathi Nagar, Yousufguda, Hyderabad – 500 045
5.The State of Telangana, Rep. by Sub-Registrar, Ghatkesar at Ghatkesar, M-M District. ...DEFENDANTS

Whereas the Plaintiff has filed Suit for Cancellation of registered sale deed Doc.No.6201/2021 and Perpetual Injunction in respect of Plot No.129 adm.200 Sq.Yds in Sy.No.191 situated at Chandupatlaguda Hamlet of Ghatkesar Village and Mandal, presently under Ghatkesar Muncipality, M.M.Dist., against defendants No. 1 to 5, in which summons sent through court but not served on Defendant No.3 & 4, therefore, the Hon'ble court was pleased to order substitute service under Order -V, Rule-20 of CPC against Defendant No. 3 & 4 for your appearance on 02/12/2024.
Therefore, you are hereby summoned to be present on 02/12/2024 at 10:30 AM in the above said court failing which you will be set–ex-parte and suit will be proceeded against you.

(BY ORDER OF THE COURT)
N.DURGA REDDY,
Advocate
12-13-483/1/3, Nagarajuna Nagar Colony, Street No.1, Tarnaka, Secbad-17, Ph:9246279129

IN THE COURT OF THE HON'BLE III ADDL.DISTRICT JUDGE AT SANGAREDDY
I.A.No. 1190 of 2018
In
O.S.No. 264 of 2018

Between:
G.Buchamma and others ...Petitioners/Plaintiffs
AND
M.Mallaiah and others ...Respondents/Defendants
To,
Sridhar Varma, S/o. Krishnam Raju,Aged: 55 years, Occ: Business, R/o HIG No.62, A.PH.B. Colony,Kukatpally, Hyderabad-500072.
(Respondent No.5)

NOTICE

Please take notice that the petitioners/plaintiffshave filed the above I.A.No.1190 of 2018 in O.S.No.264/2018 against you and others. The above I.A. No. 1190 of 2018 in O.S.No.264 of 2018 is stands posted to 29-11-2024 at 10:30 a.m. for your appearance before the Hon'ble Principal Junior Civil Judge at Sangareddy. If you failed to appear on the said date, the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
M.Anjaiah,
G.Prabhu Danyam,
Advocates,
Sangareddy.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.No.833 of 2024

Between:
Smt.Muthyala Balamani ...Plaintiff
AND
All concerned ...Defendants
To,
All Concerned

Please take notice that, the Plaintiff has filed the above SUIT for declaration to declare her as legal heirs of Late P. Estharaiah S/o. Pochaiahwho died on 14-07-2017 in respect of Suit Schedule Property and the same has been posted on 03-12-2024. If any person(s) having any objection or claims, they may appear on **03-12-2024**at 10:30 AM before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the open land plot bearing No. 23 Southern Part, admeasuring 162 Sq.Yds in Survey No. 600 and 601, situated at Turkayamjal Village, Hayathnagar Mandal (presently Abdullapurmet Mandal) Ranga Reddy District, and bounded by: **North:** Plot No.23 Northern part, **South:** Neighbors land **East :** Plot No.27, **West :** 20'ft wide road

\\By order of the court
M/s.K.Surender Reddy
Advocates
Plot No. 31, Sushma Sai Nagar,Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOUR CIVIL JUDGE AT: MAHABUBNAGAR.
O.S.No. 11 of 2024

Between:
Mademoini Pentaiah & Others ....Plaintiffs
Mademoini Narsimulu & Others ....Defendants
To.
D7 B.Jagadeshwar Reddy, S/o. Malla Reddy, Age:60 yrs, Occ:Business,R/o.H.No.16-11-511/23/17, Shalivahana Colony, Dilsuknagar, Hyderabad.

Take notice that my Clients Mademoini Pentaiah & Others has filed Suit for Partition and Separate Possession of suit schedule Properties and consequentially to cancel Sale deeds as not binding on Plaintiffs against Defendants No.1 to 42 in the above said Court. The case has been posted on 29/11/2024 at 10:30 AM for your appearance. Otherwise the matter will be called and decided ex-parte in your absence.

//By the Order of the Court//
T. SRINIVAS GOUD &
Y. VIJAYKUMAR REDDY
Advocates & Associates
Office: at:H.No.8-3-17/3D, Mettugatta, MAHABUBNAGAR-500056, Phone: 9347213379,

---

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD
Tr.O.P.No. 77 of 2024

Between:
G.Rekha Devi ..Petitioner
And
Sunil Agarwal & others ..Respondents
To,
D-1: Sunil Agarwal, S/o. Late Dharmachand R/o. H. No. 21-2-445, Flat No.104, Gokuldas Complex, Mittika Sher, Hyderabad.
D-3: Smt Arjumand Ayesha D/o Late Waheedunnisa Begum W/o Mehdi Khaleel, R/o. H. No. 11-4-268, Bazarghat Hyderabad.

Take notice that the petitioner filed the above Tr.O.P. for transfer of E.P. No.12/2003 on the file of the I Senior Civil Judge, City Civil Court at Hyderabad to try along with Original Suit No.508 of 2023 pending on the file of XIV Addl. Chief Judge, City Civil Court at Hyderabad, for joint trial and disposal against you and others. The above Tr.O.P. is posted to **02-12-2024.** You are hereby directed to appear before the Hon'ble Court on the said date at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be heard in your absence.

// BY ORDER OF THE COURT //
D.SRINIVASA RAO
Advocate,
17-1-391/T/235, Saraswathi Nagar, Saidabad, Hyderabad,
Cell No: 9959074891
Counsel for the Petitioner

కులగణనలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ



నవతెలంగాణ-ముషీరాబాద్

సమగ్ర కుల గణన సర్వేపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సెలవు దినం ప్రకటించి పకడ్బందీగా నిర్వహించాల ని ప్రజలు భాగస్వామ్యం కావాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర కుల గణన సర్వేను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి ప్రజల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రజలందరూ కుల గణన సర్వేలో భాగస్వామ్యం అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఈ అవగాహన కల్పించడానికి డిజిటల్ టీవీ యాడ్స్ పేపర్ యాడ్స్‌తో పాటు కుల సంఘ పెద్దలతో చర్చించి వారిని కూడా భాగ్యస్వామ్యం చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి ప్రజలందరూ ఉద్యమ స్ఫూర్తితో భాగస్వామ్యం కావాలన్నారు.

కలుషిత నీటి సమస్య పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

కలుషిత మంచినీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని బాగ్ అంబర్‌పేట కార్పొరే టర్ బి.పద్మ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం బాగ్ అంబర్‌పేట సాయి మధురా నగర్ కాలనీ మంచినీటిలో మురుగునీరు కలుస్తుం దని స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, వాటర్ వర్క్స్ అసిస్టెంట్ ఇంజనీర్ మహమ్మద్ మజీద్ పిలిపించి సమస్య తాత్కాలికంగా పరిష్క రించి భవిష్యత్తులో ఈ సమస్య మళ్ళీ రాకుండా అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మిరియాల శ్రీనివాస్, అడ్వకేట్ శ్రీహరి, సంపత్, అర్జున్ సూర్యవంశీ తదితరులు పాల్గొన్నారు.

'కేటీఆర్ ప్రోద్బలంతోనే అధికారులపై దాడులు'

- దాడి చేసిన వారు ప్రతిపక్ష నాయకులకు సన్నిహితులు
- ఫోన్ సంభాషణలతో బయటపడ్డ బీఆర్ఎస్ కుట్ర
- అసలు దొంగ కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం లగచర్లలో విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై కేటీఆర్ ప్రోద్బలంతోనే బీఆర్ఎస్ నాయకులు దాడి చేశారని, దాడి చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ నిన్న అధికారులపై జరిగిన పాశవిక దాడి ముందస్తు పథకం ప్రకారమే చేసిన దాడిగా చూడాలని, రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వర్తిస్తున్న అధికారులపై దాడి చేయడమంటే ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడంగానే పరిగణించి దోషులతో పాటు వారి వెనక ఉన్న పార్టీ పెద్దలను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు అష్ట కష్టాలు పడుతున్నారని మండిపడ్డారు. సీఎం ఎ.రేవంత్ రెడ్డి డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ హైదరాబాద్‌ను డ్రగ్స్ రహిత నగరంగా చేయాలని సంకల్పించడంతో హైదరాబాద్ లో డ్రగ్స్ దొరకడం లేదని, దీంతో కేటీఆర్‌కు పిచ్చిపట్టినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కొడంగల్ సీఎం రేవంత్ రెడ్డి నియోజక వర్గం కావడంతో ఉద్యోగులను అడ్డంపెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ అనిశ్చితి సృష్టించి లబ్ది పొందాలని బీఆర్ఎస్ పార్టీ కుట్ర చేయడం సిగ్గుచేటన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి సురేష్ ఫోన్ నుంచి పట్నం నరేందర్ రెడ్డికి కేటీఆర్‌కు అనేక సార్లు ఫోన్ కాల్స్ వెళ్లడం అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎప్పుడు అభివృద్ధి అంశాల్లో రాజకీయం చేయలేదని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై వింత విధానాన్ని బీఆర్ఎస్ నాయకులు అనుసరిస్తున్నారని వాపోయారు. సమగ్ర కులగణనను అడ్డుకోవాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కుట్రపూరిత విధానాన్ని అవలంబి స్తున్నారని, సమగ్ర సర్వేకు ఎవరు అడ్డువచ్చిన సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వి.వి గౌడ్, నాయకులు సాయిబాబా, రాఘవేందర్, నగేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-అంబర్‌పేట/సుల్తాన్ బజార్

అంబర్ నియోజక వర్గం సీనియర్ పాత్రికేయులు దర్శ హన్సరాజ్, సుభాష్ మాతృమూర్తి అనారోగ్యంతో ఈ నెల 4న మరణించారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఓబీసీ విభాగం వైస్ చైర్మెర్ కట్టెల సుభాష్, సీనియర్ నాయకుడు ఎస్.హరినాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎం. భూపతినాథ్ తదితరులు మంగళవారం మృతురాలి నివాసానికి వెళ్లారు. మృతురాలి చిత్ర పటం వద్ద నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇందులో కాంగ్రెస్ నాయకుడు ప్రభుదాస్ పాల్గొన్నారు.

జాతీయ అంతర్జాతీయ సమావేశాలకు మరో వేదిక సిద్ధం

- ఇఎస్‌సీఐలో 72వేల చదరపు అడుగులతో కన్వెన్షన్ సెంటర్
- అత్యాధునిక హంగులు, విశాలమైన పార్కింగ్ సౌకర్యం
- ఆహ్లాదకరమైన వాతావరణం



నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో జాతీయ అంతర్జాతీయ సమావేశాలతో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, సభలు సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా నూతనంగా ఒక కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్ రావు తెలిపారు. 72 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 800 సీట్ల సామర్థ్యంతో నిర్మించిన ఈ కన్వెన్షన్ సెంటర్ ఆడిటోరియంలో ప్రెసెంటేషన్స్, చిత్ర ప్రదర్శనలకు వీలుగా 28 అడుగుల వెడల్పు 9 మీటర్ల నిలువు గల ఒక పెద్ద తెరను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డోల్బీ సౌండ్ సిస్టంతో ఏర్పాటుచేసిన ఈ ఆడిటోరియం సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా అనువుగా ఉంటుందన్నారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి రెండు అంతస్తుల్లో నిర్మించిన ఈ కన్వెన్షన్ సెంటర్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆడిటోరియం, ఇండోర్ ఎగ్జిబిషన్ హాల్, 200 మంది కూర్చునే విధంగా స్కై వ్యూ ఆడిటోరియంతో పాటుగా 500 మంది భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ ఉందన్నారు. మొదటి అంతస్తులో ఒక్కొక్కటి 50 సీట్ల సామర్థ్యం వున్న రెండు లెక్చర్ హాల్స్, రెండవ అంతస్తులో 150 మంది, మరియు 100 మంది కూర్చునే విధంగా నిర్మించిన రెండు సెమినార్ హాల్స్, ప్రశాంతంగా కూర్చోవడానికి వీలుగా ఓపెన్ రూఫ్ టాప్ కనోపి కూడా నిర్మించినట్లు డాక్టర్ రామేశ్వర్ రావు తెలిపారు. సుమారు 500 కార్లు పట్టే విధంగా విశాలమైన పార్కింగ్ సౌకర్యంతో అత్యాధునికంగా నిర్మించిన ఈ కన్వెన్షన్ సెంటర్ అన్ని కార్పోరేట్ కార్యాలయాలకు దగ్గరగా, నగర ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఇటీవలే ప్రారంభించిన ఈ కన్వెన్షన్ సెంటర్‌లో ఇప్పటికే ఇంటర్నేషనల్ స్టార్ట్ అప్ ఫెస్టివల్‌తో పాటుగా 11వ జాతీయ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశాలు జరిగాయని, దేశ విదేశాలకు చెందిన పలువురు ప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణం కూడా ఈ కాలేజ్ క్యాంపస్‌లోనే ఉండటం గర్వంగా ఉందని డైరెక్టర్ రామేశ్వర్ రావు తెలిపారు. అద్దె ప్రాతిపదికపై ఈ కన్వెన్షన్ సెంటర్ కావల్సినవారు ఎస్కి వెబ్ సైట్‌లో లేదా, మెయిల్ ద్వారా, లేదంటే కాలేజ్ చీఫ్‌ను సంప్రదించాలని డైరెక్టర్ తెలిపారు.

సిటీ కళాశాల విద్యా ప్రమాణాలు స్ఫూర్తిదాయకం..

- ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేశంలోనే అత్యున్నత నాక్ గ్రేడ్ సాధించి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆచార్య బాలకిష్టారెడ్డి అన్నారు. బోధన, పరిశోధనలో వినూత్న పంథాను చేపట్టి, ఉత్తమ పనితీరును కనబరుస్తున్నాయన్నారు. దేశంలో అత్యున్నత నాక్ గ్రేడ్ సాధించిన సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. బాల భాస్కర్, కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ఆచార్య రాజేందర్ సింగ్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్.నీరజ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.విప్లవ దత్ శుక్లా, అధ్యాపక బృందంతో కలసి మండలి చైర్మెన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మెన్, సిటీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందాన్ని అభినందిస్తూ అతి త్వరలో మండలి చేపట్టబో యే విద్యా సంస్కరణల అమలులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధ్యాపకులకు సూచించారు. అతి వేగంగా జరుగుతున్న సాంకేతిక అభివృద్ధి, సామాజిక మార్పులకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలలో కూడా మార్పు రావాల్సిన అవసరముందన్నారు. ఈ దిశగా మండలి ఆలోచనలు చేస్తుం దన్నారు. మండలి చైర్మెన్‌ని కలిసిన వారిలో సిటీ కళాశాల ఆచార్యులు డాక్టర్.శ్రీనివాస్, కె.శ్రీకాంత్, డాక్టర్.నైన వినోదిని, డాక్టర్.మల్లికార్జున రావు, డాక్టర్.ఝాన్సీ, డాక్టర్.శ్రీనివాస రెడ్డి తదితరులున్నారు.

జెడ్ పే సేవలు సద్వినియోగించుకుని రాయితీలను పొందండి



- జెడ్ పే సంస్థ ప్రతినిధి అరవింద్ సింగ్, బాలాజీ నాయక్

నవతెలంగాణ-ముషీరాబాద్

జెడ్ పే ద్వారా అనేక లాభాలు ఉన్నాయని, నిరుద్యోగులకు వ్యాపారస్తులకు మంచి అవకాశం ఉందని జెడ్ పే యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు అరవింద్ సింగ్, బాలాజీ నాయక్‌లు తెలిపారు. జెడ్ బజార్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వ్యాపారస్తులకు, నిరుద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరవింద్ సింగ్ , బాలాజీ నాయక్‌లు హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జెడ్ పే యాప్ కు విశేష స్పందన లభిస్తుందన్నారు. ఫోన్ పే, గూగుల్ పే లాగానే జెడ్ పేను ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఇట్టావా నగర కేంద్రంలో 2024 మే 30న ప్రారంభించడం జరిగిందని, జెడ్ పేకు సీఈఓగా ప్రతాప్ సింగ్, డైరెక్టర్లుగా వికాస్ కుమార్, అరవింద్ సింగ్ లు వ్యవరిస్తుండగా.. జెడ్ పే కు ఇప్పటివరకు దాదాపు 16 లక్షల పైగా కస్టమర్లు తమను ఫాలో అవుతున్నారని, జెడ్ పే ద్వారా లావాదేవీలు జరపడం ద్వారా ప్రతి లావాదేవీకి ఏడు శాతం రిటర్ ఆదాయం సమకూరుస్తుందని అతి తక్కువ సమయంలోనే ది బెస్ట్ యాప్‌గా రూపొందిందని అందుకు శ్రమించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిల్వర్ డైరెక్టర్‌లు రమేష్ నాయక్, నాగరాజుగౌడ్, గౌరీ శంకర్, పి.బి నాయుడు, నాజర్, వంశీకృష్ణ, రతన్ సూర్య వంశీ, బౌన్స్ డైరెక్టర్లు వర్ధిని, మౌనిక బొక్క, సలోని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలో 8 పతకాలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

స్వస్థ స్పోర్ట్స్ అకాడమీ జట్టు 2024 నవంబర్ 10న ఇంజాపూర్ ఎహెచ్‌పీఎస్ స్కూల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి తెలంగాణ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్‌లో మెడల్స్ సాధించినందుకు విద్యార్థులకు అభినందనలు స్వస్థ స్పోర్ట్స్ కోచ్ జగదీష్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. 500 మందికి పైగా పాల్గొన్న ఈ పోటీలో మన జట్టు ప్రతిభ చూపి మొత్తం 8 పతకాలు అందుకున్నారని తెలిపారు. 10 సంవత్సరాలు లోపు కటా విభాగ శ్రావంతి బంగారు పతకం, లక్షిత కాంస్య పతకం, రియాంశ్ బంగారు పతకం, 12 సంవత్సరాలు లోపుఅభిరామ్ రజత పతకం, అభిజీత్ బంగారు పతకం, హృతిక బంగారు పతకం, 15 సంవత్సరాలు లోపుఅశ్విక రావు బంగారు పతకం, వైశాలి బంగారు పతకం, కరాటే కటా విభాగంలో 6 బంగారు, రజత, 1 కాంస్య పతకంతో మన జట్టు సాధించిన విజయం ఎంతో గొప్పది. ఈ ఘనతకు ప్రతి ఆటగాడి కష్టానికి, అంకితభావానికి పథకాలు నిదర్శనమన్నారు.

'జలమండలి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి'

- రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వెం.నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జలమండలి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వెం.నరేందర్ రెడ్డి అన్నారు. ఐఎన్ టీయుసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జలమండలి కాంగార్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి నేతృత్వంలో యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ బి.భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామరాజు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.సురేష్ బాబు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.సీతాయ్య, కోశాధికారి టి.సురేష్, నాయకులు రఘునాథ్, ఎన్.నరేందర్, జంగారెడ్డి, గణేష్ రావు, సంజీవ్, బాలరాజు తదితరులు మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వెం.నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. జలమండలి ఉద్యోగులకు ప్రభుత్వ ఫ్రీ హెల్త్ కార్డులు మంజూరు, ఖాళీగా ఉన్న దాదాపు 3,000 పోస్టుల భర్తీ, జెటీఓ(క్యూఏటీ) నుండి ఏటీఓ (క్యూఏటీ), అప్ గ్రెడేషన్, ఎన్.ఎం.ఆర్ /హెచ్.ఆర్ మహిళా ఉద్యోగుల పర్మనెంట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్దీకరణ వంటి సమస్యలను వెం.నరేందర్ రెడ్డికి వివరించి, సమస్యలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని మొగుళ్ళ రాజిరెడ్డి కోరారు. జలమండలి ఉద్యోగుల అనేక సమస్యల పరిష్కారంతో పాటు వేల మంది తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేసిన ఘనత గత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జలమండలి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమ కోసం కులగణన చేపడుతుందని సర్వేను ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. మంగళవారం బాగ్ అంబర్‌పేట పోచమ్మ బస్తీలో ఇంటింటి సర్వే లో భాగంగా స్థానిక అధికారులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తోలుపునూరి కృష్ణగౌడ్ మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా జనాభా ఆధారంగా వెనుకబడిన వారికి విద్య, ఉపాధి అవకాశాల కోసం రిజర్వేషన్ కల్పించడానికి ఈ సర్వే ఎంతో గాని ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ యుసీడీ కోఆర్డినేటర్ అశోక్ కుమార్, ఎనిమినేటర్ భీమగోని శైలజ, నాయకులు శ్రీమంత్ గిరి, తోలుపునూరి నరేష్ గౌడ్, రామస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ల సంక్షేమం, వృత్తిపరమైన భద్రతకే అత్యధిక ప్రాధాన్యత

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ దువ్వూరు ద్వారకానాథరెడ్డి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణలో వైద్యుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చేలా ఐఎంఏ రాష్ట్ర కమిటీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఐఎంఏ నూతన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దువ్వూరు ద్వారకానాథరెడ్డి వెల్లడించారు. కోఠిలోని రాష్ట్ర ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) అధ్యక్షుడిగా డాక్టర్ దువ్వూరు ద్వారకానాథరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐఎంఏ రాష్ట్ర కమిటీని బలోపేతం చేయడానికి కొత్త సభ్యత్వాల నమోదు మీద ముందుగా దృష్టిపెట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రతి ఒక్క సభ్యుడికి వారి కుటుంబాల సంక్షేమం, భద్రతకు భరోసానిచ్చేలా సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐఎంఏ రాష్ట్ర కమిటీతో పాటు, జిల్లా జోనల్ కమిటీల్లోని అందరి సహాయ సహకారాలతో ఐఎంఏ తెలంగాణను బలంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ వి.అశోక్, ఐఎంఏ స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీగా డాక్టరు టి. దయాళ్ సింగ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా డాక్టర్ సి. సురేంద్రనాథ్‌లు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ టి. విజయరావు, డాక్టర్ సాయి సుధాకర్, డాక్టర్ బర్మా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు కులగణనలో న్యాయం చేయాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో బీసీ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు కులగణనలో బీసీ కమిషన్ ద్వారా న్యాయం చేయాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనపై నియమించిన బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మెన్ బి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి సైదులు, ఎంటీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అలోక్ కుమార్‌లను కలిసి మన ముదిరాజ్ మహాసభ నేతలు వినతి పత్రం అందజేశారు. మాసబ్ ట్యాంక్‌లోని డీఎస్ఎస్ భవన్‌లో నిర్వహించిన కులగణన, స్థానిక సంస్థ ఎన్నికల్లో రిజర్వేషన్లపై బహిరంగ విచారణలో మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ నాయకత్వంలో మహాసభ రాష్ట్ర కార్యవర్గం కమిషన్ చైర్మెన్‌ను కలిసి గత నాలుగు దశాబ్దాలకు పైగా ముదిరాజ్‌లు రాష్ట్రంలో ఎదుర్కొంటున్న స్థితిగతులతో పాటు ముదిరాజ్ లను బీసీ-డీ నుండి బీసీ-ఏలోకి మార్చే అంశాన్ని కమిషన్ చైర్మెన్‌కు వివరించారు. గతంలో వైయస్. రాజశేఖర్‌రెడ్డి హయాంలో అమలు చేసిన జీవో నెంబర్. 15ను యధావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

రేషన్ సరఫరాలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



- సివిల్ సప్లై ఆరో సర్కిల్ ఏఎస్ఓ దీప్తి

నవతెలంగాణ-ముషీరాబాద్

రేషన్ సరుకుల సరఫరాలో రేషన్ డీలర్లు అక్రమాలకు అవినీతికి పాల్పడితే చట్టపరంగా కేసులు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేస్తామని సివిల్ సప్లై ఆరో సర్కిల్ అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి దీప్తి హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని షాపుల తనిఖీలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 8న ముషీరాబాద్, అంబర్‌పేట రేషన్ షాప్ నెంబర్ 680లో ఉండాల్సిన వాటికంటే 33 కేజీల గోధుమలు, 45 కేజీల రైస్ ఎక్కువగా ఉన్నందున ఆ షాపు డీలర్‌పై కేసు నమోదు నమోదు చేశామని తెలిపారు. రేషన్ కార్డుల సంఖ్య ప్రకారంగా షాపులో ఎన్ని గోధుమలు, ఎన్ని బియ్యం ఉండాలో అంతే ఉండాలని అందులో ఏమాత్రం తేడా వచ్చిన కేసులు తప్పవని ఆమె హెచ్చరించారు. షాప్‌లో యజమానులు నిర్ణీత సమయం ప్రకారం షాపులను తెరిచి వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలని ఆమె సూచించారు. ఎవరైనా సరుకులు బ్లాక్ మార్కెట్‌కు విక్రయిస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

'కేసీఆర్ అవినీతి అక్రమలపై సీబీఐ విచారణ జరిపించాలి'

- తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్-(డీ) అధ్యక్షులు నరాల సత్యనారాయణ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత రాష్ట్ర సీఎం కేసీఆర్ అవినీతి అక్రమాలపై సీబీఐ చేత విచారణ జరిపించాలని, కేసీఆర్ చేసిన అక్రమలపై డిసెంబర్ 6న రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తానని తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్-(డీ) అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలిపారు.మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని, ప్రజలను మోసం చేసి వేల కోట్ల విధ్వంసానికి కారణమైన కేసీఆర్ అవినీతిపై రాష్ట్రమంతటా పాదయాత్ర నిర్వహించి, పల్లెనిద్ర చేసి తెలంగాణ ప్రజలకు తెలియజేస్తానని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, చత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందం, భూబదలాయింపులలో కేసీఆర్ వేలాది కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ (డీ) మహిళా విభాగం అధ్యక్షురాలు మైలా సురే ఖ, కార్యదర్శి పి.రేఖ, కార్యవర్గ సభ్యురాలు మందా లావణ్య, శ్రీలత, లక్ష్మి, శారద, అనూష, కె.మంజుష తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ సూచించారు. మంగళవారం చిక్కడపల్లిలోని ఎస్‌బిహెచ్ కాలనీలో నూతన సేవరేజి పైప్‌లైన్ పనులను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సేవరేజి పైప్‌లైన్ పనుల కోసం అత్యధిక నిధులు కేటాయించామని అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పనులను పూర్తి చేసి పజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్, నాయకులు శ్రీకాంత్, ఎం. ఉమేష్,ఆకుల సురేందర్,శివ కుమార్, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, రవి యాదవ్, ఆనంద్ రావు, సంయుక్తా రాణి, కాలనీ వాసులు విశ్వనాథ్, విఠల్, రవీందర్, మనోహర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సర్వేలో 21 రకాల వైకల్యాలకు చోటు ఎక్కడ

- డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కాటమోని వెంకటేష్ గౌడ్




నవతెలంగాణ-ముషీరాబాద్

సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల వైకాల్యలకు చోటు ఎక్కడ వైకల్య రకాల కోడ్ లు లేకుండా ముద్రించిన సర్వే పత్రాన్ని మార్చాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ నేషనల్ కన్వీనర్‌లు వల్లభనేని ప్రసాద్, కాటమోని వెంకటేష్ గౌడ్, భారతిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబ యజమాని కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్-1 ఫారంలో 13వ నెంబర్ కలంలో మీరు దివ్యంగులా అని అడిగారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21రకాల వైకల్యలను గుర్తించింది. సర్వే పత్రంలోని కలామ్ 13లో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనలు పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్ ఇచ్చారు. హ్యాండ్ బుక్‌లో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన సర్వేలో 21రకాల వికలాంగులను విస్మరించడం దురదృష్టకారమన్నారు. గత ప్రభుత్వం వికలాంగుల గురించి ఏనాడు పట్టించుకోలేదని మార్పు తెస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వికలాం గుల విషయంలో గత ప్రభుత్వ బాటలోనే ప్రయాణిస్తుంద న్నారు. సర్వేలో 21రకాల వికలాంగుల వివరాలు సేకరించడానికి ప్రతి వైకల్యానికి ఒక్క కోడ్ ఉండాల్సిన అవసరముందన్నారు. 21రకాల వైకాల్యలకు వెంటనే కోడ్ లు కేటాయించి సర్వే కొనసాగించాలని కోరారు. 21రకాల వెకాల్యలను సేకరించకుండా సర్వేకు వస్తున్న సిబ్బందిని నిలదీయాలని పిలుపునిచ్చారు.

తెలుగులో సమగ్రమైన పదకోశోం అవసరం

- రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్



నవతెలంగాణ కల్చరల్

ఇటీవలే పదవీ విరమణ చేసిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ మాతృ భాషలో తీర్పులు అనువాదం చేయాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యం లో పొరుగు రాష్ట్రాల వారి భాషలకు చెందిన పదకోశం సమగ్రంగా ఉన్నందున అక్కడ తీర్పులు త్వరితం అను వాదం అవుతున్నాయి. కానీ తెలుగు భాషలో సమగ్రమైన పద కోసం అవసరం ఉందని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ పేర్కొన్నారు. ఫిర్యాదు దారులు తమ భాషలో తీర్పులు తెలుసుకోవడం అవసరమన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై వంశీ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో 52 మంది రచయితలు రాసిన కొత్త కథలు 6వ భాగం ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ లక్ష్మణ్ సంపుటినీ ఆవిష్కరించి మాట్లాడారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ సమాజ జీవితానికి మనిషి జీవితానికి సంబంధం తెలిపేదే కథ అన్నారు. కృతి స్వీకర్త డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తనకు తెలుగు సాహిత్యం అంటే విపరీత అభిమానం అనీ అమెరికా స్థిర నివాసంగా వున్నా సినారే, వంశీ సంస్థల సంపుటిల ప్రచురణకు సహకారం అందిస్తున్నానని చెప్పారు. వేదికపై ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య సూర్య ధనుంజయ్ జర్నలిస్ట్ మా శర్మ దర్శకుడు రేలంగి నరసింహారావు, నాట్య గురువు డాక్టర్ ప్రసన్న రాణి, గాయని శారద ఆకునూరు తదితరులు పాల్గొనగా వంశీ రామ రాజు సమన్వయం చేశారు. డాక్టర్ తెన్నేటి సుధా దేవి స్వాగతం పలికారు. తొలుత జమున సంస్మరణలో ఆమె నటించిన సినిమాల లోని పాటలు రామ కృష్ణ, సాయి, మేఘన , తుషార నిలయ మధురం గా గానం చేశారు.

రుచి కోసమే కాదు, ఆరోగ్యం కోసం కూడా ప్రత్యేకంగా కొన్ని ఆహారాలను తినాలి. అలాంటి వాటిలో ఉసిరికాయది మొదటి స్థానమనే చెప్పాలి. చాలా మంది ఉసిరిని రెగ్యులర్‌గా తీసుకుంటూ ఉంటారు. ఉసిరి జ్యూస్ తాగినా, ఎండబెట్టి వరుగులు చేసినా, మురబ్బా చేసినా, రోటి పచ్చడి చేసినా, నిల్వ ఉండే ఊరగాయ చేసినా దీనిలోని పోషక విలువలు పదిలంగానే ఉంటాయి. ఉసిరిని సింపుల్‌గా సూపర్ ఫుడ్ అని పిలవచ్చు. ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం చాలా ఎక్కువ. దీనిలో విటమిన్ సీ, డీ, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, కెరోటిన్, బీ-కాంప్లెక్స్‌తోపాటు ఇతర విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్న ఉసిరితో చేసుకునే వంటలు నేటి మానవిలో...

ఆమ్లాతో అదరహో



చర్మం పొడిబారకుండా...

చలికాలం మొదలైంది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడం మొదలైపోయింది. ఇలాంటి సందర్భాల్లో చర్మానికి సంబంధించిన జాగ్రత్తలపై దృష్టి సారించాలి.

చర్మ ఉత్పత్తులను ఉపయోగించండి

చలికాలంలో చర్మం పొడిబారకుండా, నిర్జీవంగా లేకుండా చూసుకోవాలంటే.... సరైన చర్మ ఉత్పత్తులను ఉపయోగించాలి. వీటివల్ల చర్మం పొడిబారకుండా కాపాడుకోవచ్చు. అయితే జిడ్డు చర్మం ఉన్న వాళ్ళు.. లోషన్స్, మాయిశ్చరైజర్స్ వినియోగించ కూడదు. అవి వాడడం వల్ల.. చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. దీంతో చర్మం పగుళ్ళకు దారి తీస్తుంది. అందుకే సరైన చర్మ ఉత్పత్తులను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

సన్ స్క్రీన్, మాయిశ్చరైజర్స్ వాడాలి:

సాధారణంగా చలికాలంలో మధ్యాహ్నం సమయంలో ఎండలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగా చర్మం పొడిబారి మొత్తం పగులుతుంది. అలాంటి సమయంలో ఎండల నుంచి రక్షణతో పాటు చర్మాన్ని కాపాడుకోవడానికి సన్ స్క్రీన్, మాయిశ్చరైజర్స్ వాడాలి. ఇవి వాడడం వల్ల ఎండల నుంచి చర్మాన్ని రక్షించుకోవడంతో పాటు.. చర్మం తేమతో ఉంటుంది.

గోరువెచ్చని నీటిని ఉపయోగించండి:

సాధారణంగా చలికాలంలో ప్రతి ఒక్కరూ వేడినీళ్ళతో స్నానం చేస్తూ ఉంటారు. ఆ నీళ్ళల్లో ఉండే అధిక వేడి.. చర్మంలోని తేమనంతా పీల్చేసి, చర్మాన్ని పొడిబారుస్తుంది. ఇలాంటి సమయాల్లో చర్మం పొడి బారకుండా ఉండేందుకు.. గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం ఉత్తమం.

సీజనల్ పండ్లు, కూరగాయలు తినడం:

మనందరికీ తెలుసు.. పండ్లు తినడం ద్వారా ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలున్నాయని. దీంతో వైద్యులు సైతం పండ్లను తినాలని సూచిస్తూ ఉంటారు. మరీ ముఖ్యంగా శీతాకాలంలో ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. యాంటీ యాక్సిడెంట్లు అధికంగా లభించే సీజనల్ పండ్లు, కూరగాయలు తినడం వల్ల.. చర్మం అందంగా, ఆరోగ్యాంగా ఉంటుంది.

అంతేకాకుండా చేపలు, గుడ్లు, బాదం వంటి ఒమేగా ఫ్యాట్-3 వంటి ఔషధ గుణాలుండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. అవి తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలతో పాటు, చర్మానికి కూడా మేలు జరుగుతుంది. మరీ ముఖ్యంగా చలికాలంలో తీవ్రంగా బాధపెట్టే పగుళ్ల వంటి సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. ■

ఉసిరికాయ రైస్

కావలసిన పదార్థాలు : బియ్యం - ఒక కప్పు, ఉసిరికాయలు - ఎనిమిది(మీడియం సైజువి), నువ్వులు - రెండు స్పూన్లు, మిరియాలు - అర స్పూను, పసుపు - అర స్పూను, ఉప్పు - రుచికి సరిపడా, అల్లం తురుము - అర స్పూను, కరివేపాకు - గుప్పెడు, ఇంగువ - చిటికెడు, జీలకర్ర - ఒక స్పూను, మినపప్పు - ఒక స్పూను, శనగపప్పు - ఒక స్పూన్, ఆవాలు - ఒక స్పూన్, నూనె - సరిపడినంత, పల్లీలు - గుప్పెడు, పచ్చిమిర్చి - నాలుగు, ఎండుమిర్చి - నాలుగు.



తయారీ విధానం : ఉసిరికాయ రైస్ వండడానికి ముందుగా అన్నాన్ని వండి పెట్టుకోవాలి. బియ్యం శుభ్రంగా కడిగి అన్నం పొడిపొడిగా వుండేలా వండుకోవాలి. అన్నం ఉడికాక ఒక బేసిన్‌లో ఆరబెట్టి పసుపు, ఉప్పు కలపాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నువ్వులు, మిరియాలు వేసి వేయించుకోవాలి. వాటిని పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. ఈలోపు ఉసిరికాయలను సన్నగా తురిమి పక్కన ఉంచుకోవాలి. స్టవ్ మీద ఉన్న కళాయిలో నూనె వేసి ఆవాలు, మినపప్పు, శనగపప్పు, పల్లీలు వేసి వేయించుకోవాలి. తర్వాత ఎండుమిర్చి, పచ్చిమిర్చి, ఇంగువ, కరివేపాకులు వేయాలి. అందులోనే కొద్దిగా అల్లం తురుము, ఉసిరికాయ తురుమును కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఈ మొత్తాన్ని చిన్నమంట మీద ఫ్రై చేయాలి. ఆల్రెడీ అన్నంలో ఉప్పు కలిపాం కాబట్టి... ఉప్పు కొద్దిగా తక్కువగా వేసుకోవాలి. వేయించుకున్న ఈ ఉసిరి తాలింపు మిశ్రమాన్ని పసుపు, ఉప్పు కలిపిన అన్నంలో వేసి కలుపుకోవాలి. అంతే టేస్టీగా నోరూరించే ఉసిరికాయ రైస్ రెడీ అయిపోయింది.

పప్పు

కావలసిన పదార్థాలు : ఉసిరికాయలు- ఆరు, కందిపప్పు- ఒక కప్పు, పచ్చిమిర్చి-ఆరు, టమాటాలు- రెండు, నూనె-మూడు టేబుల్ స్పూన్లు, మెంతులు- అరటీస్పూను, ఆవాలు- ఒక స్పూను, పచ్చిశెనగపప్పు- ఒక స్పూను, ఎండుమిర్చి- రెండు, కరివేపాకు - కొద్దిగా, వెల్లుల్లి- ఎనిమిది రెబ్బలు, చిటికెడు ఇంగువ.

తయారీ విధానం : ముందుగా ఒక గిన్నెలో కందిపప్పు అరగంట నానబెట్టి, టమాటా ముక్కలు, పసుపు వేసి కుక్కర్‌లో ఉడికించాక ఉప్పువేసి మెదిపి పక్కన పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఉసిరికాయలు మునిగేంత వరకు వాటర్ పోసి మెత్తగా ఉడికించుకోండి. ఉడికిన ఉసిరికాయలను ఒక ప్లేట్‌లోకి తీసుకుని గింజలను తీసేసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. తర్వాత మిక్సీ గిన్నెలో కొన్ని పచ్చిమిర్చి, ఉడికించిన ఉసిరికాయ ముక్కలు వేసి కాస్త బరకగా గ్రైండ్ చేసుకోవాలి. తాలింపుకి బాండీలో కొద్దిగా నూనె వేడిచేసి మెంతులను కాస్త రంగు మారేంత వరకు వేపుకోవాలి. తర్వాత అందులోనే ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, పచ్చిశెనగపప్పు,



కరివేపాకు, కచ్చాపచ్చాగా చేసిన వెల్లుల్లి వేసి వేయించాలి. అందులోనే చిటికెడు ఇంగువ వేస్తే కమ్మటి వాసన వస్తుంది. అందులోనే ఉసిరి, పచ్చిమిర్చి పేస్ట్ వేసి కొద్దిగా వుడికించాలి. ఇప్పుడు ఉడికించుకున్న పక్కన పెట్టుకున్న పప్పుని ఈ తాలింపులో కలిపి ఓ రెండు నిమిషాలు ఉడకనివ్వాలి. అంతే ఉసిరికాయ పప్పు రెడీ. అన్నం, రోటీల్లోకి ఈ పప్పు చాలా రుచిగా వుంటుంది.

మురబ్బా

కావాల్సిన పదార్థాలు : ఉసిరి కాయలు - అర కిలో, చక్కెర - అర కిలో, ఉప్పు - పావు స్పూను, నిమ్మ రసం - ఒక స్పూను, యాలకులు- నాలుగు.


తయారీ విధానం : ముందుగా ఉసిరి కాయలను శుభ్రంగా కడిగి నీరు లేకుండా తుడుచుకోవాలి. తర్వాత స్టౌ ఆన్ చేసి ఓ గిన్నెలో నీళ్ల పోసి మరిగించుకోవాలి. నీరు మరుగుతున్నప్పుడు దానిపైన జాలి గిన్నెను పెట్టుకుని వాటిలో ఉసిరికాయలు వేసి మూతపెట్టి 10 నిమిషాలు ఉడికించుకోవాలి. (ఇలా స్టీమ్ చేసుకోవడానికి ఇడ్లీ పాత్రలను కూడా వాడుకోవచ్చు. వీటిని మరీ మెత్తగా ఉడికించుకోకూడదు. ఇలా చేస్తే మురబ్బా చెడిపోయే అవకాశం ఉంటుంది) ఉసిరికాయలు ఉడికిన తర్వాత స్టౌ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి. పూర్తిగా చల్లారిన తర్వాత ఉసిరి కాయలకు ఫోర్క్ స్పూన్‌తో చిల్లులు పెట్టుకుని పక్కకు పెట్టాలి. ఇప్పుడు ఓ గిన్నెలో చక్కెర, 3 టేబుల్ స్పూన్ల నీళ్లు, ఆవిరిలో ఉడికించిన ఉసిరికాయలను వేసి సన్నమంటమీద ఉడికించాలి. (చక్కెర వద్దనుకునేవారు బెల్లం, లేదా సగం చక్కెర, సగం బెల్లం వాడుకోవచ్చు) పంచదార/ బెల్లం కరుగుతున్న సమయంలోనే ఉప్పు, నిమ్మ రసం, యాలకులు వేసి కలపాలి. నిమ్మ రసం వేయడం వల్ల ఇందులో ఉండే వగరు పోతుంది. యాలకుల వల్ల స్వీట్‌కు మంచి ఫ్లేవర్ వస్తుంది. పంచదార కరిగి పాకం బంగారు రంగులోకి వచ్చేవరకు ఈ మధ్యమధ్యలో మిశ్రమాన్ని కలుపుతూ వుండాలి. తీగ పాకం వచ్చాక స్టౌ ఆఫ్ చేస్తే చాలు... ఆమ్లా మురబ్బా రెడీ. ఇవి ఒక రోజు తర్వాత తింటే ఉసిరికాయలకు పాకం పట్టి చాలా టేస్టీగా వుంటాయి.



ఆమ్లా బర్ఫీ

కావాలసిన పదార్థాలు: ఉసిరికాయ పేస్ట్ - ఒక కప్పు, బెల్లం తురుము - కప్పు, అల్లం - చిన్నముక్క, యాలుకల పొడి - అర స్పూను, నల్ల ఉప్పు - అర స్పూను, మొక్కజొన్న పిండి- రెండు స్పూన్లు, నెయ్యి - ఒక స్పూను. పంచదార పొడి - తగినంత

తయారీ విధానం: 300 గ్రాముల ఉసిరికాయలను శుభ్రంగా కడిగి తడి లేకుండా తుడుచుకోవాలి. స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి రెండు గ్లాసుల నీళ్ల పోసి మరిగించుకోవాలి. మరుగుతున్న నీళ్ల గిన్నెపై చిల్లుల గిన్నె పెట్టుకుని అందులో ఉసిరికాయలు పెట్టి మూత పెట్టి ఓ 15 నిమిషాలు ఉడికించుకోవాలి. ఉడికించేటప్పుడు మధ్య మధ్యలో వాటిని రెండు వైపులా తిప్పుకోవాలి.



మెత్తగా ఉడికించుకున్న తర్వాత ప్లేట్‌లోకి తీసి చల్లారిన తర్వాత చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆ ముక్కలను మిక్సీజార్‌లోకి తీసుకుని అల్లం వేసి నీరు పోయకుండా మెత్తని పేస్ట్‌లాగా చేసుకోవాలి. స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి ఈ పేస్ట్‌ను, అంతే పరిమాణంలో బెల్లం వేసుకుని, ఈ రెండింటి మిశ్రమాన్ని కలుపుతూ బెల్లం కరిగేంతవరకు కలుపుకోవాలి. ఆ తర్వాత యాలుకలు పొడి, నల్ల ఉప్పు వేసి బాగా కలపాలి. ఇందులోనే మొక్కజొన్న పిండిలో రెండు చెంచాల నీళ్ల పోసి ఉండలు లేకుండా కలిపి.. ఉసిరి మిశ్రమంలో పోసుకుని బాగా కలపాలి. ఆ తర్వాత కొద్దిగా నెయ్యి వేసి బాగా దగ్గరపడే వరకు ఉడికించుకోవాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని బటర్ పేపర్ మీద పరుచుకుని, దానిపైన మరో బటర్ పేపర్ పెట్టి చపాతీ కర్రతో సమానంగా రోల్ చేసుకోవాలి. ఇది చల్లారిన తర్వాత నచ్చిన షేప్‌లో కట్ చేసుకోవాలి.

చట్నీ

కావలసిన పదార్థాలు : ఉసిరికాయలు- 250 గ్రాములు, ఉప్పు రుచికి సరిపడా, పసుపు- టీస్పూన్, ఎండుమిర్చి-12, కరివేపాకు - 2 రెమ్మలు, వెల్లుల్లి రెబ్బలు - ఎనిమిది, మెంతులు- అరటీస్పూన్, మినపప్పు - రెండు స్పూన్లు, నూనె - తాలింపుకు సరిపడా, నిమ్మరసం - కొద్దిగా, ఆవాలు - ఒక స్పూను, జీలకర్ర- అర స్పూను, ఎండుమిర్చి- రెండు, వెల్లుల్లి రెబ్బలు- మూడు, చిటికెడు ఇంగువ.

తయారీ విధానం : ముందుగా ఉసిరికాయలను శుభ్రంగా కడిగి, తడి లేకుండా తుడిచి, చిన్న ముక్కలుగా కట్ చేసుకుని రెండు స్పూన్ల నూనెలో మగ్గించాలి. వాటిని ఒక ప్లేట్లోకి తీసుకుని, అదే పాన్‌లో మరి కొంచెం ఆయిల్ వేసి, వేడయ్యాక మెంతులు, మినపప్పు వేసి దోరగా వేపుకోవాలి. తర్వాత అందులోనే ఎండుమిర్చి, కరివేపాకు వేసి ఫ్రై చేయాలి. ఈ మిశ్రమం చల్లారిన తర్వాత మిక్సీ గిన్నెలోకి తీసుకుని, ఇందులో వెల్లుల్లి రెబ్బలు, మగ్గబెట్టుకున్న ఉసిరి ముక్కలు, ఉప్పు, పసుపు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. అందులో కొద్దిగా నిమ్మరసం పిండి తాలింపు వేసుకుంటే చాలు... ■



ఎగిసిన ద్రవ్యోల్బణం

(మొదటిపేజీ తరువాయి)

పోశాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం సూచీ 6.21 శాతానికి ఎగిసి.. 14 నెలల గరిష్ఠ స్థాయి వద్ద నమోదయ్యింది. ఇది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించుకున్న స్థాయి కంటే ఎక్కువ కావడం ఆందోళనకరం. ఇంతక్రితం సెప్టెంబర్ నెలలో సిపిఐ 5.49 శాతంగా ఉండగా.. గతేడాది అక్టోబర్‌లో 4.87 శాతంగా నమోదయ్యింది. బుధవారం కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఒ) వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం.. గడిచిన అక్టోబర్‌లో ఆహార పదార్థాల ధరలు 10.87 శాతానికి ఎగిశాయి. ఇంతక్రితం మాసంలో ఇది 9.24 శాతంగా ఉంది. గతేడాది ఇదే అక్టోబర్ నెలలో ఆహార పదార్థాల ధరల సూచీ 6.61 శాతంగా నమోదయ్యింది. "అక్టోబర్‌లో అధిక ఆహార ద్రవ్యోల్బణం చోటు చేసుకుంది. ముఖ్యంగా కూరగాయలు, పళ్లు, చమురు, కొవ్వుల ధరలు పెరిగాయి." అని ఎన్ఎస్ఒ వెల్లడించింది. సెప్టెంబర్‌లో కూరగాయల ద్రవ్యోల్బణం 36 శాతానికి చేరగా.. అక్టోబర్‌లో 42.2 శాతానికి ఎగిసింది. వంట నూనెలు 9.5 శాతం ప్రియమయ్యాయి. గడిచిన రెండేళ్లలో ఈ స్థాయిలో చమురు ధరలు పెరగడం ఇదే తొలిసారి. దేశంలో ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి రెండు శాతం అటూ, ఇటుగా నియంత్రించాలని ఆర్‌బిఐ లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా ఆరు శాతం ఎగువకు చేరడంతో ఆర్‌బిఐ మానిటరీ పాలసీపై ఒత్తిడి పెరగనుంది. కీలక వడ్డీ రేట్లను తగ్గించడానికి ధరలు ప్రధాన అడ్డంకిగా మారనున్నాయి. ఇప్పటికే హెచ్చు వడ్డీ రేట్లతో రుణ గ్రహీతలు ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ తాజా ద్రవ్యోల్బణ గణంకాలతో ఇప్పట్లో రేట్లు తగ్గే అవకాశాలు లేదని స్పష్టమవుతోంది.

రూ.5.29 లక్షల కోట్లు ఆవిరి

ముంబయి : దలాల్ స్ట్రీట్‌పై మరోమారు బేర్ పంజా విసిరింది. మదుపర్లు ఒక్క పూటలో రూ.5 లక్షల కోట్ల పైగా నష్టపోయారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడితో మంగళవారం బిఎస్ఇ సెన్సెక్స్ 821 పాయింట్లు లేదా 1.03 శాతం పతనమై 78,675.18కి పరిమితమయ్యింది. ఇంట్రాడేలో ఏకంగా 948 పాయింట్లు కోల్పోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 257.85 పాయింట్ల నష్టంతో 23,883 వద్ద ముగిసింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.5.29 లక్షల కోట్లు హరించుకుపోయి.. రూ.437 లక్షల కోట్లకు పడిపోయింది. ఉదయం లాభాల్లోనే ప్రారంభమైన సూచీ.. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు భారీగా నష్టపోయాయి. ద్రవ్యోల్బణ భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ముందస్తు అప్రమత్తతతో అమ్మకాలకు దిగారు. సోమవారం ఒక్క సెషన్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.2,306.88 కోట్ల విలువ చేసే పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈ పరిణామం భారత మార్కెట్ల వరుస పతనమై ప్రతికూల ప్రభావం చూపుతోంది. రంగాల వారిగా విద్యుత్ 2.79 శాతం, కాపిటల్ గూడ్స్ 2.14 శాతం, ఆటో 1.95 శాతం, లోహ రంగం 1.52 శాతం చొప్పున నష్టపోయాయి. బిఎస్ఇలో 2,742 స్టాక్స్ నష్టాలను చవి చూడగా.. 1,226 స్టాక్స్ లాభాల్లో.. మరో 93 సూచీలు యథాతథంగా నమోదయ్యాయి.

రైతుల భూములు బలవంతంగా సేకరించొద్దు

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధంగా లేరనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గమనించాలని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎక్కడ కూడా రైతుల భూములను బలవంతంగా లాక్కోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వికారాబాద్‌లో సోమవారం జరిగిన ఘటనకు ప్రభుత్వానిదే బాధ్యత అని తెలిపారు. వారికి జీవనాధారమైన భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిశ్రమలకు ఇవ్వబోమంటూ రైతులు పదే పదే చెప్పినా ప్రభుత్వం మొండిగా వ్యవహరించిందని విమర్శించారు. చివరకు జిల్లా కలెక్టర్, అధికారులు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ నిరసనలతో ప్రారంభమై ప్రతిఘటనకు దారితీసిందని వివరించారు. రైతులపై ఎలాంటి కేసులను నమోదు చేయొద్దని కోరారు. పరిశ్రమల పేరుతో రాష్ట్రంలో అనేక చోట్ల రైతుల భూములను బలవంతంగా లాక్కుని వారిని రోడ్డున పడేసే చర్యలకు ప్రభుత్వం పూనుకుంటున్నదని తెలిపారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల ఫార్మా సిటీపై ఎన్నికల ముందు ఇచ్చిన మాట మార్చడంతో అక్కడ కూడా ఆందోళనలు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనలతోనైనా ప్రభుత్వం భూసేకరణ పట్ల తన వైఖరిని మార్చుకుని, పరిశ్రమల కోసం వ్యవసాయానికి పనికిరాని భూములను మాత్రమే సేకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ముమ్మాటికీ మోడీ ఓటమే

(మొదటిపేజీ తరువాయి)

ఆలోచిస్తారని విమర్శిం చారు. ఆయన హయాంలో ఏనాడూ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షలే లేవని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో విభజన రాజకీ యాలు చెల్లవనీ, ప్రజలు కచ్చితంగా స్థానిక అంశాలు, ప్రజాసంక్షేమ కార్యక్రమా లపై ఆలోచనలు చేస్తున్నారన్నారు. గాంధీ కుటుం బం అనేక త్యాగాలు చేసిందని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెస్‌లో గతానికి, ఇప్పటికీ తరాల అంతరం ఉందన్నారు. గతంలో అమ్మమ్మ, నానమ్మలు వంట చేసేంత వరకు రెండు మూడు గంటలు వెయిట్ చేసేవాళ్లమనీ, ఇప్పుడు అంత ఓపిక లేక స్విగ్గీలో అర్డర్ ఇస్తున్నామని ఉదహరించారు. రెండు నిమిషాల్లో ఆర్డర్ వస్తుంటే, అమ్మ, అమ్మమ్మ, నానమ్మలపై ఆధారపడేందుకు సిద్ధంగా లేమని అన్నారు. దేశంలోనూ స్విగ్గీ రాజకీయాలు ఎక్కువయ్యాయనీ, సరళీకరణ విధానాల అమలు తర్వాత సిద్ధాంతపరమైన రాజకీయాలు, ఆలోచనలు, అనుసంధానత తగ్గిపోయాయని వివరించారు. యువతరం కూడా తమకు ఎంత త్వరగా ఉద్యోగం వస్తుంది..ఎంత త్వరగా సంపాదిస్తాం అని ఆలోచిస్తున్నారనీ, దానికి తగినట్టే ఇప్పటి రాజకీయాలు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. "మేం విద్యార్థులుగా ఉన్నప్పుడు మేమే వాల్ రైటింగ్ చేసేవాళ్లం. జెండాలు కట్టేవాళ్లం. ప్రదర్శనలకు వెళ్లేవాళ్లం. మా జేబులోని డబ్బులు ఖర్చుపెట్టుకొని పని చేసేవాళ్లం. కానీ ఇప్పుడు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది. ముఖ్యమంత్రిగా, మాజీ పీసీసీ అధ్యక్షునిగా నేను ఎక్కువగా చెప్పకూడదు. మీరే చెప్పండి.

మీరే అర్థం చేసుకోండి. ఎందుకు అదంతా మారింది? దీనికి పూర్తి బాధ్యత బీజేపీదే" అని వివరించారు. బీజేపీ భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా లబ్ది పొందుతున్నదంటూ ఎన్నికలకు ముందు పుల్వామా, అయోధ్య రామమందిరం వంటి ఏదో ఒక రూపం భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారని ఉదహరించారు. బీజేపీకి జాతీయ ప్రయోజనాల కన్నా భావోద్వేగ రాజకీయాలు చేయడం బాగా తెలుసని విమర్శించారు. కాంగ్రెస్ ప్రస్థానంలో మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ నుంచి రాహుల్ గాంధీ వరకు కుటుంబమంతా దేశభక్తిని బాధ్యతగా భావించారే తప్ప, ఏనాడూ లాభనష్టాలు చూసుకోలేదని పలు అంశాలను ప్రస్తావించారు. కాంగ్రెస్‌కు జాతీయ దృక్పధం ఉందన్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, రాహుల్ గాంధీ ప్రభుత్వ వ్యవహారాల్లో పెద్దగా భాగస్వామి కాలేదని చెప్పారు. 2014 నుంచి 2024 వరుసగా మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయినా, రాహుల్ గాంధీ మైదానాన్ని వీడలేదనీ, ప్రజల పక్షానే ఉంటూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 150 రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. కుటుంబ రాజకీయాల గురించి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ మరణం తర్వాత ఆ కుటుంబం నుంచి ఎవరైనా రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి అయ్యారా? అని ప్రశ్నించారు. ఆ కుటుంబం చేసినన్ని త్యాగాలు ఎవరు చేశారో చెప్పాలని అడిగారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగాలు చేశారనీ, స్వాతంత్ర్యోద్యమ కాలంలో జవహర్‌లాల్ నెహ్రూ, మోతీలాల్ నెహ్రూ పదేండ్లకుపైగా జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ప్రధానమంత్రి పదవి స్వీకరించే అవకాశం వచ్చినా వదులుకుని, మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీలకు ఉన్నత స్థానాల్లో అవకాశం ఇచ్చారనీ, పీవీ నర్సింహారావును ప్రధానమంత్రిని చేశారని చెప్పారు. మోడీ ప్రభుత్వ హయాంలో రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేశాక ఆయనను తుగ్లక్ రోడ్డు నుంచి ఇల్లు ఖాళీ చేయించారనీ, దేశంలో మూలమూలన ఉన్న ఆదివాసీలకు ఇందిరమ్మ ఇండ్లు ఉన్నా, ఇందిరమ్మ మనవడికి ఉండడానికి ఒక్క గది కూడా లేదని చెప్పుకొచ్చారు. స్వయంగా ప్రధాని హోదాలో మోడీ గాంధీ కుటుంబంపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఏటీఎంలుగా ప్రచారం చేస్తున్నారనీ, ఇంతకంటే అవకాశవాద, దిగజారుడు రాజకీయాలు ఏముంటాయని అడిగారు. దేశంపై అందరికీ అంకితభావం పెరగాలనీ, దానికోసం సిలబస్ మార్చి రీఓరియెంటేషన్ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దేశంలో సిద్ధాంతపరమైన రాజకీయాలో, స్విగ్గీ రాజకీయాలో, కూటమి ప్రభుత్వాలో, ప్రభుత్వం ఏర్పడితే చాలా అనే దానిపై ప్రజలకు స్పష్టత ఉండేలా ఈ రీఓరియెంటేషన్ ఉండాలని చెప్పారు. తాత్కాలిక ఉపశమనం కోసం ప్రయత్నిస్తే, దీర్ఘకాలిక రాజకీయ ప్రయోజనాలు దక్కవని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తాను టీఆర్ఎస్‌లో పనిచేయకున్నా, కేసీఆర్‌కు ఫైనాన్స్ చేశానని చెప్పారు. ఆ సమయంలో విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు ఉద్యమానికి మద్దతు ఇచ్చారనీ, దాన్ని కేసీఆర్ కుటుంబం రాజకీయ పెట్టుబడిగా మార్చుకుందని వివరించారు.


ఏం చేస్తరో చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

తప్పుకున్నట్టు చెప్పారు. తిరిగి తెలంగాణలో పున: వైభవం సాధించాకా, దేశ వ్యాప్తంగా ముందు కెళ్తామన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటేయొద్దనీ, ప్రాంతీయ పార్టీలకు మద్దతివ్వాలని మరాఠాలకు సూచించారు. ఎన్నికల వేళ తెలంగాణ నుంచి మహారాష్ట్రకు పైసలు పారుతున్నాయనీ, సరిహద్దుల్లో మరిన్ని చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. "కేసీఆర్ నామస్మరణ చేయకుండా రేవంత్ రెడ్డికి ఒక్క పూట కూడా గడవదు. కేసీఆర్‌ను ప్రజలు నిజంగానే మర్చిపోతే నీకెందుకు బాధ? తెలంగాణ లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. మహారాష్ట్ర ఎన్నికల్లో అబద్దపు ప్రకటనలకు మాత్రం ప్రజాధనం ఖర్చు చేశారు" అని అన్నారు. కులగణనకు తాము వ్యతిరేకం కాదనీ, కానీ వ్యక్తిగత సమాచారం సేకరిస్తోన్న విధానాన్ని తప్పుబడుతున్నట్టు కేటీఆర్ చెప్పారు. ప్రయివేట్ వ్యక్తులను ఎన్యూమరేటర్లుగా పెట్టి సమాచారం సేకరిస్తే.. భద్రత ఎలా ఉంటుందని ప్రశ్నించారు. దీన్ని 'మాన్యూవల్ పెగాసస్'గా ఆయన అభివర్ణించారు. కులగణనపై ప్రజలందరిలోనూ ఒక ఆందోళన ఉన్నదనీ, ఈ సమాచారం తెలుసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కత్తిరిస్తారని భయపడుతున్నారని చెప్పారు.

రేవంత్‌కు 'బండి' రక్షణ కవచం

రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ రక్షణ కవచంగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్‌పై విమర్శలు చేస్తే... ముందు సంజయ్‌నే రిప్లై ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ



ఎంపీలున్నా... ఒక్కరూ కాంగ్రెస్‌ను విమర్శించే సాహసం చేయటం లేదన్నారు. తెలంగాణలో ఆర్ ఆర్ (రాహుల్-రేవంత్) ట్యాక్స్ నడుస్తోందని స్వయానా ప్రధాన మంత్రే విమర్శిస్తున్నారని కేటీఆర్ అన్నారు. మరి ఆ మాటల్లో నిజముంటే.. ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. అమృత్ స్కీం అవినీతిపై తామిచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఇది బీజేపీక లిట్మస్ టెస్ట్ అని చెప్పారు. ఈ పరీక్షలో కాంగ్రెస్ సర్కార్ నిర్దోషి అని తెలితే, ఆ విషయాన్ని మోడీయే దేశ ప్రజలకు చెప్పాలన్నారు. "గొర్రెల్లాగా ఎమ్మెల్యేలను కొంటున్నారని ఖర్గే అంటున్నారు. దేశంలో అతి పెద్ద గొర్రెల మండీ ఏదైనా ఉందంటే అది తెలంగాణయే. ఇక్కడ జరుగుతున్న ఎమ్మెల్యేల కొనుగోళ్ల వచ్చి ఖర్గే చూడాలి. హర్యానాలో మొదలుపెట్టింది ఇందిరా గాంధీ. దాన్ని ఇంకా కాంగ్రెస్ కొనసాగిస్తోంది" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ సర్కార్.. చేపట్టబోయేది వైఫల్యాల వార్షికోత్సవాలని అన్నారు.

ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు?

- ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీ వేళ అభ్యర్థుల్లో ఆందోళన
- ములుగు పరిధిలో సర్టిఫికెట్ల జారీపై అనుమానాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలో భర్తీ చేయనున్న ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులను పొందేందుకు వీలుగా తప్పుడు ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్లను కొంత మంది జారీ చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ములుగు జోన్ పరిధిలో ఇలాంటి అవకతవకలు అధికంగా జరిగినట్టు గతంలో ములుగు జిల్లాలో డీఎంహెచ్‌ఓగా పని చేసిన అధికారితో పాటు అక్కడి గవర్నమెంట్ ఆస్పత్రి సూపరింటెండెంట్ కలిసి ఇలాంటి సర్టిఫికెట్లు జారీ చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెడికల్ హెల్త్ సర్వీస్ రిక్రూట్మెంట్ బోర్డు రాష్ట్రంలో 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ -2 పోస్టుల భర్తీకి సెప్టెంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్య సంచాలకుల పరిధిలో 1,088 తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో 183, ఎంఎన్‌జే ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ అండ్ రీజినల్ క్యాన్సర్ సెంటర్‌లో 13 పోస్టులను భర్తీ చేయనున్నారు. జోన్ల వారీగా చూస్తే జోన్ 6లో అత్యధికంగా 220 పోస్టులుండగా, ఆ తర్వాత జోన్ 1లో 218 పోస్టులున్నాయి. ఈ పోస్టులను పొందేందుకు నిరుద్యోగ అభ్యర్థులతో పాటు ప్రభుత్వ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వారు కూడా పోటీ పడ్డారు. పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రాత పరీక్షను 80 పాయింట్లుగా నోటిఫికేషన్లో పేర్కొన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో పని చేసిన వారికి అత్యధింగా 20 పాయింట్లు ఇచ్చేందుకు నిర్ణయించారు. గిరిజన ప్రాంతాల్లో సేవలందించిన వారికి ఆరు నెలలకు 2.5 పాయింట్లు, గిరిజనేతర ప్రాంతాల్లో సేవలందించిన వారికి 6 నెలలకు 2 పాయింట్ల చొప్పున ఇవ్వాలనీ, సేవలు కనీసం ఆరు నెలలు పూర్తి చేసిన వారికే ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు సబ్ సెంటర్లు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లతో పాటు 18 రకాల సంస్థల్లో పని చేసిన వారి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోనున్నారు.

ఈ పోస్టులకు సంబంధించిన పరీక్ష ఈ నెల 10న ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించగా, మంగళవారం ప్రిలిమినరీ కీ విడుదల చేశారు. ఈ పరీక్షకు 80 పాయింట్లు ఇవ్వనుండగా, మరో 20 పాయింట్లు వెయిటేజీ అనుభవం ఆధారంగా ఇవ్వనున్నారు. దీంతో సేవలందించిన వారితో పాటు ఎక్కువ కాలం సేవలందించని వారు సైతం సర్టిఫికెట్లు చాలా కాలం పని చేసినట్టు, సర్టిఫికెట్లు పొందినట్టు అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ములుగు, భూపాలపల్లి, ఏటూరునాగారం తదితర ప్రాంతాల్లో ఇలాంటి సర్టిఫికెట్లు జారీ చేసినట్టు పలువురు అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కోవిడ్-19 కాలం

రాష్ట్రాన్ని వణికించిన కరోనా మహమ్మారి కాలంలో ప్రజారోగ్య వ్యవస్థ దాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు తాత్కాలిక నియామకాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో ప్రభుత్వం డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని మహమ్మారి ఉన్నంత కాలానికి నియమించుకుంది. ఆ తదనంతరం వారి సేవలను నిలిపేసింది. కొన్ని ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి కొంత మందిని ప్రభుత్వమే కొనసాగిం చేందుకు అనుమతించింది. ఇలాంటి సర్టిఫికెట్లు పొందిన వారిలో ఎక్కువగా కరోనా కాలం కోసం తాత్కాలికంగా నియమితులైన వారున్నట్టు తెలుస్తోంది. ఇలాంటి సర్టిఫికెట్లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలనీ, ఆ సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి తిరస్కరించాలనీ, ఇందు కోసం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు బ్యాంకులో క్రెడిట్ అయిన శాలరీ కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థులు సూచిస్తున్నారు.

కార్మికులకు అండగా ఉంటాం



ఆర్.కె.గౌడ్


తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

టీఎఫ్‌సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ,'తెలంగాణ సినీ కార్మికులు సభ్యులుగా ఉన్న తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం రెంట్ తీసుకుని నిర్వహిస్తున్నాం. ఫిలింనగర్‌లో 800 గజాల స్థలం ఇప్పించగలరని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అలాగే తెలంగాణ ఫిలిం ఛాంబర్‌లో ఉన్న ఏ ఒక్క కార్మికునికి కూడా చిత్రపురి కాలనీలో ఇల్లు ఇవ్వలేదు. వాళ్ళందరికీ ఇళ్ళు ఇప్పించాలని మనవి చేసుకుంటున్నాను. అలాగే మా సభ్యుల్లో కొంతమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించాలని కోరుతున్నా' అని అన్నారు.

'తెలంగాణలో సినిమా పరిశ్రమ బాగా అభివృద్ధి చెందాలనేది మా ప్రభుత్వ సంకల్పం. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు 800 గజాల స్థలం ఇప్పించేందుకు ప్రభుత్వం తరుపున ప్రయత్నం చేస్తాం. అలాగే చిత్రపురి కాలనీలో కొత్తగా కట్టబోయే ఫ్లాట్స్‌లో మన తెలంగాణ సినిమా వారికి ఫ్లాట్స్ ఇప్పిస్తాం. థియేటర్ల విషయంలో కూడా నావంతు సహకారం అందిస్తున్నాను' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు.

నవచిత్రం

'ఉద్వేగం' విడుదలకు రెడీ



త్రిగుణ్

కళా సృష్టి ఇంటర్నేషనల్, మణిదీప్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మహిపాల్ రెడ్డి దర్శకత్వంలో జి.శంకర్, ఎల్. మధు నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం 'ఉద్వేగం'. త్రిగుణ్, దీప్సిక జంటగా నటించగా, శ్రీకాంత్ భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాలకృష్ణ, శివకృష్ణ, అంజలి తదితరులు కీలకపాత్రలు పోషించారు.

ఈ చిత్ర టీజర్ డైరెక్టర్ ఆర్జీవి చేతుల మీదగా విడుదలై, విశేష ప్రేక్షకాదరణ పొందింది. కోర్టు రూం డ్రామాతో వచ్చే చిత్రాలు చాల తక్కువ అని, ఈ చిత్రం మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నట్లు ఆర్జీవి అన్నారు. పవన్ కళ్యాణ్ 'వకీల్ సాబ్' తర్వాత కోర్టు నేపథ్యంలో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. ఈ నెల 22వ తేదీన ఈ చిత్రం విడుదల కానుంది.

భిన్న డివైన్ థ్రిల్లర్



మానస వారణాసి, అశోక్ గల్లా

'హీరో' సినిమా తర్వాత అశోక్ గల్లా నటిస్తున్న చిత్రం 'దేవకీ నందన వాసుదేవ'. అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో లలితాంబిక ప్రొడక్షన్స్ పతాకంపై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు.

రానా దగ్గుబాటి, సందీప్ కిషన్ కలిసి ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ,'ఇంత అద్భుతమైన కథ అందించిన ప్రశాంత్ వర్మకి థ్యాంక్స్. అర్జున్ తన విజన్‌తో సినిమాని మరో రెండు మెట్లు పైకి తీసుకెళ్లారు. నాకు ఈ సినిమా ఇచ్చిన నిర్మాత బాలకృష్ణకి కృతజ్ఞతలు. ట్రైలర్‌కు వచ్చిన రెస్పాన్స్ నాకు చాలా ఆనందంగా అనిపించింది. ఈనెల 22న థియేటర్స్‌లో కలుద్దాం' అని అన్నారు.

'ఇదొక కమర్షియల్ డివైన్ థ్రిల్లర్. ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు' అని హీరోయిన్ మానస వారణాసి చెప్పారు.

నిర్మాత బాలకృష్ణ మాట్లాడుతూ,'కథను నమ్మి ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో నిర్మించాం. ఈ సినిమా మా అందరికీ మంచి లైఫ్ ఇస్తుందని నమ్ముతున్నాను' అని అన్నారు.

డైరెక్టర్ అర్జున్ జంధ్యాల మాట్లాడుతూ,'సాయి మధు బుర్ర చాలా అద్భుతమైన మాటలు రాశారు భీమ్స్ అద్భుతమైన బిజిఎం చేశారు. సినిమా గురించి ట్రైలర్ మాట్లాడుతుంది' అని తెలిపారు.

లైఫ్ గేమ్‌లో తప్పులు చేస్తే?



'6 టీన్స్' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న సినిమా 'రిస్క్- ఏ గేమ్ ఆఫ్ యూత్'. మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ (జి కె) స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మనసా... చెలియా...' వంటి వీడియో ఆల్బమ్స్‌తో పాపులర్ అయినా సందీప్ అశ్వా హీరోగా, తరుణ్ సాగర్, అర్జున్ ఠాకూర్, విశ్వేష్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

సన్య ఠాకూర్, జోయా ఝవేరి హీరోయిన్లు. తాజాగా ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా సెకండ్ సింగిల్ లిరికల్ వీడియో సాంగ్ ని నటుడు సత్యం రాజేష్ చేతుల మీదుగా విడుదల చేశారు.

నిర్మాత, దర్శకుడు, మ్యూజిక్ డైరెక్టర్ ఘంటాడి కృష్ణ (జి కె) మాట్లాడుతూ,'గీత రచయిత వరికుప్పల యాదగిరి స్వీయ రచనలో 'ఓ హసీనా!..' పాటను పాడటం జరిగింది. టైటిల్‌కి తగ్గట్టుగా లైఫ్ గేమ్‌లో యూత్ చేసే తప్పులు, పొరపాట్లు వలన ఎలాంటి రిస్క్‌లో పడతారో ప్రేక్షకులకు డిఫరెంట్ అనుభూతిని కలిగించే కథనంతో ఈ చిత్రం ఉంటుంది. ఈ సినిమా తప్పకుండా అందర్నీ అలరిస్తుంది. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అని తెలిపారు.

పుంజుకుంటారా?

- విజయంపై గురి పెట్టిన సూర్య సేన
- భారత్, దక్షిణాఫ్రికా మూడో టీ20 నేడు

రాత్రి 8.30 నుంచి స్పోర్ట్స్18లో..

భారత్, దక్షిణాఫ్రికా టీ20 సమరం రసవత్తర దశకు చేరుకుంది. తొలి టీ20లో సూర్యసేన ఏకపక్ష విజయం సాధించగా, రెండో మ్యాచ్‌లో సఫారీలు ఉత్కంఠ విజయం అందుకున్నారు. నాలుగు మ్యాచుల సిరీస్ 1-1తో సమమైంది. నేడు మూడో టీ20లో నెగ్గిన జట్టు సిరీస్ కోల్పోయే అవకాశం లేదు. దీంతో సెంచూరియన్ ధనాధన్‌లో పైచేయి కోసం ఇరు జట్లు ఎదురుచూస్తున్నాయి. భారత్, దక్షిణాఫ్రికా మూడో టీ20 పోరు నేడు.

నవతెలంగాణ-సెంచూరియన్

టీమ్ ఇండియా రికార్డుల పరంపరకు ఇటీవల వరుసగా బ్రేక్ పడుతోంది. టీ20 ఫార్మాట్‌లో వరుసగా 11 విజయాలు సాధించిన భారత్‌కు గత మ్యాచ్‌లో చేదు ఫలితం ఎదురైంది. దీంతో పొట్టి ఫార్మాట్‌లో వరుస విజయాల పరంపరను సూర్యకుమార్ సేన మళ్లీ మొదలుపెట్టేందుకు సిద్ధమైంది. సఫారీ శిబిరంలో భీకర బ్యాటర్లు ఫామ్‌లో లేకపోయినా.. సిరీస్‌ను ఆతిథ్య జట్టు సమం చేసింది. అదే ఉత్సాహంలో ఆధిక్యం సాధించాలనే తపన దక్షిణాఫ్రికాలో కనిపిస్తోంది. విజయమే లక్ష్యంగా టీమ్ ఇండియా నేడు సెంచూరియన్ బరిలోకి దిగుతోంది. ఆధిక్యం కోసం ఇరు జట్లు పోటీపడుతున్న తరుణంలో నేడు మూడో టీ20 పోరు రసవత్తరంగా సాగటం ఖాయమే!.

బ్యాటర్లపైనే ఫోకస్

భారత బ్యాటింగ్ లైనప్ ఆశించిన ప్రదర్శన చేయటం లేదు. సంజు శాంసన్, తిలక్ వర్మ మినహా జట్టులో ఎవరూ నిలకడగా రాణించటం లేదు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఆరంభంలోనే వికెట్ పారేసుకుంటున్నాడు. అవకాశాలు వృథా అవుతున్న నేపథ్యంలో అభిషేక్‌పై ఒత్తిడి నెలకొంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థాయికి తగ్గ ఇన్నింగ్స్ బాకీ పడ్డాడు. తిలక్ వర్మ వరుస ఇన్నింగ్స్‌ల్లో మంచి ఆరంభాలను దక్కించుకున్నా.. భారీ స్కోర్లు సాధించలేదు. హార్దిక్ పాండ్య, రింకు సింగ్‌లు దూకుడు చూపించటం లేదు. ఫలితంగా డెత్ ఓవర్లలో భారత్ పరుగుల వేట నత్తనడకన సాగుతోంది. బౌలింగ్ విభాగంలో వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్ మాయ చేస్తున్నారు. కానీ స్పిన్ మాయ నడిచిన రెండో టీ20లో అక్షర్ పటేల్‌కు బౌలింగ్ ఇవ్వకపోవటం కెప్టెన్సీ వైఫల్యాన్ని ఎత్తి చూపించింది. పేసర్లు అర్షదీప్ సింగ్, అవేశ్ ఖాన్‌లు పరుగుల నియంత్రణలో విఫలమయ్యారు. నేడు పేస్‌కు అనుకూలించే పిచ్‌పై ఈ ఇద్దరి ప్రదర్శనపై ఫోకస్ ఉండనుంది.



ఉత్సాహంగా సఫారీలు

ఆతిథ్య దక్షిణాఫ్రికా ఉత్సాహంగా కనిపిస్తుంది. ఆ జట్టులో కీలక బ్యాటర్లు హెన్రిచ్ క్లాసెన్, డెవిడ్ మిల్లర్, ఎడెన్ మార్క్రమ్ ఫామ్ కోల్పోయారు. అయినా, కీలక మ్యాచ్‌లో సఫారీలు విజయం అందుకున్నారు. యువ ఆటగాడు ట్రిస్టన్ స్టబ్స్, పేస్ ఆల్‌రౌండర్ గెరాల్డ్ కోయేట్జి పోరాటం ఆ జట్టులో స్ఫూర్తి నింపింది. దీంతో నేడు సఫారీ మరింత మెరుగైన ప్రదర్శన అవకాశం కనిపిస్తోంది. ఓపెనర్లు రికెల్టన్, హెండ్రిక్స్ సైతం జట్టులో స్థానానికి న్యాయం చేయాల్సి ఉంది. క్లాసెన్, మిల్లర్ మెరిస్తే దక్షిణాఫ్రికా బ్యాటింగ్ కష్టాలకు తెర పడనుంది. భారత స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు క్లాసెన్, మిల్లర్ ఏం చేస్తారో చూడాలి. మార్కో జాన్సెన్, కోయేట్జిలు బంతితో అదరగొడుతున్నారు. యువ స్పిన్నర్ పీటర్ తోడుగా కేశవ్ మహరాజ్ మాయ చేయగలుగుతున్నాడు.

పిచ్, వాతావరణం

సెంచూరియన్ పిచ్ పేస్, బౌన్స్‌కు అనుకూలం. సీమర్లకు వికెట్ల వేటలో పిచ్ అనుకూలత ఉండనుంది. అదనపు బౌన్స్‌తో స్పిన్నర్లు సైతం బ్యాటర్లకు సవాల్ విసరవచ్చు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంది. మ్యాచ్ ముందు రోజు చిరు జల్లులు కురిసినా.. మ్యాచ్ సమయంలో ఎటువంటి వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ తెలిపింది.

తుది జట్లు (అంచనా) :

భారత్ : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకు సింగ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, అవేశ్ ఖాన్.

దక్షిణాఫ్రికా : రికెల్టన్, హెండ్రిక్స్, ఎడెన్ మార్క్రామ్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, డెవిడ్ మిల్లర్, సిమెలానె, గెరాల్డ్ కోయేట్జి, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, పీటర్.

హైదరాబాద్, ఆంధ్ర ఢీ

ఉప్పల్‌లో నేటి నుంచి రంజీ పోరు

నవతెలంగాణ-హైదరాబాద్ : రంజీ ట్రోఫీలో తెలుగు జట్లు హైదరాబాద్, ఆంధ్ర నేడు ముఖాముఖి పోరుకు రంగం సిద్ధం చేసుకున్నాయి. ఎలైట్ గ్రూప్-బీలో హైదరాబాద్ నాలుగు మ్యాచుల్లో ఓ విజయం సాధించగా, ఆంధ్ర ఖాతాలో ఒక్క విజయం కూడా లేదు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆరంభానికి ముందు జరుగుతున్న ఆఖరు రంజీ పోరు కావటంతో ఇరు జట్లు సైతం విజయమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. తన్మయ్ అగర్వాల్, రాహుల్ సింగ్, హిమతేజ, రాహుల్ రాడేశ్‌లు హైదరాబాద్‌కు కీలకం కానున్నారు. ఆంధ్ర తరఫున షేక్ రషీద్, హనుమ విహారి, రికీ భుయ్, శ్రీకర్ భరత్ కీలక ఆటగాళ్లు. నేడు ఉదయం 9.30 నుంచి హైదరాబాద్, ఆంధ్ర రంజీ మ్యాచ్ ఉప్పల్ స్టేడియంలో ఆరంభం కానుంది.

గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు

దాన్నుంచి తప్పించుకోవడానికే ఢిల్లీలో చక్కర్లు : సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఢిల్లీలో రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ-రేస్ స్కామ్ నుంచి తప్పించుకొనేందుకే కేటీఆర్ ఢిల్లీ వచ్చారని తెలిపారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. ఆ అనుమతి నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ ఇక్కడికి వచ్చారని చెప్పారు. అవినీతి పార్టీ బీజేపీని అంతం చేస్తామన్న కేటీఆర్, ఆ పార్టీ నేతలను ఎలా కలుస్తున్నారని సీఎం ప్రశ్నించారు. బీజేపీ - బీఆర్ఎస్ చీకటి బంధం బయటపడుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

"అమృత్ టెండర్లపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. రెడ్డి పేరు మీద ఉన్న వారంతా నా బంధువులు కాదు. సృజన్ రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడే. బీఆర్ఎస్ హయాంలో సృజన్ రెడ్డికి రూ.వేల కోట్ల పనులు కేటాయించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరగలేదని ఉపేందర్ రెడ్డే చెప్పారు. ఈ టెండర్ల గురించి ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్. కోర్టుల్లో కేసులు వేస్తామన్నా.. వేసుకోండి" అని రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో కలెక్టర్, ఇతర అధికారులపై దాడిని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. నిందితులు ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హెచ్చరించారు. దాడులు చేసిన వారినీ, చేయించిన వారినీ, ఎవర్నీ వదలబోమని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు బీఆర్ఎస్ హయాంలో జరిగితే సమర్థిస్తారా? అధికారులపై దాడులను బీఆర్ఎస్ ఎందుకు ఖండించదు? అని ప్రశ్నించారు. పైగా దాడి చేసిన వారిని ఎలా పరామర్శిస్తారనీ, దాడులను ప్రోత్సహించేందుకే పరామర్శలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దంటే.. బీజేపీకి సహకరించినట్టు కాదా? అని సీఎం ప్రశ్నించారు.

ప్రజాస్వామ్యంపై కేసీఆర్‌కు
విశ్వాసం లేదు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదేండ్లు ఉండి ఏనాడూ సచివాలయానికి రాలేదు. ఇప్పుడు ప్రతిపక్షనేతగా ఉండి అసెంబ్లీకీ రావట్లేదు. ప్రజాస్వామ్యంపై ఆయనకు ఉన్న గౌరవం ఏపాటిదో ఇప్పటికే ప్రజలకు అర్థమైంది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఢిల్లీలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు."దేశానికి ఇప్పుడు తెలంగాణ మోడల్ కావాలా...గుజరాత్ మోడల్ కావాలా అనేదే చర్చ. తెలంగాణ మోడల్ ప్రజలకు అనుకూలమైంది. గుజరాత్ మోడల్ పెట్టుబడిదారులకు అనుకూలం" అని వివరణ ఇచ్చారు. ఉత్తర-దక్షిణాది రాష్ట్రాల అంతరాలపై మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల నుంచి కేంద్రానికి వస్తున్న పన్నుల్లో తిరిగా రాష్ట్రాలకు వస్తున్నది కేవలం 40 పైసలు మాత్రమే పొందుతున్నాం.బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు జనాభా ప్రతిపాదిక పేరుతో ఎక్కువ కేటాయింపులు చేస్తున్నారు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలపై ఆర్థికభారాలు పెరుగుతున్నాయని తెలిపారు. జనాభా లెక్కలే ప్రాతిపదికగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే భవిష్యత్‌లో కేంద్రంలో అధికారంలోకి రావడానికి దక్షిణాది ఓటర్ల అవసరమే ఉండదు. దక్షిణాదిరాష్ట్రాలు జనాభా నియంత్రణ సహా అన్ని విషయాల్లో కేంద్రప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తున్నాయి. ఆర్థికంగా కేంద్రానికి చేయూత ఇస్తున్నాం. అలాంటప్పుడు మమ్మల్ని విస్మరించడం వివక్షే అవుతుంది అని స్పష్టంచేశారు. హరియాణాలో ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామో తెలియదనీ, దానిపై తాను అధ్యయనం చేయలేదని చెప్పారు. మహారాష్ట్రలో రాహుల్‌గాంధీ పేరుతో రాజకీయాలు చేయాలని అభిప్రాయపడ్డారు. అక్కడి వర్గ, అంతర్గత పోరును ఇది కట్టడి చేస్తుందని తెలిపారు. దేశంలో అదానీ, అంబానీ మినహా మరో చర్చ లేదనీ, క్రోనీ క్యాపిటలిజంతో నవరత్న కంపెనీలు వారి చేతుల్లోకి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం రూ.188 లక్షల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అత్యంత సమర్థవంతంగా అమలవుతున్నాయనీ, దీన్ని కూడా మోడీ రాజకీయాలకు వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఎలాంటి తేడాలు లేవనీ, వారి చీకటి బంధం బట్టబయలు అవుతుందని అన్నారు. కులగణనతో సమాజంలో అనేక మార్పులు వస్తాయనీ, దీన్ని బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు.

నెదర్లాండ్స్ రాయబారితో భేటీ



ఢిల్లీ : నెదర్లాండ్స్ రాయబారి మారిసా గెరార్డ్స్ రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం నాడిక్కడ సీఎం క్యాంపు కార్యాలయంలో రేవంత్ రెడ్డిని మారిసా గెరార్డ్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో టీఎస్ఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ) విష్ణువర్ధన్ రెడ్డి, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.





విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల ప్రతాపం

రాయితీతో విద్యార్థులకు మెట్రో పాస్ ఇవ్వాలి : నిర్మాణ్ భవన్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆందోళన

న్యూఢిల్లీ : విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు మరోసారి ప్రతాపం చూపించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను ఈడ్చిపడేశారు. విద్యార్థినీలను సైతం నేలపైన ఈడ్చి, లాగి పడేశారు. అనంతరం అరెస్టు చేసి వాహనాల్లో కుక్కారు. విద్యార్థులకు రాయితీతో మెట్రోపాస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్ఎఫ్ఐ ఢిల్లీలో నిర్మాణ్ భవన్ వద్ద ఆందోళన జరిగింది. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు దారుణంగా చితకబాదారు. విద్యార్థులను తీవ్రంగా హింసించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఢిల్లీ అధ్యక్షుడు, కార్యదర్శులు సూరజ్, ఐషీఘోష్ మాట్లాడుతూ.. "విద్యార్థులను ప్రభుత్వం ఎంత బెదిరిస్తుందో చూడండి. వారు మాకు ప్రాథమిక మెట్రో పాస్ అడగకుండా కూడా అడ్డుకుంటున్నారు.

వందలాది మంది విద్యార్థులు తమ గొంతెత్తి నినదించినప్పటికీ, అధికారులు పట్టించుకోవటం లేదు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు" అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తాము క్షేత్రస్థాయిలో ఈ సమస్యపై ప్రచారం చేశామనీ, 60 వేలకు పైబడి సంతకాలు సేకరించామని తెలిపారు. రాయితీతో కూడిన మెట్రో పాస్‌కు విద్యార్థుల నుంచి డిమాండ్ ఉందన్నారు. జేఎన్‌యూఎస్‌యూ వైస్ ప్రెసిడెంట్ అవిజిత్ మాట్లాడుతూ.. "మేము ఎల్లప్పుడూ ఆందోళనలు శాంతియుంగా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ ప్రభుత్వం మా ప్రతినిధి బృందాన్ని పంపటానికి కూడా అనుమతించలేదు.

60 వేల మందికిపైగా విద్యార్థుల గొంతులు వారికి వినబడటం లేదు. ఎస్ఎఫ్ఐ గత రెండేండ్లుగా విద్యార్థులకు మెట్రో పాస్‌ల కోసం పోరాడుతోంది" అని అన్నారు. ఈ ఆందోళనలో డీయూఎస్‌యూ ఎస్ఎఫ్ఐ అభ్యర్థి కార్యదర్శి స్నేహ, జాయింట్ సెక్రెటరీ అభ్యర్థి అనామిక తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల జీవితం స్థిరత్వం పొందేలా ప్రణాళిక

- రిటైర్డ్ ఐఏఎస్ కెవి రమణాచారి



నవతెలంగాణ - కల్చరల్

తెలుగు విశ్వవిద్యాలయం నుంచి వివిధ కళా ప్రక్రియలలో అర్హత పొందిన కళాకారులు జీవితంలో స్థిరత్వం పొందేలా ప్రణాళికలు రూపొందించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కెవి రమణాచారి సూచించారు. తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళా మందిరంలో విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాలు ప్రదాన సభ మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రమణాచారి వివిధ సాహిత్య ప్రక్రియలలో ఉత్తమ గ్రంథ రచయితలకు రూ.20,116 నగదుతో ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లలిత కళలలో శిక్షణ ఇచ్చి వారిని జాతికి అందిస్తున్న విశ్వవిద్యాలయం వారి భవిష్యత్తుకు మార్గ నిర్దేశనం కూడా చేయాలని చెప్పారు. అంతర్జాతీయ తెలుగు కేంద్రం ద్వారా దేశ విదేశాలలో తెలుగు భాష సంస్కృతి ప్రచారం విస్తృతంగా చేయాలని కోరారు. అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య వి నిత్యానందరావు మాట్లాడుతూ తెలుగు భాష సంస్కృతి, సాహిత్య వికాసానికి సంస్కరణలు చేపట్టాలని ఆలోచిస్తున్నామని అన్నారు.

ఇందుకు ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేసి భాషా ప్రేమికులు వాణిజ్య సంస్థల నుంచి సహకారం కోరుతామని చెప్పారు. ఇందులో భాగంగా తన వంతుగా రూ.50 వేల చెక్కు రిజిస్ట్రార్‌కు ఆయన అందజేశారు. విశ్వ విద్యాలయ ప్రతిష్ఠ ఇనుమడించేలా తాను కృషి చేస్తానని అన్నారు. విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య టి కిషన్‌రావు మాట్లాడుతూ 2022 సంవత్సరానికి ఎంపిక చేసిన సాహిత్య గ్రంథాలు రచయితల గురించి చెప్పారు. కార్యక్రమాన్ని విస్తరణ సేవా విభాగం సహాయ సంచాలకుడు రింగు రామమూర్తి సమన్వయం చేయగా ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య రెడ్డి శ్యామల స్వాగతం పలికారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

90వేల డాలర్ల చేరువలో బిట్ కాయిన్



వాషింగ్టన్ : క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ రికార్డ్ గరిష్టాలకు చేరింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపొందడంతో 90వేల డాలర్ల చేరువలో నమోదయ్యింది. సోమవారం ఒక్క రోజే 12 శాతం పెరిగి 89,100 డాలర్ల (దాదాపు రూ.75 లక్షలు)కు చేరుకుందని కాయిన్ మెట్రిక్స్ తెలిపింది. ఈ ఏడాది చివరి కల్లా లక్ష డాలర్లకు చేరొచ్చని అంచనా వేసింది. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికయినప్పటి నుంచి క్రిప్టో కరెన్సీల విలువ వేగంగా పెరుగుతోంది. ఎథేర్ 5.8 శాతం, ఎక్స్ఆర్‌పి 4 శాతం, డోజికాయిన్ 38 శాతం, కాయిన్ బేస్ 3, మైక్రో స్టాటర్జీ కరెన్సీల విలువ ఐదు శాతం చొప్పున పెరిగాయి.

ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల ప్రగతి భేష్

- నికర లాభాల్లో 26 శాతం వృద్ధి



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు మెరుగైన ప్రగతిని కనబర్చాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం(హెచ్1)లో పిఎస్‌బిల నికర లాభాలు 26 శాతం పెరిగాయి. స్థూల నిరర్థక ఆస్తులు దిగివచ్చాయి. 12 ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల వ్యాపారం 11 శాతం పెరిగి రూ.236.04 లక్షల కోట్లుగా నమోదయ్యిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2024-25 హెచ్1లో పిఎస్‌బిల రుణాలు, డిపాజిట్లలో వరుసగా 12.9 శాతం, 9.5 శాతం చొప్పున వృద్ధితో వరుసగా రూ.102.29 లక్షల కోట్లుగా, రూ.133.75 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. స్థూల, నికర నిర్థక ఆస్తులు వరుసగా 108 బేసిస్ పాయింట్లు, 34 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గి 3.12 శాతం, 0.63 శాతానికి పరిమితమయ్యాయి.

విశాల్ కంప్యూటెక్ రెండు కొత్త స్టోర్ల ఏర్పాటు

హైదరాబాద్ : టెక్ రంగంలోని విశాల్ కంప్యూటెక్ సికింద్రాబాద్‌లో రెండు సరికొత్త స్టోర్లను ప్రారంభించింది. వాటిలో ఒకటి సిటిసిలో, మరొకటి ఎస్‌పి రోడ్‌లో ఏర్పాటు చేసింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు లలితా దేవి హిసారియా, వికాస్ హిసారియా, విశాల్ హిసారియా, బిజయ్ కేశన్, ఎఎండి నేషనల్ సేల్స్ హెడ్ రమేశ్ బాబు పైలా, అస్రాక్ ఆర్ఎస్ఎం ప్రకాశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కొత్త స్టోర్లు విద్యార్థులు, గేమర్లు, టెక్ ప్రియులకు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

స్టింగ్ మెటావర్స్‌కు రూ.137.82 కోట్ల రెవెన్యూ

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో గేమింగ్ కంపెనీ స్టింగ్ మెటావర్స్ లిమిటెడ్ రూ.137.82 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇదే సమయంలో కంపెనీ నికర లాభాలు రూ.12.13 కోట్లుగా నమోదయ్యాయి. తమ గేమింగ్ వేదికలో ఆక్టివ్ గ్లోబల్ వినియోగదారుల సంఖ్య 20 లక్షలకు చేరిందని ఆ కంపెనీ తెలిపింది.

హైదరాబాద్‌లో గ్లోబల్ లాజిక్ డెలివరీ సెంటర్ ఏర్పాటు

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ : హిటాచీ గ్రూప్ కంపెనీ, డిజిటల్ ఇంజనీరింగ్ లో అగ్రగామిగా ఉన్న గ్లోబల్ లాజిక్ హైదరాబాద్‌లో తమ నూతన డెలివరీ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. మంగళవారం దీనిని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంభించారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కంపెనీ వృద్ధి, విస్తరణ వ్యూహంలో భాగంగా గత తొమ్మిది నెలల్లోనే 4వ కేంద్రాన్ని ప్రారంభించింది. కంటెంట్ ఇంజనీరింగ్ వ్యాపారంపై నిరంతర దృష్టిని కొనసాగిస్తూనే, టెక్నాలజీ, హెల్త్‌కేర్, ఆటోమోటివ్, బ్యాంకింగ్, ప్రొఫెషనల్ సర్వీసెస్ తదితర సంస్థ ప్రధాన ఇంజనీరింగ్ సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఈ విస్తరణ దోహదం చేయనుందని పేర్కొంది. గ్లోబల్‌లాజిక్ చేస్తున్న ప్రయత్నాలకు ప్రభుత్వం మద్దతును అందిస్తుందని శ్రీధర్ బాబు అన్నారు. డిజిటల్ ఇన్నోవేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్‌లో ప్రపంచ అగ్రగామిగా నిలువాలనే తెలంగాణ ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు.

21 నుంచి హైటెక్స్‌లో ప్లంబింగ్ కాన్ఫరెన్స్

హైదరాబాద్ : నవంబర్ 21 నుంచి 23 వరకు హైటెక్స్‌లో 30వ ఇండియన్ ప్లంబింగ్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించనున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సంజయ్ భిలారే, మనోజ్ మాథుర్, భాస్కర్, తను కుమార్, శ్రవణ్ కుమార్‌లు మాట్లాడుతూ.. 9 సంవత్సరాల విరామం తర్వాత నగరంలో ఈ అతిపెద్ద పంబ్లింగ్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించాలనే భారతదేశ లక్ష్యానికి మద్దతుగా గ్రీన్ క్రెడిట్స్, వాటర్ క్రెడిట్స్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో దీన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశ, విదేశాల నుంచి 1500 మంది ప్రతినిధులు, 5,000 మందిపై గా సందర్శకులు హాజరు కానున్నారని తెలిపారు.

లెక్సస్ అమ్మకాల్లో 14 శాతం వృద్ధి

బెంగళూరు : లగ్జరీ కార్ల తయారీ కంపెనీ లెక్సస్ ఇండియా గడిచిన పండుగ సీజన్ అమ్మకాల్లో మెరుగైన ప్రగతిని కనబర్చినట్లు తెలిపింది. గతేడాది అక్టోబర్‌తో పోలిస్తే గడిచిన నెల అమ్మకాల్లో 43 శాతం వృద్ధిని సాధించినట్లు తెలిపింది. లెక్సస్ లగ్జరీ లైనప్‌లో అధిక డిమాండ్ ఉండటంతో పాటుగా పండుగ సీజన్ కూడా కలిసి రావడంతో అమ్మకాలు పెరిగాయని పేర్కొంది. ఏడాదికేడాదితో పోల్చితే 2024 అక్టోబర్ వరకు అమ్మకాల్లో 14 శాతం వృద్ధి ఉందని లెక్సస్ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ తన్మయ్ భట్టాచార్య పేర్కొన్నారు.

మారేడుపల్లిలో వర్ధమాన్ బ్యాంక్ శాఖ ప్రారంభం



నవ తెలంగాణ - హైదరాబాద్

వర్ధమాన్ (మహిళ) కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తన 11 శాఖను మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసింది. మంగళవారం ఈ బ్రాంచ్‌ను ఫిలాంత్రోపిస్ట్ సురేంద్ర బనితా ప్రారంభించారు. ఇక్కడి ఎటిఎం శాఖను ప్రదీప్ ఓస్త్వాల్ లాంచనాగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ ఛైర్మన్ శాంతిలాల్ డాగ, స్థానిక ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. డిజిటల్ లావాదేవీలు, మొబైల్ బ్యాంకింగ్, ఉచితంగా ఆర్‌టిజిఎస్, ఎన్ఇఎఫ్‌టి, యుపిఐ తదితర ఆధునిక సేవలు తమ బ్యాంక్‌లో లభ్యమవుతాయని శాంతిలాల్ తెలిపారు. తమ బ్యాంక్ ఆర్థికంగా అత్యంత పటిష్టంగా ఉందన్నారు.

'ఇసుక' బాధ్యత మీదే

- టీడీపీ కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో సిఎం చంద్రబాబు
- పర్యాటక రంగంపై దృష్టి సారించాలని సూచన



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్కుషాప్‌లో మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు, చిత్రంలో చంద్రబాబు, తదితరులు

అమరావతి : ఉచిత ఇసుక విధానం సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సమస్యలుంటే తన దృష్టికి తేవాలని చెప్పారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. టిడిపి కూటమి శాసనసభాపక్ష సమావేశం అసెంబ్లీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాల్గొన్న ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చి 150 రోజులైందని, ఈ కాలంలో దెబ్బతిన్న వ్యవస్థలను పునర్ నిర్మిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ పేదలతో మమేకమవ్వాలని, వారి కనీస అవసరాలు తీర్చాలని చెప్పారు. పర్యాటక రంగం అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో పర్యాటక ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. రాబోయే ఐదేళ్ల ఈ రంగంపై శ్రద్ధ పెడితే ఉపాధి అవకాశాలు పెద్దయెత్తున పెరుగుతాయని తెలిపారు. పర్యాటక రంగానికి కావాల్సింది గదులు, ఆస్పత్రులు, ఈవెంట్స్, ట్రావెల్ సదుపాయాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో 20 వేల గదులు నిర్మించేలా టాటా కంపెనీతో చర్చలు జరుపుతామని తెలిపారు. ఈ రంగంలో ప్రభుత్వం రూపాయి ఖర్చు చేస్తే రూ.6 ఆదాయం వస్తుందన్నారు. ఎక్కువ కష్టపడాల్సిన అవసరం కూడా ఉండదని చెప్పారు. ఎంత అభివృద్ధి చేస్తే అంత ఆదాయాన్ని రాబట్టొచ్చని వెల్లడించారు. ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. దీపం-2 పథకంలో సమస్యలొస్తే తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. ఎస్‌సి వర్గీకరణపై ఇప్పటికే ఎమ్మెల్యేలతో మాట్లాడామని, జిల్లా వారీ ఎబిసి కేటగిరీలు పెట్టి జిల్లా, జోన్, స్టేట్ వారీ కమిటీలు వేసి అమలు చేస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాల యాలను పునర్‌వ్యవస్థీకరణ చేయాల్సి ఉందని అన్నారు. అకౌంటబిలిటీ సెట్ చేసి అన్ని సచివాల యాలను ఇంటిగ్రేట్ చేసి మరింతగా సేవలందించేలా చేస్తామన్నారు. తాను, పవన్‌కల్యాణ్ చెప్పేది ఆచరిం చాల్సింది ఎమ్మెల్యేలే అని తెలిపారు. 2029లోనూ మీరంతా మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలిచి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ సమా వేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, బిజెపి పక్ష నేత విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

చీరాల ఎమ్మెల్యేపై చంద్రబాబు ఆగ్రహం

ఇసుక విధానంపై మాట్లాడిన చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య యాదవ్‌పై కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇసుక పాలసీలో లోపాలు ఉన్నాయని చీరాల ఎమ్మెల్యే మిగతా 7లో

మాలకొండయ్య యాదవ్ ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో అన్నట్లు తెలిసింది. పాలసీ చదవకుండా మాట్లాడొద్దని మాలకొండయ్యపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మద్యం విషయంలో ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లేఖలను ఎమ్మెల్యేల కోటా సిఫార్సు లేఖలను 6కు పెంచుతామని గత సమావేశంలో చెప్పారు. ఈ అంశంపై ప్రస్తావించేందుకు ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు ప్రయత్నించగా విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆపి సమాధానం చెప్పారు. ఈ నెల 18న జరిగే టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని లోకేష్ అన్నారు. చంద్రబాబే మనకు మార్గదర్శి అని, ఆయన అడుగుజాడల్లో నడావాలని పవన్‌కల్యాణ్ అన్నారు.

కొత్త కౌలు చట్టం ఎప్పుడో?

- ఈ సమావేశాల్లో అనుమానమే
- ఏపీ క్యాబినెట్‌కు వెళ్లనే లేదు
- బీఏసీ చర్చల్లోనూ లేదు



అమరావతి : కౌలు రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తెస్తామన్న కొత్త చట్టం ఇప్పుడే కాదని తెలుస్తోంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ఆమోదిస్తామని గతంలో స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఒకటికి రెండు సార్లు చెప్పారు. కాగా 2024-25 పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కౌలు చట్టం ఎప్పుడొచ్చేదీ స్పష్టంగా పేర్కొనలేదు. ఆర్థిక మంత్రి సాధారణ బడ్జెట్ ప్రసంగంలో అసలు ఆ ప్రస్తావనే లేదు. వ్యవసాయ శాఖ మంత్రి ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్‌లో చట్టం తెస్తామన్నారు తప్ప ఎప్పుడు తెచ్చేదీ వెల్లడించలేదు. పైగా ముసాయిదా బిల్లుపై విస్తృత సంప్రదింపులు, అభిప్రాయ సేకరణ చేయాల నుకున్నామని, అందుకోసం రాష్ట్రంలో ఏడు చోట్ల ప్రాంతీయ సమావేశాలు నిర్వహించదలిచామని, ఇప్పటికి ఐదు భేటీలు పూర్తయ్యాయని, తతిమ్మా రెండు సమావేశాలనూ త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి వల్లించిన ఈ వాక్యాలను విశ్లేషించుకుంటే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు తెచ్చే అవకాశం లేదని అర్థమవుతోంది.

ఆలస్యం వెనుక...

రాష్ట్రంలో 25 లక్షల మంది కౌలు రైతులున్నారని, అత్యధిక భూమిని వారే సాగు చేస్తున్నారని, వారి గుర్తింపునకు గత వైసిపి ప్రభుత్వం భూమి యజమాని సంతకం తప్పనిసరి చేసిందని గత ఎన్నికలో కూటమి బాధ వ్యక్తం చేసింది. వైసిపి ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని రద్దు చేసి కౌలు రైతుల గుర్తింపునకు సరళమైన కొత్త చట్టం తెస్తామని ప్రకటించింది. 'అన్నదాత సుఖీభవ' సహా రైతులకు అమలు చేసే అన్ని పథకాలనూ కౌలు రైతులకూ వర్తింపజేస్తామంది. కసరత్తంతా పూర్తి చేసి ఈ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ఆమోదిస్తామంది. పూర్తి స్థాయి బడ్జెట్ నిమిత్తం అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై భేటీ అయిన మంత్రి మండలి ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లు సహా పలు ముసాయిదా బిల్లులకు లైన్ క్లియర్ చేసింది. ఆ జాబితాలో కౌలు బిల్లు లేదు. సోమవారం నిర్వహించిన సభా వ్యవహారాల సలహా కమిటీ (బిఎసి)లో కౌలు' బిల్లు లేదని సమాచారం. దాంతో ఇప్పుడే కొత్త చట్టం రాదని అంచనా వేస్తున్నారు. కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు బిల్లును తొలి సమావేశాల్లోనే ఆమోదించగా, లక్షలాది మంది కౌలు రైతుల సంక్షేమానికి సంబంధించిన బిల్లు ఇప్పుడు కూడా రాకపోవడంపై చర్చ సాగు తోంది. అసెంబ్లీ సమావేశాలు మళ్లీ వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలోనేనని, అవి కూడా బడ్జెట్ సమావేశాలని, అప్పుడే కౌలు బిల్లు వస్తుందని చెబుతున్నారు. ఆ లోపు తీసుకురాదలిస్తే ఆర్డినెన్స్‌కు అవకాశం ఉందని, విస్తృత సంప్రదింపులని చెబుతున్నందున ఆర్డినెన్స్ కాకుండా నేరుగా అసెంబ్లీలో బిల్లే పెడతారన్న వాదనలూ వినిపిస్తున్నాయి. రైతులకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించే 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని కౌలు రైతులకు కూడా అమలు చేస్తామని సర్కారు తెలిపింది. ఆ పథకానికి త్వరలో విధి విధానాలు జారీ చేస్తామని వ్యవసాయ బడ్జెట్‌లో మంత్రి తెలిపారు. విధి విధానాల్లో కౌలు రైతుల అంశం కూడా ఉండాలి. 'అన్నదాత సుఖీభవ'కు కౌలు చట్టానికి సంబంధం ఉంటుందని గుర్తు చేస్తున్నారు. అన్నదాత సుఖీభవను పిఎం కిసాన్‌తో కలిపి అమలు చేస్తామన్నారు తప్ప ఎప్పటి నుంచి అమలు చేస్తారో నిర్దిష్టంగా వెల్లడించలేదు. ఆ రీత్యా చూసినా కౌలు చట్టం ఆలస్యమవుతుందని తెలుస్తోంది.

సజ్జల భార్గవరెడ్డికి లుక్‌అవుట్ నోటీసులు



కడప : సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టడంలో కీలకపాత్ర పోషించారంటూ సజ్జల భార్గవరెడ్డి, అర్జున్‌రెడ్డి సహా పలువురిపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. 2020 నుంచి సోషల్ మీడియాలో రాష్ట్రంలోని రాజకీయ ప్రముఖులపై అనుచిత పోస్టులు పెట్టారంటూ ప్రస్తుతం ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ముందు జాగ్రత్త చర్యగా లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 8న పులివెందులలో వర్రా రవీందర్‌రెడ్డితోపాటు సజ్జల భార్గవరెడ్డి, అర్జున్‌రెడ్డిలపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు కూడా నమోదైంది. భార్గవ్‌రెడ్డిపై ఇప్పటికే రాష్ట్రంలో పలు క్రిమినల్ కేసులు నమోదు కావడంతో విదేశాలకు పారిపోతారనే అనుమానంతో లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశామని పోలీసులు తెలిపారు. వర్రా రవీందర్‌రెడ్డి వాంగ్మూలం నేపథ్యంలో భార్గవరెడ్డి, అర్జున్‌రెడ్డిల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు.

ఉచిత పశుగ్రాస విత్తనాలను సిద్ధం చేయండి

- స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ ఆదేశం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని పశువుల పెంపకందారు లకు ఉచిత పశుగ్రాస విత్తనాలను సిద్ధం చేయాలని పశుసంవర్ధక, డెయిరీ డెవలప్‌మెంట్, ఫిషరీస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ అధికారులను ఆదేశించారు. రాబోయే ఐదేండ్లకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేయాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని పశు సంవర్ధక శాఖ డైరెక్టరేట్‌లో జిల్లా వెటర్నరీ అధికారులు, శాఖ సీనియర్ అధికారులతో నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ పథకం రాష్ట్ర స్థాయి కార్యనిర్వాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, ఇతర ప్రయివేటు సంస్థల ప్రాజెక్టులను పరిశీలించి, తదనుగుణంగా నివేదికను సమర్పించాలని సూచించారు. వాటిని సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి, తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి మల్లీశ్వరీ, గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఎండీ డాక్టర్ బి. సుబ్బరాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్రాప్ డిజిటల్ సర్వే సజావుగా సాగాలి

- ఏఈవోల సమావేశంలో చిన్నారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

క్రాప్ డిజిటల్ సర్వే సజావుగా సాగాలని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవో) నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఈవోల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. సెర్ప్ సీఈవో దివ్య హాజరయ్యారు.

యురేనియం తవ్వకాల నిలిపివేత

- ప్రజల ఆందోళన నేపథ్యంలో సిఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి : కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలకు ప్రభుత్వం ఎటువంటి అనుమతులూ ఇవ్వలేదని, తవ్వకాలు జరగవని పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, కోడుమూరు ఎమ్మెల్యే బి దస్తగిరి తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంగళవారం వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగి యురేనియం తవ్వకాలపై స్పష్టత తీసుకున్నట్లు చెప్పారు. కప్పట్రాళ్లకు 150 కిలోమీటర్ల పరిధిలో యురేనియం తవ్వుతున్నట్లు, పరిసర ప్రాంతాల ప్రజలకు కేన్సర్ వస్తోందని వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలను కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే యురేనియం డ్రిల్లింగ్, తవ్వకాలకు అనుమతినిచ్చారని తెలిపారు. ఈ అంశంపై ప్రజలు ఆందోళన చెందొద్దన్నారు. కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో యురేనియం లభ్యత, పరిశోధన కోసం బోర్ల తవ్వకాల ప్రక్రియను ఆపివేయాలని అధికారులకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక మీదట కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో యురేనియం బోర్ల తవ్వకాల అంశానికి సంబంధించి ఎలాంటి ప్రక్రియ కొనసాగదన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

పోరాట కమిటీ ఆందోళనల నేపథ్యంలో నిలిపివేస్తున్నట్లు ప్రకటన

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల, ఈదుల దేవరబండ, నెల్లిబండ, దుప్పనగుర్తి, జిల్లేడుబుడకల, చెల్లెల చెలిమెల, బండపల్లి, బంటుపల్లి, కోటకొండ, బేతపల్లికి చెందిన గ్రామాల ప్రజలు యురేనియం వ్యతిరేక పోరాట కమిటీగా ఏర్పడి తవ్వకాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టారు, సిపిఎం, సిపిఐ, వైసిపి, టిడిపి నాయకులు మద్దతు తెలిపారు.

కార్మిక ఆందోళనలే లక్ష్యంగా ప్రత్యేక పోలీసు దళం

- అనకాపల్లి జిల్లాలో స్వాట్ ఏర్పాటు

అనకాపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల కాలంలో పదేపదే చెబుతున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్మికుల హక్కులకు శరాఘాతంగా మారనుందా? పోలీసులకు విపరీతమైన అధికారాలు కట్టబెట్టి కష్ట జీవుల గొంతు నొక్కనుందా? అనకాపల్లి జిల్లా పోలీసుల తీసుకున్న చర్య ఈ దిశలో పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. పారిశ్రామిక ప్రాంతాల్లో జరిగే ఆందోళనలను లక్ష్యంగా చేసుకుని అనకాపల్లి పోలీసులు 'ప్రత్యేక ఆయుధాలు - ఎత్తుగడల (స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్- స్వాట్) దళాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'అనకాపల్లి జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఎదురయ్యే సవాళ్లను ముఖ్యంగా ఆందోళనకారులను, నిరసనకారులను అదుపు చేసేందుకు, గుంపులను చెదరగొట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన 30 మంది సభ్యులతో స్వాట్ టీమ్‌ను ఏర్పాటు చేశాం' అని తెలిపారు. వీరిలో మహిళా సభ్యులు కూడా ఉన్నారని చెప్పడంతో ప్రత్యేకంగా ఏ ఆయుధాల వినియోగంలో శిక్షణ ఇచ్చారో వివరించారు.

ఉక్రెయిన్‌పై ట్రంప్‌నకు మద్దతుకు మార్కో రూబియో సిద్ధం

- న్యూయార్క్ టైమ్స్



రష్యాతో శాంతిని అంగీకరించేలా ఉక్రెయిన్‌పై ఒత్తిడి తీసుకురావడానికి అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రణాళికకు కొత్త అమెరికా పరిపాలనలో విదేశాంగ కార్యదర్శిగా నియమించబడతాడనుకుంటున్న ఫ్లోరిడాకు చెందిన రిపబ్లికన్ సెనేటర్ మార్కో రూబియో సుముఖంగా ఉన్నట్టు న్యూయార్క్ టైమ్స్ రాసింది. వాషింగ్టన్ అత్యున్నత దౌత్యవేత్త పదవిని రూబియోకు కేటాయించాలని ట్రంప్ నిర్ణయించుకున్నారని ముగ్గురు వ్యక్తులు చెప్పినట్టు సోమవారం కథనం పేర్కొంది. అయినప్పటికీ, అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి "చివరి నిమిషంలో తన మనస్సు మార్చుకోగలడు" అని కూడా టైమ్స్ హెచ్చరించింది.

న్యూయార్క్ టైమ్స్ ప్రకారం, రూబియో తనను విదేశాంగ కార్యదర్శిగా నియమిస్తే మాస్కోతో ఒక సెటిల్‌మెంట్‌కు రావడానికి కీవ్‌ను ఒప్పించేందుకు, నాటోలో చేరాలనే దాని ప్రణాళికలను వదులుకోవడానికి ట్రంప్ అవలంబించనున్న విధానానికి "అనుకూలంగా వెళ్ళే అవకాశం ఉంది". రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రేనియన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ చర్చల కోసం సిద్ధపడాలని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ పిలుపునకు ప్రతి స్పందిస్తారా అనేది "అస్పష్టంగా" ఉందని న్యూయార్క్ టైమ్స్ నివేదిక నొక్కి చెప్పింది.


ఒకప్పుడు ఉక్రెయిన్‌కు అమెరికా సైనిక సహాయానికి బలమైన మద్దతుదారుగా ఉన్న రూబియో ఇటీవల ఈ సమస్యపై తన వైఖరిని మార్చుకున్నట్టు కనిపిస్తోంది. గత నెలలో ఎన్‌బిసికి ఉక్రెయిన్ వివాదం గురించి మాట్లాడుతూ, "మేము ఇక్కడ నిధులు సమకూరుస్తు న్నది ప్రతిష్టంభన యుద్ధమని, ఆ దేశం వంద సంవత్సరాలు వెనక్కి వెళ్లబోతున్నందున దీనిని ఒక ముగింపునకు తీసుకురావాలి" అని అన్నారు. "వ్లాదిమిర్ పుతిన్ చేసిన పనిని మేము ఆమోదిస్తున్నామనో లేదా దాని గురించి సంతోషిస్తున్నామనో దీని అర్థం కాదు. కానీ ఇక్కడ కొంత ఇంగితజ్ఞానం కూడా ఉండాలని నేను భావిస్తున్నాను" అని అన్నారు.

తన ప్రచార సమయంలో, తాను తిరిగి ఎన్నికైతే 24 గంటల్లో రష్యా, ఉక్రెయిన్ మధ్య పోరాటాన్ని ముగిస్తానని ట్రంప్ పదేపదే పేర్కొన్నాడు. అయితే దీన్ని ఎలా సాధిస్తాడో ఆయన వివరించలేదు. అతను జెలెన్స్కీకి చెప్పబోతున్నట్లు అమెరికా మీడియాకు మాత్రమే చెప్పాడు: "ఇక లేదు. మీరు ఒక ఒప్పందం చేసుకోవాలి." ప్రెసిడెంట్-ఎన్నికైన అతను కూడా చర్చలలో పాల్గొనడానికి మాస్కోను పురిగొల్పే యత్నంలో కీవ్‌కు మరింత సహాయం చేయగలనని సూచించాడు.

వాస్తవికంగా ఉంటే, సంఘర్షణలో ప్రస్తుత పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటే చర్చలకు రష్యా సిద్ధంగా ఉందని పుతిన్ గత వారం పునరుద్ఘాటించాడు. మాస్కో లక్ష్యం "దీర్ఘకాలిక పరిష్కారం కోసం పరిస్థితులను సష్టించడం, ఉక్రెయిన్ చివరికి పశ్చిమ దేశాల చేతుల్లో సాధనంగా కాకుండా స్వతంత్ర, సార్వభౌమ రాజ్యంగా మారడం" అని ఆయన వివరించారు.

ప్రపంచ సమీకరణం

నాజీయిజాన్ని ఖండిస్తున్న ఐక్యరాజ్య సమితి తీర్మానాన్ని పాశ్చాత్య దేశాలు తిరస్కరింపు



సోమవారంనాడు ఐక్యరాజ్య సమితిలో జరిగిన ఓటింగ్‌లో నాజీయిజాన్ని ఖండిస్తూ రష్యా ప్రతిపాదించిన తీర్మానాన్ని మొత్తం 54 దేశాలు, ఎక్కువగా పాశ్చాత్య రాష్ట్రాలు తిరస్కరించాయి. అమెరికా, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, గ్రీస్, ఇటలీ, పోలాండ్, ఫిన్లాండ్, చెక్ రిపబ్లిక్, ఉక్రెయిన్ ఈ తీర్మానాన్ని తిరస్కరించిన దేశాలలో ఉన్నాయి. అయినప్పటికీ, వారి వ్యతిరేకత "నాజీయిజం, నయా-నాజిజం, ఇతర అభ్యాసాల మహిమను ఎదుర్కోవడం, జాతి వివక్ష, జెనోఫోబియా, సంబంధిత సమకాలీన రూపాలకు ఆజ్యం పోయడాన్ని నిరసించే తీర్మానాన్ని ఆమోదించకుండా జనరల్ అసెంబ్లీ యొక్క మూడవ కమిటీని నిరోధించలేకపోయింది."

ఈ పత్రానికి అజర్‌బైజాన్, అల్జీరియా, అర్మేనియా, బెలారస్, బొలీవియా, బ్రెజిల్, చైనా, క్యూబా, సెర్బియా, సిరియాతో సహా 116 దేశాలు మద్దతు ఇచ్చాయి. మరో 11 మంది ఐక్యరాజ్య సమితి సభ్యులు గైర్హాజరయ్యారు. 1939, 1945 మధ్య జరిగిన రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీయిజంపై సాధించిన విజయం "సవరించబడదు" అని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ యొక్క మానవ హక్కులపై బహుపాక్షిక సహకార విభాగం అధిపతి గ్రిగరీ లుక్యాంట్సేవ్ ఓటుకు ముందు చెప్పారు. "భూమిపై శాంతి కోసం, మానవత్వం, మానవతావాదం విజయం కోసం తమ ప్రాణాలను అర్పించిన వారి కోసం ఈ తీర్మానాన్ని ఆమోదించడం మన కర్తవ్యం. మరేదైనా వైఖరి ప్రపంచాన్ని జాతీయ సోషలిజం సృష్టించిన భయానక స్థితి నుంచి విముక్తి చేసిన వారిని అవమానించటమే" అని లుక్యాంట్సేవ్ నొక్కిచెప్పాడు.

రష్యా 2005 నుంచి ఏటా ఈ తీర్మానాన్ని ముందుకు తెస్తోంది. గత సంవత్సరం, దీనికి 112 రాష్ట్రాలు మద్దతునిచ్చాయి. వ్యతిరేకంగా 50 ఓట్లు వచ్చాయి. 14 ఇతరులు గైర్హాజరయ్యారు. దాని ప్రస్తుత డ్రాఫ్ట్ సహ రచయితలలో అల్జీరియా, వెనిజులా, చైనా, ఉత్తర కొరియా, పాకిస్తాన్, క్యూబా, దక్షిణాఫ్రికా, డజన్ల కొద్దీ ఇతర దేశాలు ఉన్నాయి. 74-పేరాగ్రాఫ్ డాక్యుమెంట్ నాజీయిజాన్ని కీర్తించటాన్ని, ప్రచారం చేయటాన్ని తిరస్కరిస్తోంది. చారిత్రక సత్యాన్ని పరిరక్షించే ప్రయత్నాలను స్వాగతించింది. మానవాళికి వ్యతిరేకంగా జరిగిన నేరాల తిరస్కరణకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని, రెండో ప్రపంచ యుద్ధం విషయానికి వస్తే చరిత్రను తిరిగి రాయకుండా నిరోధించాలని పిలుపునిచ్చింది. తీర్మానం "జాతి మూలం, జాతీయత, మతం లేదా విశ్వాసం ఆధారంగా జాత్యహంకారం, వివక్ష, ద్వేషం, హింసను ప్రచారం చేసే సామగ్రి, వాక్పటిమను విద్యకు సంబంధించిన విషయాలలో ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తుంది."